C

ACC-NO
3254
CLS-NO-200

...ాల—మాయాబజార్-2

ఛాలెంజి

చిక్కుడు

చిక్కిక్కడు

— శ్రీఈశ్వరప్రభు

KLVA102 B2
200

ఛాలెంజి

(రూ. 1,116-00 లు)

బుద్ధుడు చారిత్రిక వ్యక్తి కాడు

ACC NO
3254
Cl. No. 200

రచయిత :
శ్రీ ఈశ్వర ప్రభు

వికాస్ బుక్ సెంటర్
పొట్టిశ్రీరాములువీధి, చిలకలూరిపేట.

హేతు మానవ విజ్ఞాన కేంద్రం
విజయవాడ - 4

మొదటి ముద్రణ : ఫిబ్రవరి 1983

ప్ర చు ర ణ :

హేతు మానవ విజ్ఞాన కేంద్రం, విజయవాడ-520 004.
సర్వస్వామ్యాలు : ప్రచురణ కర్తలవి.

వెల : రూ. 12-00

ప్ర తు ల కు :—

1) అన్ని పుస్తకాల షాపులు.
2) జయంతి పబ్లికేషన్స్, ఏలూరురోడ్, విజయవాడ-2.
3) ప్రజాశక్తి బుక్‌హౌస్, ఏలూరురోడ్, విజయవాడ-2.
4) నవోదయ పబ్లిషర్స్, ఏలూరురోడ్, విజయవాడ-2.
5) శరత్ బుక్‌హౌస్, మెయిన్‌రోడ్, రాజమండ్రి.
6) నవయుగ బుక్‌హౌస్, సుల్తాన్ బజార్, హైదరాబాద్.
7) టి. పి. మణి. 17/383 దండువారి వీధి, నెల్లూరు-1.
8) హేతు మానవ విజ్ఞాన కేంద్రం, విజయవాడ-4.

ము ద్ర ణ :

శ్రీ నాగార్జున ప్రింటర్స్, విజయవాడ-2.

1

వర్ధమాన దంపతులు



డాక్టర్ కళ్లేపల్లి భూపాలరాజు

యం. బి., బి. యస్., యం. డి. (అమెరికా)

డాక్టర్ గంగా ఉషారాణి

(మెడికో) మెడికల్ కాలేజి, గుంటూరు.

2

అంకితం

ఆత్మీయులు, వర్ధమానులనైన డాక్టర్ కళ్ళేపల్లి భూపాల రాజు, యం. బి., బి. యస్., యం. డి. (అమెరికా), వారి ధర్మపత్ని గంగా ఉషారాణి (మెడికో) మెడికల్ కాలేజి, గుంటూరు. —ఆయురారోగ్యైశ్వర్యాలతో, సుఖ సౌఖ్యాలతో, పుత్ర పౌ త్రాభివృద్ధిగా వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, ఆ దంపతులకు అనురాగ పూర్వకంగా యీ గ్రంథాన్ని అంకితం యిస్తున్నా.

"శతమానోభవతి, శతక్షీరః, శతాయుః పురుషః,
శతేన్ద్రియాః, ఆయుష్యేవేన్ద్రియే ప్రతితిష్ఠతి."

విజయవాడ,
1-2-1983

గ్రంథకర్త,
శ్రీ ఈశ్వరప్రభు

4



★ ఛాలెంజి ★



రూ. 1,116/- లు

"వినదగు యెవ్వరు చెప్పిన,
వివినంతనె వేగపడక వివరింవతగున్,
కని కల్ల, నిజము తెలిసిన,
మనుజుడెపో నీతిపరుడు మహిలో సుమతీ!"

* * *

"మత గ్రంథాల మాయాబజార్"లో యిది రెండవదిః కాగా, తతి మ్మావి కూడా తయారయ్యే వున్నాయ్! ఐతే, ధనాభావంవల్ల ముద్రణకు ముందుకు రాలేకపోతున్నాయ్।

నేను— వాస్తవవాదిని! నాది - హేతుమానవ విజ్ఞానపంథా! నాలక్ష్యం-మత దైవ కుల(వర్గ)రహిత మానవ సమాజం! ఆ వాదనాబలంతోనే, ఆ పంథాలోనే, ఆ లక్ష్యం నిమిత్తమే నేను నమ్మిన నిజాన్ని వ్రాస్తున్నా। ఆ వ్రాత ఫలితమే "ఛాలెంజి, బుద్ధుడు చారిత్రక వ్యక్తికాడు" అను యీ పుస్తకం!

మిత్రులారా!

నేను "తాతగారి, బామ్మగారి భావాలకు బాపిసగా పెరిగినవాణ్ణి ; అంచేత అతి చిన్నతనంలోనే నాలో బుద్ధునిపై పెద్ద అభిమానం, భక్తి మొలకెత్తాయ్-తత్పర్యవసానంగా 1932 వ సం.రం నుంచీ నా వ్యవహార చిహ్నంగా బుద్ధుని చిత్రాన్ని ఉపయోగించుకుంటూ వొస్తున్నా! ఐ శీర్షిక ప్రక్కన ముద్రించిన బొమ్మలు అవే।

కాగా, మతగ్రంథాల మాయాబజార్-1 - ప్రచురించిన పిమ్మట బౌద్ధంపై పరిశోధన ప్రారంభించా!

నా పరిశోధన ఫలితాలు, నా విశ్వాసాలకు విరుద్ధంగా యీ క్రింది విధంగా వచ్చాయ్:

1) బౌద్ధంది— "సన్యాసి సుఖీ, సంసారి దుఃఖీ" అను సోమరి పోతు సూత్రం!

2) బౌద్ధమతం—సదరు సో. సూ. ప్రాతిపదికగా బిచ్చమెత్తు బికారీలు స్థాపించుకున్న సంఘం (పార్టీ);

3) గౌతమబుద్ధుడు—సదరు సంఘం(పార్టీ)వాళ్ళు కల్పించుకున్న పౌరాణిక భగవాన్!

4) ఈ దేశంలో సోమరిపోతులు స్వాములుగా, సోమరి తెగలు దైవజాతులుగా చలామణి కావటానికి మార్గదర్శి యీ మాయదారి బౌద్ధ మిత మే!

వాస్తవం యిలా వుండగా, సత్యాన్ని వక్రీకరిస్తూ సాహిత్యం చెక్కేశారు; కల్లా కపట మెరగని జనం వారి (బౌద్ధుల) వినయ భంగి మాలకు, వేషాలకు ఆకర్షితులై మోసాలకు లోనైనారు! అ స్థితిలో "యాచకోయాచకః శత్రుః" అన్నట్లు ఆ సోమరుల (స్వాముల) లో గ్రూపులు (శాఖలు), వారిననుసరించి వేర్వేరు పార్టీలు (మతాలు) ఆవిర్భవించాయ్; కలహాలు, రక్తపాతాలు యధావిధిగా జరగ్గా జరగ్గా స్మశాన శాంతి నెలకొన్నది! ఏ మతం మానాన ఆ మతం, ఏ గ్రూపు ఓ పాన శక్తితో ఆ గ్రూపు జనాన్ని దోచుకుంటూ ఘనులమని చెప్పుకుంటూ కావిస్తున్నాయ్ శ్రామికులపై స్వారీ;

ఇదీ- మతాల చరిత్ర! మనుషుల దుర్గతి!

కాగా, ఇటీవల ప్రారంభమైన హేతువాద, నాస్తిక సంఘాలలో

కొందరు, "కుమ్మరాపంలో యిత్తడిపెంకు లుండవు" అను కనీస జ్ఞానం కూడా కోల్పోయి బొద్దంపై యిగవాలితే బడితె పుచ్చుకొంటున్నారు!"

యీ స్థితిలో నేనీ రచనకు (1927 నుంచీ నే నుపయోగిస్తున్న) సాహిత్యాయుధం [ఛాలెంజి] చేర్చుట తప్పనిసరైంది. నేను —

ఛాలెంజి 1 : ఎరవాడ జైలునుంచి మహాత్ముని విడుదల తేదీ 'హనుమంతుని మహిమతో' చెప్పాడన్న శతకోపయాదారి (తిరుత్తణి) పై 1927 లో రిజిష్టరు వుత్తరం వ్రాసి ఛాలెంజి చేశా!

ఛాలెంజి-2 : సీలు కవరు విప్పకుండా ప్రశ్నలకు 'కర్ణపిశాచి సహాయంతో' జవాబు చెప్తాడన్న ప్రొఫెసర్ సేథర్‌ను 1928లో నోటిస్ ద్వారా ఛాలెంజి చేశా!

ఛాలెంజి-3 : జగద్గురు పీఠ ప్రధాన పండితుడు, మహాగ్నిచిత్తు బిరుద విరాజితుడైన మల్లాది రామకృష్ణ చయనులుమీద "సనాతన దుస్సంస్కృతిపై" ఛాలెంజి చేశా 1933 లో:

ఛాలెంజి-4 : "పీఠాధిపతులు బిచ్చగాళ్ళే తప్ప జగదురువులు కారు" అంటూ ది. 3-3-1937 లో తాపీవారి 'జనవాణి' దినపత్రికలో ఛాలెంజి చేశా!

ఛాలెంజి-5 : "వర్ణవిభాగం వేదోక్తం" అన్న కోలాచల శ్రీనివాసరావు [వేదాల అనువాది, బళ్ళారి] మీదనూ, తాపీవారి "దేవాలయాలమీద బూతుబొమ్మ లెందుకు"ను దుయ్యబట్టిన "గంటిరాయ్" మీదనూ 1938 లో "ప్రజామిత్ర"లో ఛాలెంజి చేశా !

ఛాలెంజి-6 : చెన్నరాష్ట్ర, భారత ప్రభుత్వాలు స్వాతంత్ర్యాన్ని వేదమంత్రాలతో స్వీకరించుటకు నిరసనగా ది. 14-8-.947 న నెల్లూరు నుంచి వెలువడిన "ఆంధ్రప్రజ" అను వారపత్రికలో యీ క్రింది విధంగా ఛాలెంజి చేశా—నేనా పత్రిక సహాయ సంపాదకుణ్ణి !

"అందుండు విసిరిన అవగింజలా సుమ్ము
జాతక సిద్ధాంత శాస్త్రచయము!
దేపటి చరితంబు రూపింప జాలిన
దైవజ్ఞుడెవ్వ డీ ధరణిలేడు!
పప్పు భద్రయ్యల తుప్పు బుట్టలబూజు
పంచాంగములు వొట్టి పాడుచెత్త!
లగ్నా, ల్జపాల్, ప్రవాల్, ప్రార్థనల్, శకునముల్,
త్యాజ్యాలు, పూజలు, తాలతోలి!

గీ॥ కేంద్ర, చెన్న రాష్ట్రీముల యీ ఐంద్రజాల
కంబు భయపెట్టెనంట! నయంబొనర్చి
విహితమగుగాన పండెము వేయుచుంటి,
వేయినూటపదార్లు రండోయి రండు!

గీ॥ తాయెతులు, రక్షరేకులు, తాల్పుబూడ్దె,
వేర్లు, ముగ్గులు, తాటాక్లు, హ్రీంలు హ్రూంలు,
ప్రజల వంచించుచున్నవి పట్టపవలె!
ఎట్టిబొట్టుల చింబోతు వేషములను!

గీ॥ పెద్దపులి వక్కరిద్దరి పెరికిచంపు:
కాని, యీ "పెద్ద గిలి పులి" మానవులను
వెధవలనుచేసి, నీడకే వెరచునట్లు
చేయుచున్నది నా భారతీయులార!

గీ॥ కావ్యనను పండెమనుచుంటి, యీ విశాల
గోళమున మానవుల మేలుకోరి నేను,
బయలవడుగాక దైవజ్ఞ బ్రహ్మలన్న;
విజయమొ! పరాజయమొ! కావించుకొనగ!

గీ॥ (1) భావి చెప్పిన (2) సిద్ధాంత పటిమ చూపు
మరణయోగంబు పెట్టిన (3) మంత్రములకు
చింతకాయలు రాలిన-చేసి శరణు,
వేయినూట పదార్లిచ్చి వేతురండు!

ఛాలెంజి-7 : 1948 నవంబరు - 1949 ఫిబ్రవరి "అరుణరేఖ" (నెల్లూరు) మాసపత్రికలలో యీ క్రింది విషయాలపై ఛాలెంజి చేశా: ఆ పత్రికకూ నేను సహాయ సంపాదకుణ్ణే!

వైజ్ఞానిక విప్లవ కణాలు

1. మొదటివేదంలో మొదటి మంత్రకర్త మ్లేచ్ఛుడు.
2. భగవంతుని తండ్రీ పరమమూర్ఖుడు; తల్లి వుళ్ళక్కి.
3. పిండోత్పత్తి ఋక్ల శోణితములవలన కాదు.
4. అంతఃకరణకు ఆటపట్టు గుండె (Heart) కాదు.
5. శరీరంలో జీవుడనబడే ప్రత్యేక తత్వంలేదు.
6. మన చంద్రుడు తారామనోహరుడు కాడు.
7. శ్రీరామునికి 129 మంది పెళ్ళాలు.
8. అశ్వమేధంలో పట్టమహిషి ఒకరేయి గుఱ్ఱంతో రమించాలి.
9. హరిశ్చంద్రుడు అబద్ధాల ఖోరు.
10. హనుమంతునికి 18 మంది పెళ్ళాలు.
11. వినాయకుడు పార్వతికి భవుడుకాడు ధవుడు.
12. రాముడు మగరూపంలో వున్న ఆడంగి!
13. శ్రీరాముని అంతఃపురాన్ని ఖోజ్జాలు కాపలా కాచేవారు.
14. అగస్త్యుడు, వసిష్ఠుడు నరమాంసాహారులు.

15. శుకుడు బ్రహ్మచారికాదు; కొడుకులు 4, కుమార్తె 1 గల గృహస్థు.
16. వైదిక వివాహంలో వరునికి ఆవుమాంసం ఆరగింపు చేయాలి.
17. సనాతన వివాహాల్లో గర్భాదానం సమంత్రకంగా జరుగుతుంది.
18. శాకాహారి (వెజిటేరియన్) యెవ్వడుకాడు (లేడు).
19. వాల్మీకి రామాయణం చిత్రవధ చేయబడింది!
20. పంచభూతాలు లేవు (కావు); అవి ప్రత్యేక మూలపదార్థాలు కావు.
21. పతివ్రతా తిలకం రుక్మిణీ తన కుమారుడగు ప్రద్యుమ్నుని మోహించింది.
22. ప్రహ్లాదుడు విష్ణు విరోధి.
23. నవగ్రహాల సిద్ధాంతం తప్పుల తడక.
24. ఋగ్వేదంలో గొడ్ల తగాదాలున్నాయ్.
25. యజుర్వేదంలో ప్రధాన విధి సమంత్రకంగా పశువులను సంహరించి భోంచేయటం.
26. సామవేదం "కలగూర గంప".
27. అధర్వ(ణ)వేదం హంబక్ మంత్రాల బొంత.
28. వటుమేధానికి పదభేదమే బిస్మిల్లా!
29. ఉపనయనానికి "సున్నతి" ప్రత్యామ్నాయం.
30. భరతునికి భరద్వాజుడు "ఫస్ట్‌క్లాస్ మిలిటరీ డిన్నర్ (విత్ మందు) పార్టీ" యిచ్చాడు.
31. సీతకు నలుగురు (ఆరుగురు) భర్తలా!

కాగా, ఏ వక ఛాలెంజికీ ఈనాటివరకు నేనున్నానంటూ వొక్కరు తలెత్తలేదు!

ఒక్కమాట—

ఈ రచనేకాదు, ఇహ రానున్న నా రచన్లన్నీ "ఛాలెంజి"వే!

"తాచెడ్డవారు వనమెల్లా చెరచఱుండాను, చెడినవానిని(జనాని)కి తిరిగి జీవం-
జవం కల్గించడానికిన్ని "ఛాలెంజి"తప్ప యింకో ప్రయోగంలేదు మరి!

కాగా, ఈ రచనలో ఆయా సందర్భాలలో అవసరమని తోచిన బౌద్ధేతర పార్టీల బండారం కూడా కాస్తో కూస్తో ప్రస్తావించటం జరిగింది; ఇది మతగ్రంథాల మాయాబజార్ కదా ;

అచ్చు తప్పులూ. స్పీడ్ బ్రేకర్లూ అనివార్యం అవుతున్నయ్ ! ఎన్ని జాగ్రతలు వహించినా యివి తప్పటంలేదు మహాశయా!

భాష విషయంలో కూడా నేను 'మడి' పాటించను.

ఈ రచనా కృషిలో నేను కనిసం పంద గ్రంథాల్నైనా వెతికి వుంటాను; అధమపక్షం అరవంద పెద్దల్నైనా సంప్రతించి వుంటాను; ఆ పుస్తకాల పేర్లు, ఆ పెద్దల నామధేయాలు యిందు వ్రదహరించాలంటే- యీ గ్రంథం భారమవుతుంది ; అందువల్ల ఆ ప్రయత్నం విర మిస్తున్నా—

కాగా, యీ రచనకో నాకు సహాయభూతమైన ఒక పుస్తకాన్ని మాత్రం ప్రత్యేకించి ప్రశంసిస్తున్నా ; ఆ గ్రంథం - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు "సత్యమేవ జయతే" మొహరుతో 1969 వ సం.రం ప్రక టించిన Archaealagical Series No - 26. "బౌద్ధ దర్శనము"!

అది-అల్లా టప్పా గ్రంథం కాదు సుమండీ! శ్రీ ఎన్. రామేశన్. ఎం.ఏ., ఐ.ఏ.ఏస్., డైరెక్టర్ పురాతత్వశాఖ ఆం. ప్ర. ప్రభుత్వం, హైద్రాబాద్ - వారి "Glimpres of Buddhism" కు "శిరోమణి, ఆంధ్రబిల్హణ" శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారి తెలుగు అనువాదం;

జనరల్ ఎడిటర్ - శ్రీ మహమ్మద్ అబ్దుల్ వహీద్ ఖాన్ ఎఫ్. ఆర్. ఎస్. (లండన్) Director of Arehaeology & Museums.

సదరు గ్రంథానికి-అప్పటి విద్యామంత్రి శ్రీ పి వి. నరసింహారావు గారు (25-1-1969 న) "అభిప్రాయం" యిచ్చారు; ఉస్మానియా విశ్వ విద్యాలయం చరిత్ర, పురాతత్వశాఖల ప్రొఫెసర్యులు శ్రీ రాయప్రోలు సుబ్రహ్మణ్యంగారు (15-11-1968 న) "పీఠిక" వ్రాశారు; ఆం.ప్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి పాయిగారు (1-3-1961 న Glimpres of Buddhism కు "తొలిపలుకు" వ్రాశారట! యీ గ్రంథానికీ"Opinion" యిచ్చారు. ఆం.ప్ర.ప్ర. విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి గారూ "Opinion" యిచ్చారు!

ఇన్ని యోగ్యతలూ, ఎంతో గొప్ప హోదా వున్న సదరు "బౌద్ధ దర్శనము" నాకు "సర్వదర్శన" మైంది మహాప్రభో!

ఇందుకు వారందరికీ నా వందనాలు.

సత్యాన్వేషిగా, రాగ ద్వేష రహితంగా నేను చేసిన యీ కృషిలో "బుద్ధుడు చారిత్రక వ్యక్తికాడు" అను నిర్ణయానికి వచ్చా! నా నిర్ణయం ఒప్పో తప్పో తేల్చుకోవలెననే కుతూహలం కూడా వారుంది. అందుచేత, విద్యార్థులు, విద్యాధికులు, విజ్ఞానవంతులు, విజ్ఞానపీఠాలవారు, పురాతత్వ శాఖవారు, విశ్వవిద్యాలయాలవారు, చరిత్రకారులు, బుద్ధ చరిత్రకారులు, బౌద్ధులు హేతుబద్ధంగా యీ చారిత్రక సత్యాన్వేషణ కొనసాగించాలని కోరుకుంటున్నా-కాగా, యీ నా రచనను పూర్వపక్షంచేసి, "గౌతమ బుద్ధుడు చారిత్రకవ్యక్తి" అని సహేతుకంగా, సప్రమాణంగా నిరూపించిన వారికి రూ. 1.116/-లు సమర్పించి, సన్మానిస్తా!

కాగా, నా నిర్ణయమే సరైనదైతే వారు నాకేం చేస్తారు ? అనే ప్రశ్న వున్నది సుమండీ!

విజయవాడ,
1-2-1983.

స. జ స. శ్రీ
శ్రీ ఈశ్వరప్రభు

విషయసూచిక

పూర్వభాగం - 1

1. అక్షరలక్షల - ఆదేళాటి 17
2. బుద్ధుని శరీరావశేషాలు 22
3. చరిత్రకారులకు ఆదర్శాలు 24
4. బుద్ధం శరణం గచ్ఛామి ! 25
5. బై బిలులో జలప్రళయం 25
6. "ఎవరికీ తెలీని బుద్ధ భగవాన్" 27
7. అలెగ్జాండరుకు - అదృశ్యాలైన బౌద్ధులు 28
8. కుటిలుడు - శనక్కాయలవాడు 29
9. మనచరిత్ర రచయితలలో ఆద్యుడు మెగస్థెన్స్! 32
10. అశోక - మీమాంస 33
11. దలై లామోపాఖ్యానం 34
12. బ్రాహ్మీ - కాదు - మాగధి 38
13. కాలమానాల గమ్మత్తు 42
14. బౌద్ధ పార్టీ (మత) పునాదిరాయి-దేవానాంప్రియ 45
15. (1) జైనపార్టీ 47
16. జైనపార్టీ గప్పాలు 49
17. (2) అద్వైతపార్టీ (మతం) గుట్టు ! 55
18. శంకరాచారి 'మిస్టరీ' 56
19. శంకరాచారి జనన మరణాల బండారం ! 57
20. అడ్డబొట్టు అద్వైతపార్టీ - సాపకుడు విలావుబొట్టువాడు ! 59
21. (3) ద్వైతపార్టీ సీనియారిటీ పాట్లు 60
22. (4) విశిష్టాద్వైతపార్టీ - సీనియారిటీ చేష్టలు 63
23. (5) పచ్చిబూతు (వల్లభ) పార్టీ సీనియారిటీ 64
24. పార్టీ (మత) ల ఫిరాయింపులు 64

25. వైదిక దస్త్రాల సీనియారిటీ 67
26. ఆదాం పార్టీ (మతం) గ్రూపుల సీనియారిటీ 69
27. వైదిక సాహిత్య కాలమానాల పిచ్చంకెలు 74
28. వైదిక కాలమానాల వెఱంకెలు 76
29. క్రీస్తు (శక) మానాల ట్రిక్కు 77
30. శకాల చమత్కారం 79
31. కులాల కుళ్ళు - చ. కారుల చెక్కుళ్ళు 81
32. బ్రహ్మ ప్రసవించాడట ! 83
33. పంచమ కుల వుత్పత్తి 84
34. నేటి - బ్రాహ్మలెవరట? 85
35. "అంటరాని వాండ్రు" 86
36. గొంగట్లో బొచ్చు – ప్రక్షిప్తమా ? 88
37. (1)రామాయణం-సూర్యవంశ క్షత్రియులచరిత్రా? 88
38. (2) భారతం: చంద్రవంశపు రాజుల హిస్టరీ? 90
39. (3) భాగవతం - శ్రీకృష్ణ దేవుని చరిత్రా? 92
40. ఇతిహాసాల కాలాల జోస్యాలు 93
41. పురాతనాలకు-పుక్కిటి పురాణాలప్రామాణికాలా? 95
42. కాల మాన భంగాలు 99

పూర్వభాగం - 2

1. ప్రతి గీతా చరిత్రా ? 106
2. యానాలు - మానాలు 111
3. యానాలు - వాని మానాల జాబితా 112
4. హీనయానం - మేలిమి తుపకా ? 115
5. బౌద్ధుల - ప్రథమ దస్త్రాలు 117
6. త్రి-పిటకాలు బుద్ధుని రచనలు కావు 120
7. మరికొన్ని మాగధీ గ్రంథాలు 124
8. సుత్త నిపాతం చెత్త కపిత్తం 126

9. జాతక కథలూ, బ్రహ్మదత్తుడూ చూపూ 129
10. వైదిక సాహిత్యంలో బుద్ధుడు 131
11. బోధకు బోధి – దేవానాంప్రియ బాధి 136
12. సింధు నాగరికత - వేదం ? 141
13. "సింధు లిపికి ఆంధ్రుని విశ్లేషణ" 144
14. సింధు నాగరిక ఛేదనం 147
15. నోటి బుక్కులు - ఆత్మల ప్రేలపు 154
16. మధ్య యాన సాహిత్యం 158
17. లలిత విస్తరం - బుద్ధ పురాణం ! 160
18. అశ్వఘోష్ బుద్ధ పురాణం 162
19. మహాయాన పురాణాలు 166
20 బుద్ధుడు లేకుండా బుద్ధమతం సంభవమా? 178
21. సుమేధ బ్రాహ్మడి అవతారాల కథలు 183
22. అవతార కథలు - ఆదిబౌద్ధుల భిక్షే 186
23. సు. బ్రా. కొన్ని అవతారాల కథల సంగ్రహం 187
24. సుమేధ బ్రాహ్మడి మరికొన్ని -
అవతార కథల మజా ! 191
25. బోధి సైతాన్ - దేవదత్తుడు ! 200
26. స్త్రీలపట్ల బుద్ధుల సిర్లీ బూతులు 203

ఉత్తరభాగం - 1

1. గౌ. బు. చరిత్రకు ఘరానా ప్రామాణికాలు 210
2. గౌతమ బుద్ధ పురాణం! గమ్మత్తుల కుంభకోణం 214
3. సుమేధ బోధిసత్వుని చిపరి అవతార నిర్ణయం 218
4. సిద్ధార్థి జననం 224
5. ఏడడుగులు - సప్తపది 226
6. అసితముని జ్యోతిష్కం 228
7. నామకరణం - జాతకర్మ 231

8. దేవుళ్ళ బొమ్మలు - సిద్ధాంతికి ప్రాణాధారమ్ములు 223
9. విశ్వామిత్రుల వీధిబడి(లో) వినోదం 224
10. లిపి లేదు 226
11. జల్సా జీవితం 227
12. గరం గరం సంసారం 228
13. పలాయనం ఫార్సు 233
14. త్రికాలజ్ఞాని - తిక్కశంకర యత్నాలు 238
15. సుజాత బంగారు పాత్ర! 241
16. తుది ఘట్టం 244
17. మారుని యుద్ధ ప్రకటన 245
18. మార-సిద్ధారుల గోర సంగ్రామం 247
19. భూగోళం బోనెక్కింది(ట)! 248
20. జయగేయం 250

ఉత్తరభాగం - 2

1. 7 దినాల డైరీ 251
2. తపుస్సు. భల్లిక సభ్యత్వాలు 252
3. మొదటి ఉపన్యాసం : మృగాలకు స్పెషల్ ! 253
4. ఏహి భిక్ష్మా - దేహి భిక్షం ! 254
5. అడుక్కుతినేవాళ్ళ ఆదిమ సంఘస్థాపన 258
6. భిక్ష్మాలు - దొంగలు 260
7. గారడీతో బురుడీ 261
8. పార్టీ ఫిరాయింపుదార్లకు - పదవుల యెర 262
9. కపిల వస్తు నగర క్యాంపు 262
10. బొంబితో వైకుంఠ యాత్ర 264
11. బెడిసికొట్టిన జ్యోతిష్యం 265
12. దేవదత్తునిపై బార్జి షీటు 265
13. విందులు - బహుమతులు 267

14. ఆకాశవాహనం 267
15. బోధితలల బుద్ధమ్మలు 268
16. "ఎంత వారలైన - కాంత దాసులే!" 268
17. పతిత పావనం 269
18. బహు జన్మల వాదానికి బౌద్ధం పునాది 270
19. పాద సాముద్రికం 271
20. మామ దావు చెప్పిన మహా జ్యోతిష! 271
21. బుద్ధుడు జోగికాడు; రాజ భోగి ! 272
22. అంబపాలి విందు - బుద్ధునికి పసందు! 273
23. మారుని దూతరికం 275
24. ఆనందుని కోతలు 276
25. పంది మాంసం విందు భోజనం 277
26. "గోమాంసం భక్షయే న్నిత్యమ్" 279
27. బుద్ధులది అహింసా సిద్ధాంతమా ? 282
28. బుద్ధుడు బోధగురువు కాడు 282
29. పేలిపోవుట (నిర్వాణం) ! 284
30. పెద్ద భూకంపం ! 286
31. 7 దినాల శ్రాద్ధ కర్మలు 287
32. గౌ. బు. ని అవశేషాలు లేవు 287
33. ద్రోణం వారి పౌరోహిత్యం 289
34. బూడిద దేవళాలు 290
35. ఖునికోరుల పతం 292
35. ఛాలెంజి 292

మనవి : ఈ పుస్తకంలో 225 నుంచి 234 పుటలు సంఖ్యలు మళ్ళీ వచ్చాయి! 282 కు బదులు 283 సంఖ్య, 284 సంఖ్య రెండు పుటల్లో పొరపాటు దొర్లింది! చదువరులు సహృదయంతో సవరించుకొన కోరుతున్నా. శ్రీ—

★ ఛా లెం జి ★

బుద్ధుడు చారిత్రక వ్యక్తికాడు

(పూర్వ భాగం)

ఆకర లకల - ఆదేశాలు

1) బుద్ధుని చరిత్ర వుళక్కి :-

"బుద్ధుని జీవిత చరిత్రకు సంబంధించిన విషయములు కొన్ని ప్రాచీన బౌద్ధ మత గ్రంథములలో లభించును; కాని, ప్రత్యేకముగా ఆయన జీవిత చరిత్రము వ్రాయబడలేదు."

- బౌద్ధ దర్శనము, 1 ఖండం, 1 భాగం, 1 పుట.

2) బుద్ధుని 600 ఏండ్ల అజ్ఞాతం :-

"విదేశీయులలో బుద్ధుని గురించి ప్రస్తావించినవాడు మొట్టమొదట "అలెగ్జాండ్రియా" వాడగు "క్లిమెంటు". అతడు క్రీ. శ. 2వ శతాబ్దం చివరలో బుద్ధుని గూర్చి వ్రాయుచు "హైందవులలో బుద్ధుని మతము ననుసరించువారు, అతని గొప్పతనమును అతిశయింపచేసి, దేవునిగా ఆరాధింతురు (గౌరవింతురు) అని వ్రాసెను." - బౌ. ద. 1.1.1-2.

3) ప్రత్యక్ష ప్రామాణికాల్లేవు :-

"బుద్ధుని జీవితమును గురించి "సుత్తనిపతము"లోని రెండు పద్య భాగములు, మరియు పూర్వసుత్తములలోని కొన్ని విషయములు తెలుపు చున్నవి; కాని, వివరముగా తెలుసుకొనవలెనన్న, తరువాత గ్రంథముల పైననే ఎక్కువ ఆధారపడవలసి వున్నది." - బౌ. ద. 1.1.2.

4) పరిగ సరుకు :-

"సింహళ చరిత్రను తెలుపు "దీపవంశ" "మహావంశము"లందు బుద్ధుని జీవితమును గురించి కొన్ని కల్పిత కథలు గలవు. "లలిత విస్తరము" అశ్వఘోషుని "బుద్ధ చరితము"ల వలన కూడ బుద్ధుని జీవిత చరిత్రకు సంబంధించిన కొన్ని అంశములు తెలియుచున్నవి. బౌద్ధమతము నందలి మూల గ్రంధములగు "త్రిపిటకము"లందు కూడ కొన్ని జీవిత విశేషములను గ్రహింప వీలగును." - బౌ. ద. 1.1.2.

5) తాలతో తప్పులు :-

ఇప్పుడు మనకు లభ్యములగు గ్రంథములలో "త్రిపిటకములే" అతి ప్రాచీనములు, ప్రామాణికములునై యున్నవి. బుద్ధుని పూర్వ జీవిత మును గురించిన "జాతక కథలు" కూడ బుద్ధుని (వర్తమాన) జీవితమును గురించి కొంత తెలియ చేయుచున్నవి. "దీఘనికాయము" నందలి 14వ ప్రసంగమైన "మహాపదన సుత్తాంతము" వలన అది బుద్ధుని గూర్చి తెలుపు ప్రాచీన తమ గ్రంథమనియు, బుద్ధుని స్వీయ చరిత మనియును తెలియుచున్నది. - బౌ. ద. 1.1.1.

బుద్ధుని జీవితాంశములను పరస్పర వ్యతిరేకముగా చెప్పు పెక్కు గ్రంథములు కలవు. - బౌ. ద. 1.1.2.

6) నోటి బుక్కల బూటకాలు :-

త్రిపిటకములు "ఒకరి ముఖము నుండి మరియొకరి ముఖ ముకు మార్చబడి పఠింపబడుచు వచ్చి చివరకు క్రీస్తు శకము

సుమారు 80 సంవత్సరముల కాలములో వ్రాయబడెను; అది సింహళ రాజైన "వత్తగామిని" రాజ్య శాసన కాలము." - బౌ. ద. 2.1.75.

"ఈ మూడు పిటకములు, వానిపై వ్యాఖ్యానములు పూర్వకాలమునందు గొప్ప మేధావులైన భిక్షుకులు మౌఖికముగా ఉపదేశించిరని "మహావంశము"లో చెప్పబడినది; కాని, ప్రజలు ప్రాచీన సంప్రదాయ సిద్ధములైన ఉపదేశములను అతిక్రమించుటను ఆ భిక్షుకులు గమనించి, వారందరు ఒక చోట చేరి ఆ మహా సిద్ధాంతములను స్థిరముగా నిలుపు ఉద్దేశముతో వానిని పుస్తక రూపములో వ్రాసిరి." - బౌ. ద. 2.1.76.

7) పిట్ట కతలు - పట్టిన దుర్గతులు :-

"త్రిపిటకములో 2వదైన సుత్తపిటక మందలి చివరి భాగమైన "బుద్ధక నికాయ" మందలి 16 పుస్తకములలో ఒక పుస్తకమే యీ జాతకములు; ఇటువంటివి 547 కథలు కలవు." - బౌ. ద. 1.2.43

"బౌద్ధుల కత్యంత ప్రధాన గ్రంథములగు త్రిపిటకములలోనే యీ జాతక కథలు కలవు...." వీనిలో "కొన్ని శృంగార కథలు" కూడ కలవు; కాని, యీ యన్నింటి యందును బోధిసత్వుడే నాయకుడు."

- బౌ. ద. 1.2.44.

"అజంతా యందలి కొన్ని జాతక కథలు ఆర్యశూరుని జాతకమాలనాధారముగా గొని చెక్కబడినవి; మరికొన్ని అవదాన వాఙ్మయములోనివి. ఇంకా కొన్ని సుత్త పిటకములోని జాతక కథలు. ఆంధ్ర శిల్పులు అద్వితీయ ప్రతిభ కల్గి అమరావతి, నాగార్జున కొండలయందు, ఏ గ్రంథము గుడ ఆధారము గొనక కథలకు స్వతంత్ర రూపముల నొసగిరి."

బౌ. ద. 1.2.45.

8) ఆకాశరామన్న ఆదేశాలు :-

"అశోకుడు క్రీ. పూ. 274వ సం.లోనో, లేక 73వ సం. లోనో సింహాసనమును అధిష్ఠించిన తరువాత దాదాపు 48 సంవత్సరములకు

ఆయన పట్టాభిషిక్తుడై ఆప్పటి నుంచి 36 లేక 37 సం.లు పరిపాలన సాగించెను.

"ఆశోకుడు రాజ్య పాలనకు వచ్చిన తరువాత 13 లేక 14వ సం.లో 14 శిలా శాసనములను, రెండు కళింగ శాసనములను యెనిమిది చోట్ల స్థాపించెను...ఇవిగాక 10 స్తలములలో "మైనర్ రాక్" శాసనములు రెండు చెక్కబడినవి. ప్రసిద్ధి కెక్కిన 7 స్తంభముల శాసనములు వివిధము లగు 6 స్తలములలో కనిపించుచున్నవి. ఇక చిన్న చిన్న శాసనము లనేకము దేశ మంతటను విస్తరించి వున్నవి." - బౌ. ద. 2.1.112.

9) శ్రమణులు బౌద్ధులు కారు:-

"నేను ఆత్మ కలదని వొప్పుకొన్నచో బ్రాహ్మణుల, శ్రమణుల మతము ప్రకారము ఆత్మ శాశ్వతమైనదని నీవు నిర్ణయించుకొందువు; ఒకవేళ నేను "ఆత్మలేదు" అని చెప్పినచో, మరికొందరు బ్రాహ్మణుల, శ్రమణుల మతములవలె "సర్వమున్ను నశ్వరమైన"దను సిద్ధాంతమును నీవు నమ్మెదవు" - అని "వచ్ఛగొత్త" పరివ్రాజకునికి బుద్ధ భగవానుడు చెప్పాడు" బౌ. ద. 2.2.156.

10) శిల్పాల చేతబడి :-

గాంధార శిల్పము ( ) నందు బుద్ధిని మూర్తి చెక్కబడి నందుచేత, అప్పటికి బుద్ధుడు దేవుడుగా పూజింపబడుచున్నట్లు తెలియు చున్నది; ఇట్లు బుద్ధుని మూర్తిని చెక్కుట మహాయాన బౌద్ధవ ప్రాభ వము వలననే జరిగినది. అంతకు పూర్వకాలమునందలి బౌద్ధ శిల్ప కళా ఖండములైన సాంచీ, బారహుత్ మొదలగుచోట్ల భగవానుని చూపుటకు కమలము, ధర్మచక్రము మొదలుగాగల చిహ్నములు చెక్కిడివారు. - బౌ. ద. 2.1.120. ఆంధ్ర శిల్పులు స్వస్తికము గుర్తు చెక్కివారు. - బౌ. ద. 1.1.5.

11) సంస్కృత బౌద్ధం :-

మహాయాన మతమునందలి శాస్త్ర గ్రంథములు, ధేరవాదము (హీనయానము)లో వలె ఒక పరిపూర్ణ శాఖగా నభివృద్ధి చెందలేదు.

"మహాయానములోని గ్రంథములు సంస్కృత, టిబెటన్, చైనా, జపాను భాషలలో వ్రాయబడినవి. కొన్ని గ్రంథము లు అనువాదములుగనే మనకు లభ్యమగుచున్నవి: వాని మూలము లు మనకు లేవు."

- బౌ. ద. 2.1.117.

12) వజ్రగింజలో బియ్యపు గింజ :-

"నిరంజనా నదీ తీరమునందు ఆ రాత్రి "ఉరువేల"లో బోధి వృక్ష మూలమందు సిద్ధార్థి కనుగొన్న సత్యమేది?" - బౌ. ద. 2.2.154.

13) గురువుకు పంగనామాలు :-

"క్రైస్తవ మతమునందు ఏసుక్రీస్తు బోధించిన బోధలు తరువాత కాలములో "సెయింట్ పాల్" మహాత్ముడు కాథలిక్ చర్చ్‌ను స్థాపించి కొంతవరకు భిన్న మతమును ఉపదేశించిన క్రమమున్ను వేరువేరుగా నున్నట్లే, బుద్ధ భగవానుడు సొంతముగా చేసిన బోధలు, ఆయన తరువాత బౌద్ధ మతమునందు వచ్చిన ఆచార వ్యవహారములన్ను వేరువేరుగా నున్నట్లు గ్రహింపనగును." - బౌ. ద. 2.2.154.

14) స్వార్థం - పరమార్థం :-

"హీన యానములో మానవుడు తన నిర్వాణమునకై ప్రయత్నించును; కాని, మహాయానమున ఆర్హతులు మానవులందరి నిర్వాణమునకై ప్రయత్నింతురనియు కలదు; ఇదియే హీన (మహా)యానములలోని ప్రధాన భేదము." - బౌ. ద. 2.2.168.

15) బడాయి బచ్చా! :-

బుద్దుడు కూడ నిర్వాణమును గురించి ప్రత్యక్షముగా నేమియు చెప్పలేదు." - బౌ. ద. 2.2 164.

కాని, నిర్వాణానికై 548-551 జన్మలెత్తాడు! అఖరికి ఆ కిటుకు చెప్పకుండనే చచ్చాడు! అదే (దానినే) "మహాపరినిబ్బనం"అన్నారు:-శ్రీ.

బుద్ధుని శరీరావశేషాలు

బుద్ధుని శరీరావశేషములు, బంగారు పుష్పములతో నీచైత్యము (నాగార్జునకొండ - మహాచైత్యము)నందు కనుగొన బడినవి. ఇందు బుద్ధుని శరీరావశేషములే కలవనుటకు ప్రమాణముకు 'బ్రాహ్మీలిపి'లో క్రీ. శ. 2వ శతాబ్దియందు ప్రాకృత భాషలో "సమ్య సంబుద్ధ సధాతువ పరిగహీతస అమ్హ చేతియ" అని వ్రాయబడిన శాసనము వలన స్పష్ట మగుచున్నది." - బౌ. ద. పుట 4.

* "బుద్ధుని శరీరము, చర్మము, మాంసము, నరములు, కీళ్ళ యందుండు ద్రవ పదార్థము ఏదియు మిగులకుండ కాలిపోయెను; బూడిద గాని, పొగగాని లేకుండెను." - బౌ. ద 41 పుట.

* "ద్రోణుడను బ్రాహ్మడు బుద్ధుని శరీరావశేషములను 8 భాగములుచేసి....విభజించెను. - బౌ. ద. 1 ఖం. 41 పుట.

16) అహింసా పరమో ధర్మ :-

భిక్షువులు—"కొన్ని పరిస్థితులలో మాంసము, చేపలు మొదలగు వానిని కూడ తినవచ్చునని అంగీకారము అధికారులు తెలియ చేసిరి."

- బౌ. ద. 3.1.186.

17) "లంజదిబ్బల" రూల్స్ :-

"పరివ్రాజిక యెంత ముసలిదైనను భిక్షువునందు గౌరవము కలిగి యుండవలెను; కాని, భిక్షువు భిక్షణీయందు ఎట్టి గౌరవము చూపనవసరము లేదు.

"పరివ్రాజిక భిక్షువునకు యెదురు తిరగకూడదు." అని "భిక్ఖుని పతిమొక్ఖ" నిబంధనలు. బౌ. ద. 3.1.168.

18) పూ జారులు :-

"బౌద్ధ మతమునందు ఎట్టి మూఢ విశ్వాసములు లేవు!
బుద్ధుడు భగవంతుడు కాడు;
బౌద్ధమతావలంబి దేవుని పేరెత్తడు" - 4 ఖం. 207 పు.

* ఉత్తరమున బౌద్ధమతస్థాపకుడైన బుద్ధుడు భగవంతుడుగా ఆరాధింపబడెను; అప్పుడు భిక్షువు పూజారుడయ్యెను; బౌద్ధ స్తూపకము (దిబ్బ) దేవాలయముగా మారెను. - బౌ. ద. 4.212 పుట.

అపుడు ఆ పార్టీ యెంత ముదనష్టంగా రూపొందెను; అందుకు కిందివే ఉదాహరణలు!

1) "మా భిక్షువులు లజ్జా విహీనులై, గుణహీనులై, దుర్గర్వముచే, కోపముచే కన్నులు మూయబడినవారై, మద్యపానముచే మదించి యుందురు. వారు బుద్ధ భగవానుని పేర బౌద్ధులమని చెప్పుకొనుచు, గృహస్థులవలె భార్యతో, పిల్లలతో సంసారము చేయుచు, కేవలము గృహస్థులకు సహాయము చేయుచుందురు.

- (రాష్ట్రిపాల పరిపృచ్ఛము) బౌ. ద. 2.2.132.

[బుద్ధులు గృహస్థులకు ఎలాంటి సహాయము చేసేదీ "లామాల" వర్తన తిరుగులేని సాక్ష్యం!]

2) "భిక్షో! మాంస నిషేవణం? = మాంసమును తిందువా భిక్షు?
కిముచితం కింతేన మద్యంవినా? = మాంసమేల? మద్యము లభించనప్పుడు?
మద్యంచాపి తవప్రియం? = మద్యము తమ కిష్టమా?
ప్రియమహో వారాంగ నాభిస్సహా! = ఇష్టమే వెలవెలదియు సహా!
వారస్త్రీ రతయే కుతస్తవ ధనం? = వార వనితకు విత్తమివలయు గాదె?
ద్యూతేన చౌర్యేణ వా! = దొంగిలియొ, జూదమాడియొ, దోచుకొత్తు!
చౌర్యద్యూత పరిశ్రమోZ పిభవతో? = అంత నిపుణులో జూద చౌర్యముల తమరు?

భ్రష్టస్య కావాగతిః ? = ఏ చెడుగుకేని భ్రష్టుడు వెనక బడునెఁ?
(కాళిదాసు బోధలు) = (- నా అనువాదం.)

చరిత్రకారులకు ఆదర్శాలు

చరిత్రలు—ట! టట! అట! అవొచ్చు! కావొచ్చు!లతో చెక్కు కూడదు! సందేహ రహితంగానూ, సత్యాన్ని సాక్షాత్కరించేదిగాను వున్నదే చరిత్ర (హిస్టరీ)! "నేపాలులో అవున్నయ్‌ట! చైనాలో యివున్నయ్‌ట! జపాన్‌లో అవీ యివీ వున్నయ్‌ట! సింహళంలో మహా చెడ్డ దృష్టాంతరా లున్నయ్‌ట! రైస్ డేవిడ్ రాసింది! రాహుల్‌జీ వూహించాడు! రోమిలా థాపర్ రూఢి చేశాడు!" "విస్పన్న చెప్పాడు కనుక అది వేదమే" అనుకునే స్వబుద్ధి శూన్యత చరిత్ర కారులకు తగదు—ఆ ధోరణి చారిత్రక సత్యాన్వేషణకు పనికిరాదు!

ఆ యా దేశాల్లో లభించిన ఆధారా లేవిఁటిఁ ఆ పెద్దలు చూపిన సాక్ష్యాలు - సామగ్రి యేవిటిఁ అనేదే ప్రధానం! అంతే తప్ప! వారి ఒడ్డూ, పొడుగూ, లావూ, బరువూ, భాష. పాండిత్యం, దూరం, భారం ప్రామాణికం కాదు; అదే సందర్భంలో వారి ముందు వీరెంతఁ వీరిముందు వారెంత- వారీ వీరీ ముందు మన మెంతఁ "పాపోహం, పాప కర్మాహం, పాపాత్మా, పాప సంభవఃఁ అనుకొను అల్ప భావమూ తగదు - అహం కారమూ కూడదు!

"రవికి మరుగైన గొందిని దివియ ప్రకాశింప చేయదే
కొండొకచోఁ"

2వ

బుద్ధం శరణం గచ్ఛామి ?

బుద్ధుడు అనబడుతున్న సిద్ధార్థుని వరఫ్ సర్వార్థ సిద్ధుని జీవితచరిత్ర ఆయన శిష్యులుగాని, ఆయనతో పరిచయం వున్నవారుగాని, కనీసం ఆ కాలంలో ఆయన్ను యెరిగి వున్నవారుగాని చెప్పలేదు.

"ఈ దేశానికీ. యీ దేశానికి పడమటగా వున్న దేశాలకీ క్రీ. పూ. 3000 సం.ల నాటికే రాకపోకలు, లావాదేవీలు వున్నట్టు మెహంజొదారో, హరప్పాలలో లభించిన (పురాతన) వస్తువులు స్పష్టికరిస్తున్నయ్!" అని పురాతత్వ శాఖవారు, పరిశోధకులు, చరిత్రకారులు స్థిరీకరిస్తున్నారు! కాగా, సదరు మెట్టదారి చుట్టరికం అంతకుముందు లేదని గాని, అది బుద్ధుని జీవితకాలం నాటికి తెగిపోయిందనిగాని అనలేం! కాగా, ఆ తెగిపోయిన చుట్టరికం అలెగ్జాండరు రాకతో పునరారంభమైంది - అనటానికి ప్రాకృతిక, అప్రాకృతిక ఘటనలు కూడా లేవు.

పారసీక చక్రవర్తి కైరస్ (Cyrus) క్రీ. పూ. 559-529 సం.ల వాడట! ఆయన పాలన తూర్పు హద్దు హిందూదేశమట! ఆ తర్వాత వాడైన దరియస్ (Darius) 1. తూర్పుహద్దు 'రాజపుటాన'ట! అతని కుమారుని పాలన పశ్చిమోత్తర హిందూదేశమట! వీరు క్రీ. పూ. 6-5 శతాబ్దాలనాటి పారసీక ప్రభువులు! కాగా, చరిత్ర జనకుడు అనబడుతున్న "హిరో డోటస్" దరియస్ (దర్యావేషు) 1. నాటివాడట!

పై ఉదాహరణలు ఈ దేశానికి పడమటి దేశాలతో సంబంధ బాంధవ్యాలు పోలేదు, తెగిపోలేదు - అనటానికి సప్రమాణాలు !

బైబిలులో జలప్రళయం

పై బాంధవ్యానికి ప్రతిబింబకం పకే ఒక్కటి కన్పిస్తోంది. అది పాత బైబిలు దస్త్రంలోని 39 పుస్తకాలలోనిదైన ఆదికాండ అను పుస్తకం

లోని 7వ ఆధ్యాయం 11వ నిబంధన లగాయితు. 8వ ఆధ్యాయం 13వ నిబంధన వరకు వున్న జలప్రళయం!

ఆ జల ప్రళయం - బైబిలు కవుల లెక్క ప్రకారం సృష్ట్యాది (సృష్టి - సృష్టికి అదీ తప్పు ఊహలు!) 1656వ సం. 2వ నెల, 17వ దినం ఆరంభం! కాగా, అది 1657వ సం. ఒకటో నెల, మొదటి దినం సమాప్తంట!

సరుకు 313 దినాల వరదలో- నోవా (Nooh) అను ప్రాగుబోతు పెద్దమనిషి చితిసారకపు కొయ్య (Goplerwood) తో తయారు చేయించుకున్న 300 మూరల పొడవు, 50 మూరల వెడల్పు, 30 మూరల యెత్తుగల నావలో భద్రపరచబడిన నేటి భూ-ప్రపంచ జీవుల జంటలు - బీజాలు (విత్తనాలు), (బైబిలు రచయిత తప్పు) మిగతా యావత్తు నాశమైనాయిట!

ఆదికాండ 5వ అధ్యాయం 3వ నిబంధన లగాయితు 26వ ఆధ్యాయం 32వ నిబంధన వరకు వున్న ప్రవక్తల ఆయుర్దాయాలు, ఆ తర్వాత చెప్పబడ్డ కాలమానం ప్రకారం సరుకు వరద యీ 1982వ సం.రం నాటికి 4622 ఏళ్ళనాడు వచ్చినట్టు!

ఆ వరద యెంతటిది, భూమ్మీద 15 మూరల యెత్తట!

ఆకాశం కిందవున్న (భూమ్మీది కాదు సుమా) పెద్ద పర్వతాలు అన్నీ మునిగిపోయాయిట! పక్షులు, పశుపులు, పాకు పురుగులు, మృగాలు, మనుషులు, సమస్త శరీరధారులు ఆ వరదలో చచ్చిపోయారు (ఆదికాండ 7.19-21)ట!

సరుకు వరద వచ్చిందో రాలేదో వొడిచేద్దాం. 15 మూరల యెత్తు వరదలో భూ ప్రపంచం మొత్తం మునిగిపోతుందని భూగర్భ శాస్త్రవేత్తలు అంగీకరిస్తారా; అలా మునిగిపోయిందని ఆ గర్భదేశ చరిత్రకారులు ఆమోదిస్తారా;

ఆ వరదకాక, గౌతమ బుద్ధుని కాలంనాటికి ప్రాచ్య, పాశ్చాత్య దేశాల మధ్య సంబంధాలు తెగిపోయాయనిగాని, అలా తెగిపోటానికి ఫలాని ఘటనలు కారణమనిగాని చెప్పగలరా?

క్రీ. పూ. 3000 సం ల నాటికి మన దేశానికీ, పడమటి దేశాలకీ వున్న రాకపోకలు, లావాదేవీలు విచ్ఛేదం అవటానికి ఆ తర్వాత ఏప్రాకృత, అప్రాకృత, నైసర్గిక ఘటనలు సంభవించలేదు; కాగా, తత్సంబంధాలు హెచ్చు కావటానికే తదువరి క్రమేపీ అవకాశాలు హెచ్చాయ్!

"ఎవరికీ తెలీని బుద్ధ భగవాన్"

క్రీ. పూ: 551-529 సం.ల మధ్య కైరస్ పాలనంటున్నారు! 'ఆ కాలంలోనే బుద్ధుని జీవిత మారంభం' అంటున్నారు!

అహాష్వేరేషు (Ahasuerus) "హిందూదేశం మొదలు, కూషు దేశం వరకు వున్న 127 సంస్థానాల్ని పాలించినట్టు పాత బైబిలులోని 17వ పుస్తకం (ఎస్తేరు) 1.1 వెల్లడిస్తోంది!"

కైరసు కుమారుడు కాంబోజ – తూర్పున సంధునది, పడమట ఈజియను సముద్రం, దక్షిణాన ఈజిప్టు (ఐగుప్తు); ఉత్తరాన రుషిక (రష్యా) పొలిమేర మధ్యస్త దేశాల్ని జయించి, పాలించినట్టు ప్రాచీనదేశ చరిత్రలు చెపుతున్నయ్!

బుద్ధుడు జీవించిన కాలంలో మన దేశానికీ, మధ్య ప్రాచ్యానికే కాదు, మన దేశానికీ దేవలోకానికీ సరాసరి రాకపోకలు, లావాదేవీలు, సంబంధ బాంధవ్యాలు వున్నట్టు బు. చ. (బుద్ధ చరిత్ర)కావులు పెద్దక్షరాలు రాశేశారు:

అంతేకాదు: బుద్ధదేవుడు (భగవాన్) అదృశ్యం అయ్యేవాట్ట: అకాశ మ్మీద నడిచేవాట్ట! దివ్య దృష్టి, దివ్య శ్రవణం, దివ్య (సర్వ) దర్శనం, దివ్యజ్ఞానం ఇత్యాదివగైరా అనూంచాపతు సత్తాలు (సిద్ధులు)-మహిమలు (Glorys) గలవాట్ట! ఇంద్రజాల, మహేంద్రజాల, తక్కు, తమార,

గోకర్ణ, గజకర్ణ, గోంగూరకర్ణ - వెరశి 500 అద్భుతాలు (Miraeles), ఉరువేల కస్సప, నదికస్సప, గయకస్సప (కశ్యపు)లను శిష్యులుగా ఆకర్షించటానికై చేశాట్ట! మన పూర్వజన్మ వృత్తాంతాలతో సహా తన 547 (చైనా బౌద్ధ మానాన 550) పూర్వజన్మల్లోని, యావద్విషయాల్నీ పూసగుచ్చినట్టు చెప్పేవాట్ట! చెప్పేశాట్ట!

ఇంతగా (దగా) పేరు మోసిన అనాటి ఏకైక జగదేక మహా మహుని గురించి, ఆ కాలంలోని అప్రాచ్య, ప్రాచ్య రాజ్యాలకుగాని, రాజ్యాధిపతులకుగాని, వ్యాపారస్తులకు, కనీసం యాత్రీకులకుగాని, దేశ దిమ్మరులకుగాని, బైరాగులకుగాని మాట మాత్రంగానైనా యెందుకు తెలప(లే)దు? తెలిస్తే - ఆ కాలంలోని యే విదేశీయుడైనా 'అధమపక్షం బుద్ధుని పేరైనా' యెందుకు ప్రస్తావించి వుండడు?

చెప్పాలి మరి బు. చ. కారులు!

అలెగ్జాండరుకు-అదృశ్యాలైన బౌద్ధులు!

క్రీ. పూ. 356-323 సం.ల వాడను అలెగ్జాండరు గ్రీసు దేశంలో పెరిగాడట! అనాడు గ్రీసు వేదాంతానికి పుట్టిల్లట! అలెగ్జాండరుకూ వేదాంత మ్చిచ్చి వుందట! ఆయన తనకు స్వాధీనమైన దేశాల్లోని ప్రజలు పూజించే దేవుళ్ళని, తానూ పూజించేవాట్ట! జెరుసలాంను జయించినప్పుడు అక్కడి యూదుల మతాధిపతికి సాష్టాంగ వందనం చేశాడట!

అలాంటి పిచ్చోడు మన దేశంలోని బౌద్ధ భిక్షువుల పేరు వింటే, వారి శ్రీపాద తీర్థం పానం చేయకుండా వుండేవాడా?

అలెగ్జాండరు సింధునదిని దాటి, ఆర్యావర్తాన్ని జయించినట్టు చెపు

తున్నారు। అయన మన దేశపు స్వాముల-గోస్వాముల తడాఖా (మహిమ) చవి చూచినట్టు కూడా చెపుతున్నారు!

అలెగ్జాండరు వెంట (1) క్రీటు ద్వీపవాసి నియార్కస్ (2) కాన్సంద్రియా కాపురస్తుడు అరిస్టోబోలస్ (3) ఐజానా ద్వీప నివాసి అనిసి క్రటస్ అను విలేకరులు కూడా మన దేశానికి వచ్చారట! కాగా, క్రీ. పూ. 600 సం.ల నాటి మగధపతి బింబిసారుని లగాయితు క్రీ. పూ. 232వ సం.ల నాటి 'దేవానాంప్రియ' వరకు యావన్మంది రాజులూ బౌద్ధులు/జైనులు అంటున్నారు. అలాంటప్పుడు - అలెగ్జాండరుగాని, అయనవెంట వేంచేసిన విలేకరులుగాని ఒక్క బౌద్ధుని/జైనుని చూచినట్టుగాని, కనీసం వాళ్ళ పేర్లు విన్నట్టుగాని లేదు! కారణం। ఆనాటికి బుద్ధ/జన పాత్రలు రూపు దాల్చక పోవటం కాదా।

కుటిలుడు-శనక్కాయలవాడు

చంద్రగుప్త(?) శూద్ర(?) మహారాజు(?)గారి అమాత్యశేఖరుడు, సర్వసైన్యాధిపతి, గురుదేవుడు-అని చెప్పబడుతున్న శ్రోత్రియుడు సదరు చంద్రగుప్త శూద్ర మహారాజుగారిని "వృషలా" (బానిసా) అను ముద్దు పేరుతో (బుద్ధిలేక) పిలుస్తుండేవాట్ట! యీ పిలుపు - ఆ తర్వాత కొన్ని శతాబ్దాల పిమ్మట పుట్టిన ముద్రారాక్షసుడు (ముద్రారాక్షస కవి) విని కవిత్వం కట్టాడట!

అర్థశాస్త్ర ప్రవక్తగా ముద్దర బడుతున్న సదరు శ్రోత్రియుడు ఆత్మాభిమాన రహితుడై తనకు కపటి (కుటిలుడు) అను అర్థం వచ్చే విధంగా, తన రచనకు "కౌటిల్య అర్థశాస్త్రం" అను పేరెట్టుకుని "మానాభిమానములన్ మాశ....సమానంబు" అనుకున్నాడా। ఆట్టి స్వాభిమాన శూన్యుడు, కుట్టికుంక చంద్రగుప్తుణ్ణి పట్టుకుని వృషలా (శూద్రా = బానిసా) అనటంలో ఆబ్బురంలేదు!

కాగా, ఆ పెద్దమనిషి పక్కా క్షత్రియుడు యెక్కవలసిన సింహాస నమ్మీద, పక్కా వృషలుణ్ణి కూచోపెట్టటంలో మాత్రం అబ్బురమే వుంది? ఆ చర్యతో "వర్ణాశ్రమ ధర్మం" వల్లకాటిపాలని లేదా?

(''పరోక్ష దేశ సమయే సర్వే జానాపి పండితాః,
తదనుష్ఠాన సమయే మునయోపి రపండితాః!''
ఈ కుటిల నీతికి కౌటిల్యుడూ కట్టుబడ్డవాడే!?)

ఇంత లోతుగా తెలిసిన మన చరిత్రకారులు...పుట్టుకచేత చంద్ర దాస. వృత్తిచేత చంద్ర రాజ-గా పిలవబడవలసిన అతను ఈ రెంటికీ భిన్నమైన (?, 4 గాక) మూడవ కులపు తోక (గుప్త) తగిలించబడి 'చంద్రగుప్త'గా యెందుకు పిలవబడ్డట్టు? అతని తండ్రి, తాత లెవరు? వాళ్ళ పేర్లేవిటీ? అతనికి ముర అమ్మా? అమ్మమ్మా? ఆ వంశం అద (మౌర్య) వంశంగా యెందుకు పేరు పడ్డది? క్రీ. పూ. 4_3 శతాబ్దాల్లో యీ దేశంలో మాతృ స్వామికం వుందా? ప్రచండ చండి శిఖండి మార్తాండు డనబడుతున్న ఆ పాఖండుడు, తన అర్థ శాస్త్రానికి "కౌటిల్యార్థశాస్త్రం" అను పేరు పెట్టుకోవటం ద్వారా తనను తాను కపటి (కుటిలుడు) అని కించపరుచుకున్నాడా? "కౌటిల్యార్థశాస్త్రం" అను పేరు పెట్టినవాతెవరు?

ఆయన బ్రాహ్మడా? వృత్తి రీత్యానా? గుణం రీత్యానా? పుట్టుక వల్లనా? ఏ బ్రాహ్మడు?

"దేవో, ముని, ర్ద్విజో, రాజా, నైశ్య, శూద్ర, బిడాలకః,
పశు, ర్మ్లేచ్ఛశ్చ, చండాలో దశవిప్రాః ప్రకీర్తితః"

అను గీటు ప్రకారం యే బ్రాహ్మడు?

కాగా, సదరు సనాతన పాషండ చండ ప్రచండుడు ఛస్తే _ తనకు శనక్కాయలవాడు (చాణక్యుడు) అని నామధేయం పెట్టుకుంటాడా? ఎవ డైనా పెత్తే వాడిని బూడిదచేసి, నీటకల్పి, దాహం పుచ్చుకుని ఉండడా? ఆయనకు నామకరణనాడు పెట్టిన నామధేయ మేవిటీ?

పక్కా చరిత్ర లనబడుతున్న శ్రుతి స్మృతి పురాణ ఇతిహాసాలను తిరగా బోర్లా పరిశీలించి చెప్పాలి మరీ చ. కారులు!

కాగా, నా శంకల్లో మరో కుశంక! యేదంటే:

"వాత్స్యాయనస్తు. కౌటిల్యో, విష్ణుగుప్తో, వరాణకః,
ద్రమిళః. పక్షిలస్వామీ, మల్లనా, గోంగుళోపిచ"

అని 'యాదవ ప్రకాశ' గ్రంధరాజం,

"వాత్స్యాయనో, మల్లనాగః. కౌటిల్యో, శ్వణకాత్మజః,
ద్రామిళః, పక్షిలస్వామీ, విష్ణుగుప్తోం, గుళశ్చసః"
అని 'హేమచంద్ర' ప్రవచనాలు:

వాత్స్యాయనుడు,కౌటిల్యుడు,విష్ణుగుప్త.వరాణకుడు/చణకపుత్రుడు, ద్రమిళుడు, పక్షిలస్వామి, మల్లనాగ, అంగళుడు - ఈ పేర్లవారందరూ వక్కరే - అని పై శ్లోకాల భావం!

పై పేర్లలోని చణకపుత్రుడే చాణక్యుడా: అవన్నీ వక్కరి పేర్లేనా: వారందరూ వక్కరేనా:

కౌటిల్యార్థశాస్త్రం 'విష్ణుగుప్త' రచన అని మరో సాక్ష్యం వుంది కదా:

ఈ సందేహాన్ని గ్రం థామభవాల ద్వారా తీర్చటం సాధ్యనూ : అసంభవమని మనవి చేస్తున్నా! కారణం: మన సాహిత్యం సమాదారం (చరిత్ర) కాదు: బంధ కబంధ ఛందో బంధ పుక్కిడి పురాణాల కవితా భాగోతం కాపడం! అందుకు మనం సిగ్గుపడవలసిన పన్లేదు - హెచ్చులకు పోయి హేతు మానపతను విసర్జించకుంటే చాలు!

మనచరిత్ర రచయితలలో ఆద్యుడు మెగస్టెన్స్!

"క్రీ. పూ. 306-300 సం.లలో గ్రీకు రాయబారి "మెగస్టెన్స్ చంద్రగుప్త దర్బారులో వున్నాడు; ఆయన ఆనాటి మన దేశ విశేషాలను 'ఇండికా' అను పేర 'నోట్స్' రాసుకున్నాడు!" అని అంగీరిస్తున్నారు!

కాగా, ఆ నోట్స్ ఒక గ్రంథ రూపంలో (మెయిలవడ) లేదట! వారు వారు తమ రచనల్లో "ఇండియాను గురించి మెగస్టెన్స్ ఇలా రాశాడు - అలా రాశాడు" అంటూ ఉటంకించిన ఉటంకింపులట! అవే మనకు ఆనాటి మన దేశ చరిత్రను తెలియ చేస్తున్న ప్రధమ సమాచార నివేదిక. (ఎఫ్. ఐ. ఆర్.)!

అలా మనకు లభ్యమైన ముక్కల్లో చాణక్యుడని పేర్పడ్డ సదరు "సచివ, గురుదేవ, సర్వ సైన్యాధిపతి"ని గురించిన ముక్క ఒక్కటీ లేక పోవటాని కారణ మేమిటి? చాణక్య పిట్ట కథో - కట్టు కథో అవటం గాక మరేమై వుంటుంది?

మెగస్టెన్స్ (Megasthenes) చతుర్వర్ణ ప్రసక్తి కూడా తేలేదట! [1] Philosophers (వేదాంతులు = పండితులు), [2] Huslandmen (ఆర్యులు = కృషీవలురులు) [3] Herdsmen (గోరక్షకులు = వైశ్యులు): [4] Artisans (శిల్పులు). [5] Soldiers (సైనికులు), [6] Overseers (పెత్తందార్లు), [7] Councillors and Assessors (సుంకరులు) అను 7 వర్గాలు (తరగతులు) వున్నట్టు రాశాడట!

దాన్నిబట్టి ఆలోచిస్తే ఆ నాటికి ఈ దేశంలో, యీ నాటిలాగా పుట్టుకనుంచే పుట్టుకొస్తున్న కుళ్ళు (కుల) వ్యవస్థ లేదన్నమాట! కాగా, అప్పట్లో ఏ వృత్తి చేసేవాణ్ణి ఆ వృత్తి పేర వ్యవహారార్థం (తాత్కాలికంగా) పిలుస్తుండేవారేమో? అలా పిలుస్తుండేవారు - అనేది కూడా రుజువవటం లేదు!

ఉదాహరణ :_

రాజరికం చేస్తున్న వ్యక్తి చంద్రరాజుగా గాక (చిన్నప్పుడు అమ్మో - అయ్యో పెట్టిన) చంద్రగుప్త పేరుతోను, బ్రాహ్మణుగా చెప్పబడ్తున్న వ్యక్తి కర్మగాగాక చాణక్యుడు/కౌటిల్యుడుగాను చెపుతున్నారు! అందువల్లనే ఆనాటికి జన్మబద్ధపు కులాలుగానీ, ఆ జిడ్డుకు గుర్తులైన శర్మ, వర్మ, గుప్త. దాసలుగానీ లేవు - అనే రూఢి అవుతోంది!

మరో విశేషం - చంద్రగుప్త పాలనకు దాదాపు 1-2 శతాబ్దాల నుంచే ఈ దేశపు ఉత్తరార్ధంలో (మన చరిత్రకారుల రచనల దృష్ట్యా) సివా: నేనా: అంటూ పోటీ పడుతున్న జైన, బౌద్ధ పార్టీలను గురించి కాని, ఆ పార్టీల స్థాపించిన వారసబడ్తోన్న వర్ధమాన(మహావీర), సిద్ధ (సర్వార్థసిద్ధ), బుద్ధ (గౌతమ బుద్ధ)లను గురించికాని మెగస్టెన్స్‌కి తెలపకపోవటం, తెలిస్తే వ్రాయకపోవటం - కారణమేవిటి? ఆ నాటికా పార్టీల-ఆ పార్టీల మూల పీఠాధిపతుల నామధేయాలు పుట్టకపోవటం కాదా?

కాక, మరో కారణం (కారణాలు) సాక్ష్యాధారాలతో సహేతుకంగా నెలవీయగలరా బు. చ. కారులు?

అశోక-వివాదాంస

ఇవ్వాళ మనం అశోకుని వంటున్న శాసనాలు, స్తూపాలు వగైరా 18వ శతాబ్దం వరకు "దేవానాం ప్రియ, ప్రియదర్శి"గా మాత్రమే చెప్పుకున్నారట! కారణం: అందు అశోకుని పేరు లేదట! ఆట్టి యెడ 19వ శతాబ్దంలో సింహళంలోని ఒక శాసనంలో "దేవానాం ప్రియ - అశోక" అను రెండు పేర్లు వున్నట్టు బయట పడ్డంతో - అప్పుడు, అశోక - ఆయన పేరనీ, "దేవానాం ప్రియ" ఆయన బిరుదమనీ సిద్ధాంతీకరించారట!

"సింహళ చరిత్రను తెలిపు "దీపవంశ, మహా వంశములందు" బుద్ధుని జీవితమును గురించి కొన్ని కల్పిత కథలు కలవు." - అని బౌద్ధ దర్శనము 2వ పుట చెబుతోంది!

"పిత్రతా శాసనం వివాద గ్రస్తం" అంటున్నారు – రాహుల్ సాంకృత్యాయన్ - "ఋగ్వేది ఆర్యుల్లో!"

ఏ శాసనాన్ని విశ్వసించేట్టు? ఏ గ్రంథాన్ని శిరసా వహించేట్టు? ఇక్కడ నాకు మరో డౌట్!

"సదరు ఏద్వనివాడు (అశోకుడు)" అను పేరు కూడా, ఆ పెద్ద మనిషికి నామకర్మనాడు, భూత భవిష్యత్ వర్తమానాలను భూతద్దాలతో చూచి, దైవజ్ఞులు 'డైరెక్టు'గా పెట్టింది కాదనీ, అన్నిల్ని చంపి, "ఓం శాంతిః" అన్న అసంతరమో, కళింగయుద్ధ జనిత వైరాగ్యంలో పుట్టు కొచ్చిన కరుణా సముద్రపు వుప్పెన తర్వాతనో, వంది మాగధ కవి గాయక యాజక యాచద 'శంబాలు' అయినకు అపాదించిన అదనపు బిరుదం (టైటిల్) అని నే నభిప్రాయ పడుతున్నా!

కాదనిగాని, అవుననిగాని రుజువులు వున్నవా? ఏవిటా రుజువులు?

దలైలా మోపాఖ్యానం

అయ్యా! మన (దేశాని)కి పేదరికం లేనివానిలో పిట్ట కతల, పిచ్చి కల్పనల కవిత్వం వకటి: అధికారంలో వున్న యే రాజో, ఆర్థికంగా బలిసి వున్న యే రంగవొ్ల ఉమ్మితే వక్కథ: తుమ్మితే పిక్కథ అల్లటంలో మన దేశవాళి కవి కేసరులకు సరితూగు వారు యీ ప్రపంచంలో పుట్ట లేదని గట్టిగా దాటొచ్చు! కాగా, సదరు ఘనతని యీ నాటికీ మన 'కలం ధాడులు' కాపాడుకుంటూ వస్తున్నాను!

అందుకు వుదాహరణ కింది [పిట్ట] కథ :

అ: నాటి మహేంద్రునిలాగా, ఇలనాటి ప్వర్గాధిపతి [దలై లామా] కొండొకనాడు గంపెడు చీకట్లో సదరు త్రివిష్టపం [టిబెట్టు] నుంచి, పెట్టే బేడా లంకించుకుని మన దేశానికి "మాం పాహి, మాం పాహి [నన్ను రక్షించండి, నన్ను రక్షించండి]" అ:టూ రావటం సంభవించిన తొలి దినాలు అవి! ఆయన గొప్పను గురించి రాయటానికి యేవీ లభ్యం కాలేదు కాబోలు మన కలంధారులకు ;

ఆకస్మాత్తుగా ఒకనాటి శుభ ముహూర్తాన ఆయన మహిమను గురించి మన దిన పత్రికల్లో గట్టు (బాక్సు) కట్టి, తాళపలాలంత అక్షరాలతో వేసిన విడ్డూరమైన సమాచారాన్ని చదివి 'డంగై' కంగుతిన్నా!

ఆ సమాచారం సారాంశం యిది :

"దైవాంశ సంభూతుడు! త్రివిష్టప దివ్య కామోప భోగాధినేత! అపర బుద్ధుడు! అహింసావ్రత మహాదీక్షా పరాయణుడు! తన పారాయణం నిమిత్యార్థం, పరివారం కుక్కుటములను పట్టుకుని (తిత్తీయుటకై) సజీవంగా ఉష్ణోదక భాండాల్లో స్నానం చేయించటం చూదాడట! కరుణ 'క్యావ్' మనగా, దయ దడదడ లాడగా చలించి స్థలించాడట!"

ఆ వార్త చదివి నాకు అయ్యారే! అన్పించటంలో అబ్బురవేఁవిఁటి చెప్పండిఁ ఆ నిషా - సారీ - విషాదాభినయ భావం, అంతవరకు ఆ పెద్ద మనిషి నిత్యం ఆరగిస్తున్న కిలోల కొలది మాంసం - ఏ చెట్టునుంచో, ఏ పుట్టనుంచో లభ్యమౌతున్న దనేనాఁ

"బిడ్డ నెత్తుకున్న సంబరంలో గుడ్డ తొలిగింది చూడలేదు" అన్నట్టు సదరు వార్తా సృష్టికర్త తద్వార్తను సృజించటం ద్వారా "దయానిధైన దలైలామాను తన్ని వెళ్ళగొట్టారు చైనా (కటిక) వాళ్ళు" అని లోకానికి దాటొచ్చనుకుని లోలోన మురిసిపోవచ్చుగాక, తద్వార్త ద్వారా ఆ పెద్ద మనిషి (దలైలామా) అజ్ఞుడు, లోకజ్ఞానంలేని వాడు, మాంసం యెలా

వస్తుందో తెలవని మందబుద్ధుడు; కపట నాటక నటనా కళాధురీణుడు-అని పలు విధాల లోకులు పలికే అవకాశం వుందని ఛాయించనేలేదు:

"అర్థమో, అధికారమో కలవాణ్ణి "ఆల్‌మోస్ట్ గుడ్డు" అని పొగుడ్తూ, యింత చెత్త రాయటం యీ నాటిదేకాదు, యేనాటి నుంచో వస్తున్న సత్సాంప్రదాయమది!

కారణం?

"వేసరపు జాతిగానీ,
పీసము దా చేయనట్టి వెయ్యర్థుడు కానీ,
దాసి కొడుకైన గానీ,
కాసులు కలవాడె రాజు! కదరా? సుమతీ!"

దీన్ని ధూర్జటి యీ క్రింది విధంగా యింకా విడదీసి చెప్పాడు:

"జాతుల్ సెప్పుట, సేవ చేయుట, మృషల్ సంధించు టన్యాయ వి
ఖ్యాతిన్ కాంచుట, కొండె కాడగుట, నిందారంభకుండౌట! మి
ధ్యా తాత్పర్యములాడు టన్నియు పరద్రవ్యంబు నాశించి"

[ఆహా! ధూర్జటి మహాశయా! ఎంతెంత మోతాదులో, ఏన్నెన్ని అనుభవాలు ఆర్జించి, దాన్ని "ఆచంద్ర తారార్క శరధి స్థాయిగా" అక్షర బద్ధం చేశావయ్యా అక్షర లక్షలుచేసే సత్యాన్ని?

"పరద్రవ్యం ఆశించి"న ప్రతి సోమరి మేధావీ, ఆదిలో తాను దైవజనుడు (దేవుని మనిషి), దైవజాతిగా తయారయ్యాడు! ఆవాకులో, చవాకులో గుక్కతిప్పకుండా నాలుగు కోతలు గుప్పించ గలిగినవాడు ఋషి, ప్రవక్త అయిపోయాడు!

వాళ్ళ చిలక పలుకులు దేవోక్తులు, వాళ్ళ చీకిరి కవిత్వాలు దివ్య చరిత్రలు, వాళ్ళవి దైవజాతులు - దైవ వంశాలు, వాళ్ళు సాక్షాత్ దేవుళ్ళు (దైవజనులు)గా చెప్పారు! కులంలో అగ్రత్వం, మతంలో యజమాన (యాజక)త్వం, దైవికంలో అర్చక (ఆచార్య)త్వం, సమాజంలో

గురుత్వం (వర్ణానాం బ్రాహ్మణో గురుః), పాలకులలో మత్రాంగం చేజిక్కించుకున్నారు!

ఆదిలో వీరు (ఋషులు, ప్రవక్తలు)మతంతోపాటు రాజ్యాధికారాలు కూడా వెలిగించి 'మత ప్రభువులుగా' ద్విపాత్రాభినయం చేశారు; రాచరికం - అనేది క్షీణ గండం. నెత్తురు కూడు - అని స్వానుభవంతో గ్రహించారు! చల్లగా గద్దెల్నించి జారుకున్నారు; దస్త్రాలు తామించుకుని, శస్త్రాలు మోటు వెధవల కిచ్చారు! న్యాయ(లా)శాఖ తామించుకున్నారు– కార్యనిర్వాహక (ఆర్డర్) శాఖ ఆ కసాయిల పంతన్నారు! తమ రక్షణ, ప్రజల (దుష్ట) శిక్షణ రాచరికాల "డ్యూటీ" అంటూ ఆ నిశాసీదార్లకు (పాలకులకు) చెవినిల్లు కట్టుకుని చెప్పేశారు. చెడా బిడా కవనాల్ని!

తమకు రాజులు బిడ్డలు - రాజులకు తాము తండ్రులం అన్నారు; తమ చెప్పు చేతల్లో రాజులు రాజ్యపాలన చేయాలన్నారు! తమ రక్షణకే రాజులు - తమ రక్షణ దైవ రక్షణ - తమ రక్షణ చేయని రాచరికాలు ఇహపరాల్లో ఇన్నిన్ని కాని ఇక్కట్లు పడతాయన్నారు! కాగా, ఇవి మా మాటలు కావు - మాలో దేముడుండి పలికిస్తున్న చిలక పలుకులన్నారు!

పైవన్నీ ప్రపంచంలోని ప్రతి మత వృత్తివాడు (దైవజనుడు) పలికిన పలుకులే! కాగా, యీ దేశపు భూదేవులు యింకా ముందుకు వెళ్ళారు;

చీలించి పాలించు కుటిల నీతిని చేపట్టి 'ప్రాక్టికల్'లో పెట్టేశారు! ఏ విధంగా :

రణాలు - రాజసూయాలు కల్పించి రాజుల, రాజరికాల బతుకు క్షణ భంగురం చేశారు! అశ్వమేధాలు సృష్టించి రాజుల అర్ధాంగులతో రతిక్రీడలు సల్పారు; పున్నామ నరకం సాకుతో రాచపుత్రికల కన్యాత్వాన్ని 'అరాబ్' చేశారు. వీరస్వర్గ భ్రాంతి కల్పించి యుద్ధాలకు వేదోక్త ధర్మ

ముద్ర వేశారు! ఆబాల వృద్ధుల తను ధన మాన ప్రాణాల్ని ఆస్థిరంచేసి, తమ గుప్పెట్లో పెట్టుకున్నారు!

ఈ సత్సంకల్పం ధ్యేయంగా ఏ పార్టీ (మతాని)కి ఆ పార్టీ వాళ్ళు ఒకరిని మించి ఒతరు కట్టుకథలూ, పిట్టకథలూ, కాకమ్మ పిచికమ్మ కబుర్లతో గంప (పిటక)ల కొలది దస్త్రాలూ తయారు చేసుకున్నారు! అవి సచ్చరిత్రలు కావు దుశ్చరిత్రలు మాత్రమే!

కాగా, ఆ తప్పుడు దస్త్రాల తయారీలో యీ దేశంలో మును ముందుగా ముందుకు దూకిన "సత్యంవద - ధర్మంచెర" పరాయణులూ బౌద్ధ పార్టీవారు!

బాహ్మీ - కాదు - మాగధి

అతనికి ఆవిడ అమ్మో?అమ్మమ్మో?ఆవిడికి నందుడు (ఏనందుడు?) విభుడో? విటుడో? తెలవదు! ఆవిడ పేరు? మురు?

అది మాతృ స్వామికం కాదు; కాగా, ఆవిడ (మురు) పేర "మౌర్యవంశం" ఆవిర్భవించిందిట!

అతను గుప్త (వైశ్యుడు) కాడు; కాగా, అతని పేరు చంద్రగుప్త, అతను రాజు; కాగా, అతను చంద్రరాజు కాడు! వృషలుడు; కాగా, అతను చంద్రదాసు కాడు! యీ తిరకాసు క్కారణం తెలవదు! కాని, అతను క్రీ. పూ. 324-300 సం.ల మధ్య యీ దేశాన్ని పాలించాడని మాత్రం మన దేశ చరిత్రకారులకు కచ్చితంగా తెల్సు!

బిందుసార అమిత్రఘాతక్ - చంద్రగుప్త యేకైక పుత్రుడట! ఆయన క్రీ. పూ. 400-273 సం.ల మధ్య మగధని పాలించాడట!

బిందుసార అమిత్ర ఘాతక్ - పెద్ద కుమారుడైన 'సుషిమ'ను సొర్గానికంపి, రెండవ కుమారుడైన అశోకుడు ఆ సింహాసనాన్నధిష్ఠించి

క్రీ. పూ. 273-213 సం.ల మధ్య ఒక్క మగధ నేపిటి: హిమాలయాల నుంచి పెన్నానది వరకు పాలించాడట:

అశోకుని కుమారులు కునాళ, జలౌక, తివారలు! కునాళ కుమారుడు బిందుపాలిత దశరధ, సంప్రతి, విగతా శోకలట! కాగా, అశోకుని తర్వాత యీ సువిశాల సామ్రాజ్యాన్ని కునాళ లగాయితు విగతా శోకల వరకు యెవరెవరు యెన్నెన్నేళ్ళు పాలించారో? అసలు వారెవరైనా పాలించారో లేదో? మరెవరు పాలించారో తెలవదు! నాకే కాదు సుమాండి! పైన వుదహరించిన కల్పితమైన కాలాలతోసహా సమాదారం సేకరించిన చరిత్రకారులకు!

"కాశ్యపుని ఉంపుడుకత్తె కొడుకు ఆర్యపృధ, వాని కొడుకు మాగధ, వాని కొడుకు బౌద్ధ మతాన్ని సంస్కరించిన గౌతమ, వాని కొడుకు శాక్యముని, శాక్యముని కుమారుడు శుద్ధోదన, శుద్ధోదన కుమారుడు వేదమార్గ విధ్వంసి అయిన శాక్యసింహ, శాక్యసింహ కొడుకు బుద్ధసింహ, బుద్ధసింహ పుత్రుడు చంద్రగుప్త, చంద్రగుప్త కుమాయడు బిందుసార. బిందుసార సుపుత్రుడు అశోక! అశోకుని అగ్గిలో పుట్టిన ప్రమదలు చంపేసి, ఆ సింహాసనాన్నెక్కారు" అంటుంది "భవిష్య పురాణం" [4 సర్గ 4 ఖండం 1 అధ్యాయం"] బనంబడు మన వైదిక దేశవాళీ చరిత్ర!

కాగా, "సదరు మౌర్య వంశంలో చివరి పాలకుడు పెద్దబండివాడు (బృహత్ రథుడు!) ఆతణ్ణి, ఆతని 'చండాల బ్రాహ్మణ' సేనాని పుష్య మిత్రుడు చంపి, ఆ సింహాసనాన్నెక్కాడు - అది కల్పితంగా క్రీ. పూ. 187వ ఏటి ఘటన." అంటున్నారు విదేశీవాళీ చరిత్రకారులు!

ఈ క్రీ. పూ. 187వ ఏటి సంఖ్యకు విరుద్ధంగా మరో భోగట్టా! అదేవంటే: అశోకుని తరవాత దశరధ 8, సంప్రతి 9, సాలిసుక 13, దేవవర్మ 7, శతధన్వ 8, బృహత్రథ 7 - మొత్తం 52 సం.లు

పాలించినట్టు "రోమిలా ధాపర్" అనే మరో [మన దేశ] చరిత్ర స్రష్ట వ్రాతట!

మనకు - యుధిష్ఠిర, కలి, జయ, మాలవగణ, గౌతమబుద్ధ, శ్రీహర్ష, విక్రమార్క, శాలివాహన - ఇత్యాది శకాలు బొచ్చెడున్నయ్! అవన్నీ ఆధారాలు అవపడక, వాడుకలేక తుప్పట్టి అజాగళస్తనాల్లా అవసరాని కొక్కరగాక, చచ్చినవాళ్ళ శ్రాద్ధాలకేతప్ప, బతికినవాళ్ళ కెందుకూ పనికిరానివైనాయ్! అందుకే వాటన్నింటినీ కిరస్తానీ (క్రీస్తు) శకంలోకి మార్చుకుని చెప్పుకుంటూ మన (దేశ) పరువు నిలబెట్టుకుంటున్నాం: కాగా, ఆ కిరస్తానీ (క్రీస్తు) శకంకు ఆధారాలేవిటో? ఆ శకానికీ ఆశకకర్త (క్రీస్తు)కీ "అంటి"ల్లెలాంటిదో యీ నాటికీ మనకీ వాళ్ళకే కాదు "ఎన్సైక్లోపీడియా"కే తెలవదు! క్రీస్తు పుట్టిన తర్వాత 4-6 సంవత్సరాల మధ్యలో క్రీస్తు శకం పుట్టిందట! ఎవరికో? ఎందుకో? ఎలానో? ఆ పెద్ద మనిషి (క్రీస్తు) పసితనంలో ఏం పవరుఫుల్ ఘనకార్యం సాధించాడో? ఏ చరిత్రకారులు చెప్పినా సంతోషించటానికి సంసిద్ధంగా వున్నా!

ఎన్నో జాగ్రతలు తీసుకుని రాస్తోన్న విదేశీ శకాల బండారమే ఇలా అఘోరిస్తుంటే - మన చరిత్ర(కారు)ల మాట వేరే చెప్పాలా?

గంగానది యెక్కడ పుట్టిందయా? అంటే -

"ఆకాసంబున నుండి శంభుని పయిన్, అందుండి శీతాద్రిపై, అందుండి ఉత్తర భారతావనిపై అట్టాట్టా పారి, బంగాళాఖాతంలో పడి పోతుంది" అంటూ పురాణ శాస్త్రాల రెంటిని పూరించి, అటు పురాణాలకీ, ఇటు 'ప్రాక్టికల్'కీ బ్రహ్మముడివేసి, ప్రత్యుత్తరం చెప్పారు_గౌరీశంకర శిఖరం (ఎవరెస్టు)మీద అభ్రాయ్యలు కాలుమోపి, కళ్ళు తెరిపించేవరకూ:

కాగా, ఆ బాపతు అభిప్రాయాల్లో వహాటి అశోకుని శాసనాల మీ మాంస!

అశోకుని శాసనాలు - అని చెపుతున్నవి - అశోకుడు వేయించినవే-నని ఆ కాలంలోని వాడెవ్వడూ చెప్పలేదు! కాగా, ఆ శాసనాల్లో "దేవానాం ప్రియ, ప్రియదర్శి, మహారాజు" అని మాత్రమే వున్నట్టు చెప్తున్నాడు! వివాదగ్రస్త మనబడుతున్న "పిప్రవా శాసనం"లాగా ఆ శాసనాల్లో ఏవి అసలువో, ఏవి నకలువో, వేసిన పెద్ద మనుషులకు వినా వేయించిన వానికూడా తెలవదు. అది నోటి వుత్తరువుల కాలం కదా.

ఆ శాసనకర్త తాను బుద్ధ మతస్థుణని చెప్పుకోలేదు. సరిగదా, కనీసం, తాను ఫలానా మతస్థుణని కూడా చెప్పలేదు!

"నేను బాటలపక్క చెట్లు నాటించాను, బావులు తవ్వించాను, చలివెందరలు పెట్టించాను, వైద్యశాలలు కట్టించాను.

"మీరు పరిచారికులపట్ల, బానిసలపట్ల దయ చూపండి. బ్రాహ్మణులపట్ల, శ్రమణులపట్ల భక్తికల్గి వుండుడి.

"సర్వమతాలవారు (ఆనాటికి 'మతం' అను పేరు దేవతా 'పార్టీ' మార్కెట్‌లో వున్నట్టు-శ్రీ) స్వధర్మ శ్రద్ధ కలిగి వుండుడి.

"జంతుహింస చేయకుడి.

"దైవా న్నారాధించుడి.

"దేవానాం ప్రియ, ప్రియదర్శి, మహారాజు సంసారులకు, సన్యాసులకు సమతూకంగా సన్మానాలు, బిరుదాలు యిచ్చి సత్కరిస్తున్నారు!

"పట్టాభిషిక్తుడైన పది సంవత్సరాల తర్వాత సంబోధి (?) వెళ్ళారు; బ్రాహ్మలకీ, శ్రమణులకీ పైసాలు సమర్పించుకున్నారు."

అనే తప్ప, అయన ఏ ఏక మతంపట్ల, మతాచారాలపట్ల, మత కర్తలపట్ల, మత దైవంపట్ల, మతస్థులపట్ల ఎలాంటి మొగ్గూ చూపలేదు.

అయన ఏ శాసనంలో బుద్ధ, జైనమత ప్రస్తావనగాని, కనీసంబౌద్ధ స్తూపాల ప్రస క్తిగాని, ఆధమ పక్షం బౌద్ధుల త్రిరత్నాల (బుద్ధం శరణం

గచ్ఛామి, ధమ్మం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి) ప్రశంస గానీ తేలేదు! ఆయనకు అయితే గియితే బోధి (రావి/మఱ్ఱి) తప్ప బోధి సత్వుడు (సిద్ధార్థి, సర్వార్థ సిద్ధి, గౌతమ బుద్ధుడు). శ్రమణులుతప్ప స్థవిరులు, పీతులేతప్ప త్రిపిటాలు తెలిసినట్టు లేదు!

ఆయన - దేవానాం ప్రియ, ప్రియదర్శి, రాజు, మహారాజు అనే తప్ప, తన పేరు వేయించుకోవాలనే తపన ప్రదర్శించలేదు! ఎక్కడో బెంగుళూరులో 'అశోకుని' పేరుతో వో శాసనం వున్నట్టు 1977 హిందూ పత్రికలో వార్త పడిందని నాకో గాలి వార్త!

కాగా, ఈనాడు మనం రష్యన్ సాంకేతిక సహాయంతో ఉపగ్రహ నిర్మాణం సాగిస్తున్నట్టే, ఆనాడు ఆ మహానీయుడు యవనుల తోడ్పాటుతో 'లిపి'ని సృష్టింపచేసి, శాసనాలు చెక్కించాడు!

అది మగధ! ఆయన మగధ పాలకుడే అయితే! ఆ ప్రజలు మాగధులు! వారి మాతృభాష మాగధి! వారి లిపి మాగధి! వారి ప్రియతముడు 'ప్రియదర్శి' 'దేవానాం ప్రియ'!

మిత్రులారా!

'దేవానాం ప్రియ' శాసన లిపి 'బ్రాహ్మీ' కాదు, మాగధి! 'దేవానాం ప్రియ శాసనభాష 'పైశాచి' కాదు, మాగధి! 'లిపి' లేని యీ దేశానికి లిపిని ప్రసాదించింది బ్రహ్మ(ఐ) కాదు, దేవానాం ప్రియ!

ఆ మహాత్ముని స్మరిస్తూ అంజలి ఘటిస్తున్నా.

కాల మానాల గమ్మత్తు

చదువరులు - చంద్రగుప్త వృత్తాంతమే వివాదగ్రస్తం అనుకుంటున్నారేమో, అశోకుని వ్యవహారం కూడా అంతకంటే అధ్వాన్నంగా వుంది!

క్రీ. శ. 4-5 శతాబ్దాల్లో పురాణాలు రచించారు – అంటున్నారు! దాన్నిబట్టి క్రీ. శ. 20వ శతాబ్దానికి చెందిన మనకంటే పురాణ రచయితలు అశోకునికి దాదాపు 16-15 వందల సంవత్సరాలు సన్నిహితులు! అందు వల్ల మనకంటే ఆ రచయితలకే అశోకుని గురించి యెక్కువ తెలిసే అవకాశం వుంది:

కాగా, అశోకుని వంశావళిని గురించి, అయన హత్యను గురించి భవిష్య పురాణ రచయిత యిచ్చిన సమాచారం యిదివరకే మీరు చదివారు!

ఆ సమాచారానికి విరుద్ధంగా క్రీ. శ. 1148-1150 సం.ల మధ్య కల్హణుడను కవి (చరిత్రకారుడు) వ్రాశాడు - అంటున్న 'రాజ తరంగిణి'లో కాశ్మీరును పాలించిన 43వ రాజగు సురేంద్రుడు కాశ్మీరులో 'బౌద్ధ విహారం' నిర్మించాడు - అనీ, 48వ రాజు అశోకుడనీ-ఆయన శ్రీనగర్‌ను నిర్మించాడనీ, అశోకుని కుమారుడు జలౌక చాతుర్వర్ణ వ్యవస్థను చక్కగా పాటిస్తూ పాలించాడనీ వ్రాశాడు! ఈ కథనం ద్వారా అశోకుణ్ణి ప్రమరులనే వాళ్ళు చంపటం అబద్ధమని తెలుస్తోంది!

క్రీ శ. 4వ శతాబ్దంలో 'దీపవంశం', క్రీ. శ 5వ శతాబ్దంలో 'మహావంశం' అను సింహళరాజ చరిత్రలు తయారించారట; వానిలో బుద్ధుని గురించి కొంత సమాచారం వుందట! కాగా, అది నమ్మతగిందిగా లేదట! అలాంటప్పుడు ఆ దేశంలోనే వ్రాయబడిన త్రిపిటకాలను యెలా నమ్ముతున్నారో; ఇవ్వాల్టికి రెండు వందల సంవత్సరాలనాడు బయల్పడ్డ ఆ దేశం (సింహళం)లోని "అశోక, దేవానాం ప్రియ" పదద్వయంగల రాతి పలకను అంత సత్య ప్రమాణంగా యెలా వొప్పుకుంటున్నారో; "శివాయ విష్ణు రూపాయ, శివరూపాయ విష్ణవే" అన్నట్టు "అశోక - దేవానాం ప్రియ"లను అతికించనా;

ఆకులు, తోలు పుస్తకాల వ్రాతలు అబద్ధాలు, రాతి పలకలమీది

రాతలు నిజాలు - అనే సూత్రం యేదైనా వుందా? సత్యాసత్యాల్ని తేల్చ కలిగి, మనకున్న సాధనం హేతుబుద్ధి తప్ప యేం వుంది?

అలా సత్యా సత్యాల సమస్య వుందనే వున్నది! కాగా, కాల మానాల గమ్మత్తేవిటి?

మనం - మన పాత కవుల కవన కాలమానాలకు మన మూఢ విశ్వాసాలను మేళవించి, క్రీస్తు కాలమానాల్లోకి 'ఎక్స్ఛేంజి' చేసుకుని చెప్పుకుంటున్నాం. కాగా, మనం (మన దేశం) క్రీస్తు మానాన్ని విన్న దెప్పుడు? ఏడాదికి 11 రోజులు తక్కువతో నడిచే మన చాంద్రమానాన్ని-క్రీస్తు మానాల్లోకి బారెడు యాస ఒక యాసా? అన్నట్టు గాక నిక్కచ్చిగా మార్చటం సాధ్యమా?

మనకు 1947 అగస్టు 15వ తేదీ నాటికి 120 రకాల కాల మానా లున్నవట (కాగా, ఆనాటి కవులు యెక్కడి వారక్కడి కాలమానాలు పాటించి వుంటారని వేరుగా నేను మనవి చేయను!) వానిలో కనీసం 3 మానాలు, 6 శకాలు అమల్లో వున్నవట! అందు - చాంద్రమానంలో "అధికం, అధికస్య ఫలం" అన్నట్టు, అధిక, నిజ, క్షయ, అక్షయ మాసా లంటూ వస్తూ పోతుంటాయ్! కాగా, 1952వ సం.రం. మేఘనాధసాహా-అనువారి అధ్యక్షతన మన ప్రభుత్వంవా రేర్పరచిన "పంచాంగ సంస్కర ణల కమిటీవారు" ఒక్క కాలి (శాత)వాహన శకం తప్ప, తతిమ్మా శకా లన్నీ ఝూటా - అని త్రోసేశారట! చైత్ర. వైశాఖాది మాసాలకు అను వాయితీగా చంద్రగ్రహ సంచారాన్ననుసరించి చెప్పుకుంటున్న దిన సంఖ్యల్ని రద్దుచేసి, 'గ్రిగరీ కాలెండరు'కు సరిపడే విధంగా ఆ దినాల్ని మన నెలల దినాలకు పంపకం చేశారట! క్రీ. శ. 1967 మార్చి 22వ తేదీకి కాలి(శాత)వాహన శకం 1879 చైత్రం 1 అంటూ ఒక హద్దు పెట్టేశారట! అయినా యిప్పటికీ మనకు బతికున్న వాళ్ళకు కిరస్తానీ మానం, చచ్చినవాళ్ళకు చాంద్రమానం! ఏదీ కాని వాళ్ళకు హిందీ మానం!

మన మిప్పుడు మేఘనాధసాహగారు సిసలన్న శాలి(శాత)వాహన శకాన్ని సాగతీద్దాం!

శాత (శాలి?) వాహనుడు - శాపగ్రస్తుడై సింహంగా వున్న తన తండ్రిచేత పెంచబడ్డాడట! చిన్నప్పుడు తాను తయారుచేసి ఆడుకున్న మట్టిబొమ్మల సైన్యానికి ప్రాణంపోసి ఆ సైన్యంతో 'సాహస విక్రమార్కుని' ససైన్యంగా చంపి, ఆయన సింహాసనాన్ని అధిరోహించాడట: ఆయన విజయ చిహ్నమే శాలి(శాత)వాహన శకం!

ఇది - ఈ సమాచారం ఆకాశవాణి కూడా అందించిన తర్వాత, దాన్ని అబద్ధమనే దమ్ము లెవరికుంటయ్! ఈ యుద్ధం యిప్పటికి 1894 సంవత్సరాలనాడు జరిగినట్లు లెక్క! కాగా, హేతు మానవతా వాదిగా నా సందేహా లేమంటే: సదరు మట్టిబొమ్మలకు ప్రాణంపోసి శస్త్రాస్త్రాలు ప్రయోగించు తర్ఫీద్ యిచ్చే విద్య శాతవాహనుడికి వొంటబట్టిందా: వోరై నా అంటుగట్టారా: అంతలావు విద్య వుండగా అతను (శాలి వాహనుడు) యెందుకు చచ్చాడు: ఆలోచించాలి మీరూ:

మన కాలమానాలు సకాల మానాలు కావు! మన పుక్కిడి పురాణాలు చారిత్రక సత్యాలు కావు! గొట్టెదాటు పంథాలో చెప్పుకుంటూ వస్తున్నారేతప్ప - మన పౌరాణిక మానాల్ని క్రీస్తు మానాల్లో చెపటం అంటే- "ఈశ్వర్ అల్లా తేరేనామ్" "ఈసా అయ్యప్ప 'మేరీ' నామ్" అన్నట్టుంటుంది!

బౌద్ధ పార్టీ (మత) పునాదిరాయి - దేవానాంప్రియ

"ఆశోక" - అను పేరు గుణవాచక (బిరుద)మే తప్ప నామ వాచకం (పుట్టు పేరు) కాదు" అను నా సందేహాన్ని మన కింతవరకు

లభ్యమైన శాసనాలు, స్తూపాలు, ఉంటే గింటే – (లేవు) ఆ కాలంలో వ్రాయబడిన పత్రాలు, పుస్తకాలు యెంతవరకు తీర్చగలవో, ఆ విషయం పురావస్తు శాస్త్రవేత్తలకు బాగా తెలుసు! దాన్నలా వుంచేస్తున్నా -

కాగా, అశోక (అచింత), దేవానాంప్రియ (దేవుని ప్రియ = దైవభక్త) వేర్వేరా, కాక వీనిలో వకటి ఆసలు (పేరు), రెండవది కొసరా (బిరుదా), అనే సందేహం కూడా తీర్చలేనిదే! దాన్నీ ఆలా వుంచేస్తున్నా ! -

కాగా, బౌద్ధపార్టీ (మత) సిద్ధాంత బీజావాపనత్వం మాత్రం సదరు 'దేవానాం ప్రియ'దే! - అని నిష్కర్షగా చెప్పొచ్చు! (సంశయాత్మాది దేవానాం ప్రియ శాసనాలు అధ్యయనం చేయొచ్చు);

దేవానాం ప్రియకు ముంచు బౌద్ధపార్టీ యే మోతాదులోనూ రూపు కట్టలేదు! అందుకు దాఖలా - ఆ దే. ప్రి. ని కాలం వరకు 'బుద్ధం/బౌద్ధం' యే స్వదేశీ – విదేశీ లేఖినికి రాకపోవటమే;

పొలి/సొలి పత్రాలు - ప్రచారం ద్వారా ఏసు/క్రీస్తు పార్టీ రూపు దిద్దుకున్నట్టే! దేవానాం ప్రియ/ప్రియదర్శి శాసనాలు - ప్రచారంద్వారా బౌద్ధంకు పునాది వడ్డవి! కాగా, ప్రియదర్శి నాటికి చెల్లా చెదురుగా వుండి శమనులు (సోమరులు)గా పిలువబడుతున్న బిచ్చగాళ్ళు (శ్రమణులు), భిక్షువులై తమ కొక ఆది భిక్షువుగా సిద్ధుడు (సిద్ధార్థి), బుద్ధిమంతుడు (బుద్ధుడు) అను పేర ఒక మూల విరాట్టుని కల్పించుకున్నారు; బౌద్ధులుగా వ్యవహారంలోకి వచ్చారు! ఆ తర్వాత కొంత కాలానికి ఆ సోమరి మూక లోని శుద్ధ సోమరులు (ఆజీవకులు) మహావీరుని కల్పించుకుని, మహా వీరులుగా చలామణికి వచ్చారు!

"కాగా, ఆ కాలపు ప్రతి పార్టీకి సహజమైన 'సీనియారిటీ' పోటీ, "బుద్ధుడు మొదటివాడు కాడు, శతకోటి జంగాల్లో అతనొక బోడిలింగం, అతను సుమేధు డనబడే ఒక బాపన బుద్ధునికి వుత్సవ విగ్రహం" అనేంత

వరకు పోయింది! ఆ వరవడిలోనే మహావీరులు "మేం తక్కువ తిన్నామా?" అన్నట్టుగా, తమ దిగంబర సన్నాసి (మహావీరుడు) మొదటి వాడు కాడు - ఫస్ట్ లిస్టులో 24 వ నంబరు, 7 మూరల. గిటకి మొదటి వాడు (ఋషభుడు) 500 విల్లుల (2000 మూరల) పొడవు వాడు అన్నారు!

ఈ వరవడిని ఆ తర్వాత స్థాపించిన వివిధ పార్టీల వాళ్ళు అనుసరించారు!

ఇందు కొన్ని వుదాహరణ లిస్తున్నా:

(1) జైన పార్టీ

జైనం-బౌద్ధ పార్టీలోనుంచి చీలిన పిల్లపార్టీ: ఇందుకు కొన్ని ఉదాహరణలు యిస్తున్నా:

(అ) "సర్వజ్ఞ, సుగతో, బుద్ధో, ధర్మరాజ, తథాగతః, సమంత భద్రో, భగవాన్, స్మారజిత్. లోకజిత్, జినః" అనగా. సర్వజ్ఞ, సుగత, బుద్ధ, ధర్మరాజ, తథాగత,సమంతభద్ర, భగవాన్,స్మారజిత్, లోకజిత్,జిన ఇపన్నీ బుద్ధుని పేర్లు అంటూ బుద్ధ జినుల యేకత్వాన్ని తెలియచేస్తున్నాడు అమరకోశం (స్వర్గవర్గం 13 వ శ్లోకం) కర్త.

(ఆ) "బుద్ధోనామ్నా జినసుతః కీకటేషు భవిష్యతి (బుద్ధుడు అనుపేర విష్ణుదేవుని కుమారుడు [జినసుతుడు] కీకటదేశంలో పుడతాడు)- అని భాగవతం 1 స్కం. 3 అధ్యాయం. 24 వ శ్లోకం-బుద్ధ జినుల పిత్రత్వంతోపాటు, ఆ రెంటి యేకత్వాన్ని తెలియచేస్తోంది!

(ఇ) జినుడు = అనగా బుద్ధదేవుడు, విష్ణువు - అని నిఘంటువులు చెపుతున్నయ్.

(ఈ) ఆదిలో బౌద్ధం-జైనం వకటే! ఆ తర్వాత వామాచారం,

దక్షిణాచారం పేచీతో వామాచారులు బౌద్ధులుగాను, దక్షిణాచారులు జైనులుగాను వేరు పడ్డారు - అని దయానంద తన "సత్యార్థ ప్రకాశం"లో అన్నాడు!

(ఉ) బౌద్ధ గ్రంధాలైన లంకావతారసూత్రం, భక్తిశతకం. బోధిచర్యావతారం, శిక్షాసముచ్చయం, అలాంగ్‌సితుని భావాలు - సంకల్పాలు, అను పుస్తకాలు జిన-బుద్ధుల యేకత్వాన్ని రూఢిపరుస్తున్నయ్.

(ఊ) జైనం-బౌద్ధంలోనుంచి వేరై, బౌద్ధంకంటే ముందు దాన్ని అని చెప్పుకోటానికి పడ్డ పోటీ యీ క్రింది పోలికలవల్ల గ్రహించవచ్చు -

[1] బుద్ధుని మొదటిపేరు: సిద్ధార్థ, [1] వర్ధమానుని తండ్రి పేరు: సిద్ధార్థ.

[2] " భార్యపేరు గోప/యశోద, [2] వర్ధమానుని భార్య పేరు గోపి/యశోద.

[3] బుద్ధుని ప్రియవృక్షం రావి (బోది) [3] వర్ధమానుని ప్రియ వృక్షం సాల (మద్ది).

[4] బుద్ధుని విలన్ (దుష్ప్రాత్ర)మారుడు, [4] వర్ధమానుని విలన్ (దుష్ప్రాత్ర) గోశాలక.

[5] బుద్ధుని ది భిక్షాపాత్ర, [5] వర్ధమానుని ది ముష్టి.

[6] " డుమాన్పించింది - బింబిసారుని - జంతుజలి, [6] వర్ధమానుడు మాన్పించింది భూసురుని జంతుబలి.

[7] బుద్ధుని ది 1 ధర్మచక్రం, [1] వర్ధమానుని విధర్మ చక్రాలు - 2.

[8] బుద్ధుడు జంతుబలికి వ్యతిరేకం, [8] వర్ధమానుడు జంతువధకు వ్యతిరేకం.

[9] బుద్ధుడు మాంసాహారి, [9] వర్ధమానుడు మాంసరసాహారి.

[10] బుద్ధునిది లంబకర్ణం . పద్మాసనం, [10] వర్ధమానునిది లంబకర్ణం, పద్మాసనం.

[11] బుద్ధుడు సన్యసిస్తాడని తండ్రికి భయం, [11] వర్ధమానుడు సన్యసిస్తాడని తండ్రికి భయం.

[12] బుద్ధుడు రాకుమారుడు, [12] వర్ధమానుడు రాకుమారుడు.

[13] " 73 వ ఏట మృతి, [13] వర్ధమానుడు 73 వ ఏట మృతి.

[14] " క్రీ॥పూ॥ 550-477 జీవించాడట, [14] వర్ధమానుడు క్రీ॥ పూ॥ 599-527 జీవించాడట.

[15] బుద్ధుడు బౌద్ధ పార్టీ స్థాపకుడుకాడు, [15] వర్ధమానుడు జైనపార్టీ స్థాపకుడుకాడు.

(ఈ పోలికలు- బౌద్ధపార్టీ, జైనపార్టీకంటే ముందుగా యేర్పడిన దనీ. బౌద్ధ జైనాలు యించుమించు ఒక తానులో ముక్కలనీ స్పష్ట పడుస్తున్నాయి, కాగా జైనపార్టీ సీనియారిటీ నిమిత్తం కల్పించుకున్న గప్పాలను వ్రాస్తున్నా!

జైనపార్టీ గప్పాలు

వైదికపార్టీకి మనువులు(మనుషులను శాసించు మొదటి ప్రభువులు) 14 మంది – అలానే జైన పార్టీ కూడా మనువులు 14 మందే! అందులో 14వ వాడు నాభి మహారాజ్! అతడు సృష్టికర్త (బ్రహ్మ) కూడా! నాభి పెళ్ళాం మరుదేవి, నాభి కుమారుడు ఋషభుడు, అతను (ఋషభుడు) మా మొదటిస్వామి (తీర్థంకరుడు) అంటారు జైనులు!

నాభి కొడుకు ఋషభుడు! ఋషభుని పెళ్ళాం జయంతి! ఆ ఆలు మగలకు భరతుడు, కుశావర్తుడు, ఇలావర్తుడు, బ్రహ్మావర్తుడు, ఆర్యా

వర్తుడు, మలయకేతువు, భద్రసేనుడు _ కొడుకులు। వాళ్ళు పాలించిన దేశాలకు వాళ్ళపేర్లు పెట్టారు! సదయ భరతుడు పాలించక పూర్వం యీ (భారత)దేశం పేరు 'అజనాభం' అని భాగవతం మోష।

ఋషభదేవుని తర్వాత (2) అజితనాధ (3) శాంభవనాధ (4) అభినందన (5) సుమతినాధ (6) పద్మప్రభ (7) పార్శ్వనాధ/సుప్రసవ (8) చంద్రప్రభ (9) సువిధినాధ/పుష్పదంత (10) శీతలనాధ (11) శ్రేయసనాధ (12) వసుపూజ్య (13) విమలనాధ (14) అనంతనాధ (15) ధర్మనాధ (16) శాంతినాధ (17) కుంధనాధ (18) అమరనాధ (19) మల్లినాధ/మాలి (20) మునిసువ్రత్/మానసవ్రత (21) నమినాధ/నామి (22) నేమినాధ (23) పార్శ్వనాధ (24) వర్ధమానస్వామి - ఈ 24 గురు తీర్థంకరులు దిగుమతై [అవతరించి] అంతరించారు(ట)!

కాగా, ఏ తత్కాలంలో (యిప్పుడు) నిర్వాణ, సాగర, మహంత, విమలప్రభు, శ్రీధర, సుదంత, అమలప్రభు. ఉదార, అంగిర, సుమతి, సింధు, కుసుమంజరి, శివగంగ, ఉత్సాహ, జ్ఞానేశ్వర, పరమేశ్వర, విమలేశ్వర, యశోధర, గురుసదా, జ్ఞానమూర్తి సిద్ధమతి, శ్రీధర్మ, అతిరిక్త, శాంతి యీ 24 గురు స్వాములు [తీర్థంకరులు] దిగుమతై [అవతరించి] వున్నారట!

ఇహముందు - మహాపద్మ, చరదేవ, సుపార్శ్వ, స్వయంప్రభు, సదాత్మబుద్ధి, దేవబుద్ధ, కులపుత్ర్రి, ఉచనక, కుయుత్స, జయకీర్తి, మానసవ్రత, హర, నిభ, నిశ్చాస్య, విమలక, నిర్మల, చిత్రగుప్త, సమాధిగుప్త, స్వయంభు, అనువంతిక, జయ, విమల, దేవబిల, అనంతవర్య అను 24 గురు స్వాములు దిగుమతి అవుతారట!

మొదటి జాబితావారి పేరు, వారొక్కొక్కరు జీవించినకాలం చెప్తేగాని, మన చరిత్రకు జైన మతంవారి గ్రంథాలు యెంతవరకు తోడ్పడేదీ పాఠకులు అర్థం చేసుకోగలుగుతారు।

మొదటి జాబితాలోని జైనస్వాములు :-

1] ఋషభదేవ 500 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 84 లక్షల పూర్వ సంవత్సరాలు.

2] అజితనాధ 450 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 72 లక్షల పూర్వ సంవత్సరాలు.

3] శాంభవనాధ 400 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 60 లక్షల పూర్వ సంవత్సరాలు.

4] అభినందన 350 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 50 లక్షల పూర్వ సంవత్సరాలు.

5] సుమతినాధ 300 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 40 లక్షల పూర్వ సంవత్సరాలు.

6] పద్మప్రభు 250 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 30 లక్షల పూర్వ సంవత్సరాలు.

7] పార్శ్వనాధ/సుప్రసవ 200 విల్లమ్ముల బారు, జీవించినకాలం 20 లక్షల పూర్వ సంవత్సరాలు.

8] చంద్రప్రభ 150 విల్లమ్ముల బారు, జీవించినకాలం 10 లక్షల పూర్వ సంవత్సరాలు.

9] సువిధినాధ/పుష్పదంత 100 విల్లమ్ముల బారు, జీవించినకాలం 2 లక్షల పూర్వ సంవత్సరాలు.

10] శీతలనాధ 90 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 1 లక్ష పూర్వ సంవత్సరాలు.

11] శ్రేయసనాధ 80 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 84 లక్షల సంవత్సరాలు.

12] వసుపూజ్య 70 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 82 లక్షల సంవత్సరాలు.

13] విమలనాథ 60 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 60 లక్షల సంవత్సరాలు.

14] అనంతనాథ 50 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 30 లక్షల సంవత్సరాలు.

15] ధర్మనాథ 45 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 10 లక్షల సంవత్సరాలు.

16] శాంతినాథ 40 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 1 లక్ష సంవత్సరాలు.

17] కుంథునాథ 35 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 95,000 సంవత్సరాలు.

18] అమరనాథ 30 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 84 000 సంవత్సరాలు.

19] మల్లినాథ/మాలి 25 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 55 000 సంవత్సరాలు.

20] మునిసువ్రత్/మానసవ్రత 20 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 30,000 సంవత్సరాలు.

21] నమి/నామినాథ 14 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 1,000 సంవత్సరాలు.

22] నేమినాథ 10 విల్లమ్ముల బారు, జీవించిన కాలం 1,000 సంవత్సరాలు.

23] పార్శ్వనాథ 9 మూరల బారు, జీవించిన కాలం 100 సంవత్సరాలు.

24] వర్ధమానస్వామి 7 మూరల బారు, జీవించిన కాలం 72 సంవత్సరాలు.

ఈమానం - జైనపార్టీ (మత) గ్రంథమైన "రత్నసార్" 1వ

భాగం 166-167 పుటల్లో వుంది: ఒక విల్లంబు 3 1/2 మూరల (5 1/4 అడుగుల) పొడవు - అని దయానంద సరస్వత్యాదుల వ్యాఖ్య!

(గమనిక: పొడవుకు సుమారు 1/15వ వంతు పురుషాంగం బారు)

పైన వుదహరించిన లెక్క- దాఖలా మొదటి జాబితాలోని మొదటి స్వామి (తీర్థంకరుడు) అయిన ఋషభుని పొడవులో వర్ధమానుడు 250వ వంతు - అంటే, సుమారు 320 సెంటిమీటర్ల బారు!

మొదటి జాబితాలోని వారి పొడవు దామాషాన లెక్కకడితే, రెండవ లిస్టులోని మొదటి స్వామి (తీర్థంకరుడు) 'నిర్వాణ' సుమారు 250 సెంటి మీటర్ల బారువాలా! కాగా, ఆ లిస్టులోని 24వ వాడు (శాంతి) సుమారు 1 సెంటి మీటరు బారు!

ఆశ్చర్య పడుతున్నారా? వైదిక పురాణాల్లో వాలఖిల్యా లెంత బారండీ? ఇసుక రేణువులా! యీ మిల్లీపుట్లుతో పోల్చుకుంటే 'లిల్లీపుట్లు' మహాకాయులు కారా? దైభంమహిమ! ప్రాణి ప్రపంచంలో, యీ నాటి సూక్ష్మ దర్శినుల కూడా కన్పించని సూక్ష్మజీవుల్లేవూ?

"విత్తనంబు మట్టి వృక్షంబునకు యెంత?"

కాగా, ఆ ప్రకారంబుగా ఆ బారుల తీరు, వారి ఆయుర్దాయాల జోరుల ప్రకారం దామాషా లెక్కకడితే 2వ జాబితాలోని 24గురు తీర్థంకరుల్లో బాలామంది యిప్పటికే జైన స్వర్గానికి చలో అని వుంటారు! కాగా, ఒకరో ఆరో బతికున్నా వారు మన తోలు కళ్ళకు (చర్మ చక్షువులకు) కన్పించనంతటి సూక్ష్మాకారులు. అందువల్ల హేతు మానవతా వాదినైన నా 'డౌట్' ఏమంటే, ఎద్దులుతేసి మనకే (వాళ్ళతో పోలిస్తే) ఈ చద్దిలో, యీ వోవర్ ట్రాఫిక్‌లో యాక్సిడెంట్లు తప్పటంలేదు! ఆ స్థితిలో యీ తీర్థంకరుల దేహం 'కోన్ కిస్కా' యేపాటి? యే చెప్పుకిందో, యే కుప్పకిందో పడి నిర్వాణం చెంది వుంటారు! అని.

"నా చిన్నప్పుడు మా పెద్దవాళ్ళు "ఒరేయ్! వెంపలి చెట్లకు నిచ్చెన వేసేవాళ్ళు వుడతారా!" అనేవాళ్ళు. ఇదే కామోసు.

"చాలా సంబడం! పై లెక్క ప్రకారం మీరు మూడవ తీర్థంకరుల లీస్టులోని వారి బారూ, వారి ఆయుర్దాయాల తీరూ లెక్కకట్టబోతున్నారో యేమో ఆపండి యీ అజద్దాల భోగట్టా!

"ముందు మా సంశయాలు తీర్చండి.

"మొదటి వరసలోని ఋషభ, దశ్మరభ అని యేవేవో పేర్లు చెప్పారే! వాళ్ళు అంతంత బారున్నారా, అ కాలంలోని జనాభా (మనుషులు) అంతంత పెద్ద శరీరాలు కలిగి వుండేవాళ్ళా, యీ భూప్రపంచంలో యే మూలనైనా గాని ఆ దీర్ఘకాయుల ఆస్తిపంజరాలుగాని, వాని విడి భాగాలుగాని నమూనాకు "వోన్లీ వన్" (కేవలం వక్కటి) అయినా లభించిందా?

"అస్సలు మీ మాట చెప్పండి. అలాంటి మహాకాయులూ, అంతంత కాలం బతికినవాళ్ళు వుండేవారని మీ మటుకు మీరు నమ్ముతున్నారా?

"ముందు వీటికి సమాధానం చెప్పి, ఆ తర్వాతనే మీ కలాన్ని ముందుకు సాగనియండి."

అని మీరనవచ్చు!

మహాశయా! నన్ను వున్మాదిగాగాని, మతోన్మాదిగాగాని భావించకండి - నేను హేతువాదిని కాను, హేతు మానవతా వాదిని! విషయాన్ని కేవలం హేతు దృక్పథంతోనే గాక హేతు మానవ మనస్తత్వంతో పరిశీలించటం నా స్వభావం! కాగా, నేనీ విషయాన్ని యెందుకు మీ ముందుంచానంటే సీనియారిటీకై ప్రతి పాతకాల(పు) పార్టీ (మతం) యే విధంగా పాకులాడుతూ, పచ్చి అబద్ధాలు చెప్పుకుంటూ వస్తున్నారో - అనేది వివరించు సందర్భంలో, జైనపార్టీ సీనియారిటికై చెప్పుకున్న సమాచారాన్ని తమ ముందుంచా!

కాగా, పై ప్రశ్నలు వేయవలసింది -

"శివుని లింగం - చివరా మొదలు బ్రహ్మ విష్ణువు తెలుసుకోలేక

పోయారు (శైవ పురాణాలు), సురస నూరు యోజనాల [900 - 1000 మైళ్ళు) పొడవు నోరు తెరిచింది – [రామాయణం]! బాల హనుమంతుడు నూర్యుణ్ణి పండని మింగబోయాడు - [రామాయణం]; అతను తోకపెంచి రామలక్ష్మణుల రక్షణార్థం కోటకట్టాడు [మైరావణ]! వింధ్యాద్రి సూర్యుని రథాని కడ్డొచ్చింది। రాముని విల్లమ్ము చూసి సముద్రుడుచ్చ పోసుకున్నాడు। కోతులు నూరామడల పొడుగు సేతువు కట్టాయ్। మక్కాలో కూర్చున్న మహమ్మదు చంద్రుణ్ణి రెండుగా చీల్చిపారేశాడు - (ఖురాన్ 54.1). ఏసుక్రీస్తు తల్లి (మరియమ్మ) "పరిశుద్ధాత్మ వలన గర్భవతి" అయింది (మత్త 1.18); అయిన చచ్చి. బతికి, లేచి, పరలోకానికి పెక్కిపోయాడు [సువార్తలు] లాంటి వాటిని నమ్మేస్తూ, ఇతర పార్టీ [మతా]ల లొసుగులు వేలెత్తి చూపే "గురిగింజల"ను మాత్రమే।

(2) అద్వైత పార్టీ [మతం] గుట్టు?

"అద్వైత పార్టీ స్థాపకులు శంకరాచార్యుడు:" అని ఆబాల వృద్ధులు అంటున్నారు। కాగా, ఆయన జనన మరణాలు నేటికీ వివాద గ్రస్తంగానే వున్నాయ్।

శంకరాచారి సాక్షాత్ శంకరావతారం - అంటారు అద్వైతులు! అదేం కాదు, "తండ్రి శివశర్మ చచ్చిపోయాక, తల్లి మహాదేవి వెతిచరించి కన్నది. కులం పొమ్మన్న వెలివేశారు. శవాన్ని అంటలేదు" అంటూ ఈ కింది శ్లోకాలు :-

"తమేవ సమయం దైత్యో మణిమానసప్య జాయత,
మనోరధేన మహతా బ్రాహ్మణ్యాం జారతః కిలాత్,
ఉత్పన్న సంకరాత్మాయం సర్వకర్మ బహిష్కృతః,
ఇత్యుక్త స్సజనైర్మాతా శంకరేత్యా జుహావతం"

- క్షేరక్షోత్పత్తి/మణిమంజరి.

"సమయా శ్శపచాదాదాః కాల సిద్ధాంత సంవిదః,
తేషాం మధ్యే సంకరస్తు పూర్వం యోమణి మాఖ్కలః,
కాలడీ గ్రామజో రుద్రా వరాల్లోకాన్ విమోహయన్."
- స్కాంద పురాణం.

అని _ తన వేదాగమోపన్యాసం [8వ సంపుటం, 2{వ పుట]లో శ్రీ కందుకూరి వీరేశలింగంగారు వ్రాశారు.

శంకరాచారి 'హిస్టరీ'

"మనకు వేదకాలం నుంచి బోలెడు హిస్టరీ వుంది! ప్రతి దాన్ని రుజువు చేయటానికి కావలసినన్ని ప్రమాణాలు, సాక్ష్యాలు వున్నయ్" అంటారు మన చరిత్రకారులు!

క్రీ.శ. 677-709 శంకరుని జీవితకాలమట! అప్పుడు ఆది శేషుడు పతంజలిగా, కుమారస్వామి కుమారిల భట్టుగా, బ్రహ్మ మండన మిశ్రుడు [సురేశ్వరాచారి]గా, సరస్వతి మండన మిశ్రుని భార్య [భారతి]గా, ఇంద్రుడు సుధన్వుడను రాజుగా, విష్ణువు సంకర్షణమూర్తిగా, శంకరుడు శంకరాచారిగా, విప్పు తోటకాచారిగా, గాలి హస్తా మలకాచారిగా అవతరించారట!

శంకరాచారి శిష్యులతోసహా ఆకాశమ్మీద పయనించేవాడట!

శంకరుని తల్లి ఆర్యాంబ అని కొందరు, సతీదేవి (పార్వతీ) అని మరి కొందరు చెప్పారు; తండ్రి - శివశర్మ అని కొందరు, శివ గురు స్వామి అని మరి కొందరు చెప్తారు! శంకరుని జనన గ్రామం 'కాలడి' అని కొందను, 'శశల గ్రామం' అని మరికొందరు చెప్తారు.

దూర్వాసుడు, ఉపమన్యువు, దధీచి, అగస్త్యుడు. గౌతముడు, దత్తాత్రేయుడు, నారదుడు - వీరందరూ శంకరాచారికి గురువులట!

నారదుని శాపంవల్ల మొసలి అయిన 'సుదర్శనాహి' అను గంధర్వుడు శంకరుని కాలట్టుకుని, శాప విముక్తుడైనాడట! పొంగుతున్న నర్మదా నదిని శంకరుడు తన నీటి ముంత [కమండలువు]లో దూర్చాడట!

శంకరాచారి సనక సనందనాదులతో చేరి, రేగుతోవు (బదరికావనం)లో నారాయణమునివల్ల బ్రహ్మ సూత్రాలకు భాష్యం రాయటానికి 'పర్మిషన్' పొందాడట!

కృత యుగమున కపిల మహర్షి, త్రేతాయుగమున దత్తాత్రేయుడు, ద్వాపరమున వ్యాసుడు, కలియుగమున శంకరాచారిట! కాగా, వ్యాసుడూ, జైమినీ మండన మిశ్రుని యింటికి శ్రాద్ధ భోక్తలుగా వచ్చారట!

ఇప్పటి గుంటూరుజిల్లా, తెనాలి తాలూకా, కొల్లూరు గ్రామం (మూకాంబ క్షేత్రం)లో 'చనిపోయిన' బ్రాహ్మణ బాలకుణ్ణి బతికించాడట (తాను యెందుకు చచ్చాడట?)!

ఇంతలావు 'హిస్టరీ'వున్న శంకరాచారిని "సంకరాచార్యులు పుష్పగిరి పీఠాధిపతులు" అంటూ "క్రీ. శ. 1865వ సంవత్సరం (రక్తాక్షి సంవత్సర పుష్యమాసం) గుంటూరుజిల్లా రేపల్లె వాస్తవ్యులు, విమోగి, ఇందిరాజు లక్ష్మీనారాయణ దీక్షితులు" కరపత్రాలువేసి ప్రచారం చేయటం యే - 'మిస్టరీ' బాపతయిందీ, నాకు తెలిసిన యే 'హిస్టరీ' వెల్లడించలేదు!

శంకరాచారి జనన మరణాల బండారం!

మీరింత వఁకు శంకరాచారి జన్మ రహస్యం, వారి మహత్తులు, గమ్మత్తులు చదివారు! ఇప్పుడు వారి జీవిత కాలాలు వుదహరిస్తున్నా - ఇందువల్ల మీరు బుద్ధుడి నాటికే కాదు, యీనాటి వరకూ కూడా మన దేశ చరిత్ర (సమాచారం) సేకరణ యెంత దౌర్భాగ్య స్థితిలో వుందో-తెలుసుకోగల్గుతారు!

1) శంకరాచారి క్రీ. పూ. 1102-1070 సం.ల మధ్య జీవించాడు - శివ రహస్య.

2) శంకరాచారి క్రీ. పూ. 1002-1070 సం.ల మధ్య జీవించాడు- భవిష్యోత్తర.

3) శంకరాచారి క్రీ. పూ. 513-481 సం.ల మధ్య జీవించాడు - జినవిజయం.

4) శంకరాచారి క్రీ పూ. 507-475 సం.ల మధ్య జీవించాడు - బృహచ్ఛంకర విజయం.

5) శంకరాచారి క్రీ. పూ. 475_ సం.ల. మధ్య జీవించాడు_ సుధన్వుని రాగి శాసనం.

["శాసనాలన్ని సప్రమాణాలు కావు" అనేందుకు, సుధన్వుని పేర సృష్టించబడ్డ యీ తామర (తామ్ర) శాసనం తిరుగులేని వుదాహరణ! అసలీ - సుధన్వు డెవడండీ? చెప్పండీ యితని 'హిస్టరీ' చరిత్రకారులు.]

6) శంకరాచారి క్రీ. పూ. 78_41 సం.ల మధ్య జీవించాడు - పంచాంగాలు.

7) శంకరాచారి క్రీ. శ. 677-709 సం.ల మధ్య జీవించాడు - సకలార్థ సాగరం.

8) శంకరాచారి క్రీ. శ. 850-882 సం ల మధ్య జీవించాడు - ప్రాచీన శంకర విజయం.

9) శంకారాచారి క్రీ. శ. " సం.ల మధ్య జీవించాడు- శంకర విజయ కావ్యం.

10) శంకారాచారి నేటికి 2200 సం.ల మధ్య జీవించాడు-సత్యార్థ ప్రకాశమ్.

గమనిక:_ శంకరాచారి బొంది (శరీరం)తో (నందన సంవత్సరంలో) కైలాసానికి వెళ్ళాడు! - కేరళీయ శంకర విజయం.

"ఉట్టి కెక్కలేనమ్మ స్వర్గాని కెక్కె"నన్నట్టు ఒక్క శంకరుని జీవిత చరిత్రని తెలుసుకోలేని మనం, క్రీ. పూ. 6-5 శతాబ్దాల్లో పుట్టి చచ్చాడు అంటున్న ఆయన (?) చరిత్రని తెలిసికోగలమా? అలాంటి మనం యే చరిత్ర వ్రాసుకోగలం? యే గ్రంథం ఖాయం?

శంకరాచారి పార్టీ "అద్వైతం" అంటాడు! మరి దాన్ని స్థాపించిన వారెవరు?

అడ్డబొట్టు అద్వైతపార్టీ-
స్థాపకుడు నిలువు బొట్టువాడు!

అద్వైత పార్టీ చిహ్నం (సింబల్) నిలువుబొట్టు (పంగ/బుంగ నామం) కాదు! కాగా, ఆ పార్టీ స్థాపకుడు మాత్రం నామాలవాడట (నారాయణుడు)! నారాయణ శిష్యుడు బ్రహ్మ, బ్రహ్మ శిష్యుడు వశిష్టుడు, వశిష్టుని శిష్యుడు శక్తి, శక్తి శిష్యుడు పరాశరుడు, పరాశరుని శిష్యుడు వ్యాసుడు! వ్యాసుని శిష్యుడు శుకుడు; శుకుని శిష్యుడు గౌడపాదుడు, గౌడపాదుని శిష్యుడు గోవిందయోగి, గోవిందయోగి శిష్యుడు శంకరాచారి, శంకరాచారి పద్మపాదునికి, పద్మపాదుడు గాలి (దేవుని) అవతారమైన హస్తామలకునికి, హస్తామలకుడు నిప్పు (దేవుని) అవతారమైన తోటకాచారికి, అతను వార్తికకారునికి - ఇలా వరసగా వకరికి వకరు అద్వైత పార్టీ రూల్స్, రెగ్యులేషన్స్ [నియమ, నిబంధనలు] చెప్పుకుంటూ వచ్చారట!

ఇందుకు సాక్ష్యం?

"నారాయణం,పద్మభవం, వశిష్టం, శక్తించ, తత్పుత్ర పరాశరంచ,
వ్యాసం, శుకం, గౌడపదం మహాంతం, గోవిందయోగీంద్ర
మధాస్య శిష్యం,

శ్రీ శంకరాచార్య, మధాస్య పద్మపాదంచ, హస్తామలకంచశిష్యం, తంతోటకం, వార్తిక కారమన్యాన్, అస్మద్గురూన్ సంతత మానతోస్మి"

అను శోకం!

అద్వైత పార్టీ ఏనుగ్గజిలా ఆదిలో నారాయణసామికిపుట్టి, దరిమిలా అలా అలా ఒకరినించి ఒకరికి అంటుకుంటూ వచ్చిందే తప్ప, ఒక్క మాటుగా శంకరాచారి వొంట పుట్టింది కాదట!

ఇవీ - సీనియారిటీకై అనాటి పార్టీలు పడ్డపాట్లు!

ఇవీ - బౌద్ధ లారంభించిన రూట్లు!!

[3] ద్వైత పార్టీ సీనియారిటీ పాట్లు

సీనియారిటీ పోటీ ప్రారంభమైంది! అందు ద్వైత పార్టీ వాళ్ళు మాత్రం తక్కువ తిన్నారా? తమ పార్టీ స్థాపకుడు కృతయుగంలో గాలి దేవుడట (పీడు - అద్వైత పార్టీలో హస్తామలకాచారి - అను పేర లీడర్ షిప్ వెలగ బెట్టాడని ఆ పార్టీ న్యూస్), త్రేతాయుగంలో గాలి కొడుకు (వాయునందనుడు = హనుమంతుడు) నాయకుడట!

[హనుమంతుడు - ఓ ఠి రౌడీ వెధవ, అగ్గి రాముడనే తప్ప, త్రేతాయుగంలో ద్వైతపార్టీకి నాయకత్వం వహించాడు అనే విషయం ముసిలి వాల్మీకిక్కు తెలప(లే)దు! అట్టి అవిజ్ఞాని వాల్మీకి, రాముడు పుట్టక ముందే దివ్యదుష్టి, దివ్యజ్ఞానముతో రామాయణం రచించాడు - అని చెప్పటం నమ్మతగినదేనా? అను విషయం నా పాఠక మిత్రులు ఆలోచిస్తారని ఆశిస్తా!]

ద్వాపరయుగంలో సదరుగాలిదేవుని ఆలిగాని ఆలికి [కుంతికి] పుట్టిన భీముడు అద్వైత పార్టీకి ఆఫీసరట!

[ఈ విషయంలో వేద వ్యాసుడు, పంచముల (పాండవుల) భారత రచయిత - ఒరి ఫూల్! తన మహాభారతంలో భీముణ్ణి మొద్దురాచ్చిప్పగా, మొరటువానిగా రాసి, తన తెలివి లేమిని తెలియ చేసుకున్నాడు। భీముడు గదనూ, తెడ్డునే కాదు, కలాన్ని - సారీ-గంటాన్ని కూడా పట్టిన ప్రముఖ ద్వైత పార్టీ నాయకుడని తెలుసుకోలేదు వ్యాసుడు! అవునంటారా? కాదంటారా? చరిత్రకారులు?]

కాగా, ఇక్కలి యుగంబులో సదరు ద్వైతపార్టీకి 'మధ్వాచారియార్' ప్రవక్తట!

భూలోకంబునందు, క్రీ. పూ. 6-5 శతాబ్దాల్లో ప్రారంభమైన బౌద్ధ మతంబు, క్రీ. శ. తర్వాత తలెత్తిన అద్వైత మతంబు వగైరా వగైరా సుతంబు లనంబడు పార్టీలు పెచ్చరిల్లి, వేద వేదాంతంబులకు పిచ్చి పిచ్చి అర్థంబులు కల్పించి, లోకంబును నాశంబు చేయుచుండగా, బ్రహ్మ(ణ) ఆది దేవతలు శ్రీహరి (చింతామణి తల్లి శ్రీహరితో కాదనుకుందాం)తో మొరెట్టగా, సదరు శ్రీహరి - లోకాన్ని ఒహ దారికి తేగలవాడెవడా? అని ఆలోచించి (ఎవరితో? పెద్దమ్మతోనా? చిన్నమ్మతోనా? చిల్లరమ్మలతోనా? నాకు తెలవదు - అద్వైత చ.కారుల్నడగండి), ఆలోచించి, కృతయుగంబున ద్వైత పార్టీ నాయకత్వం గాలి (వాయుదేవుని)కి వప్పగించాడట!

అయ్యా - చెప్పేవాడికి దాదస్తమున్నా, వినేవారికైనా వివేకం వుండదా?

"నేటికట! దాదాపు 36,00,000 సంవత్సరంబులనాడట। బుద్ధ మతంబు, అద్వైత మతంబు వేదాల్ని వేదాంతాల్ని విరగదొక్కుతున్నాయిట, బ్రహ్మట! దేవతల్ని వెంటేసుకుని శ్రీహరికి మొరెట్టుకున్నాడట! అందుమీదట 'తచ్ఛ్రీహరి' సదరు కార్యం [భారం] గాలికి వొదిలేశాడట! మా మతులు పోతున్నాయ్ - నీ మతి పోవటంలేదా?" అంటున్నారా?

మతాలు - మన మతుల్ని యేనాడో మేసి మీదు చేశేశాయ్! అందు

చేతనే, ఆ ప్రమాదానికి గురవటంవల్లనే, ఏ పార్టీ [మతం]వాడు, ఆ పార్టీ [మతాని]కి అనుకూలంగాను, ఇతర పార్టీ [మత]లకు విరుద్ధంగాను ఎవడికి పట్టిన పిచ్చికి అనుకూలంగా - వాడు వేదాల్లగాయితు ప్రతి పాత పుస్తకాల్లోవి కవిత్వాల్నీ రబ్బరు సాగదీసినట్టు సాగదీసి, అర్థాలు [నిఘంటువులు], తాత్పర్యాలు [భాష్యాలు] రాసుకోవటం – సదరు అశుద్ధ - అబద్ధపు దస్త్రాల్ని సత్య ప్రమాణాలుగా స్వీకరించి, మన చరిత్రకారులు 'మక్కీకి మక్కీ' కాపీ కొట్టటం జరుగుతోంది!

శంకరాచారి కుండుడు (రంకు మగనివల్ల పుట్టినవాడు) అని ఋషి ప్రోక్తమైన కేరళోత్పత్తి [మణిమంజరి], స్కాంద పురాణం అను దివ్య చరిత్రలవల్ల తెలుసుకున్నారు; శుభం! మరి మధ్వాచారియార్ యే బాపతు శాస్త్రీ అయిందీ తెలుసుకోరూ?

సదరు ప్రవక్త పుట్టుపూర్వోత్తరాలు సూర్య (సౌర) పురాణం యిలా సెలవిస్తోంది :

"ఆ సమయంబున ఆంధ్రులకు, కన్నడులకు రక్కసుండనం దగిన వకడు విప్ర (బ్రాహ్మణ) విధవకు "మధు"వను పేర జనించును; రంకు మగని వీర్యసంభవుడగు ఆ ముండాకొడుకు పాపి, వైష్ణవుండై, వేదంబులకు వ్యాఖ్య వ్రాసి, శిష్యులచే సేవింపబడును."

సదరు శ్లోకం రాస్తున్నా ఖామందులు చిత్తగింతురుగాక!

"తథా వసంత కర్నాట, తిలంగాదిక దూషకః,
'మధు' నామాచ విధవాక్షేత్రే విప్రాద్భవిష్యతి,
గోలకః సతు పాపిష్ఠ, పద్మ పాదుక మీశ్వరం,
వేదాంత వ్యాఖ్యాన రతం శిష్యత్వే నార్య యిష్యతి."

ఇంత నగ్నంగా ఋషుల ప్రోక్తమైన సదరు పరిశుద్ధ గ్రంథాలు పలవిస్తుండగా, సదరు సత్యాన్ని సప్రమాణం కాదనటానికి మన మెంత వారం? మన చరిత్రకారు లెంతవారు? మీరే ఆలోచించి చెప్పండి!

ఇహ: విశిష్టాద్వైతంవారు తమ సీనియారిటీ నిమిత్తం పడ్డ తంటాలు పరిశీలిద్దాం.

(4) విశిష్టాద్వైతపార్టీ - సీనియారిటీ చేష్టలు

విశిష్టాద్వైతపార్టీవారు - తమ పార్టీ స్థాపించినవాడు రామానుజాచారి కాదన్నారు! యీ పార్టీ స్థాపకుడూ అద్వైత పార్టీ స్థాపకుడైన నామాల నారాయణుడేట (ఏ నా మాలవాడు: పంగనామాలవాడా: బుంగ నామాల వాడా: అని నన్నడక్కండి! ఒక నా మాలవాడు)! ఆతడు శ్రీదేవికీ, ఆవిడ విష్వక్సేనునికీ, ఆతను శఠకోపమునికీ, అతను నాథమునికీ, ఆతడు పుండరీకాక్షునికీ, అతను రామమిశ్రునికీ, అతను యా మునాచారికీ, అతను మహాపూర్ణునికీ, అతను రామానుజాచారికీ, సదరు పార్టీ నాయకత్వం ఇస్తూ వచ్చారుట!

ఏవిటి ప్రమాణం: శ్లోకం !

మన బతుకు - సారీ _ మన సాహిత్యం బతుకు శ్లోకాల్తోనే ప్రారంభం! ఆ తర్వాతవే శాసనాలు, పత్రాలు, దస్త్రాలు, దస్తావేజులూ !

ఇదుగో సదరు ప్రామాణిక శ్లోకం :

"అస్మద్దేశిక మస్మదీయ పరమాచార్యా సశేషాన్ గురూన్
శ్రీమన్లక్ష్మణ యోగి పుంగవ, మహాపూర్ణం. మునియామునం,
రామం, పద్మవిలోచనం, మునివరంనాథం, శఠద్వేషిణం,
నేనేళం, ప్రియమిందిరా సహచరం, నారాయణం సంశ్రయే"

[5] పచ్చిబూతు [వల్లభ] పార్టీ కి సినియారిటీ?

సాధారణ బూతుకాదు పచ్చిబూతు రోత పార్టీ (మతం) వల్లభ సాంప్రదాయం!

వల్లభాచారి క్రీ. శ. 1478 సంవత్సరంలో పుట్టి, 1587 వ సం॥ మరణించినట్టు ఆ పార్టీవాళ్ళు చెప్తారు!

వల్లభ పార్టీ (మతం) వల్లభాచారి స్థాపించిందికాదట! దాన్ని శ్రీమన్నారాయణుడె స్థాపించాడట! సదరు పురుషోత్తముడు పురుషార్థముని (రుద్రమూర్తి)కి, ఆయన నారదునికి, ఆయన వ్యాసునికి, అయన నపుంసకుడను అపవాదున్న శుకునికి, అతడు విష్ణుస్వామికి, అతను బిల్వమంగళుని (చింతామణి మిండగాని)కి, అతను వల్లభాచారికి ఆ పార్టీ నాయకత్వం సంక్రమింపచేశారట!

అందుకు ఆధారం (సాక్ష్యం):

"ఆదౌ శ్రీ పురుషోత్తమం, పురహరం, శ్రీనారదాఖ్యం మునిం,
కృష్ణవ్యాసగురుం, శుకం, తదను విష్ణుస్వామినం ద్రావిడం,
తచ్ఛిష్యం కిలబిల్వమంగళ, మహం వందేమహా యోగినం,
శ్రీమద్వల్లభ నామ ధామచ భజేZస్మత్సంప్రదాయాధిపం"

అనుశ్లోకం!

పార్టీ (మతా)ల ఫిరాయింపులు

"ఏవిటిది మహాప్రభో! అద్వైతపార్టీ ప్రవక్తల్లో కొందరు ద్వైత పార్టీలోకి, ద్వైతపార్టీ ప్రముఖుల్లో కొందరు విశిష్టాద్వైతపార్టీలోకి, విశిష్టా ద్వైత పార్టీలో కొందరు పచ్చిబూతు (వల్లభ) పార్టీలోకి ఫిరాయించినట్టు సదరు ప్రచారకుల పేర్లనుబట్టి స్పష్టపడుతోంది! ఇదంతా చూస్తే యీనాడు

మనం చూస్తున్న రాజకీయపార్టీల కప్పల తక్కెడ ఫిరాయింపులు యేనాటి నుంచో ఆరంభమై అలా అలా మనకాలంవరకు వచ్చినట్టు మా కర్థం కాతోంది! కానంటారా? కాదంటారా?" అని మీ అంతరంగం నన్ను ప్రశ్నిస్తోంది!

ఆ ప్ర శ్న-మీ నీతికీ, నిజాయితీకీ, హేతుబుద్ధికీ, మానవత్వానికీ లక్షణం!

వాస్తవం వప్పుకోవలసి వస్తే పార్టీల ఫిరాయింపులు, పంథాల ఫిరాయింపులు, భావాల ఫిరాయింపులూ వేదాల్లోనే మొదలు!

ఇందుకు ఉదాహరణ :

ఋగ్వేదం 1 వ మండలం 1 వ అధ్యాయం, 1 వ సూక్తం 1 వ ఋక్కు అగ్నిదేవుని ప్రార్థనతో ఆరంభం! కాగు, ఆవేదం తాలూకని చెప్పబడ్డున్న ఐతరేయబ్రాహ్మణం!

"దేవులందరిలో అగ్ని అధముడు, విష్ణువు ప్రథముడు, మిగతా దేవుళ్ళందరూ మధ్యస్థులు (అగ్నిర్వైదేవానా మధమో, విష్ణుఃపరమో, తదంతరేణ సర్వా Zన్యదేవతా-ఐతరేయ బ్రాహ్మణం 1-1.)" అంటుంది! దీని భావం, ఆది పైదిక, అపౌరుషేయ గ్రంథారంభం అధమదైవమైన అగ్ని ప్రార్థనతో ఆరంభం అనే కదా? ఇది 'భావం' ఫిరాయింపు కాదా?

ఈ ఫిరాయింపు పాత్రధారుల్లో బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుడు, ఇంద్రుడు, నారదుడు, వశిష్ఠుడు, వ్యాసుడు, శుకుడు, సూతుడు- అగ్రగణ్య లనటం అతిశయోక్తికాదు; కాగా, ఇక్కడ మనకో చిక్కు సమస్య యెదురౌస్తుంది! అదేదోకాదు, పై ఫిరాయింపు పాత్రధారులలో అధముడెవరో? అగ్రగణ్యుడెవరో మనంకాదుగదా! సదరు పైదిక భాదస్తులు కూడా చెప్పలేరు!

కారణం: ఈ పాత్రదారుల్లో ప్రతివాడు నిప్పును దేవుడన్న నోటితోనే నీటిని దేవుడన్నాడు: నీటిని దేవుడన్న నోటితోనే నేలను దేవుడన్నాడు ! నేలను దేవుడన్న నోటితోనే గాలిని దేవుడన్నాడు : గాలిని దేవుడన్న నోటితోనే గగనాన్ని (శూన్యాన్ని) దేవుడన్నాడు ! ఇంద్రుణ్ణి దేవుడన్న నోటితోనే వరుణుణ్ణి దేవుడన్నారు ! ఒక్కడే దేవుడన్న నోటితోనే పెక్కురు దేవుళ్ళన్నారు !

"మనిషై పుట్టిన తర్వాత నోటికి ఋద్ధి బద్ధి వుండక్కరలేదా:"

ఎందుకులెండి అంతమాట:

ఈ ఫిరాయింపు ఋగ్వేద (ఋషుల) కాలం నుంచే మొదలన్నాను గదా :

ఋగ్వేదం ప్రకారం నిప్పు (1.1.1.1), గాలి, బూరుగ (వనస్పతి), నేల (పృథివి), నీరు (అపః), రోలు రోకలి, కసాయి కట్టె (యూప స్తంభం 1.36.13-14), ఆధోరోమి (లోమశ). గుఱ్ఱం. మైధునం (ఋతి 1.179 1-6), వాగు (3.33.'-3), కుక్క (4 57.1). గోవు (6.28.1), ఢంకా (దుందుభి 6.47.29-30), విల్లు, పాము (6 34.16), భగము (7.41.2-6). కప్ప (7.103.1-10). జింక (8.4.19-21), గద్ద (8 !00 8) = యివన్నీ దేవుళ్ళే! స్తుతిపాత్రలే: ఫిరాయింపు (పాత్ర)దార్లు పీటిని పొగిడిందే పొగడటం :

వేదసాహిత్యపు బండారమే యిలా వుంటే, ఇహ శాస్త్రాలు, ఇతిహాసాలు, పురాణాలు యెంతగా దిగజారుతయ్యో ఆలోచించండి మహాశయా :

కనీసం సభ్యతా Z సభ్యతలైనా పాటించొద్దా: ఎంత ఎగ్గు విడిచేస్తే మాత్రం :

"ఒకటి, రెండు ఉదాహరణలు యివ్వండి - ఓత్తి కబుర్లు కట్టిపెట్టి" అంటారని తెలుసు: అందుకే చచ్చు పుచ్చు దస్త్రాల్లో వెందుకు : సాక్షాత్ ఋగ్వేదంనుంచే యిస్తున్నా :

అసభత్యకు ఉదాహరణలు :

1] "నిప్పు కన్యలకు మిండగాడు, పెళ్ళాలకు మొగుడు (జనిత్వం జారః కనీనాం, పతిర్జనీనామ్-ఋగ్వేదం 1.67.4).

2] "కామాన్ని నిరోధిస్తున్నా; కాగా, అది (:) లేస్తునే వుంది (నదస్య మా రుధతః కామ ఆగన్నిత ఆజాతో అముతః తక్షిత్- ఋగ్వే 1.179.4).

3] "ఓ ఇంద్రా! ఎలుకలు నా శిశ్నాన్ని కొరుకుతున్నాయ్ - (మూషోన శిశ్నావ్యదన్తి మాధ్యః స్తోతారంతే శతక్రతో - ఋగ్వేదం 1.105.8).

పశుప్రవృత్తికి ఉదాహరణ :

"ఓ నా పెళ్ళామా! ఓ నా పైకెక్కు దానా (వరారోహా) కల్లు సారా మాంసం లేకుండా నన్ను పూజింపకూడదు; భగలింగామృతాలు (రతి జలం) లేక నేను తృప్తిపడను"

(మద్య మాంస విహీనేన నకుర్యాత్ పూజనం శివే ।
నతుష్యామి వరారోహే భగలింగామృతం వినా)
(వ్రాత రుద్రభూమలకం.)

అన్నాట్ట శివుడు : ఛీఛీ! ఎంత నీచాతినీచమైన పశుప్రవృత్తో ఆలోచించండి-శివుడంతటి పెద్దమనిషి నోట రావలసిన కూతేనా అది? అందునా అగ్నిసాక్షిగా పెళ్ళాడిన పెళ్ళంతో? ఇంతగా సిగ్గు శరం వొదిలేస్తారటండీ?

వైదిక దస్త్రాల సీనియారిటీ

వేదాల బండారం స్టాలీపులాక న్యాయంగా గ్రహించారు! ఇహ వైదిక, అవైదిక దస్త్రాలు సీనియారిటీకై పడ్డపాట్లు చిత్తగిస్తారు!

ఆది శాస్త్రమే కావచ్చు, ఇతిహాసమే కావచ్చు, పురాణమేకావచ్చు. స్థల-మల-తీర్థ-క్షేత్ర తిక్క-శంకర సాహిత్యమే కావచ్చు-వానిలో ఇంతకు ముందు బ్రహ్మ మొదలు సూతుని వరకు యిచ్చిన పట్టీలోని పాత్రధారుల్లో యే కొందరైనా విధిగా మీకు తగుల్తారు! ఉప్పులేనికూర, పప్పులేని పెళ్ళి వుండొచ్చు కాని యీ సత్రకాయ పాత్రలులేని మత సాహిత్యం మాత్రం వుండదు!

ఆది-ఆడ్డబొట్టు (శైవ) పార్టీ సాహిత్యం కావచ్చు, నిలువుబొట్టు (వైష్ణవ) పార్టీ సాహిత్యం కావచ్చు, చుక్క-బొట్టు (బ్రహ్మ) పార్టీ సాహిత్యం కావచ్చు, అమ్మవారి (దేవి) సాహిత్యం లేదా బొమ్మరాళ్ళ (గుళ్ళ-దేవుళ్ళ) సాహిత్యం కావచ్చు యీ సత్రకాయ పాత్రలు విధిగా వుంటాయ్!

సదరు బహు పాత్రధారులతో అల్లిన సాహిత్య-కవనాలను గాలించే, అంకెలు-ఆధారాలతో సహా (అ)సత్యాలు పోగేసి, ఆవే చరిత్రలు-సత్యాలు అంటున్నారు!

వేదాలు యంబ్రహ్మల కివనాలు కావట బ్రహ్మ వాక్కు-లట: స్మృతులు మతిమంతుల కవితలు కావట ఋషుల సంస్మృతులట! చేప (మత్స్య), తాబేలు (కూర్మ), పంది (వరాహ), గద్ద (గరుడ) పురాణాలు శ్రీహరే ఆయా మేకప్పు (అవతార)ల్లో చెప్పినవేనట! కాగా, అవి ఏక సంత, ద్విసంత, త్రిసంత, బహుసంత, నానా సంతగ్రాహులు బట్టీ పట్టుతూ-పెట్టుతూ పట్టుకొచ్చారట మనదాకా!

ఇహ-రామాయణ, భారతాది ఇతిహాసాలపద్దకు వస్తే రామాయణం వాల్మీకి రచనేట; ఆయితే 'స్టోరీ' నారదుడిచ్చాడట! భారతం సూతుడు చెప్పింది వాస్తవమే! కాని, అది అఖనికి నేర్పింది - దాన్ని (భారతాన్ని) కూర్చింది బాదరాయణుడట; భాగవతం బోబదేవుని కవనం కాదుట; శుక్ర ప్రోక్తం, సూతుని గాత్రం అట; కాగా, వాని పిల్ల ఇతిహాసాలను గురించి ప్రశ్నించటం శుద్ధదండగ!

అంతదూరం యెందుకండీ; నాల్గయిదు శతాబ్దాల నాటి వాడైన "భోగినీ దండక ప్రణీత" పంతిత పోతన్న భాగవతం - ఆయన కవనం కాదట! "వలికినది భాగవతమట! పలికించినవాడు (వాల్మీకి రామాయణం ఉత్తరకాండ సమాచారం రీత్యా, కన్నీరు మున్నీరుగా యేడ్చి, సబంధు మిత్ర సోదర కళత్ర సతీ పరివార పశుపక్షి పౌరజన సమేతంగా సరయూ నదిలో మునిగి చచ్చి – శవాన్ని జలచరాలకు సమర్పించిన) రామభద్రుడట !

ఆదాం పార్టీ (మతం)

-గ్రూపుల సీనియారిటీ

యూద, క్రైస్తవ, ఇస్లాం–యీ ముగ్గురూ తమ దేవుడు ఆదాంను సృష్టించిన వాడేనని, ఆదాం తమ మొదటి మనిషనీ, ఆదాం నుంచి వచ్చినవే తమ వంశాలనీ యేకగ్రీవంగా చెప్పుకుంటున్నారు! అయితే, ఇస్లాం వారు మాత్రం ఆదాంను ఆదం అనీ, అబ్రాహామును ఇబ్రహీం అనీ, దావీదును దావూద్ అనీ, ఏసుక్రీస్తును ఈసామసీహ్ అనీ కొద్ది మార్పుతో వ్యవహరిస్తుంటారు! కాగా, ఎవరికి వారు తమదే అసలు, సిసలు అని ప్రజలు గుర్తించాలి - అనే అభిప్రాయంతో తమ ప్రత్యేకతను, ఘనతను వేర్వేరుగా వర్ణించుకున్నారు; అందు కొన్ని వుదాహరణలు యీ క్రింద యిస్తున్నా :

1] దేవుడి పేరులో పేచీ :-

"దేవుడు వక్కడే; అయన పేరు ఒక్కటే! ఆయన యెహోవా" అని తమ దస్త్రమైన పాత నిజంధనలులోని జెకర్యా 14.9; నిర్గమ 3.15; 6.3; ఆమోసు 9.6; యెషయా 43.11: హోషేయ 12.5; మీకా 4 5ల్లో

యూదులు రాసుకున్నారు; క్రైస్తవులు తమ దస్త్రమైన కొత్త నిబంధన లో దేవుని పేరునే బహిష్కరించాడు; కాగా, ఇస్లాములు దేవుని పేరు 'దేవదేవుడు' అను అర్థం ఏచ్చేలా అల్లా (అల్ = దేవుడు + ఇల = దైవం = అల్లా) అని పిలుస్తున్నారు.

2] దేవుని ఏకత్వంలో, ఆకారంలో పేచీ:-

యూదులు - దేవుడు మనిషి ఆకారంవాడు అని పా.ని.లు ఆది కాండ 1.26-27లో రాసుకున్నారు! క్రైస్తవులు దేవుడు వక్కడే! అయితే, అయన త్రిమూర్తి అనగా - "తండ్రి, కుమారుడు (ఆత్మ). పరిశుద్ధాత్మ" అను మూడు స్వరూపాలు గల్గిన (1/3 × 3 = 1) ఒకడు - మత్తయి 28.19) అంటారు; ఇహ ఇస్లాంలో; దేవుడు వక్కడే అని వొప్పుకుంటారు (ఖురాన్ 2.158; 112;) త్రిమూర్తి కాడు (ఖురాన్ 2 77-79; 4. 67-170: 5.77, 116: 6.101; 9.30,31; 19.36, 91. 94; 30 5; 72 3.) అంటారు; కాగా, దేవుడు యే మూర్తీ (ఆకారం) కలవాడుకాడు- అంటారు!

3] దేవుడి కుటుంబ పేచీ :-

దేవుడికి కుమారున్నారు - అంటారు యూదులు. (పా. ని. ఆది 6.2; యోబు 1 4, 2.1)! దేవుడికి అత్మ కుమారుడు వకడున్నాడు- (పా. ని. లు కీర్తనలు 2.7); దేవుడిలో 1/3 వాటా ఐన మూడవమూర్తి మరియమ్మకు గర్భం చేయగా, దేవుడిలో 1/4 వాటా ఐన ఏవ మూర్తి - (కుమారుడు) వుట్టాడు - (మత్తయ్ 1.18; 1.21) అంటారు క్రైస్తవులు! "దేవుడికి (దేవ) దూతలు పెళ్ళాలు, ఆ పెళ్ళాలద్వారా దేముడు కుమారుళ్ళనీ, కుమార్తెలనీ కన్నాడు" అని అరబ్బులలో విగ్రహారాధకులు అనేవారట (మహమ్మదీయ మతము 62వ పుట)! కాగా, దేవుడికి పెళ్ళాలూ లేరు, పిల్లకాయలూ లేరు - (ఖురాన్ 9.30; 6.101-102; 10 68), ఆయన పరమనిష్ఠా గరిష్ఠుడు (ఖురాన్ 2.116-117) అని ఇస్లాములు !

4) దేవుడి ఆహార పేచీ :-

దేవుడికి నిత్యం దహనబలి, పాప పరిహారబలి, సమాధాన బలి, నిధి (నిర్గమ 29.18; 30.36; 30.39; లేవీయ 1.3, 10, 14; 3.1; 3 14; 6.6 కీర్తనలు 21.19; 66.15; 118.27)! నరబలి యిష్టం - (ఆది 22.10; న్యాయాధి 11.31, 39; 1 సమూ 15.33; 2 రాజులు 3.27; 2 దిన 28.3, యిర్మీయా 19.5) అంటారు యూదులు! అది వృధా ప్రయాస, (త్రిత్వంలో మూడో మూర్తి (పరిశుద్ధాత్మ) 2వ మూర్తి (ఏసు క్రీస్తు)కు కన్నతండ్రి కాగా, ప్రజలందరి పాప క్షమాపణకోసం సదరు త్రిత్వంలో 2వ మూర్తిని (ఏసుక్రీస్తుని) మొదటి మూర్తి (తండ్రి) భోంచేశాడు - [హెబ్రీ 9.14-22] అంటారు క్రైస్తవులు; దేవుడికి ఆవు మాంసం యిష్టం - [ఖురాన్ 2.67-71): మేక, గొఱ్ఱె, గేదె, ఒంటె మున్నగు జంతువులను దేవుని ప్రీత్యర్థం స్వహస్తాలతో "ఖుర్బానీ" చేయాలి! ఆ చేస్తానికి ముందు "ఇన్నీ వజ్జహ్తు వజ్ హియ లిల్లజీ ఫతరస్ సమావాతి వల్ ఆర్జి హనీఫన్ వమా అనా మినల్ముష్రకీన్. ఇన్న సలాతీ వనుసుకీ వమహ్యాయ వమమాతీ లిల్లాహి అబ్బిల్ ఆలమీన వలా షరీక లహూవబిజాలిక ఉమిర్తు వ అనా అవ్వలుల్ ముసిలిమీన్" అని (మంత్రం) చదివి తర్వాత పద్ధతి ప్రకారం "బిస్మిల్లాహ్ అల్లాహు ఆక్బరు" అంటూ "జబా" చేయాలి - (జరూరుల్ ముస్లిమాన్-45-46పు) అంటారు ఇస్లాములు!

5] మత గ్రంథాల పేచీ :-

మా మత గ్రంథం (పాత నిబంధనలు) దేవుడు [యెహోవా] మోషే కిచ్చినది :- [2 దిన 17 9. 31.3. 34 14. నెహెమ్యా 8.18, 9.3, 10.28] అంటారు యూదులు! మా ఏసుక్రీస్తుకీ, మాకూ సంబంధించిన సాక్ష్యాలు యెషయా 7.14, దానియేలు 9 25-26, యింకా చాలా వున్నాయి, అంటూనే దేవుడు పాత నిబంధనల్ని రద్దు చేశాడు. మా

కొత్త నిబంధనలే దేముడు ఆమోదించినవి (హెబ్రీ 8.7-8; 8.13) అంటారు క్రైస్తవులు! మా రసూల్ (మహమ్మద్)కు సాక్ష్యం కొత్త నిబంధనల్లోని యోహాను 14.16, 14.26, 15.26, 16.7 సాక్ష్యం; అంటూనే సదరు పాత, కొత్త నిబంధనలు దేవుడిచ్చినవి కాపు, వాళ్ళు అవి సొంత చేతుల్తో రాసుకున్నారు [ఖురాన్ 2.78, 2.79, 3 23]. మా మత గ్రంథం [ఖురాన్] సృష్టికి ముందే దేవుడి పక్కనున్న రాతి పలక [లౌహెమఫూజ్] మీద వ్రాసి వున్నట్టిది [ఖురాన్ 56.76-77, 85.21-22, 44.3] మాది దేము దిచ్చింది - [ఖురాన్ 5.48, 2.2, 15.9, 85.22] అంటారు ఇస్లాములు!

6] మతాల సీనియారిటీ పేచీ :-

క్రీ. పూ. 445-359 సం.ల మధ్యలో వ్రాయబడ్డట్టు తెలుస్తున్న [ఎజ్రా 6.14-15, నెహెమ్యా 2.1] పాత నిబంధనలు ఆధారంగా సాగుతున్న యూద మతం క్రీ. పూ. దాదాపు 1500 సం.ల ప్రాంతం వాడన బడుతున్న మోషేకి యెహోవా [దేవుడు] యిచ్చిన ధర్మశాస్త్ర బద్ధం - అంటారు యూదులు! క్రీ. శ. 397, 419 సం.లలో రూపొందించినట్టు చెప్పబడుతున్న కొత్త నిబంధనలు ఆధారంగాగల క్రైస్తవ మతం ఏనాటి వాడో అయిన [దేవుని] ఆద్వితీయ కుమారుని [కీర్తనలు 2.7, యోహాను సువార్త 3.16, రోమా 8.3-4, గలతీ 4.4-5.] మతం అంటారు క్రైస్తవులు ! క్రీ. శ. 632 దరిమిలా 23 సంవత్సరాలకు ఖలీఫా ఉస్మాన్ హయాంలో పరిష్కరించి ఆమోదించారని చెప్పబడుతున్న ఖురాన్ [మహమ్మదీయ మతము 24 పుట] మతం, యీ నాటిది కాదు; అల్లా అనుమతితో ఇబ్రహీం [అబ్రహాం] స్థాపించింది - [ఖురాన్ 2.129; 3.89, 4.124, 6.162, 16.124, 22.77?] ఆదం లగాయితూ అందరూ ముస్లిమానులే - అంటారు ఇస్లాములు !

ఏవిటి యీ దుస్సాంప్రదాయంలోని పరమ రహస్యం?

తాము చెప్పేవి తప్పులు - అబద్ధాలని ఆ చెప్పేవాళ్ళకు తెలుసు; కాగా, అవి తాము చెబుతున్నట్టు తెలిస్తే వాటిని నమ్మే నాప కూడా వుండడు; అందుకే - మతస్థులు, మత సాహిత్యంద్వారా తాము చెప్ప దలచుకున్నది- దేవునిది, దేవుని దూతలది, దేవుని "పవర్ ఆఫ్ అటార్నీ" వాళ్ళది అంటూ సీనియారిటీ అంటగడుతున్నారు!

దేవుడట: సర్వాధికుడట! సర్వశక్తి సంపన్నుడట! అయితే,మాయ/ సాతాన్/సైతాన్-ఐను మాయదారి దుష్టులు మనల్ని మోసగించి పాపాలు చేయిస్తున్నాయిట! ఆ పాపిష్టి వాళ్ళ వెంట్రుక్కూడా చెణకలేని ఆ నాప (దేవుడు)-ఆ పాపాలగ్గాను, అక్కడ (ఎక్కడ ?) మనల్ని కొట్టి ఖూనీ చేస్తాడట. సారీ- (సౌకర్లతో) చేయిస్తాడట (చె....తో కొట్టేవాడు లేక);

ప్రతి పాతకాలపు పార్టీ (మతం) వల్ల జీవించే ప్రతి సోమరిపోతు రాసే రాత, కూసే కూత అదే. "దీన్నే హేతుమానవతా వాదులం 'మతోన్మాదం' అంటాం!

కాగా, యీ దేశంలో మతోన్మాద, మహోన్మాద సినియారిటీ పోటీకి ప్రారంభకులు బౌద్ధులు !

ఆది-హీన, మహాయాన, వజ్రయాన వగయిరా యే యానమైనా కావచ్చు, స్థవిర-సాంఘిక యిత్యాది యే సిద్ధాంతమైనా కావచ్చు, వారెవరూ బౌద్ధ పార్టీకి గౌతమ బుద్ధుడు ఆద్యుడనిగాని, ఆ పార్టీని అయన స్థాపించా డనిగాని చెప్పలేదు! కాగా, "గౌతమ బుద్ధుడు 'కోన్‌కిస్కా', అతను సవాకోటి బుద్ధుల్లో ఒకడైన సుమేధుడనే ఏక దేవ బ్రాహ్మణి 648 (చైనా వాళ్ళ లెక్కన 551) వ "నంబర్ వాలా" - అని నిర్ద్వంద్వంగా చెప్పే కారు!

ఎందుకు యీ తప్పు ధోరణి తొక్కారు ;

సీనియారిటీ కోసం: మాది పాత చింతకాయ పచ్చడని చెప్పుకుంటూ, ప్రజల కష్టార్జితం తింటూ సోమరి బతుకులు బతకటం కోసం!

వివరాలు-ఆయా సమయాల్లో యిస్తా.

వైదిక సాహిత్య కాలామానాల పిచ్చంకెలు

ఈ దేశపు చరిత్రను చరిత్రకారులు హిందూ, మహమ్మదీయ, ఆంగ్లేయ-అను మూడు ముక్కలుగా విభజించారు! కాగా, నేనిప్పుడు యీ రచన సందర్భంలో హిందూ పదాన్ని సమీక్షించక వొదిలివేస్తున్నా - అందుకు యిది సమయమూ కాదు, సందర్భమూకాదు కనక! అలాగే, యీ రచనలో మహమ్మదీయ, ఆంగ్లేయ ప్రభుత్వ కాలాల లోనిమ్మీదా పోను.

హిందూ చరిత్ర కాలాన్ని చరిత్రకారులు-

క్రీ. పూ. 6000-1000 సం.లు వేదకాలం.

[క్రీ. పూ. 6000-3000 సం.లు ఋగ్వేద సంహిత.

క్రీ. పూ. 3000-2000 సం.లు తైత్తిరీయసంహిత.

క్రీ. పూ. 3000-2000 సం.లు బ్రాహ్మణాలు, వేదాంగాలు.

క్రీ. పూ. 2500-1000 సం లు మిగతా వేదసాహిత్యం]

క్రీ. పూ. 1500-1000 సం.లు ఇతిహాసకాలం.

క్రీ. పూ. 1000-300 సం.లు ప్రాచీన హిందూరాజుల కాలం.

క్రీ. పూ. 700-500 సం.లు సూత్ర గ్రంథాలకాలం.

క్రీ. పూ. 300-100 సం.లు ఇతిహాస రచనాకాలం.

క్రీ. పూ. 300-క్రీ. శ. 300 సం.లు బౌద్ధ సాహిత్యకాలం.

క్రీ. శ. 300-650 సం లు పురాణాల రచనాకాలం.

అంటూ మొద్దంకెల్లో చెప్పారు ! కాగా, చరిత్రకారులందరూ యీ అంకెల్నే చెప్పారు-అనుకుంటున్నారేమో ? అదేంలేదు ! తలకొకరకం అంకెల్లో చెప్పారు; నన్నెవరూ ఆడగలేదుగాని, అడిగితే ! "రచనలకొక కాలమూ-వానికి గట్లూ గట్రా యేర్పాటు చేశారా ? యేమిటి ?" అని ప్రశ్నించేవాణ్ణి!

ఇలా వుండగా, 1922 వ సం.రం హరప్పా, మెహంజొదారోల్లో శిధిలాలు బయల్పడ్డయ్! అవి వేదకాలాన్ని, వేదకాల జ్ఞానాన్ని తన్నేసి వెనక్కు-నెట్టాయ్-దానితో సింధు నాగరికత ముందుకు వెళ్ళింది ! సదరు సింధు నాగరికత కాలసూచికలో కూడా తలొక సంఖ్యే వేశారు ! ఆ కాల మానాలు యిస్తున్నా—

సింధు నాగరికత :

క్రీ. పూ. 3000-2000 కోశాంబి,
" 2800-2500 ఫేబ్రీ,
" 2800-2200 కొందరు,
" 2600-1800 బొగ్గుమానం,
" 2300-1500 మోర్టిమర్ వీలర్.

ఈ లెక్కన చూస్తే సింధు నాగరికత క్రీ. పూ. 3000 సం.లకు ముందుకులేదు-క్రీ. పూ. 1500 సం.లకు వెనక్కీరాదు !

కాగా, కోశాంబి క్రీ. పూ. 2000-1500 సం.ల మధ్యలో ఆర్యులు యీ దేశానికి వచ్చారు-అన్నారుట !

ఆర్యుల రాకను గురించి "ఆదుగో పులిఅంటే ఇదుగో తోక అన్న చందంగా వచ్చారంటే - వచ్చాడు" అనేవారేగాని ఆ వచ్చిన వారెవరో ? వారి నాయకుల పేర్లేమో ? చెప్పినవారులేరు !

ఇదోపాట ! ఈ పాచి పాట ప్రారంభించింది అప్రాచ్య విజ్ఞానిట!

వైదిక కాలమానాల వెఱ్ఱింకెలు

విదేశ భాషాపాండిత్య విశారదుల వైదిక సాహిత్య కాలమానాల సంఖ్యల్ని హిందూ పురోహితవర్గాలు వొప్పుకోవు. వారేమంటారయా అంటే—

"వేదాలు - సృష్టికి ముందుపుట్టాయ్! అవి బ్రహ్మ నోళ్ళల్లోనుంచి బయటకొచ్చాయ్: కాగా, ప్రస్తుత సృష్టి యీ 1982 సం.కి తంచన్‌గా 196.08 53.082 సం. లు! యీ సృష్టి ఆరంభమై స్వాయంభువుడు, స్వారోచిషుడు, ఉత్తముడు, తామసుడు, రైవతుడు, చాక్షుషుడు - అను 6 గురు మనువులు పాలించారు. (మనకు తెలవకుండానే)! 7 వ వాడు వైవస్వతుడు యిప్పుడు పాలిస్తున్నాడు (ఆడ్రస్ చెప్పలేరు)! ఈ మన్వంతరంలో 27 మహాయుగాలు దాటాయ్. 28 వ మహాయుగం దాటుతూ దాటుతూ వుంది: ఆ ప్రకారంబుగా-

అమన్వంతరాలు	1,84.03,20,000 సం.లు
గత 27 మహాయుగాలు	11.66.40.000 "
ఈ జరిగిన కృత, త్రేత, ద్వాపరాలు	38,88,000 "
ఈ యుగంలో యిప్పటికి	5.082 "
మొత్తం	196,08.53,082 "

అని లెక్క తేల్చి మరీ అచ్చితంగా చెప్పేస్తారు:

అందుకు చాలాగా వారు "శ్రీ మహావిష్ణో రాజ్ఞయా ప్రవర్త మానస్య, అద్యబ్రహ్మణో ద్వితీయ పరార్ధే శ్వేతవరాహ (తెల్లపంది) కల్పే, వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే, జంబు ద్వీపే (నేరేడు దిబ్బే), భరత వర్షే - అంటూ మేము దినాలు లెక్క చెప్పుకుంటూ వస్తున్నాం. మాది వేదోక్త మానం, వాళ్ళది మ్లేచ్ఛమానం, మా మానమే సిసలు అంటారు:

ఈ ధోరణి పౌరాణికులు ఆమోదించరు!

పౌరాణికు లేమంటారంటే: "వేదాలు సృష్టికి ముందు పుట్టాయ్! అవి ముందుగా బ్రహ్మ నోట్లో నుంచి బయటి కొచ్చాయ్!" అని యే వెధిపనైనా యే వేధంలో నుంచైనా చూపమనండి! అస్సలు బ్రహ్మ ముందు సర్వశాస్త్రాలను, పురాణాలను చెప్పేసిన తర్వాతనే ఆ ఎంగిలి నోటితో వేదాలు వినిపించాడు"

"పురాణం సర్వశాస్త్రాణాం ప్రథమం బ్రహ్మణా స్మృతమ్,
అనంతరంతు వక్త్రేభ్యో వేదాస్తస్య వినిర్గతాః"

అని చేప (మత్స్య) పురాణం చెపుతోంది! ధూత్తేరి యీ కిరస్తానేయులు క్రీస్తు తర్వాత 300-650 సం.ల మధ్య పురాణాల రచన అంటారా! అబ్రాహ్యులు: పీల్లెంత: వీళ్ళ చదువెంత: వీళ్ళకు శ్రాద్ధం పెట్టా" అంటారు!

ఐతిహాసికుల పేచీ_

"శ్రీరామచంద్రులవారు త్రేతాయుగం చివరివారు; శ్రీకృష్ణ 'భగవాను'లు ద్వాపరయుగం చివరివారు! పవిత్రమైన కురుక్షేత్ర సమరం ద్వాపర యుగాంతంలో జరిగింది! ఆ లెక్క ప్రకారం రామాయణం దరిదాపు 13,00.000 సం.ల నాటిది! భారత_భాగవతాలు 4,37.000 సం.ల నాటివి; సరిగ్గా యీ యేటి (1982) కి 4.37.120 సం.ల నాడు భారత యుద్ధం జరిగింది! కాగా, విదేశీ వెధివెలు, వాళ్ళ మానస పుత్త్రిలు తాము సొయానా చూచ్చచ్చినట్టు భారత యుద్ధం ఫలానాప్పుడు జరిగింది; క్రీ.పూ. 1500-1000 సం.లు మధ్య ఇతిహాసకాలం అంటున్నారు; రుజువు చెయ్యమనండి మా తడాఖా చూపిస్తాం అంటారు ఐతిహాసికులు!

క్రీస్తు (శక) మానాల ఫార్ము

క్రీస్తు కాల మానాలకు క్రీస్తు శకం ప్రాతిపదిక! కాగా, క్రీస్తు శకం-మానం ఆరంభించినవారు క్రీస్తు-సారీ-ఏసు జాతికి చెందిన హీబ్రూలు

కారు; కొత్త బైబిలు [నిబంధనల] రచయితలు, క్రీస్తు నామధేయం కల్పించినవారూ అయిన గ్రీకులు కారు! "డయినోషియన్ ఎక్సిగురీవస్" అను పేరుగల రోమన్ సన్యాసి ఆ జాతకం యీ జాతకం అంటూ-మన వైదిక క్రీస్తు కాలమానాలు కట్టిన మేధావులవలె - లెక్క-కట్టి, తాను లెక్క తేల్చిన్నాటికి ఏసుక్రీస్తు వుట్టి 532 సం.లు అనేశాడట! అంతే. ఆ 'ఉప్పు' అందుకున్నారు ఆయన (ఏసు-క్రీస్తు) అభిమాన సంఘాలవారు !

"డయినోషియన్ ఎక్సి గురీవస్-ది-పిచ్చిలెక్క-, ఆయన క్రీస్తు శకం ఆరంభం అంటున్న సంవత్సరానికి మూడేళ్ళముందు మార్చి 13న సంపూర్ణ చంద్రగ్రహణం వచ్చింది, ఆ తారీఖున శిశు హంతకుడైన 'హేరోడ్' చచ్చాడని బైబిలు చెబుతోంది! కనక, అంతకుముందే ఏసు-క్రీస్తు పుట్టి వుండాలి!" అని జ్యోతిష్కులు లెక్క-కట్టి చెప్పినట్లు కొందరు చరిత్రకారులు వ్యాఖ్యానిస్తారట!

సారాంశమేమంటే - ఏసుక్రీస్తు పుట్టినట్టయితే, ఆయన పుట్టిన తర్వాత 532 (535) సంవత్సరాల తర్వాత ఆయన (క్రీస్తు) శకం అనే మాట పుట్టింది! కాగా, యీ నాటికీ (యే నాటికీ) క్రీస్తు వుటక, పుట్టిన తేదీ గీదీ వివాదాస్పదమే - యీ విషయమై ఏకీభావం లేదు, కాగా, ఏ సంవత్సరం క్రీస్తు శకారంభం అంటున్నారో, ఆ సంవత్సరం ఆయన (క్రీస్తు) ఫలానా ఘనకార్యం చేశాడు అని యెవరూ చెప్పలేక పోతున్నారు [కారణం: గజం మిథ్య! పలాయనం మిథ్య! సర్వం మిథ్య! మహా ప్రభో] !

ఏసు - క్రీస్తు వెలిశాడన్న చోటనే ఇన్ని తర్జన భర్జనలు వుండగా, ఎన్నో వేల మైళ్ళ దూరంలో వున్న మనం, మన చరిత్రకారులు మనదేశ రాజుల రంగప్లవేగాక, రాచరికాలు రాజ్యాలవే గాక, వేదశాస్త్ర పురాణ ఇతిహాసాలవేగాక, యీ దేశపు ముక్కోటి [ముప్పై ముక్కోటి] దేవుళ్ళ, అనంతకోటి దెయ్యాల జాతకాలు కూడా-క్రీస్తు శక మానాల్లో తేదీ, నెల,

సంవత్సరాల్తోసహా తంచన్‌గా రాసేయటం, వాటిని వారు వారు కాపీ కొడ్తూ గ్రంథాలు సృష్టించటం బారాటంగా సాగిపోతుంటే! "ఎవిటి యీ గొట్టెదాటు పంథా?" అని యెంతమంది పాఠకులు ప్రశ్నించగలుగు తున్నారు? కాగా, అవి కాపీచేసి బండ పుస్తకాలు బరకటం - వారికి పెద్ద పెద్ద పట్టాలు ప్రాప్తించటం. యీ రంగంలో కూడా మనకు హేతు మానవత వీరంగవే?

శకాల చమత్కారం

శకాల వాడుక ఆరంభం యెప్పటినుంచి? శకులు (శాక్యులు?) యీ దేశానికి యెప్పుడొచ్చారు?

క్రీ. పూ. 3,138 సం.రం యుధిష్ఠిర [పట్టాభిషేక] శకారంభం.
" 3,102 " కలి/కృష్ణ నిర్యాణ "
" 3,102 " వ్యాసభారత (జయ) రచనారంభశకం.
" 3 076 " యుధిష్ఠిర మృత్యుకాల శకారంభం.
" 3 076 " సప్తర్షి/లోకకాల/లౌకిక "
" 725 " మాలవగణ (పాలన) "
" 550 " గౌతమబుద్ధ "
" 457 " శ్రీహర్ష "
" 327 " గుప్త [చంద్రగుప్త] "
" 57 " విక్రమార్క "
క్రీ. శ. 78 " శాలి (శాత)వాహన "

అంబూ లెక్కేయటానికి మనకు నేటికి 5,120 సం.ల నాటికే కచ్చితమైన కాలెండ రున్నదా?

యుధిష్ఠిర శకకారుడు కుంతీ యమ ధర్మరాజుల కొడుకేనా?

శంబళ గ్రామంలో విష్ణుయశునికి షట్టి మహేంద్ర పర్వతంమీద పరశు (గొడ్డలి) రామునివద్ద పరశు విద్య నేర్చుకుంటున్న ప్రబుద్ధుడేనా కలి శకకారుడు?

శకకారుడైన కృష్ణుడు ఇంద్రునిచేత తోలు వొలిపించుకుని (ఋగ్వే 1.130.8/సామవేదం 323), గర్భవతులైన పెళ్ళాల్ని 'అతమ్' చేయించుకున్న వాడా (ఋగ్వే 1.101.1/సామవేదం 380; ఋగ్వేదం 4.16.3)? లేక చదపురుగులచేత తల నరికించుకున్నవాడా (యజుర్వేద ఆరణ్యకం 5 ప్ర. పాఠం 1 అనువాకం)? లేక ఇంద్రుడిచేత చచ్చిన విష్ణువు అవతారమా? (శతపథ బ్రాహ్మణం 14.1.1)?

విక్రమార్క శకకర్త యెవరు? ఆయన రాజధాని యేది? అతను క్రీ. పూ. 57 సం.లో చేసిన చారిత్రక ఘనకార్యం యేవిటి?

శాత [శాలి]వాహను డెవడు? క్రీ. శ. 78వ సం.రం. శకకర్త అయిన యితను శాపగ్రస్తుడై సింహమైన తన తండ్రిచేత పెంచబడ్డాడా? ఆడుకుంటానికి చేసుకున్న సిపాయి బొమ్మలకు అయువు పోసి విక్రమార్కుణ్ణి వీరస్వర్గానికి పంపించాడా?

ఎక్కడివీ శకకాలమానాలు? యీ దేశంలో క్రీస్తు శకం విన్పించిందెప్పుడు? మనకున్న సంవత్సరాల గుర్తులు [పేర్లు] 60 యేనా? వాటిని తిప్పి తిప్పి లెక్కకట్టుకుంటానికి యేవిటా వున్న సాధనం? మన పూర్వీకులు గ్రహ నక్షత్రాలనుబట్టి కాలాన్ని లెక్కట్టేవారా? వారికి తెలిసిన గ్రహాలెన్ని? సూర్య చంద్ర రాహు కేతువులు గ్రహాలేనా?

అటు గ్రీకు నిలేకరులు, ఇటు చైనా యాత్రికులు పెట్టిన బిచ్చాన్ని పట్టుకుని, వుజ్జాయింపుగా అంకెల్ని ఉదాహరించుకోవడమే తప్ప, మనకు కచ్చితమైన కాల నూచిక సంపత్తి, సిసలైన చారిత్రక దస్త్రాలు వున్నాయా?

ఆర్య దస్యుశబ్దాలు గుణవాచకాలా ? జాతి నామాలా ? దస్యులకు ద్రావిడు లేమౌతారు ? ద్రావిడుల ప్రస్తి వేదాల్లో వుందా ? ఎక్కడ ? ఏమని ?

క్రీ. పూ. యీ దేశంలో యేలిపిలో, యే భాషలో, యే లేఖన సామగ్రితో యేయే గ్రంథాలు వ్రాయబడ్డయ్ ? ఆ గ్రంథాల మాట అలా వుంచేస్తా, దస్తూరిమాట తలపెట్టను, కనీసం ఋషుల సిఫారసీ (వేలిముద్ర) లైనా దాఖలా వున్నాయా?

బ్రహ్మ. విష్ణు, మహేశ్వర, ఇంద్ర, వరుణ, నారద, కశ్యప, అత్రి, భరద్వాజ, విశ్వామిత్ర, గౌతమ, వసిష్ఠ, జమదగ్ని, పరాశర, వ్యాస, శుక, శౌనక, సూత, స్వాయంభువ, స్వారోచిష, ఉత్తమ,తామస, రైవతాది 14 మనువుల జీవితకాలాలు బారెడు అటో ఇటోగానైనా పున చరిత్రలు చెప్పాయా? చరిత్రకారులు చెప్పగలరా ?

కులాల కుళ్లు - చ.కారుల చెక్కుళ్లు

ఈనాటికైనా కులాల పుట్టుపూర్వోత్తరాలు వెలికి వచ్చాయా? కుల వివక్షకు గుణం, కర్మ, వర్ణం, వృత్తి, పేరు, బిరుదు, వ్యవహారం, జన్మ, జాతి, తపం-వీటిలో యేది ప్రాతిపదిక ?

బ్రహ్మ కులం యేది ? అతని బాబెవడు ? వాని కులమేది ? వేదా ల్నించి చారిత్రక విశేషాలు సంగ్రహించి సద్గ్రింథాలు, ఉద్గ్రింథాలు సదా తయారు చేస్తున్నవారు ప్రథమ వేదంలోని పురుషసూక్తం (10.90.12)లో "బ్రాహ్మణోస్య ముఖమాసీత్" ఆధారంగా, బ్రహ్మకు ఆయా అవయవాల్లో ఉపస్థలున్నాయనీ, వానినుంచే బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులు పుట్టా

యనేది చారిత్రక సత్యమా? మరి యీదేశంలోని తతిమ్మా 2300 కులాలు, 1,00,000 శాఖలో?

ఏ సిద్ధాంతానుసారం "మహాపద్మనందుడు శూద్ర స్త్రీ కొడుకు? చంద్రగుప్త ప్రభువు వృషలుడు (శూద్రుడు)? కోపిష్ఠి, శూద్రసేవకుడైన చాణక్యుడు బ్రాహ్మడు? శుంగ, కణ్వ, శాతవాహన, బృహత్పలాయన, ఆనందగోత్రిక, శాలంకాయన, విష్ణుకుండిన, కదంబ, పల్లవ, గాంధార రాజులు పక్కా బ్రాహ్మలు?" అని చరిత్రకారులు చెప్తున్నారు? అందుకు వారు గైకొన్న హేతుబద్ధమైన చారిత్రక కాలమానం యేమిటి?

"ధర్మ తత్వజ్ఞులు ధర్మశాస్త్రంబని, ఆధ్యాత్మవిదులు వేదాంత మనియు"—ఇలా యెవరికివారు మహాభారతం బనబడు పంచమవేదం నాది నాది-అంటూ యెగబడతారట? అదేమి చెబుతోంది?

"సత్యం, దాన, మదాద్రోహ, మానృశం స్యత్రపా, ఘృణా,
తపశ్చ దృశ్యతేయత్ర సబ్రాహ్మణ ఇతి—స్మృతః"
అని!

బ్రాహ్మణులకు గుర్తులు బౌద్ధం యీ విధంగా చెబుతోంది:

కులము, గోత్రము, జటామండలములచే బ్రాహ్మడు కాలేడు; సత్యం, ధర్మం, పవిత్ర శీలముల చేతనే బ్రాహ్మణుడగును. - ధర్మ పథము.

యీ పక్కా బ్రాహ్మణ లక్షణాలు ఆ పక్కా శుంగారులకున్నాయా? రాజులంటే? రాజ్యా లేలేవాళ్ళేమో?

ఏ శాస్త్రీయ హేతుబద్ధ సూత్రాలద్వారా యీ దేశంలో పీఠిదాకులం, వాడిదీకులం-అంటూ చరిత్రకారులు చాట భారతాలు చెక్కేస్తున్నారు? యీ గొప్పెదాటు రాతగాళ్ళకి యే నాటికి వివేకోదయమై విజ్ఞానపంథా చేపట్టేట్టు?

83

బ్రహ్మ ప్రసవించాడట !

బ్రహ్మ ముఖమూ, చేతులు, తొడలు, పాదాలు నుంచి బ్రాహ్మలు రాజులు కోమట్లు శూద్రులు - షట్టారని మొదటి దంటున్న ఋగ్వేదం (10.90.12) చెబుతున్నది - అదే వివాదగ్రస్తం, విజ్ఞాన విహీనతకు తార్కాణం! కాగా-"సదరు బ్రహ్మ మనస్సునుండి చంద్రుడు (?), కన్నుల నుండి సూర్యుడు (?), మొహం నుంచి ఇంద్రుడు-నిప్పు, ప్రాణం నుంచి గాలి, బొడ్డునుంచి ఆకాశం, తలనుంచి దేవ(ద్యు)లోకం, కాళ్ళనుంచి (అతనిది వొకకాలే కామోను?) భూమి. చెవుల-నుంచి దిక్కులు పుట్టాయ్!" అని కూడా ఆ ఋగ్వేదం 10.90.13-14 చెబుతున్నయ్!

జగచ్చరిత్ర అదేనా? దీన్ని చరిత్ర అంటారా? సిల్లీ వర్ణనలంటారా? అది పరిశుద్ధ గ్రంథమా? పరిశుద్ధాబద్ధాల గ్రంథమా ? ఏమంటారు చరిత్ర కారులు ?

ఒక్క ఋగ్వేదాన్ని 'గీటు'గా తీసుకుని తక్కిన వానిని కూడా తప్పుడు తడకలకింద జమచేయడం సబబా? అంటున్నారా ? అదేంకాదు, కుమ్మరావంలో యిత్తడి పెంకులు యెలా వుండవో, ఆలానే, ఆ పాత కాల(పు) పార్టీల దస్త్రాల్లో కూడా ఆతతాయి వర్ణనలకేగాని, చారిత్రక సమాచారానికి స్థానంలేదు!

ఉదాహరణకు -

"ఆకాశం (శూన్యం = ఏమీలేనిది)నుంచి గాలి, గాలి నుంచి నిప్పు, నిప్పునించి నీరు, నీరునుంచి భూమి, భూమినుంచి మొక్కలు, మొక్కల్నించి అన్నం, అన్నంనించి మగ(వా)డు- పుట్టాడు! (ఆకాశాద్వాయుః, వాయోరగ్నిఃఅగ్నేరాపఃఆపఃపృథ్వీ, పృథివ్యాఓషధయఃఓషధీభ్యోZన్నం, అన్నాత్పురుషః-)

ఇదీ వేదవాక్యమే! ఇంకా ఇలాంటివెన్నో పరస్పర విరుద్ధ సృష్టి వివరాలు : సంహితలు, బ్రాహ్మణాలు, ఆరణ్యకాలు, ఉపనిషత్తుల్లో

వున్నయ్! ఈ సృష్టి వివరాలు ఇతిహాస పురాణాల్లోకి వెళ్ళితే వక దానికీ మరొకదానికీ పొత్తూ పొందిక వుండదు!

వీటిలో దేన్ని ప్రామాణికంగా తీసుకుని మన చరిత్రకారులు చరిత్రలు వ్రాస్తున్నారో?

పంచమ కుల వుత్పత్తి

ఈ దేశంలో యీ నాటికీ "ముట్టుకుంటే మురికి తగుల్కొంటుం దని శాస్త్రాల్లూ, శాస్తుర్లూ, ఛాందసులూ వాగుతున్న జనాభా" దాదాపు 18 కోట్లు వున్నట్టు చెబుతున్నారు! వాళ్ళు బ్రహ్మదేవుని తాలూకు యేఅంగంలో నుంచి పుట్టినట్టు కూడా సదరు ఆడ (స్త్రీ) మగ (పురుష) సూక్తాలు చెప్పలేదు! కాగా, వాడితల్లి బొడ్డుపొక్కా అమరకోశ రచయిత వాడీ సమాధానాన్ని యెక్కణ్ణించి, యెవరిద్వారా రాబట్టాడో? తన "నామలింగాను శాసనం శూద్రవర్గ"లో "చండాలురు బ్రాహ్మణ భామలకు శూద్ర పురుషులకు పుట్టారు" (చండాలస్తు జనితో బ్రాహ్మణ్యాం వృషలేనయః) - అని కుండబద్దలు కొట్టినట్టు చెప్పాడు!

సదరు సమాధానానికి విరుద్ధంగా కొందరు శ్రోత్రియులు "పంచమ జాతి బ్రహ్మ ఆసనంలోనుంచి ఆవిర్భవించింది - అందుకే అది అంటరాని కులంగా వూళ్ళ వెలపల వుంచేస్తున్నారు" అంటూ శాస్త్రానుభవాల రెండింటినీ సమన్వయంచేసి చెపుతున్నార్ట! ఏది నిజం?

ఇంతకీ నాకో సందేహం యెగేసుకొస్తోంది!

అసలు బ్రహ్మ - ఆడా? మగా? ఖోజ్జా? అతను మగవాడైతే స్వయాన సంతానం సంభవంకాదు! కారణం? ఉపస్థ వుండదు గనక! ఆడ అనుకుందామా? ఆ బ్రహ్మకు కడుపు చేయటానికి మరో పురుషుడు (మగడు) అవసరం! అతడెవడు? అతని పేరేమిటి? కాగా, ఉభయ లింగం అనుకుందామా? దానికి పెళ్ళాం (సరస్వతి) యెందుకు?

"జప, తపాలచేత సర్వకాలంబుల
మసలు వాని కింట మంచమేల ?
నల్లి లెక్కటకునొ? నా కొరకో ? యని
వాటి పలుక ! యేడ్చు బ్రహ్మగొలుతు !"

అన్నట్టు ?

బ్రహ్మను-బ్రహ్మదేవు డంటున్నారు! ఆయనకో భార్యనీ అంట గడుతున్నారు! ఆయనవొళ్లా - మనసూ కూడా పిల్లల్ని కన్నట్టు చెపు తున్నారు! కనక, ఆయన "ఇంద్రువిలాగా - నిలువెల్ల యోనులుగల దురీణు"డని తేలిపోతోంది! ఇంతకీ ఆయనకు మగ గురి (శిశనం) వుందా? ఉంటే - దానికి వుట్టినదేకులం?

ఈ సందేహాన్ని శ్రోత్రియులు, చరిత్రకారులు యెవరు తీర్చినా సంతోషమే!

నేటి - బ్రాహ్మలెవరట ?

విష్ణు ధర్మ ప్రకాశిక - ఎవరు కృతయుగమున దానవులో? త్రేతా యుగమున రాక్షసులో? ద్వాపరయుగమున దుష్టులైన రాజులో? వారే ఈ కలి యుగమున బ్రాహ్మలు."

[కృతేతు దానవా ప్రోక్తా, స్త్రేతాయాం రాక్షసా స్మృతాః,
ద్వాపరే దుష్ట రాజానాం, కలౌదైత్యస్య బ్రాహ్మణాః]

అంటోంది !

దాన్ని బలపరుస్తూ -

"ద్వాపరేచ విశేషేణ న్యూనా సత్యయుగ స్థితిః,
పూర్వం యే రాక్షసారాజన్, తేకలౌ బ్రాహ్మణా స్మృతాః"

అని - దేవీ భాగవతం 6.11.42వ శ్లోకం చెబుతోంది!

దాన్ని సపోర్టుచేస్తూ సుప్రసిద్ధ నియోగి (?) దాసు శ్రీరాములుగారు (దే. భా. 6.11.42-44 శ్లోకాల్ని)

"సత్య యుగమున నెవరు రాక్షసు లనంగ
బడిరి; వారలే కలివి బ్రాహ్మణులు నుమ్మ,
పాపములకును మూట, లబద్ధములకు
కోట, లన్యాయములకునుపేట, లుగ్ర
వృత్తులకు మృత్యుదేవత వేట లధిప!"

అని – అనువదించారు! కాగా, ఆ శ్లోకాల్నే శ్రీ తిరుపతి వేంకట కవులు -

"మను రక్కసు, లిక్కిలియుగ
మున విప్రులుగా జనించి, మూర్ఖు, లసత్యం
బున ఘనులును, పాషండులు,
జనవంచకు లనగ బరగి చరియింతురొగిన్"

అంటూ తర్జుమా చేశారు!
ఇవి చారిత్రక సత్యాలా?

"అంటరాని వాండ్రు"

బ్రహ్మ 4 కులాన్ని మాత్రమే కన్నట్టు వేద - పురాణేతిహాసాలు చెబుతుండగా - బ్రాహ్మణి (బ్రాహ్మణస్త్రీ) యెన్నో అంటరాని కులాల్ని కన్నట్టు చెప్పే - స్కాంధ పురాణం లోపలి నాగరఖండం 27వ ఆధ్యాయమును "శ్రీ జానపాటి పట్టాభి రామశాస్త్రిగారు" అనువాదం చేసిన "అంటరాని వాండ్రు" అను గ్రంథ రాజం - ఈ క్రింది విధంగా వెల్లడిస్తోంది:

"బ్రాహ్మణ స్త్రీ యందు ప్రభవించు సూతుండు,
క్షత్రియ పురుష సం సర్గమునను!

బ్రాహ్మణ స్త్రీ యందు ప్రభవించు రజకుండు,
సూతరేతః ప్రణీ పాతమునను!
బ్రాహ్మణ స్త్రీ యందు ప్రభవించు చర్మకృత్,
అధముడౌ రజకుని యభసమునను!
బ్రాహ్మణ స్త్రీ యందు ప్రభవించు నటుడును,
చర్మకృత్సాంగత్య కర్మమునను!
అగ్రజాతియైన ఆంగన హీనుల
తగిలి పడయునిట్టి తనుభువులను,
చెట్టు చెడెడునాడు పుట్టక యుండునే
కుక్కమూతిపిందె లొక్కమొగిని?"
"కనును తద్బ్రాహ్మణ వనితయే మాగధు,
వైశ్యతోనగు రహోవర్తనమున!
పడయు తద్బ్రాహ్మణ యువతియే బుడిని,
మాగధుతోడనౌ సంగమమున!
పడయు తద్బ్రాహ్మణ భామయే కైవర్తు,
బురుడుని సాంగత్య మహిమవలన!
పడయు తద్బ్రాహ్మణ యువతియే మేదుని,
కైవర్తు కూటమి కలుగు కతన!
భిల్లు డనరజునకు, భిల్లుచే చండాలు
దివ్యధూటియందు అవతరించు!
బ్రాహ్మణీయ సృజించు పలుజాతులీరీతి,
బ్రాహ్మణాదికులుల బ్రహ్మవోలె"

ఈ లెక్కన ఆలోచిస్తే, ఈ దేశంలో ఈ రోజు వాడుకలో వున్న 2300 కులాలు .లక్షిపై చిల్లర తెగలు. ఒక్క బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్ర - అను (బ్రహ్మచే సృష్టింపబడిన) 4 కులాలను మినహాయిస్తే

తతిమ్మావన్నీ బ్రాహ్మణ స్త్రీల వల్లనే సృష్టింపబడినట్టు తెలుస్తోంది! కాగా, ఈనాడు ఆసేతుశీతనగం మధ్య వున్న మన దేశంలో, బ్రాహ్మలుగా చెప్పుకుంటూ మధు మాంస మత్స్య భోజనాలు చేస్తున్న వారిలో యెవ్వరు బ్రహ్మ ముఖాన పుట్టిన బ్రాహ్మలో; శేషించినవారు యెవరెవరు ఎవరెవరికి వట్టారో; అధారాలతోసహా ముందుకొచ్చి, తమ అగ్రజాతి/భూదేవత్వాన్ని రుజువు చేసుకొనవలసిన బాధ్యత వేదశాస్త్ర పురాణ ఇతిహాసాలకు యెన లేవి సత్య సంధత్వం, చారిత్రక హోదా, విశేషించి దైవత్వాన్ని ఆపాదిస్తున్న శ్రోత్రియుల, చ. కారుల, ఆధునిక సనాతన ధర్మ సమన్వయ పక్కా సైన్టిస్టుల భుజ స్కంధాలపై వుంది.

గొంగట్లో బొచ్చు - ప్రక్షిప్తమా?

"బ్రహ్మకు 3, 4, 5 అనేక ముఖాలన్నై, అందు ఒక్కో నోటి నుంచి ఒక్కో వేదం పుట్టింది! అందుచేత వేదాలు అపౌరుషేయాలు (బ్రహ్మ మగవాడు కాడు;) ;

"వేదాలు విన్న ఋషులు వాటిని జీర్ణించుకుని స్మృతుల్ని సృష్టించారు (శ్రుతి స్మృతులకు రూప నామ గుణ క్రియాదులలో యెలాంటి పోలికాలేదు) !

"పురాణాలు, విష్ణుమూర్తి "చేప, తాబేలు, పంది వగైరా వగైరా ఆకారాలు ధరించి, చెప్పాడు (అవి విన్నవాళ్ళు అప్పటి కప్పుడు పొల్లు గిల్లు పో(నీ)కుండా పుస్తకాలు రాచేశారు)!"

"ఇతిహాసాలు - చరిత్రలే;"

రామాయణం సూర్యునికి పుట్టిన రాజవంశీకుడైన రాముడి హిస్టరీ. సూర్యగోళానికి వైతస్వరుడు, వాడికి వక నరుడు (మనిషి),

వాడికి మరో నరుడు అలా పుట్టుకురాలేదు! రాగా వచ్చినవాడు రాముడు! ఆ మధ్యలో బుడ్డ కొట్టబడిన ఒకాయన పెళ్ళాని (మదయంతి)కి వసిష్టుల వారు పూనుకుని కడుపుచేసి సదరు సూర్య క్షత్రియ వంశాన్ని వర్ధించాడు! 60,000 ఏండ్ల యువకుడైన దశరథ మారాజుగారి 353 మంది (అయోధ్యా కాండ 34.13) పెళ్ళాల్లో మొదటి ముగ్గురుకీ పాయసం తాగినందున కడుపులొచ్చి, రామ లక్ష్మణ భరత శత్రఘ్నులు పుట్టారు! ఆ నల్గురు నరులు వానరులు (కోతులు) సైనికసంధి చేసుకున్నారు!

"ఆ కోతులు 24 గంటల్లో 800/1000 మైళ్ళ పొడవుగల వంతెన (సముద్రమ్మీద) కట్టేశాయి!

"అక్కడ ఒక దిబ్బ (లంక)! ఆ దిబ్బ రాజ్యానికి అధిపతి రావణుడను పేరుగల 10 తలల రాక్షసుడు! అప్పటికి (పురాణాలలెక్కన) వాడు 30,24,000 సం.ల వయసుగల ముసిలి వగ్గు! వాడి జిమ్మదియ్య కామం యెగపెరిగి రాముడి పెళ్ళాని ఎ లేపుకు వెళ్ళాడు! ఆ వెధవ బ్రహ్మకు సాక్షాత్తు మునిమనవడు!

సదరు రావణ బ్రహ్మరాక్షసుణ్ణి రాముడు సపుత్ర మిత్ర బాంధవ పరివార సమేతంగా సంహరించి, భూమికి పుట్టిన సదరు భామను (సీతను) అగ్నిపుతం చేశాడు!

"ఆ రాక్షసుడి రాజభవనం 1/2 యోజనం (4 లేక 5 మైళ్ళు) వెడల్పు, 1 యోజనం (8 లేక 10 మైళ్ళు) పొడుగు (అర్ధయోజన విస్తీర్ణం - ఆయతమ్ యోజనమ్ హితమ్, భవనం రాక్షసేంద్రస్య, బహు ప్రాకార శోభితమ్-సుందరకాండ 9.2.)!

"ఆ రాజభవనాన్ని కడుపులో వుంచుకున్నదిన్ని, ఆకాశంలోనే వున్నదిన్ని (సుందర 8.2), ఎక్కినవాళ్ళు ఎక్కడికి వెళ్ళాలనుకున్నదీ ఏరిగి మనోవేగంతో వెళ్ళేదిన్ని (సుందర 8.4,5) పుష్పక విమానం!

"ఆ విమానంలో 21,01,25,2?1 కోట్లు, 1000 అనీకాలు, 3 అసంఖ్యాల - (కిష్కింధాకాండ 39.6-40) వానరసేన, విభీషణుని మంత్రి మండలి, పైన పేర్కొన్న వానరసేన పెళ్ళాలు-పిల్లలు - యెక్కి ఇరుకుగా అనుకోకుండా "ఖుషీ"గా కూకున్నారు! ఆ విమానానికి ఇంధనం అవసరంలేదు - తోలేవాడు (డ్రైవర్) నహీ" (తేసర్వా వానరా హృష్టా, రాక్షసాశ్చ మహాబలాః, యధాసలోమ సంబాధం, దివ్యే తస్మి ఉపాశవిత్-యుద్ధకాండ 125.27).

ఆ విమానంది దేవతా "కంపు వూటరు బెయిన్!" అందువల్ల అది మన మనసుల్లో అనుకున్నం తెలుసుకొని మహావేగంతో వెళ్ళి మనం అనుకున్న చోటుకు చేర్తాది (మనస్సమాధాన విచారచారిణమ్ (సుందర 8.4) మనస్సమాధాయతు శీఘ్ర గామినమ్-సుందర 8.5)।

షరా:– ఒక్క ప్రమాదం మాత్రం వుంది - అది ఆకాశమ్మీదనే వుంఛుంది! పాసింజర్లు - అక్షణించి కిందికి దూకాలి! కాళ్ళు విరిగినా, చచ్చినా ఖామందుల జవాబుదారీ లేదు!

ఇది ఆ చరిత్రకారుని లెక్క ప్రకారం యివ్వాళ్టికి 8 69 000 ఏళ్ళ నాటి హిస్టరీ!

(2) భారతం !
చంద్రవంశపు రాజుల హిస్టరీ !

"2,160 మైళ్ళ వ్యాసం (మధ్యకొల్త)గల చంద్రగోళానికి 2900 మైళ్ళ వ్యాసంగల బుధగోళం కొడుకు! సదరు బుధగోళానికి (ఋగ్వేదం 10 95.1-18 దాఖలా-ఊర్వశికి ఉంపుడు మగడైన పురూరవుడు కొడుకు। ఆ కొడుక్కు కొడుకు, ఆ కొడుక్కు కొడుకు అలా నానా కొడుకులు

పట్టారు: భీష్ముని తమ్ముళ్ళ వద్దకు వచ్చేప్పటికి ఆ వంశ వృద్ధికి "బ్రేకు" పడింది! పసిష్టవి మునిమనవడైన వ్యాసుడు పూనుకుని రండలకు గర్భ దానంచేసి. తాతగారి (వసిష్టుని) మనవడనిపించుకుని, చంద్రరాజవంశాన్ని సముదరించాడు!

పాండవులు పుట్టింది ఆయ్యక్కాడు - పరాయయ్యలైన యమ, వాయు, ఇంద్ర, నక్షత్రాల (ఆశ్వినేయుల)కు! అంతకుముందే ఆ అమ్మ (కుంతి) 8,64,000 మైళ్ళ వ్యాసం గలిగి మండుతున్న సూర్యగోళంవల్ల రెండో కంటికి తెలవకుండా పండువంటి కర్ణుని కన్నది!

తమ కొడుకుల్ని (అర్జున, కర్ణుల్ని) రక్షించుకోవడంకోసం ఇంద్రుడు, సూర్యగోళమూ నానా తంటాలు పడ్డారట!

భారతం_మొదట 150 శోకాల ఛోటా భారతమే - (ఆది పర్వం 1.110) ఆ తర్వాత అది 60,00,000 శోకాలతో దాట భారతంగా తయారు చేశాడట వ్యాసుడు - (అది 1.111).

గోచి పాతంత కురుక్షేత్రంలో 18 అక్షౌహిణులు 3,93,660 బళ్ళు (రదాలు), 3,93,660 యేనుగులు, 11,80,980 గుర్రాలు, 27.65,620 సైనికులు మొత్తం 47,23,920 కాల్లీలు కాగా, ఈ సంఖ్యలో రధికులు, అర్ధ రధికులు, మావటివాళ్ళు, ఏనుగుల యోధులు, గుర్రపు రౌతులు, బళ్ళ తోలేవాళ్ళు-లెక్క చేర్చలేదు: (నేను కాదండోయ్-భారత కవి) 18 రోజుల పాటు వెదుకు చువ్వలు (అమ్ములు) విసురుకుని, కట్టెల (గదల)తో కొట్టుకుని, కుస్తీలు పట్టి, పిడిగుద్దులు గుద్దుకుని చచ్చారట! అది - అంటే ఆ చరిత్రే పంచమ వేదం భారతమట, ప్రత్యక్షరం ప్రత్యక్ష సత్యమట! సదరు కురుక్షేత్రంలో 47,23,920 వురువుల రణగొణ ధ్వనుల రణ మధ్యంలో శ్రీకృష్ణమాచార్యుల వారికీ అర్జునుడను శిష్య పరమాణువుకూ మధ్య నడిచిన 700 (701) శోకాలది భగవద్గీత! అదీ ప్రత్యక్షం ప్రత్యక్ష సత్య ప్రమాణమేనట!

అంత గందరగోళంలో అ బావా మరుదులకు వేదాంత చర్చ 700 (701) శ్లోకాలది జరగటం, ఆ జరుగుతున్నది జరుగుతున్నట్టే ఆక్కడ పేరులేని పెద్దన్న (ఆకాశరాముడు) తాటాకులు గంటం పట్టుకుని దబదబా రాసేయటం_భగవచ్చిత్రం!-కనకనే, దాన్ని భగవద్గీత అంటున్నారేమో?

ఇది సదరు చరిత్రకారుని లెక్క ప్రకారం యీ నాటికి 5084 సంవత్సరాలనాటి హిస్టరీ!

[3] భాగవతం -
ఇది శ్రీ కృష్ణదేవుని చరిత్ర!

చంద్రగోళానికి పుట్టిన రోజుల్లో చీలిన ఓ ముక్క యదువంశం. ఈ యదువంశం వాళ్ళయిన దేవకీ వసుదేవులకు దేవుడైన కృష్ణుడు - విష్ణువు తాలూకు 7 1/2 అవతారంగా పుట్టాడట (మిగతా హాఫ్ (1/2) బలరాముడట!) యీ దేవుడికి అష్టా _ 8 మంది భార్యలు, 16.100 మంది కట్టుకున్నవాళ్ళు! యిహ ఆ గోపికలు యీ గోపికలు అంతులేనంతమంది పట్టుకున్నవాళ్ళు! వీళ్ళందరికీ పుట్టినవాళ్ళు యెందరో తెలవదుట - కాని, వీళ్ళకు చదువు చెప్పిన పంతుళ్ళు 3.00,80,100ట (భాగవతం 10వ స్కంధం, ఉత్తరకాండ)! అయితే, యింతమంది పిల్లలతండ్రి అయిన సదరు శ్రీకృష్ణదేవుడు ఎన్నడు ఒక్క చుక్క వీర్యం కార్చలేదట (ఆస్ఖలిత బ్రహ్మచారిట)! అందుకు జరిగిన పెద్ద ఔట్ట యేమంటే: చచ్చిన శిశువైన పరీక్షిత్తుని సదరు అస్ఖలిత బ్రహ్మచర్యం పవరుతో సజీవుని చేశాడట కృష్ణుడు!

షరా :- అస్ఖలిత బ్రహ్మచారేవిటి: అంతమంది పిల్లల్ని పుట్టించిన తండ్రేవిటి: అని యెవరూ అడక్కూడదు!

ఇలా – అబద్ధాలు, అసంబద్ధాలు, అత్యుక్తులు, అతిశయోక్తులతో అల్లిన అల్లిబిల్లి కవిత్వాలై నవేదశాస్త్ర పురాణ ఇతిహాసాది కవితలు చారిత్రక సత్యాలరీత్యా చత్తగాక వాస్తవ చరిత్ర (హిస్టరీ)లు అవుతాయా? కాగా, చరిత్రలు రాస్తున్నవారు తామేదో రాజహంసలైనట్లు ఆ చత్తలో ఇది ప్రక్షిప్తం, ఇది నిక్షిప్తం, ఇది సంక్షిప్తం-కాగా, ఇదీ, అదీ తప్పిస్తే మిగతాది అక్షిప్తం – అంటూ "ఎవరిపిచ్చి వారికి ఆనందం". "తా వలచి నది రంభ, తా ముసిగినది గంగ" అన్న చందంగా బహిష్కార స్వీకారాలు చేస్తూ, వాని ఆధారంతో 'హిస్టరీ'లంటూ బరికి బండ పుస్తకాలు తయారిస్తున్నారు! అవి చదిత్ర లవుతాయా? చరిత్రకు దర్పణాలు అవుతాయా?

గొంగట్లో బొచ్చు యేక్షిప్తం అవుతుంది?

ఇతి హాసాల కాలాల జోస్యాలు

ఇపుడు నేను యీ రచనలో చర్చిస్తోంది క్రీ. పూ. 6-5 శతాబ్దాల్లో వెలిశాడంటున్న గౌతమ బుద్ధదేవుని వునికిని గురించి; అందుచేత, ఈ రచనలో సింధు నాగరకత గందరగోళం లోనికి పోను; వేద (వేదాల) కాలాన్ని (కాలాల్ని) యెత్తను; ఆర్యుల, ఆర్యుల రాకపోకల ప్రస్తక్తికి అవకాశ మీయను! అందు క్కారణం? ఆ విషయాలపై వారు వారు కొడుతోన్న కాపీలను ఆమోదించటంగా అనుకోవద్దు! అందుకు వేరే ప్రయత్నిస్తా - ఆవి ప్రస్తుత చర్చలో అప్రస్తుతాలు! అందుచేత తప్పనిసరైతే మాత్రమే యే మేరకు అవసరమో, ఆ మేరకే వానిని స్పృశిస్తా!

మన చరిత్రకారులు - క్రీ. పూ. 1500-1000 మధ్య మహాకావ్యాల (రామాయణ, భారత, భాగవతాల) కాలం - అంటున్నారు! మరి, ఆనాటికి గౌతమబుద్ధ భగవాన్ పుట్టనే లేదుగా? (మరి, రామాయణం అయోధ్యా కాండలో బుద్ధుని ప్రస్తక్తి, సుందరకాండలో బౌద్ధారామాల (చైత్యాల) ప్రస్తక్తి యేందుకు వచ్చిందీ? యెలా రాగలిగిందీ?

ఆలానే భాగవతం ప్రధమ స్కంధంలో బుద్ధావతారాన్ని పేర్కొనట౯ యెలా జరిగింది:

రామాయణంలో విష్ణువు తాలూకు 7వ ఆవతారం అంబున్న రాముడు. తన తర్వాత వాని (వారి) తర్వాత అవతారమైన, తమ సమ అవతారమైన బుద్ధుణ్ణి —

"చోరునట్టివాడు సుమ్ము బుద్ధుడు, నా స్తి
కుండునున్, తధాగతుండు నిజము:
ప్రజకు శంక్యుడైన వాడెపో బుద్ధుండు!
ఆతవి కెదురు విబుధు లరుగరాదు."

ఆంటూ నోరు జారడం మతివున్న చేతా:

భాగవతం 1 స్కంధం, 3వ అధ్యాయం, 24వ శ్లోకం "విష్ణువు-కీకట దేశంలో బుద్ధుడను పేర - జినుడను వానికి - పుడతాడు (బుద్ధో నామ్నా జినసుతః కీకటేషు భవిష్యతి) : అనటం రచయితకు వెనకటి విషయాలు తెలవవు కాని ముందు విషయాలు తెలుసునని అర్థమా: జినుడికి బుద్ధుడు వుట్టటమేమిటి: 'జిన్న' అను మద్యం అప్పుడున్నదా:

ఈ రెంటిలో యేది యెలాంటి క్షిప్తం: కాగా. అటువంటి అవక తవకలు తటస్థించినప్పుడు మన చరిత్రకారులు తమ మెదడు సత్యాసత్యాల విచ్ఛేదించగల సాక్షాత్ దేవతా యంత్రమైనట్టుగా వెంటనే వాటిని క్షిప్తాల కింద విశ్లేషించి, తమ స్వాభిప్రాయానికి సరిపడు విధంగా సవరించు కుంటారు !

అస్సలు - రామాయణం సూర్యునికి వుట్టిన రాజవంశీకుల చరిత్రేనా: కిష్కింధ వానర జాతి ప్రాంతమా: అలాంటి వానరజాతి యేనాడైనా వకటి వుండిందా: లంక రాక్షసుల దేశమా: "రావణుడు గోండుజాతి (నయమే గాండు జాతి అన్లేదు) వాడు - లంక మహానంది వొడ్డున వున్న (1 కిలో మీటరు పొడవు, 1/2 కిలోమీటరు వెడల్పువున్న) దిబ్బ!" అని పొలికేకలు పెట్టడం పూనకం లక్షణాలు కావా:

"కవులు – తాము విన్నవీ కన్నవీ తమ బుద్ధికి తట్టినవీ తమ తెలివితేటలు జోడించి తయారు చేస్తుంటారు ఆకారాలు! అందువల్ల ఆ ఆకారాలలోని విషయం వక్కాలైనా, వివరాలు విభేదిస్తుంటాయ్." అను ఇంగితజ్ఞానంలేని చింగరీలు, చాలా 'రాయసం' వారుగా తయారై, తమ రాగద్వేషాలకు, స్వార్థ స్వప్రయోజనాలకు అనుకూలంగా వోచత్తను తయారించటం పాడు సాంప్రదాయంగా యీ దేశంలో ఒక వర్గానికి పారంపర్య వృత్తిగా వస్తోంది. కాగా, ఆ చత్తను ఆ వర్గాలు "ఇచ్చుకోవమ్మ వాయనం – పుచ్చుకోవమ్మ వాయనం" అన్న చందంగా, ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో 'పుత్తడి' అంటూ పరస్పరం ప్రశంసించుకుంటూ, సదరు చత్తను ప్రజల నెత్తిన రుద్ది – పుస్తక భాండాగారాలు నింపేస్తున్నారు!

ఎండ మావుల్లోని నీటికై కాల్వలు తవ్వటం, ఇతిహాస నామ కవిత లకు కాలాలు కటటం తెలిసిగల పనితనమా?

పురాతనాలకు –

పుక్కిడి పురాణాలు ప్రామాణికాలా ?

క్రీ. శ. 300–650 సం.ల మధ్యకాలంలో తయారైన సరుకు మన పురాణాలు అంటున్నారు మన చరిత్రకారులు (అవి మతస్థులు అంగీకరించరు; ఆ రగడ అలా వుంచేద్దాం) !

క్రీ. పూ. 1000–500 సం.ల మధ్యది ప్రాచీన హిందూ రాజుల పరిపాలన కాలం అంటున్నారు !

పై రెండు కాలాల మధ్య వ్యత్యాస మెంత? 1300–1150 సం.లు; దీని లో గుట్టేవిటి?

ప్రాచీన రాజుల పరిపాలన తర్వాత 1300–1150 సం. లకు తయా

రించబడిన పురాణాలూ బుగ్గీ, ఆ యా రాచరికాల కాలమానాలకు, కొలమానాలకు ప్రామాణికా లన్నమాట! ఇవి ప్రత్యక్షి, అనుమాన, ఉపమాన, శబ్ద, అర్థాపత్తి, అనుపలబ్ది, సంభవం, ఐతిహ్యం అను 8 ప్రామాణికాల్లో వేని కిందికి ఏస్తాయ్? శివ డైన అప్రమాణం కిందికి రావా?

అంతేకాదు, ఒకరిమీద ఒకరు దుమ్ము పోసుకోవడంలోనూ, ఒకర్ని ఒకరు దూషించుకోడంలోనూ వంతులు వేసుకొంటూ పరస్పర విరుద్ధాలతో బరితెగించి వ్రాసుకున్న శైవ, వైష్ణవ, కౌత్తేయ, బ్రహ్మ పురాణాలలో యేవి యే కాల రచనలో? యెప్పుడవి కూతల నుంచి, వ్రాతల్లోకి వచ్చాయో? ఆకాయ్ గూకాయ్ జోస్యాలే తప్ప వాని అస్సలు జాతక కాలాలు చెపటం నరమానవులకు సాధ్యమా?

మనలో మాట!

క్రీ. శ. 650 సం.ల తర్వాత పురాణాల్ని రచించ కూడదని యే మారాజైనా యేకంగా యిక్కడి కన్యాకుమారి అగ్రంనించి అక్కడ హిమాలయ ఎవరెస్టు శిఖరం వరకు నిషేధించాడా? నాకు తెలపదనుకోండి. ఈ అఖండ భారతాన్ని యేనాడైనా యే యేలికైనా యేలినట్టు యే కాగితాల, ఖరామతుల సాక్ష్యమైనా వుందని మూడు శ్రీల వారైన జగద్గురువులైనా జంఝం (?) వట్టుకుని చప్పగలరా? భోజరాజు హయాంలో ఓ కక్కర్తి భూసురోత్తముడు తాను వ్రాసిన గ్రంధానికి "మార్కండేయ పురాణం" అని నామకరణం చేశాడనీ, అది తెలుసుకున్న భోజుడు అతణ్ణి దండించటమేగాక, "ఎవడి రచనకు గ్రంథకర్తగా, వాని పేరే పెట్టుకోవాలి" అని శాసించినట్టు చెపుతున్నారు! కాగా, ఆ భోజు డెపడో? ఆయన రాజ్యమేదో? ఆయన శాసనం యెన్ని చతుర్గజాల పర్యంతం చలామణో? వగైరా వగైరా సమాచారం వాస్తవంగా యెవరికీ తెలవదు — "కావమ్మ మొగుడు సామ్యం" తప్ప!

కన్యకా పురాణం, దేవాంగ పురాణం, కవిరాజు (త్రిపురనేని రామ

స్వామి)గారు సూత పురాణం క్రీ. శ. 300_650 సం.ల మధ్య రచన్లేనా: "కడలి తరగ లాపెదవా: భడవా: ఓకాన్యూట్:" ఆన్నట్టు వేద, శాస్త్ర, పురాణ ఇతిహాసాలకే కాదు; ఏ మత దస్త్రానికే కాదు, ఏ కవికీ, ఏ కవితకీ, ఏ కవిత్వానికీ కూడా కాలం-గట్టులేదు: ఎవడు విధించలేడు- విధించలేదు!

పురాణాల్లో మహా పురాణాలనీ, ఉప పురాణాలనీ రెండు వెర్రైటీలు చెప్తున్నారు: అవి ఒక్కో సెట్టు 18ట: కాగా, పురాణం కృతయుగంలో 1 00.00.000. త్రేతాయుగంలో 1,11,00,000. ద్వాపరయుగంలో 55,50,000 శ్లోకాల్తో వుండేదట! దాన్ని కలియుగంలో విషశ్రీ వంటి పురాణ వ్యాసులవారు 4.00,000 శ్లోకాలకు 'సెన్సార్'చేసి, 18 మహా పురాణాలుగా పంపిణీ చేశాడట! మరి, ఉప పురాణాలు 18 వున్నాయ్ గదా? వాటి తాలూకు శ్లోకాలకు 'మెటీరియల్' [ముడి పదార్థం] యేడ నుంచి యెవరు సప్లయ్ చేశారో: చెప్పాలి మరి చ.కారులు!

సదరు పురాణ వ్యాసుడి యేర్పాటుకు మరో తోడ్పాటు యేవంటే :

1) పంది రూపు ధరించిన విష్ణువు తన పెళ్ళాల్లో వకత్రైన భూగోళానికి చెప్పాడట - వరాహ (పంది) పురాణం!

2) తన వాహనమైన పీతిరి గద్దకు విష్ణువు పీతిరి (పితృ)లోక వాసుల సౌకర్యార్థం చెప్పాడట - గద్ద (గరుడ) పురాణం!

3) చాప రూపు ధరించిన విష్ణువు మనువనే ఒకాసామికి చెప్పా డట - మత్స్య పురాణం:

4) తాబేలు రూపు ధరించిన విష్ణువు చెప్పాడట-కూర్మపురాణం!

5) ఎద్దు (నంది) లింగపురాణం, గాలి శివపురాణం చెప్పాయట:

ఈ చెప్పుళ్ళలో ఏ చెప్పులు నిజమో చెప్పాలి చ కారులు! కాగా,

ఈ చెప్పుళ్ళ సత్యాసత్యాలు పట్టించుకోకుండానే "దున్న యీనిందంటే జున్ను" అను ఫక్కీలో వాటినుంచి సామగ్రి. సాక్ష్యాలు సేకరించి ప్రజల కందించి జేబులు తడుముతున్నారు మన చరిత్రకారులు!

పురాణాలు కవిత్వాలండీ - వానికో కట్టడి (సిస్టమ్), గాడిది గుడ్డు వుందండీ -

1] సర్గం (సృష్టి). 2] ప్రతిసర్గం (ప్రళయం), 3] వృత్తి (వ్యాపారం), 4] రక్షణ (పరిపాలన), 5] మన్వంతరం (మనువుల కాలాలు), 6] వంశం (సంతతి జాబితా), 7] వంశాను చరితం (సూర్య-చంద్ర వంశ క్షత్రియుల కితలు), 8] సంస్థా (స్థితి), 9] హేతువు (కారణం), 10] ఆపాశ్రయం (ఆశ్రమ విషయాలు) - అను మొత్తం 10 (పది) కట్ల సవారి పురాణ కవిత్వం! ఇందుకు సంబంధించిన శ్లోకం:

"సర్గోప్యస్య. విసర్గస్య, వృత్తి. రక్షాంత రాణిచ.
వంశో, వంశానుచరితం, సంస్థా, హేతు, రపాశ్రయః,
దశభిః లక్షణై ర్యుక్తం పురాణం తద్విదో విదుః"

ఈ పది ఒహ కంపెనీవాళ్ళ కట్టడులు! కాగా, మరో కంపెనీవాళ్ళు తమ పురాణాలకు సర్గ, ప్రతిసర్గ. వంశం, మన్వంతరం, వంశానుచరితం దాలు - అంటూ 5 ఐటాలకే కుదించారు! ఆ శ్లోకమూ ఉదహరిస్తున్నా.

"సర్గశ్చ, ప్రతిసర్గశ్చ. వంశ, మన్వంత రాణిచ,
వంశాను చరితం చేతి లక్షణాానాంతు పంచకమ్"

పై రెండు గ్రూపుల్లో యే గ్రూపు పురాణం ప్రామాణికమో! ఏది ప్రాచీన రాచరికాలకు - వాని పరిపాలనకు, కాలాది ఖరామతులకు ప్రామాణికమైన చరిత్రో! చెప్పాలి చ. కారులు.

ఈ పానకంలో ఓ పుడక!

"బ్రహ్మం - యావత్తు శాస్త్రాలకు ముందుగా పురాణం చెప్పాడు! ఆ తర్వాతనే ఆయన నోటివెంట వేదాలు - గీతాలు వెలికొచ్చాయ్.

(పురాణం సర్వశాస్త్రాణాం ప్రథమం బ్రహ్మణా స్మృతమ్,
అనంత రంతు వక్త్రేభ్యో వేదాస్తస్య వినిర్గతాః)

అని చేపాకారంలో విష్ణుమూర్తి చెప్పినట్టు చాప (మత్స్య) పురాణంలో వుంది!

మనలో మాట! బ్రహ్మకు విష్ణువు బాబు; తన బిడ్డ బతుకు తండ్రి కంటె తదితరులకు యెక్కువ తెలవదు గదా; ఏది వాస్తవం; దేని తోక పట్టుకుంటే _ మనకు గత (మన) దేశపు సిసలైన 'హిస్టరీ' తెలుస్తాది;

ఏనాడో యీ దేశంలో ఇలా జరిగింది - అలా జరిగింది_అంటూ ఎంతోకాలం చెల్లిన తర్వాత చెప్పిన కవితలైన పుక్కిడి పురాణాల్లోని పోచికోలు "వంశాలు - వంశ చరిత్రలు" లంకించుకుని, వానితో ఆ రాచరికాలకు మానాలు, కాలమానాలు కట్టి తయారించిన తప్పుడు భోగట్టా చారిత్రక సత్యం అవుతుందా;

"దైవమునకు బదులు దారు లోహ శిలాది
తతులబెట్టి కొల్వ దైవమగునె;
పసిడి కిత్త డినుము బదులుగా పెట్టిన
పసిడి యగునె వట్టి భ్రాంతిగాక;"

కాల మాన భంగాలు

ఈనాటి మన చరిత్రకారులు, ఆనాటి రచయితల కాలమానాల్ని తోసేసి, "ఇతి హాసాలు క్రీస్తు పూర్వం యిన్నేళ్ళనాటి రచనలు, పురాణాలు క్రీస్తు తర్వాత యిన్నేళ్ళనాటి రచనలు" అంటున్నారు; దాని అర్థం- పురాణేతి హాసాల కవులు "అకాలజ్ఞులు, అబద్ధాల ఖోరులు" అనేగదా; ఆటువంటప్పుడు ఆ రచనలలోని సమాచారాన్ని సత్యాలు _ సచ్చరిత్రలు అనటం, వాటిని ప్రామాణికాలంటూ పట్టుకు వేలాట్టం సబబా;

బౌద్ధాభిమానుల్ని ప్రశ్నిస్తున్నా - వైదిక పురాణాల్లో బుద్ధుణ్ణి, గౌతమ బుద్ధుణ్ణి గురించి మంచిగాను, చెడుగాను తల్లో విధంగా చెప్పారు: అందుక్కారణం - ఇదమిత్థమని ఒకటి లేకపోవటం కాదా?

ఆడెం కాదు - "ఆనాటి ఆ పురాణ రచయితలకీ తెలవదు, ఈనాటి సీకూ తెలవదు, మాకు మాత్రమే తెలుసు!" అనడానికి సదరు బౌద్ధాస్తికులకు ఆనాటి పురాణ రచయితలకు, యీనాటి నాకు తెలవని దేవ రహస్యాలు, చారిత్రక సాక్ష్యాలు యేవీ వారికి లభ్యమైనాయో, వారు వెల్లడిస్తారా?

గౌతమ బుద్ధుడు కల్పితల - ఆయన జనన మరణాలు కల్పితం!

ఇందుకు భిన్నమైన యే ప్రామాణికాలు లేకుండా, "ఉన్నాడు ఉన్నాడు" అంటున్నారు చరిత్రకారులుగా చలామణౌతున్న పండితులు! వీరికి యే మాత్రం తీసిపోవడంలేదు హేతువాదులుగా, నాస్తికులుగా పేరు పడిన వారిలోని ప్రచ్ఛన్న బౌద్ధులు, బౌద్ధాస్తికులు?

ఇప్పుడీ రచనకు నేను పూనుకునేలా చేసింది _ ఆస్తికులుగా చెప్పుకుంటున్న నాస్తికులు కారు; నాస్తికులుగా, హేతువాదులుగా, ఆయాస పడుతూ ఆహార నిద్రాదులు విసర్జించి, ప్రజల మూఢ విశ్వాసాలను పటాపంచలు చేయు నిమిత్యార్థం అధ్యయన తరగతులు, బహిరంగ సభలు జరుపుతున్న ప్రచ్ఛన్న బౌద్ధులు!

"చరిత్రకారులు "బుద్ధుని జీవితకాలం సరిగా నిశ్చయం లేదు"_ అని అంగీకరిస్తూనే, బుద్ధుడు (గౌతమ బుద్ధుడు) క్రీ. పూ. 550 - 477 సం.ల మధ్య జీవించాడు అని కొందరు, క్రీ. పూ. 543వ సం.లో చనిపోయాడని కొందరు, క్రీ. పూ. 483వ సం.రం. చనిపోయాడని కొందరు చెపుతున్నారు! కాగా, ప్రసిద్ధ ప్రముఖ భారతీయ ఐతిహాసిక విజ్ఞానవేత్త(ట) డి. సి. సర్కార్! "బుద్ధుడు క్రీ. పూ. సుమారు 386వ సం. రం. ప్రాంతంలో చనిపోయాడు" అని చెప్పినట్టు - ది. 15-9-1975 సోమవారం ఆంధ్రప్రభ దినపత్రికలో వుంది?

ఈ లెక్కన ఇహాముందు వెలసినున్న ప్రబుద్ధ చరిత్రకారులు "బుద్ధుడు క్రీస్తు తర్వాత పుట్టి, చనిపోయా"డని చెప్పేందుకు తగిన సాధన సంపత్తి లభ్యం కావచ్చునేమో! అని - మనసా లజ్జిస్తున్నా! అయ్యయ్యో! మన దేశ చరిత్ర యీ నాటికీ మట్టిలో పూతిపోయే వున్నదా! ఈ దేశ చరిత్ర రాస్తున్నవారు యింతవరకూ "అంధగజ న్యాయం"లోనే అల్లాడుతున్నారా!

"బుద్ధుని జీవితకాలాన్ని గూర్చి యుక్తిగా బౌద్ధులు - "బుద్ధుడు వైశాఖ పూర్ణిమనాడు పుట్టాడు! వైశాఖ పూర్ణిమనాడు బుద్ధిమంతుడైనాడు! వైశాఖ పూర్ణిమనాడు పూర్తిగా పేలిపోయాడు (నిర్యాణం చెందాడు)" అనేశాకు! పేచీలేని "పిటకం"!

ఈ తారుమారు పొలికేకల కారణం! క్రీ. శ. మొదటి శతాబ్దం వరకు బౌద్ధులకూ క్రీ. శ. 6-7 శతాబ్దాల వరకు వైదికులకూ దస్త్రం లేక పోవటమే!

"సిద్ధుడు, సర్వార్థ సిద్ధుడు అనబడిన బుద్ధుడూ, వర్ధమానుడు అనబడిన మహాపీరుడూ గొప్ప పార్టీ (మత) స్థాపకులు! రాజాధిరాజ రాజ మార్తాండు లెందరో వారి శిష్యరికం పొందారు" అంటారు! ఆ మహా నాయకులు పుట్టిన దినం లోకం గుర్తించకపోవచ్చు, వారు మెట్టిన (సిద్ధి పొందిన) దినమూ, పేలిపోయిన దినమూ కనీసం వారి ఉపదేశాలన్నీ పిట్ట కథలు, కట్టు కథల్తో సహా తు. చ. పోకుండా పోగేసిన (త్రిపిటకాలు, చిల్లర పిటకాలు చెప్పేసిన) శ్రీవారి శిష్యులు, ప్రతిశిష్యులైనా చెప్ప(లే)క పోవటానికి హేతువేమిటి!

క్రీ. శ. ఇంచుమించులో రూపు ధరించిన పాత్రలకు క్రీ. పూ. 6-5 శతాబ్దాలో భారతీయ (వైదిక). పాశ్చాత్య (హూణ) సంవత్సరాలు, మాసాలు, వారాలు, తిథులు, తేదీలు (తారీఖులు) నిక్కచ్చిగా-రెండింటికి సమన్వయం వుండే విధంగా, (గౌతమ బుద్ధుని) జనన మరణాల్ని

వ్రాయటం ఆనాడు అసాధ్యం! కనకనే, జైనులూ బౌద్ధులూ - ఆ మాట కొస్తే అన్ని మతాలవారు - ఆకు కందని, పోకకు పొందని ఫక్కీలో వారి వారి పార్టీ సంస్థాపకుల జనన మరణ కాలాలు చెక్కారుఃఅక్కడికీ వారికి కాంబినేషన్ (సమన్వయం) కుదర్లా!

"బింబిసారుడు, అజాత శత్రుడు, మౌర్య చంద్రగుప్తుడు_మహా వీర పార్టీ మెంబర్‌షిప్పు (మత సభ్యత్వం) పుచ్చుకున్నారు" అని రాసుకున్నారు జైనులఃఃః

మినిట్ బుక్కు పోయిందటా? అప్పట్లో (మినిట్ బుక్కు, వుందటా? నా ముత్తాత పేరు ముత్తయ్య, తాత పేరు తాతయ్య, అయ్య పేరు అయ్య, నా పేరు యేందయ్యా? అన్నట్టు లేదా యీ వరస? యే నాటివో తెలుసటా? యీ నాటివి తెలవవటా!

"ఎరగినవాడు లేకుంటే - యజ్ఞం చేయిస్తా"నను వరసలోని పై సమాచారాన్ని పట్టుకుని వేళ్ళాడుతున్నారే తప్ప, లిపి లేఖనాల్లేని కాలంలో జరిగిన 3 బౌద్ధ మహాసభల ప్రదేశాలు తెలుసా? లిపి-లేఖన సామగ్రి వున్న 'కనిష్కుని' కాలంలో జరిగిన 4వ బౌద్ధ మహాసభ యెక్కడ జరిగిందీ తెలవదా? యిది 'గోబెల్స్' ప్రాపగాండా కాదా?

మతస్థులు రాసుకున్న సొంత 'గ్యాసు' నుంచేనా మనం చరిత్ర సత్యాల్ని సాక్షాత్కరింప చేసుకుని జన బాహుళ్యానికి "డిలెవరీ" చేసేది?

"అశోక, దేవానాం ప్రియ"లకు మారుగా ఇహముందు రచనా సౌలభ్యం ఏమిత్తం "అశోకుడు"అను పేరు వాడుతా.

బిందుసారుడు క్రీ. పూ. 273వ సం. రం రాజ్య పరిత్యాగం చేశాడట! కాగా, కుటుంబ కలహాలు, సోదర వధలు సలక్షణంగా జరిగి, శాంతి నెలకొనిన పిదప చింతా రహితుడై (అశోకుడై) అశోకుడు క్రీ. పూ, 269వ సం. రం. పట్టాభిషిక్తుడైనాడట (బౌద్ధోక్తంగానో, వేదోక్తంగానో, చెప్పారు కారు)!

అశోకుడు - సింహళం, చీనా మున్నగు నానా దేశాలకు ప్రచారకులను, రాయబారులను పంపిందాడట!

పశ్చిమంగా వున్న ఆరబ్బీ దేశాలకు యెందుకు పంపలేదట? ఆ భాష వొచ్చినవాళ్ళు దొరకిలేదటా? ఉత్తర భారతంలో ఇప్పుడు

హిందూస్థానీ ప్రచారంలో వున్నట్టే - ఆప్పుడు (ఉత్తరాన) సింహళ, చైనా భాషలు ప్రచారంలో వున్నాయా? లేక అశోకుని కాలం నాటికి ఈ దేశానికి పశ్చిమ దేశాలతో సంబంధం తెగిపోయిందా? లేదు! కాగా, అశోకుని కాలంలో సిద్ధార్థ, సర్వార్థసిద్ధ, గౌతమ బుద్ధ ప్రస్తావన (కసీసం పేరు) యే విదేశీయుడూ యెత్తలేదట! యే విదేశీ వాజ్మయంలోనూ లేదట! ఎందుకనిట? అశోకుని బౌద్ధ పార్టీ (మత) ప్రచారం అయిన తర్వాత యేమైందట? ఆ ప్రచారంలో బౌద్ధ మత ప్రసక్తి యెంత మోతాదులో వుందట?

క్రీ. పూ. 356-323 సం.ల మధ్య జీవించిన అలెగ్జాండర్ పేర నిర్మించిన అలెగ్జాండ్రియా నగరవాసి "క్లిమెన్ట్" (క్రీ. శ. 120-200 సం.లు) "బౌద్ధులు - బుద్ధునికి మహత్తులు ఆపాదించి, దేవుణ్ణి (బుద్ధ భగవానుణ్ణి) చేసి ఆరాధిస్తున్నారు" అని వ్రాసేవరకు, యే విదేశీయుడు యే బుద్ధుని పేరూ పల్లెత్తి పలికిన, చేయెత్తి రాసిన పాపాన పోని కారణ మేమిటి? ఆనాటిగ్గాని (గౌతమ) బుద్ధుడు ఒక పార్టీ లీడరు (మతకర్త) గానూ, బౌద్ధ పార్టీ (మతం) ఒక పార్టీ (మతం)గా రూపు దిద్దుకుని, విదేశీయుల చూపుల్లో పడక పోవటం కారణం కాదటా?

మన దేశపు చారిత్రక వాజ్మయ బండారానికి క్రీ. శ. 1001 ప్రాంతంలో మహమ్మద్ ఘజని వెంట వచ్చిన "ఆల్‌బరూని" ఈ క్రింది యోగ్యతాపత్రం యిచ్చాడట!

'The Hindus do not pay much attention to the historical order of things; they are very careless in relating the chronological succession of their Kings, and when they are Pressed for information and are at a loss, not knowing what to say, they invariably take to tale-teliing.

It is very questionable whether the ancient Hindus ever possessed the true historical sense in the shape of the faculty of putting together genuine history on broad and critical lines.... they could write short historical compositions, concise and to the point, but limited in extent. But no evidence of the possession by then of the faculty of dealing with history on general lines has survived to us in the shape of any genuine historical work, deliberately written by them as such, and also accurate and reliable.'

-HISTORY OF INDIA-

పై ఇంగ్లీషుకి తెలుగు—

"హిందువులు చారిత్రక ఘటనల క్రమంపట్ల అంతగా శ్రద్ధ చూపరు. వారు తమ రాజుల వంశావళి విషయాలపట్ల చాలా నిర్లక్ష్యంగా వుంటారు. సమాచారంకోసం వారిని విలదీసినట్లయితే ఏమి చెప్పాలో వారికి అర్థంకాదు. ఇంకా అడిగితే కొన్ని కథలు అల్లి వరుసగా చెప్పుకు పోతారు."

"విస్తృతమైన, విమర్శనాత్మకమైన పద్ధతులలో చారిత్రక పరిజ్ఞానాన్ని సమన్వయంచేసి చెప్పడం పురాతన హిందువులకు నిజంగా తెలుసా? అన్న సందేహం కూడా కలుగుతుంది! వారు చారిత్రక అంశాలను గురించి సూటిగాను, క్లుప్తంగానూ వ్రాయవచ్చు. కాని, అలా వ్రాసింది చాలా తక్కువ. చారిత్ర కాంశాలను నమ్మదగిన విధంగానూ, యదార్థమైనదిగాను చిత్రించుతూ వారు వ్రాసిన చరిత్ర మనకేమి లభ్యంకాలేదు."

"తథాస్తు."

★ ఛా లెం జి ★

బుద్ధుడు చారిత్రక వ్యక్తికాడు

(పూర్వ భాగం)

2

ప్రతిగీతా చరిత్రా ?

ఎవరేవఁన్నా అనుకోనీండి - మతస్థులు సంకుచిత మనస్తత్వంలో, స్వప్రయోజన చింతలో వాళ్ళకు వాళ్ళేసాటి!

అందుచేతనే - క్రీ. పూ. 306–300 సం. ల్లో మెగస్టెన్స్ "యీ దేశస్థులు నిరక్షరాస్యులు, నికానీ కొయ్యలు" అని మొహాన అన్నా, వైదిక యూజకవర్గం "కేరేయూ..." అనుకుని తమ దస్త్రాన్ని నోటనే వుంచేసుకుంది!

కారణం: తమ దస్త్రాలు వ్రాతలో రూపొందితే, తమ గుంభన గుడ్డు పెడుతుంది! ఎప్పటికప్పుడు తమ జీవిక కనుకూలంగా చేర్పులు, మార్పులు, తగ్గింపులు చేయటం యిహ సాధ్యపడదు: దానితో తమ ధర్మ పిండాలు పడిపోతాయ్! తమ స్వామిత్వం, సోమరి జీవితం గోవింద కొడతాయ్: - అనేకే !

మతస్థుల యీ మాయదారి స్వార్థ ప్రియత్వంవల్ల "దేవానాం ప్రియ, ప్రియదర్శి" హయాం (క్రీ. పూ. 272-232 సం:) వరకూ యీ దేశంలో ఆబాల గోపాలం బ్రాహ్మలు, బ్రహ్మర్షులు, ఋషీశ్వరులు, కవీశ్వరులు. దేవులు, భూదేవులు, శర్మలు, వర్మలు, పండితులు, పామరులు యావన్మందీ ఎడమచేతి బొటనవేలి గుర్తు గాళ్ళుగానే వుండిపోయారు! కాగా, ఆ దుస్థితినుంచి యీ దేశాన్ని వుద్ధరించిన మహానుభావుడు దేవానాం ప్రియ! ఆయన సాహసించి తాను వేయించిన శాసనాల ద్వారా అంతవరకు యీ దేశంలో "లిపి"ని గురించి వున్న నిర్లక్ష్యాన్ని, నిషేధాన్ని నిర్మూలించాడు!

అయినప్పటికీ మతస్థులకు చీమ కుట్టనేలేదు!

అ తర్వాత – దాదాపు 800 సం. లకు సింహళ బౌద్ధ యాజక వర్గంవారు సాహసించి తమ ప్రథమ దస్త్రమైన త్రిపిటకుల్ని పోగేసి వ్రాతలోకి దించారు!

వైదిక పురోహితవర్గం - శంకరుని ప్రోద్బలమో, వాళ్ళకు స్వయానా పుట్టిన బుద్ధో క్రీ. శ. 6-7 శతాబ్దాల్లో వ్రాత విలువను గుర్తించినట్టు తెలుస్తోంది! అప్పటికీ వాళ్ళు వేదాల్ని గత శతాబ్ది వరకు నోళ్ళల్లోనే నానబెట్టుకుంటూ వచ్చారు!

జైన పార్టీ (మతం) ఆచార్యవర్గం! వాళ్ళూ యించుమించు వైదిక పురోహితవర్గంతోపాటే వ్రాతావసరాన్ని గుర్తించినప్పటికీ, తమ ప్రధాన దస్త్రాన్ని (12 వేదాల్నీ) యీ నాటికీ మౌఖికంగానే వుంచుకుంటూ తమ బరువు, తమ పార్టీ పదువు పరిరక్షించుకుంటున్నారు!

కాగా, మన చారిత్రక దౌర్భాగ్యమేవంటే:

క్రీ. శ. 80 సం. ప్రాంతంలో వ్రాయబడిన బౌద్ధుల త్రిపిటకాలు, క్రీ. పూ. 6-5 శతాబ్దాల వాడంటున్న గౌతమబుద్ధుని చరిత్రకు ప్రత్యక్ష ప్రమాణం!

క్రీ. శ. 7_8 శతాబ్దాల ప్రాంతంలో వ్రాసిన జైనుల చిల్లర గ్రంథాలు క్రీ. పూ. 7-6 శతాబ్దాల్లో వెలిశాడంటున్న ఆ మతకర్త (మహా వీరుని) జీవిత చరిత్రకు ప్రత్యక్ష ప్రమాణం!

క్రీ. శ. 6వ శతాబ్దం దరిమిలా వ్రాతకు పాల్పడ్డ వైదిక_అవైదిక చిల్లర సాహిత్యం బ్రహ్మ విష్ణు మహేశ్వరుల సృష్టి స్థితి ప్రళయాలకే గాక, కిందేడూ పైనేడూ వెరశి 14 లోకాల యావచ్చరిత్రకు ప్రత్యక్ష ప్రమాణం।

మనక్కాదు సుమాండి। మన దేశ పాత చరిత్ర రచయితలకు! ఇహ_కొత్త చరిత్ర రచనకారులో, మనదేశచరిత్రని క్రీ పూ. 6వ శతాబ్దపు రాజంటున్న హర్యంక వంశపు బింబిసారుని లగాయితు ఆరంభిస్తున్నారు! అదో పార్శ్వం।

మతం విషయానికొస్తే ఏ మతానికి ఆ మత దస్త్రాలే ప్రామాణికం! దేశ చరిత్ర విషయానికొస్తే అన్ని మతాల "కూటు" ప్రామాణికం।

1] బింబిసారుడూ, ఆయనను చంపి రాజ్యాని కొచ్చిన అహింసా వ్రత పరాయణుడు (బింబిసారుని కొడుకు) అజాతశత్రు - బుద్ధ మతం పుచ్చుకున్నా రంటుంది బౌద్ధులదస్త్రం! మహావీర మతస్థులంటుంది జైనుల దస్త్రం। ఇదమిత్థమని తేల్చలేదు ఈ దేశ చరిత్రకారుల లేఖిని।

(రక్తపు కూటి రాచరికాలకు జైనవేంటి, బౌద్ధవేంటి, యెక్కడ పొర్లితే యేం, మా దొడ్లో యానితే చాలు। అన్నట్టు మా మతస్థులని చెప్పుకుంటే సరిపోతుందా, వాళ్ళా మతస్థులని చెప్పుకుంటానికి వుండ వలసిన అర్హతలు వుండొద్దూ।)

2] గౌతమబుద్ధుని మరణానంతరం బుద్ధుని శిష్యుల్లో మతి భేదాలు చెలరేగాయ్ - ఆవి నివారించేందుకు అజాతశత్రు ఆధ్వర్యంలో రాజ గృహంలో మొదటి, తర్వాత 100 ఏళ్ళకు నల్ల [కాల] అశోకుని నాయ కత్వంలో వైశాలిలో రెండవది, ఆ తర్వాత 100 ఏళ్ళకు అశోకుని

ఆధ్వర్యంలో పాటలీపుత్రంలో మూడవది, కనిష్కుని అధ్వర్యంలో కాశ్మీర్‌లోనో, జలంధర్‌లోనో ఎక్కడో వోచోట నాల్గవది బౌద్ధ సంగీతి (సభ)లు జరిగాయి" అని బౌద్ధుల దస్త్రం! మావి అశోకుని అధ్వర్యంలో పాటలీపుత్రంలో మొదటి సభ, ఆ తర్వాత "కలాప"లో క్రీ. శ. 1వ శతాబ్దంలో రెండవ సభ జరిగాయి" అని జైన దస్త్రం చెప్పుకుంటుంది!

మన చరిత్రకారులు ఈ రెండు మతాల సభలు దిగ్విజయంగా జరిగాయని రాసేస్తారే తప్ప, ఆ సభల 'మినిట్స్' వున్నాయా? అశోకుడు ఇటు బౌద్ధం, అటు జైనం రెండింటిలోనూ 'మెంబర్‌షిప్' బుచ్చుకున్నాడా? కనిష్కుని కాలంలోని బౌద్ధసభ జరిగిన ప్రదేశం జ్ఞాపకం రాకపోవటానికి ఆ ప్రదేశాలు పేర్లు మార్చుకున్నాయా?" అని ఆలోచించ(లే)రు!

3] అశోకుడు జైనమతం బుచ్చుకుంటే ఆ మతకర్త పేరు, ఆ మతం పేరు, అలానే బౌద్ధమతం బుచ్చుకుంటే ఆ మతంపేరు, ఆ మతకర్త పేరు (సిద్ధార్థి, సర్వార్థసిద్ధి, గౌతమబుద్ధ) తన శాసనాల్లో యెందుకు వ్రాయించి వుండడు? అనే ప్రశ్న వేసుకో(లే)రు మన చరిత్రకారులు!

4] శ్రమణుల పుట్టు పూర్వోత్తరాలు, ఆజీవకులకు జైనంతో వున్న అనుబంధాలు తెలిసినట్టు రాయటమేతప్ప తెలుసుకో(లే)రు!

5] "మహాపద్మనందుని తల్లి శూద్రది! తండ్రి మంగలి (నాయీ బ్రాహ్మడు)! చంద్రగుప్త వృషలుడు! కుంగులు, కణ్వులు, శాతవాహనులు, బృహత్ఫలాయనులు, ఆనందగోత్రులు, శాలంకాయనులు, విష్ణుకుండినులు, కదంబులు, పల్లవులు పక్కా బ్రాహ్మలు! హర్యంకులు, శాక్యులు, లిచ్ఛవులు పక్కా రాజులు! ఇక్ష్వాకులు పక్కా శూద్రులు (శాక్యులు ఇక్ష్వాకు సంతతిట?)! నందులు, మౌర్యులు పక్కా సంకరులు! గుప్తరాజులు కోమట్లో యేముట్లో తెలవటంలేదు" అని రాయటమే తప్ప,

కులాల పేర్లకి ముందు పెడుతున్న 'పక్కా' పదార్థ మేవిటో, క్రీ. పూ. 6వ శతాబ్దం నాటికి యీ దేశంలో కులాలు "జన్మ, వృత్తి, గుణం, కర్మ, వర్ణం, వ్యవహారం" – వీటిలో యేది ప్రమాణంగా తీసుకుని వెవహారం నడుపుకుంటున్నయ్యో! ఆ పాలకుల పేర్లకున్న గుప్త, వర్మ, శర్మ మున్నగు తోకలకు ఒక అర్థం పర్థం వుందో లేక అవి కేవలం ఆజాగళ స్తనాలో, పరపరా బరికేయటమేతప్ప కాస్తాలోచించి మెదడుకు శ్రమ కల్గించుకోరు !

6] కుల వ్యవస్థ క్కుదురేవిటి, బ్రహ్మ యే కులస్థుడు, వసిష్ఠుడు, శక్తి, పరాశరుడు, కుక్కకి, నక్కకి, రాతికి, రప్పకి పుట్టారంటున్నా రంటున్న అమాంబాపతు ఆలవాటి రుషులు, పురుషులు యే కులం వాళ్ళు, యేవిటి కులానికి లక్షణం, వాళ్ళ విడ్డూరపు పుటకలు యెంతవరకు వాస్తవం, అని ఆలోచించ(లే)రు !

7] "కలౌపంచ సహస్రాణి జాయతే వర్ణ సంకరః" అంటూ ఓ మొద్దురాత రాస్తారే తప్ప, ఋగ్వేదం (7.33.12)లోనే వేశ్యా పుత్రుడని చెప్పబడుతున్న వశిష్ఠులవారు, వారి 'ఆనరబుల్ ఫామిలీ హిస్టరీ' ఏవిటో, ఆస్పలు చతుర్యుగాల అస్తిత్వ మేమిటో, విచారణ చేయ(లే)రు.

8] విదురుడు శూద్రుడు! పాండు ధృతరాష్ట్రులు పక్కా క్షత్రియులు! పాండవులు చంద్రవంశ తిలకులు, వేదవ్యాసుడు వైదిక శ్రేష్ఠుడు– అని చెక్కేయటమే తప్ప, ఒక్కక్షణం బుర్రని ఆలోచించవేముండా అన(లే)రు !

9] 18 అక్షౌహిణుల సైన్యం పోరాడుతుండగా, ఆ మధ్య బావా మరుదులు శాంతిగా సంపర్కించటం సాధ్యమా, భగవద్గీతను పుట్టించటం సంభవమా, వ్రాత కోతలులేని ఆ రోజుల్లో యీ మతాల గ్రంథాలు ఆ రుషులవెంట, ఆ ప్రవక్తల ప్రక్కన యెవరుండి యెప్పటికప్పుడు, దేని మీద,దేనితో, యే లిపిలో, యే భాషలో యెక్కించేరు ? – అని ఆలో చించ(లే)రు ?

ఎన్నేళ్ళయితే ఒక యుగం?

గుప్తుల, కృష్ణరాయల స్వర్ణయుగాల బతు కెన్నేళ్ళు?

ఎవరిదా సౌర్ణం? కష్టజీవులదా? వాళ్ళ కడుపులు కొట్టిన వాళ్ళదా?

భువనవంటే ఎన్ని మిల్లిమీటర్ల వదరం?

భువన విజయాలు పేరిగాళ్ళ బూటకపు "పిక్ పాకెట్" నాటకాలు కావా?

కక్కుర్తి కవిత్వాలూ, "కాపీ" చెక్కుళ్లూ యీ దేశపు చారిత్రక సత్యాలకు యెంత అందంగా, యెంత మందంగా బురద పూశాయండీ?

ఒక్కమాట -

నోటితో వాగిన ప్రతిదీ "వాక్కు" కావచ్చుగాక, చేతితో గీచిన ప్రతి పిచ్చి గీతా చరిత్ర కాదండీ.

యానాలు _ మానాలు

"హీనయానం మేలిమి బంగారం! మహాయానం మాయ బంగారం! వజ్రయానం "వర్స్ట్"! తాంత్రిక యానం దగా" అంటున్నారు అప్రబుద్ధులు కాని సుప్రసిద్ధులు!

"బుద్ధునిది హీనయానం! ఆయన కులతత్వాన్ని ఖండించాడు! మత మౌఢ్యాల్ని చించి చెండాడాడు! దేవుణ్ణి "ఛూ త్తేరి" అన్నాడు! గుడ్డి నమ్మకాల్ని 'ఖూసీ' చేశాడు; మంచి పనులు చేశాడు! మాంచి మాటలు చెప్పాడు! కాగా, మాయదారి మహాయానం ప్రవేశించి, బౌద్ధాన్ని భ్రష్టు పట్టించింది;" అంటూ రాసేస్తున్నారు చ. కారులూ, బు. చ. కారులూ!

మరో అభాండం!

"బుద్ధుణ్ణి బౌద్ధులు పురుషుడుగానే వుంచేశారు! కాగా, ఆ పురుషుణ్ణి అవతార పురుషుణ్ణిచేసి, ఆ అవతారాన్ని దశావతారాల్లో దూర్చి, బుద్ధ

మతాన్ని బుద్ధిలేనిమతంగా, బుద్ధిహీనులైన హిందూ పౌరాణికులు చిందర వందరగా చిత్రించారు। అంతే తప్ప "ఒరిజినల్" బుద్ధం ఒప్పులకుప్ప" అంటున్నారు అభ్యుదయ చారిత్రక చతురానన చ.కారులు।

బుద్ధుడు చనిపోయిన కొద్దికాలానికి బుద్ధుని శిష్యులకు బుద్ధయానం జీర్ణంకాక బుద్ధిభేదాలు పుట్టాయి! సదరు రుగ్మత నివారణార్థం తక్షణం "అయ్యను చంపేసి, రాజ్యాధికారం కైవసం చేసుకున్న" అహింసా తపస్వి అజాతశత్రుని ఆధ్వర్యంలో ప్రథమ బౌద్ధ సంగీతి (మహాసభ) జరిపి పరిష్కారానికి ప్రయత్నించారంటున్నారు చ. కారులు। వారిని నే నడుగుతున్నా—ఆ సభలో చర్చించిన యానాలేవిటి? వానిలో బుద్ధయానం (బుద్ధుని స్వంత సిద్ధాంతం) యేవిటి? ధేరి - ధేర హాదకర్తలెవరు? వానిలో బుద్ధుని యానం (వాదం) వుందా? యేది? యీ క్రింది యానాలు - వాని మానాల జాబితా క్రీ. పూ. 400 సం॥ల నుంచి ఆరంభమైన వాదాల్ని తెలియచేస్తోంది! బుద్ధుడు క్రీ. పూ. 6-5 శతాబ్దాల మధ్య జీవించాడంటున్నారుగదా? ఆనాటి బుద్ధ యానం (వాదం) యేది? ధేరవాదం బుద్ధునిదైతే, అది బుద్ధునికాలందై వుండాలిగదా? ప్రథమ బౌద్ధమహాసభ (క్రీ.పూ. 5 వ శతాబ్దం)లో ధేర-ధేరి వాదాలు చర్చాంశాలైనట్టయితే, వానిని క్రీ. పూ. 400 సం.ల నాటివిగా యెందుకు రాస్తున్నారు? సమాధానం చెప్పాలి చ. కారులూ, బు. చ. కారులూ !

యానాలు-వాని మానాల జాబితా

1) క్రీ. పూ. 400 సం.లు :

ధేర (స్థవిర).

2) క్రీ. పూ. 400–300 సం.లు :

ధేరవాదంనుంచి-వజ్జిపుత్తక, మహీశాసక, సబ్బత్థి.

3) క్రీ. పూ. 300-200 సం.లు :

వజ్జిపుత్తకుల నుంచి-ఎకబ్బోహారిక, మహాసంఘిక.

మహీశాసనులనుంచి-హేమవతిక, వజ్జీయ.

4) క్రీ. పూ. 200 - క్రీ. శ. 200 సం.లు :

ఎకబ్బోహారికనుంచి- చేతియ, సమ్మితీయ.

సబ్బత్తివాదంనుంచి-కస్స్వ(శ్య)పిక, సౌత్రాంతిక,సుత్త.(సూక్త)

5) క్రీ. శ. 200-400 సం.లు :

చేతియవాదంనుంచి - బాహులీక, బాహుస్సులీయ, పన్నత్తి, చన్న గరిక, భద్రాయణిక, ధమ్మోత్తరీయ.

6) క్రీ. శ. 400 సం.ల తర్వాత:

మహా సంఘికనుంచి-అంధక (లేక) ఆంధ్ర.(పుబ్బసేలీయ, అపర సేలీయ, రాజగిర, సిద్ధతిక).

యానాలు పట్టుకొచ్చినట్టు-బౌద్ధ దర్శనం 2వ ఖండం, 2వ భాగం, 167 వ పుట సారాంశం !

ఈ యానాల్లో క్రీ. పూ. 500-400 సం. లకు సంబంధించిన బుద్ధ యానం యేదీ? బుద్ధయానం అనేది వకటుంటే, యీ జాబితా బుద్ధునికాలం నుంచిగాక, వందేళ్ళకు దరిమిలా నుంచి రాయటం యెందుకు జరుగు తుందీ?

బుద్ధుడు మిథ్య, బుద్ధయానం మిథ్య గనక !

కాదని సాక్ష్యాధారాలు చూపగలరా చ. కారులు ?

కనీసం కనిష్కుని జీవితకాలం కచ్చితంగా చెప్పలేని చ. కారులు! కనిష్కుని హయాంలో మహాయానం మొలకెత్తినట్టు చెప్పేస్తున్నారు ! ఆనాటివరకూ అమల్లో వున్నవి హీనయానాలేనా ? హీనయానమే బుద్ధ యాన(వాద)మా? పై జాబితాలో వున్నవి పరస్పర విభేదాలతో యేర్పడిన

యానాలే (వాదాలే) కదా? వానిలో నూటికి నూరుపాళ్ళు వున్న బుద్ధయానం యేది? దాని దస్త్రం యేది? ఆ దస్త్రంలో బుద్ధుని జీవిత చరిత్ర వున్నదా? లేనట్లయితే పై జాబితాకు కొన్ని వందల యేళ్ళనుంచి వచ్చిన కాకమ్మ పిచికమ్మ కబుర్లుగాక ప్రామాణికం యేవిటి?

బుద్ధుడు-తపుస్సు, భల్లికలకు తన పార్టీ సభ్యత్వం యిచ్చే నాటికే "బుద్ధం శరణంగచ్ఛామి"అనే "బుల్లి ప్రమాణం" వున్నట్టు చెబుతున్నారు; ఆ ప్రమాణం యే యానంకిందికి వస్తది? ఆ ప్రమాణంలో బుద్ధునియందు రక్షక (దైవ)భావం నిక్షిప్తమై లేదా?

"ఏసే రక్షకుడు"-అను కొత్త బైబిలుకీ, "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణంవ్రజ (అన్ని మతాభిప్రాయాల్ని వదిలేయ్ - నా శరణు పొందు-అర్జునా)" అన్న భగవద్గీతాకారునికీ, "లా ఇలాహ్ ఇల్లల్లాహు, ముహమ్మద్ రసూలుల్లాహ్ (అల్లా తప్ప మరోదేవుడు లేడు-ముహమ్మద్ అల్లా ప్రతినిధి)" అను ఇస్లాంకూ ! అంతకు దాదాపు 900 సం.ల నాటి దంటున్న "బుద్ధంశరణం గచ్ఛామి" అను బౌద్ధపార్టీ "స్లోగన్"కీ అక్షర భేదమే తప్ప, అర్థభేదం వుందా? ఇవన్నీ దైవభావం కలవికాదా?

ఏవిటండీ బుద్ధయానంలో దేముడులేడనే డబ్బా కొట్టుడూ?

పిప్రవా శాసనంలో "ఇయం సలిల నిధానే బుధసభగవతే సకియానాం సుకుతి భటినాం సభగిని కనం సపుతదలనం" అని వున్నదట; అందున్న "బుధసభగవతే" అను వాక్యం అర్థం బుద్ధుడు భగవంతుడనా? దైరాగనా? ఆ శాసనం కనిష్కుని తర్వాతదా? అశోకుని పూర్వీకపుదా? అధమ పక్షంయే శతాబ్దపుదో సెలవిస్తారా? హీనయాన బౌద్ధాభిమానులు?

త్రిపిటకాలు బౌద్ధానికి ప్రమాణంకాదా? త్రిపిటకాల్లో బుద్ధుడు భగవంతుడుగా పేర్కొనబడలేదా? గౌతమ బుద్ధుని వునికికిగాని, మనికికిగాని త్రిపిటకాలను తోసి రాజను ప్రామాణికాలున్నాయా? ఏవిటవి? బుద్ధానికి మొదటివైన త్రిపిటకాలే క్రీ.పూ. 6 వ శతాబ్దం ఘటనలకు, 500 సం.ల

తర్వాత లిఖింపబడిన ప్రత్యక్ష ప్రామాణికాలు! కాగా, బుద్ధ లేక హీన యానానికి ప్రామాణికాలేవి? అవి ఎన్నివందల ఏళ్ళ తర్వాత రూపొందిన ప్రత్యక్ష ప్రామాణికాలు? హీన లేక బుద్ధయాన అభిమానులు ఏ ప్రత్యక్ష ప్రామాణికాలు ఆధారంగా గౌ. బు. నివాస్తిక సిద్ధుల్ని చేస్తున్నారు?

గడచిన క్షణానికే గడుస్తున్న క్షణం పరోక్షమేగాని ప్రత్యక్షం కాదే! 5, 6 వందల సంవత్సరాల గతానికి వర్తమానం ప్రత్యక్ష ప్రమాణం అవుతుందా?

ఆహా! ఎంతలావు హేతుబుద్ధండీ?

హీనయానం మేలివిముత్యమా?

బుద్ధుని సొంతది హీనయానమా? ఏ మాదర్చోదీ పెట్టాడండీ దాని కాపేరు? సదరు యానానికి ప్రామాణికాలేవిటి? ఆ ప్రామాణికాల్లో గౌ.బు. హిస్టరీ యావత్తూ వుందా? ఆ ప్రామాణికాలు ఆధారంగా, ఆయన జనన మరణాలు-జాతకం గడియలు, విఘడియలు కాకున్న మానె కనీసం సంవత్సరాలైనా కచ్చితంగా చెప్తారా? ఆయన తల్లిపేరు మాయా? మాయా దేవా! "దేవి" అంటే అర్థవేఁవిటో?

గౌ.బు. వ్రాతగాడా? సీశానీదారా? ఆయన బడిపంతుడెవరు? విశ్వామిత్రులవారా? వారిదివ్రాలా? నిశానా?

గౌ.బు. బోధలు, గాధలు యెప్పటికప్పుడు పేపర్ మీదికి యెక్కిస్తుండెవారేం? యెవరిదండీ ఆ డ్యూటీ? చరిత్రకారులకు ఆ తాలూకు 'ఒరిజినల్స్' చిక్కాయా? ఫొటోస్టాట్ కాపీలు లభించాయా?

భార్యాబిడ్డల్ని వాళ్ళ కర్మకు వాళ్ళని వొదిలేసిపోవటం పలాయన మవుతుందా? మహాభినిష్క్రమణం అవుతుందా? మీ - అయ్యో, అల్లుడో

ఆ పనిచేస్తే, దాన్ని "మహాభి నిష్క్రమణం" అంటారా? మారణమైనా దంటారా? చెప్పండిసార్! పారు బోతుగిరి మేలిమితునకా ?

భోంచేస్తూ, బోధిచెట్టు నీడన కూర్చుని ఆయన చేసింది ఆలోచనా? తపస్సా? ధ్యానమా? ఆరేళ్ళపాటు ఆయన రుబ్బి ఆర్జించిన బ్రహ్మవాజ మానం యేవిటి?

"నిర్వాణం" అంటే మామూలు మృతా ? మహాత్ముల చావా ? నిర్వాణం అనే పదంలో ఆధ్యాత్మికం నిండుకొనిలేదూ ?

బూడిద దిబ్బల నిర్మాణం పూజా పునస్కారాలకు కాదా ? బుద్ధ వశేషాల స్తూపాలు ఆరాధనీయాలుగా గాక ఆషామాషీ తయారీలా ? అవే యానంలో ఆరంభం ?

అమ్మోర్లు, అవధూతలు, బాబాలు, బైరాగులు, గురువులు, గోసాయిలు, సన్నాసులు, స్వాములు, అర్చకులు, పౌరోహితులు, యతులు, యాజకులు, లామాలు, దలైలామాలు, దేవ్‌లు, భూదేవులు - మున్నగు అడుక్కోడమే వృత్తిగాగల ఆ బోతు వ్యక్తులకూ-అవర్గాలకూ ధార్మిక ముద్రవేసి, దైవభావం ముసుగేసి, అధికారం ఆర్జించి పెట్టిన ఆది వరాహం బౌద్ధం కాదా?

"బుద్ధం శరణం గచ్ఛామి" - బుద్ధుడు నాకు శరణం!

"ధమ్మం శరణం గచ్ఛామి" - బిచ్చం నాకు శరణం!

"సంఘం శరణం గచ్ఛామి" - బిచ్చగాళ్ళ మూక నాకు శరణం!

ఆను భిక్కుల (భిక్షువుల) అరుపులు పైడిక బిచ్చగాళ్ళ "భవతి భిక్షాందేహి"కి వరాలు, పరాలు కావా?

ఆది బౌద్ధం మానవజాతికి చేసిన నిర్వాకం "వెధవ ముండకు మొక్కితే నా లాగా వెయ్యేళ్ళు వర్ధిల్లవే" అన్నట్టు, బొచ్చు గొరిగి, బొచ్చె చేతి కిచ్చి, "బిచ్చమెత్తుకు పొట్ట బోసుకు బతుకోయ్ బికారీ" అని దేశమ్మీదికి తోలేయటం! వాళ్ళు అచ్చోసిన ఆబోతుల్లా సంసారుల కొంపల్లో దూరి, సన్నాసి చేష్టలు చేయటం కాదా?

మత మౌఢ్యం, కులాల కుళ్ళు, దైవోన్మాదం యేవీ బుద్ధుడు ఆమోదించకపోతే, బుద్ధం శరణం గచ్ఛామి వెవరిది? బోధిగుళ్ళు యూనిఫారం యెవరిది? బొచ్చె పట్టుకు భిక్షుక వృత్తెందుకు? సంఘాల చైత్యాల స్థాపనలెందుకు ?

ఎందుకండీ "హీన యానం మేలిమి తునక"ంటూ బౌద్ధంమీద భ్రమలు కల్పించటం ?

బౌద్ధుల-ప్రథమ దస్త్రాలు

బౌద్ధ పార్టీ ప్రాపగాండాకు ప్రథమ గ్రంథాలు (1) వినయ (2) సుత్త (3) అభిధమ్మ – అని మూడు! కాగా, వీనిని మూడు పుస్తకాలుగా లెక్క వేయటానికి వీల్లేదు! కారణం? ఇవి ఒక్కొక్కటీ అనేక పుస్తకాల దొంతర! అందుచేతనే వీని మూటని మూడు గంపలు, మూడు పెట్టెలా– అను అర్థం వచ్చేట్టు "త్రిపిటకాలు" అన్నారు !

ఏసు – (క్రీస్తు)లు (చదవండి – మత్తయి సువార్త 1.1–18 & లూకా సువార్త 3.23–38) యిద్దరూ హీబ్రూలే! వారి మాతృభాష, మాతా పితరులు, మాతృదేశం యావత్తు హీబ్రూ! కాగా, వారి (ఏసు–(క్రీస్తు)ల) జీవిత వార్తలు – జీవన విశేషాలు వారి మాతృభాష (హీబ్రూ)లో గాక గ్రీకు (భాష)లో రూపొందించారు! అలాంటి పొరపాటు పడకుండా, బౌద్ధుల ప్రథమ దస్త్రాలైన త్రిపిటకాలు బుద్ధుణ్ణి యే ప్రాంతంలో సృష్టించారో, అదే ప్రాంతీయ భాష (మాగధి)లో బౌద్ధులు సృష్టించారు! కనక, ముందు జాగ్రత పడటంలో బౌద్ధులు క్రైస్తవులకంటే మూడాకులు యెక్కువ చదివిన వారన్నమాట! అందుకనేమో పేచీకోరు వ్యవహారాల సందర్భంలో "పిటకం (పుండు/గాయం) పెట్టారూ?" అను వ్యంగ్యోక్తి వాడుకలో కొచ్చింది?

I. వినయ పిటకం:- ఇది 1) పతిమోక్ఖ 2) సుత్త 3) ఖందక 4) పరివార - అను 4 విభాగాలు !

1] పతిమోక్ఖ - ఇది మొదట్లో 150 నిబంధనలదేనట! ఇప్పుడది పిలా జెలా యావత్తు 227 వరకు యెదిగిందట! ఇకనె నా కుటుంబ నియం త్రణ పాటించకపోతే అది యింకెంత వరకు పెరుగుద్దో?

2] సుత్త - ఇది 1) పరాజిక 2) పాచిత్తియ - అని రెండు! ఇందులో పరాజిక బౌద్ధ పార్టీ నుంచి బహిష్కరించబడిన వారికి ఏ నేరానికి యే శిక్ష వేయాలో చెపుతుంది. పాచిత్తియ యే యే నేరాలకు మరణ శిక్షలు వెయ్యాలో చెపుతుంది. [తండ్రిని వధించిన అజాత శత్రుని తన పార్టీలో చేర్చుకున్న బుద్ధుడు, యీ 'పాచిత్తియ' కర్త - అంటే ఆ బుద్ధుడికే బుద్ధిలేదని అర్థం కాదా?]

3] ఖండక - ఇది మహావగ్గ (2) చుల్లవగ్గ - ఆను రెండు భాగాలు :

4] పరివార - ఇది 19 భాగాలు! కాగా, ఇది పై మూడు సంపుటాల తర్వాత తయారించ బడ్డట్టు చెబుతున్నారు!

II సుత్త పిటకిం;- ఇది 1) దీఘ 2) మజ్ఝిమ 3) సంయుత్త 4) అంగుత్తర 5) ఖుద్దక - అవి 5 నికాయాల (ఆకారాల) దొంతర.

1] దీఘనికాయం-ఇది 1. శిలక్ఖండ 2. మహావగ్గ 3. పతికవగ్గ. అని మూడు. ఈ మూడింటిలో శిలక్ఖండ వక్కటి మాత్రమే పాతది (ప్రాచీనం). తతిమ్మా రెండూ తరవాత తరవాత దూర్చారు - అంటున్నారు !

2] మజ్ఝిమనికాయం - ఇది 50 సుత్తాలు (సూక్తాలు)గల మూడు సంపుటాల గ్రంథం.

3] సంయుత్త (సంయుక్త) నికాయం - ఇది 56 వగ్గాలు (వర్గాలు = వర్గులు = అధ్యాయాలు)గల గ్రంథం!

4] అంగుత్తర నికాయం - ఇది 11 ప్రకరణాలు, 2,300 సూక్తాలు గలిగి, ప్రతి ప్రకరణం అనేక శీర్షికలతో వున్న గ్రంథం!

5] ఖుద్దక నికాయం—ఇది 1. ఖుద్దకపథ 2. ధమ్మపథ 3 ఉదాన 4. ఇతి పుత్తక 5. సుత్త నిపాత 6. విమానవాత్తు (వాస్తు?) 7. పేట వాత్తు (వాస్తు) 8. తేరగాథ 9. తేరిగాథ 10 జాతక 11. నిద్దేశ 12. పతి సంబిధమాగ్గ (మార్గ) 13. అపదాన 14. బుద్ధవంశ(?) 15. చరియ పిటక- అను 15 విభాగాలుగల గ్రంథరాజం! కాగా, వీనిలో ధమ్మపథం 26 అధ్యాయాలు, 423 ఉపదేశాలుగల పద్యకావ్యం - దీన్నిబట్టి గౌతమబుద్ధుడు కవి కూడా - అని వొప్పుకోవాలి! కాగా, అయనకు విమానాల తయారీ తెలుసునని విమానవాత్తు (విమాన వాస్తు), గ్రామ నిర్మాణాలు తెలుసునని పేట వాత్తు (పేటవాస్తు), తెలియ చేస్తున్నయ్! దేముడు మేలుచేస్తే - బుద్ధునికి ముందే - లేదా - బుద్ధుని నాటికే తేర, తేరి తీరీ (థియరీ) గ్రూపు లున్నవని తేరగాథ, తేరిగాథ తెల్లం చేస్తున్నయ్! జాతక విభాగం బోధిసత్వుల జాతకాల (ఆవతారాల) పిట్ట కథలకు బీజం! ఆ బీజవృద్ధే 547 [550] జాతక కథలు!

III అభిధమ్మ పిటకం:- ఇది 1. ధమ్మసంగని 2. విభంగి 3. కథావత్తు 4. పుగ్గల పన్నతి 5. ధాతు 6. యమక 7. పట్ఠాన అను 7 విభాగాలుగల సంపుటం.

అంటున్నారు!

షరా :- ఇవన్నీ బుద్ధుని తదనంతరం బుద్ధులు (బుద్ధిమంతులు) తయారుచినని - అవి నిర్ధారించారుట! కాగా, అభిధమ్మ పిటకం సౌత్రాంతికులకు యూటా! "సువ్వర్"తో సమానం ట!

త్రి - పి టి కా లు
బుద్ధుని రచనలు కావు

గౌ. బుద్ధుడు పేలిపోయన [నిర్వాణమైన] కొద్ది కాలానికి బౌద్ధుల బుద్ధులు పలురకాలై నాయిట! అప్పుడు అయన శిష్యుల్లో అగ్రగణ్యులు ముందుకొచ్చి, అజాతశత్రు అధికార [రాజధాని] నగరమైన 'రాజ గృహం'లో సభ జరిపారట!

ఆ సభలో బుద్ధుని శిష్యుల్లో పెద్ద పండితుడైన కస్సప (కశ్యప = కశ్యపమునిగా) "అభిధమ్మ పిటకం" అప్పచెప్పాడట! బుద్ధుని శిష్యుల్లో వృద్ధుడూ, నాయీ బ్రాహ్మడూ [కురఱ్ఱుడూ] అయిన "ఉపాలి" "వినయ పిటకం" అప్పచెప్పాడట! అందరికంటె బుద్ధునికి అతి సన్నిహితుడు, హితుడు, ప్రియశిష్యుడు, సేవకుడు అయిన ఆనందుడు సుత్తపిటకం [సూక్తాలు] చెప్పాడట!

అది [క్రీ. పూ. 5వ శతాబ్దం] - 'లిపి' [అక్షరాలకు గుర్తులు] లేనికాలం! దాడీకోడుల - నిశానీ కవుల చొల్లు కబుర్లకు, పొల్లు కవనాలకు "సీజన్"!

ఏ పార్టీ [మతం] వ్యక్తులు, ఆ పార్టీ దేవుళ్ళు తమ పుట్టల్లో చొరబడి, తమ నోటివ్వారా చిలక పలుకులు చెప్పిస్తున్నాడని వెట్టి కబుర్లు, కవనాలు కట్టుతూ, ప్రజల్ని భ్రమల్లో పెడుతోన్న సమయం!

ఆ తర్వాత - లిపి యేర్పడ్డ దరిమిలా దేవుళ్ళు ఇలలోనో, కల లోనో కన్పించి ఆనుమతినిచ్చి, అనిపిస్తున్నాడంటూ రాళ్ళు, రప్పలు, తోళ్ళు, ఆకులుమీద కవిత్వాలు రాస్తూ వచ్చారు!

మొన్న మొన్న 500 ఏండ్లనాడు పోతన్న కూడా "పలికెడిది భాగవతం, పలికించెడువాడు [త్రేతాయుగాంతంలో సరయూ నదిలో దుమికి చనిపోయిన] రామభద్రుడు" అంటూ తన కవనాన్ని దైవప్రోక్తం చేసు కున్నాడు!

ఈ భూగోళంలో మనది దేవభూమి. ప్రత్యూష పవనాంకురాల్లో మేల్కొన్న లగాయితు, రాత్రి నిద్రపోయేవరకు "శివుడి కెరుక లేక చలి చీమైనా కుట్ట"దను సూక్తి కింద, మనం నిత్యంచేసే యావత్తు చేష్టలూ భగవత్ప్రేరణలే, భగవత్ప్రీత్యర్థమే అని చెప్పుకుంటాం.

మహాశయా! ఒక్కసారి ఆలోచించు—

త్రిపిటకాలంటే సామాన్యమా? ఒక్కొక్కటీ ఎంత లేదనుకున్నా ఓ గాడిద బరువు! యీ సరుకులో పద్య-గద్య రూపాల్లో వున్న కబుర్లు, కథలు, గాథలు యావత్తు ఒక్కసారి విన్న యే మానవుడైనా అక్షరం పొల్లు పోకుండా, వరసక్రమం తప్పకుండా, జ్ఞాపకం పెట్టుకోవటం సాధ్యమా?

వాడు ఏక సంతగ్రాహే కావచ్చు, ద్విసంతగ్రాహే కావచ్చు, గురుకులంలో గురుముఖతా భట్టీపట్టినవాడే కావచ్చు ఆ సంతలకు, ఆ భట్టీయాలకు ఒక పరిమితిలేదా?

అనాటి వాళ్ళ మెదడుకు కొమ్ములుండేవా? మానవజాతి మేధాశక్తి క్రమంగా క్షీణిస్తోందా? అభివృద్ధి పొందుతోందా?

గౌ. బుద్ధుడు చెప్పాడట! అవిన్న కస్సప, ఉపాలి, ఆ నందులు ఆ గాడిద బరువు గంపల్ని తమాం భట్టీ పట్టేశారుట! అక్కణ్ణించి వారు వాటిని మొదటి సభలో వూదారుట! ఆ వూదుణ్ణీ వారూ వారూ గురు శిష్య పరంపరగా "గుండు (షట్టె) బుక్కుల" కెక్కించుకుంటూ 500 ఏళ్ళపాటు ఆచ్చరం పొరువోకుండా పట్టుకొచ్చారుట! ఎట్టకేలకు ఆ గంపల్ని క్రీ. శ. 80 సం. ల ప్రాంతంలో సింహళం రాజైన 'వత్తగామణి' పట్టుపట్టి వ్రాయించి వ్రాత బుక్కులుగా రూపొందించాడుట!

ఏవిటి యీ టటలలో గుట్టు?

త్రిపిటకాల్ని క్రీ. శ. 80 సం.ల ప్రాంతంలో సింహళంలో నివ

సిస్తున్న బౌద్ధ కవులు బుద్ధుని పేరి కవనాలుకట్టి వ్రాత బుక్కులు తయారించారన్నమాట!

అవి కూడా దేశానికొక తీరుగా, గ్రూవుకొక రకంగా చేర్పులు, మార్పులు, తగ్గింపులతో ఛిన్నాభిన్నమై వున్నవట!

అ మాట కొస్తే - ఏ మత దస్త్రం 'నికార్సుగా' వున్నదంటారు?

పైన వుదహరించిన మూడు గాదిదల బరువుగల, మూడు గంపల గ్రంథాలేగాక. బౌద్ధ సాహిత్యం రకాని కొక్క బుక్క తీసుకున్నా ఒక్కలారీ మోయలేనంత సరుకున్నట్టు తెలుస్తోంది! ఇది-ఇండియా, సింహళం, చైనా, జపాన్, బర్మా, గోవా, సుమిత్రా మున్నగు ప్రాచ్య దేశాల్లో ఎక్కడి కక్కడ ఏకీభావం లేకుండా ఎన్నో రకాలుగా వున్నదిట!

ఏవిట్రా గాదిద బరువు? అంటే - "కాళిదాసు కయిత్వం కొంత నా పయిత్వం కొంత" అన్నట్ట ఓ కవితా ప్రకోపి! అందుకే "నిరంకుశాః కవయః" అన్నారు!

బౌద్ధ వాఙ్మయం కత్తీని గురించిన కొన్ని ఉదాహరణలు:-

1] బౌద్ధుల ప్రథమ సమ్మేళనం తాలూకంటున్న ఋద్రవర్గం చేసిన వర్ణనలో త్రిపిటకాల - కనీసం - పిటకాల ప్రస్తావనే వుళిక్కిటు?

2] బౌద్ధుల రెండవ సమ్మేళనం తాలూ కనబడుతున్న త్రిపుర వర్ణననుబట్టి "ప్రథమ బౌద్ధ సమ్మేళనం"లో ఋద్రవర్గం క్రోడీకరింపబడ లేదు - అని బోధపడుతోందిట?

3] అభిధమ్మ పిటకంలోని కథావత్తు రచయిత క్రీ. పూ. 3వ శతాబ్ది వాడనబడుతున్న అశోకుని గురువునని చెప్పుకున్న మొగ్గలిపుత్త (మౌద్గల్యపుత్ర)ట?

మన దేశంలో క్రీ. పూ. 250 వరకు లిపి లేదు. ఈ విషయం ఏనాడో 'మెగస్టెన్స్' వ్రాశాడు! ఈనాడు రాహుల్ సాంకృత్యాయన్, ప్రొఫెసర్ శంకాలియాలు వొప్పుకున్నారు! పురాతన వస్తుశాఖవారు దాన్ని

పూర్వపక్షం చేయగల ప్రామాణికాలకై యీ నాటికీ వెతికి వేసారు తున్నారు :

"క్రీ. శ. 80 సం.ల ప్రాంతంలో సింహళాన్ని "వత్తగామని" అను ఆయన పాలించాడట! అప్పుడు త్రిపిటకాలతోపాటు అట్ట (అర్థయు క్త) కథల్ని కూడా వ్రాయించారట! అప్పుడట త్రిపిటకాలకు ఒక రూపం స్థిర పడిందట! కాగా, అట్ట కథలు మాత్రం అట్టా అట్టా వొచ్చొచ్చి క్రీ. శ. 5వ శతాబ్దం చివర్లో శిలాకృతి దాల్చాయట!

(చదపండి - తల్లాప్రగ్గుల శివ శంకరుల జాతక కథల (తెలుగు) పీఠిక.)

సారాంశ మేమిటి?

బౌద్ధుల దస్త్రంలో మొట్టమొదటివి త్రిపిటకాలు! కాగా, అవి బుద్ధుని ప్రవచనాలు కావు; అవి క్రీ. శ. 80 సం. ల ప్రాంతంలో సింహళంరాజు వత్తగామణి హయాంలో వ్రాయబడిన బౌద్ధకపుల మాగధీ కవనాలు; అవే- అంతకుపూర్వం 500 సం.ల నాటి వాడనబడుతున్న గౌతమ బుద్ధునికి, ఆయన జీవిత చరిత్రకు ప్రత్యక్ష ప్రామాణికాలు!

ఆ ప్రామాణికాల్లోనైనా ఆయన జనన మరణ కాలాల తిథి, వార, మాస, సంవత్సరా లుదహరించలేదు; కనీసం ఆయన పేరు (సిద్ధార్థి, నర్వార్థ సిద్ధ), తల్లి తండ్రుల పేరు (మాయాదేవి, శుద్ధోదన), పంశావళి లేదు; ఆయన జీవిత చరిత్రాలేదు.

వైదికులు - బ్రహ్మను కల్పించి, ఆ బ్రహ్మకు వేదాల కర్తృత్వం ఆపాదించినట్లే, బౌద్ధులు - గౌ. బుద్ధుని కల్పించి, ఆయనకు త్రి-పిటకాల కర్తృత్వం అంటగట్టారు!

మరికొన్ని మాగధీ గ్రంథాలు

త్రిపిటకాల స్థాయికి తీసిపోనివని, బుద్ధునివని చెప్పబడ్తోన్న మరి కొన్నిటి వివరణ క్లుప్తంగా యిస్తున్నా -

1) మిలిందవన్హా - ఇది క్రీ. పూ. 125-95 సం.ల మధ్యవాడన బిడుతున్న "మేనాండర్" అను గ్రీకు రాజుకూ, బౌద్ధ తత్త్వవేత్త నాగేశుకూ మధ్య నడిచిన దంటున్న ప్రశ్నోత్తర రూప బౌద్ధగ్రంథం! ఇది శ్రీ కృష్ణార్జున సంవాద రూపమైన భగవద్గీత, సీతారామాంజనేయ సంవాదం, రుద్ర పార్వతీ మిధున మదన రుద్రయా మలకం శైలికి చెంది నది! ఇది క్రీ. శ. సంధిలో వ్రాయబడినట్లు చెపుతున్నారు।

ఈ గ్రంథాన్ని పాశ్చాత్య మహర్షి 'మొసెస్ రైస్ డేవిడ్' "పొరుగింటి పుల్లకూర రుచి" అను పాతకాల(పు) సామ్యాన్ని పాటించి శ్లాఘించిందట।

"ఉష్ట్రాణాంతు వివాహేషు, గీతం గాయంతి గార్దభాః,
పరస్పరం ప్రశం సంతి, అహోరూప, మహోధ్వనిః"

అన్నట్టు ।

సదరు ఉభయుల ప్రసంగాల్ని వ్రాసిన దుబాసి పేరేవిటీ ?

2] ధమ్మ చక్క- పవ్తన [ధర్మ చక్ర ప్రవర్తన] సుత్తం - ఈ మాగధీ భాషా రచన గౌతమ బుద్ధుని తొలి బోణీ(ట)! దీన్ని హీన యాన, మహాయాన మధ్యస్త రచనగా భావిస్తున్నారట (అంటే - బుద్ధుడు బుద్ధత్వం పొందక ముందటి బుద్ధుని సిద్ధాంతమే హీన యానం - అన్న మాట) !

* ఈ ప్రబోధ ద్వారా గౌతమ బుద్ధుడు ఏ శ్రమణునిచే, ఏ బ్రాహ్మణునిచే, ఏ దేవునిచే ఏర్పాటు చేయబడనట్టి ధర్మచక్ర సామ్రాజ్యాన్ని వారణాసివద్ద ఇసినగర మృగారణ్యం (మృగదావనం)లో స్థాపించాట్ట! అప్పుడు భూలోకంలో [మకాంచేసి వున్న] దేవతలు పెద్ద కోలాహలం చేశారు*ట!

ఇందువల్ల సమనులు [శ్రమణులు] ఆదిలో బౌద్ధులు కారు బుద్ధునికి పూర్వులు - అని బోధపడుతోంది: గౌతమ బుద్ధుడు ప్రప్రథమంలో తన తీరిని మనుషుల కొక మృగాలకే బోధించినట్టు తోస్తోంది!

ఆ ఉపన్యాసానికి పశువులు, పక్షులు స్వయంగా హాజరై వినటాన్ని బట్టి, ఆనాడు అక్కడి పశు పక్ష్యాదులు మాగధిని అర్థం చేసుకునే స్థాయిలో పాండిత్యం కలిగి వుండేవని ప్రస్ఫుట మౌతోంది! ఇహ దేవతల కోలాహలం దేముందులెండి - అది తిరుగుపోతు మంద! తాగుబోతు గుంపు!

ఈ పుస్తకాన్ని మహర్షి రైస్ డేవిడ్ మహా పొగిడేసిందట! అమ్మ పుట్టింటి సంబడాన్ని చెప్పగలది అత్తకాదు, మేనత్తాకాదు - మేన మామ!

3] సుత్తనిపాతం - ఇది బౌద్ధ వాఙ్మయంలో అతి ప్రాచీన పద్య గ్రంథమట! కాగా, దీనిలో కల్తీ [పాఠాంతరాలు] జాస్తిగా చేర్చారట! ఈ పుస్తకంలోని "మూడు సుత్తాలు బౌద్ధులు ముఖ్యంగా చదవాలి" అని అశోకుడు 'బభ్రుశాసనం'లో చెక్కించాడట!

ఆలోచించండి—

అశోకుడు చదవరా! అయనకు అక్షర (లిపి) జ్ఞానం వుందా? ఏ బళ్ళో — ఏ గురువువద్ద ఏం చదువుకున్నాడు? ఎక్కడైనా ఒక పాఠశాల పెట్టించినట్టు సమాచారం వుందా? బభ్రు శాసనం యెప్పటిది? ఆనాటికి కనీసం త్రిపిటక వర్గీకరణ జరిగిందా? పుస్తక రూపం పొందాయా? సుత్తాలు వినమన్నాడా? చదవమన్నాడా? మాగధీ (పాలీ) సాహిత్యం వ్రాత ఆరంభం యెప్పటినుంచి? - ఆలోచించండి ఆప్పుడుగాని 'బభ్రు శాసనం' కాల బతుకు బట్టబయలు కాదు!

సుత్తనిపాతం చెత్త కపిత్తం

పాఠకుల సౌకర్యార్థం సుత్త నిపాతంలోని చెత్త కపిత్తాన్నుంచి కొన్ని సుత్తాలు వుదహరిస్తున్నా—

1] ధనియ (ధనిక) సుత్తం - విదేహ దేశంలోని కొండల్లో గోపి - ధనియులను దంపతులు గొడ్లను కాస్తూ పాడుతున్నారట! ఆ పాట సావత్థి (శ్రావస్తి) నగర జేతవనంలోవున్న గౌతమ బుద్ధుడు విన్నాడట: విని బుద్ధుడు వాళ్ళ నుద్ధరించటానికి ఆర్ధరాత్రివేళ ఆకాశమ్మీద నడిచివెళ్ళి వాళ్ళ యింటిముందు వాలాడట:

ఇదీ యీ సుత్తంలోని చెత్త కపిత్తం!

2] పరాభవ సుత్తం :-

గౌ. బు. మహామంగల సుత్తం బోధించిన మర్నాడు, 'చక్క-వళా'ల్లోని 10.000 మంది దేవుళ్ళు సమావేశమై, ఇంద్రుని ఆజ్ఞాపించగా "మనిషికి కష్టాల క్కారణ మేమిటో" తెలుసుకు రమ్మని గౌ. బు. పద్దకు ఒక దేవదూతను పంపారట! ఆ దూత గౌ. బు. వాదోపవాదాలు శోకాల్లో సాగిందారట: స్థలం సావత్థి (శ్రావస్తి) శివారు జేతవనంలోని (బుద్ధుని మకాం) అనతపిండకం అను తోపు! సమయం దొంగపొద్దు (నడిరాత్రి)! వక్త గౌ. బు! శ్రోత దేవదూత! ఉపదేశాల్లో వహాటి — "గజనిమ్మ (లికుచ) పండ్లవంటి పాలిండ్లుగల పడుచు పిల్లను పెళ్ళాడిన ముసలి మొగుడూ, ఆడదానికి స్వతంత్రం యిచ్చు మగవాడూ, ఆడంగి అమ్మో రిస్తాయ" అని ! — (బౌ. ద. 2 ఖం. 1 భా. 95 పు. (20).

ఇదీ ఈ సుత్తంలోని అనౌచిత్య చెత్త కపిత్తం!

3] అలవక సుత్తం — అలవక ఒక రాక్షసుడు! ఆ రాక్షసునితో "గౌ. బు. తనకు హాని చేయగల సత్తా" దేవతలకు, మన్మధులకు [ఎందరో:], బ్రహ్మలకు, బ్రాహ్మలకు, శ్రమణులకు [ఇది బౌద్ధ జాతి కాదు] సయితం లేదు" అని [సూకరమద్దవ జీర్ణించుకోలేక చచ్చిన

శూరాగ్రేసరుడు] గప్చాలు కొట్టేప్పటికి, వాడు కాళ్ళ బేరానికి వచ్చి శిష్యుడైనాడు[ట]!

క్రీ. పూ. 6-5 శతాబ్దాల్లో యీ భూగోళంమీద రాక్షసులున్నారా? యే ప్రాంతంలోనో? ఇదీ యీ సుత్తం చెత్త కపిత్తం!

4] ఆమ(దుర్) గంధ సుత్తం - కస్సపుడు బుద్ధుడైనట్టు, అతని మిత్రులు తెలుసుకుని, హిమాలయాల్లోని అతని మకాంకు వస్తారు! సదరు కిస్సప (కశ్యప) బుద్ధుడు మాంస భోజనం చేస్తుంటాడు! అది చూచిన మిత్రులు "బుద్ధులు మాంస భోజనం చేయవచ్చునా?" అని ప్రశ్నిస్తారు! అందుకు కస్సప బుద్ధుడు - "దుర్గంధం మాంసాలు తినటంలో లేదు - చెత్త రచనల్ని చదువుట, ఆత్మ స్తుతి, అతిగా ఆలోచించుట - ఇలాంటి వాటిలో వుంది!" అంటాడు!

ఇది - ఆనాడు బుద్ధపార్టీవాడైన ప్రతి బుడ్డా (ముసలాడు) తానొక 'పిల్లబుద్ధుడు'గా తయారై, అడ్డమైన గడ్డి ఆరగించే వారనటానికి నిదర్శనం! ఈ ఉరువేల కస్సపుడు గౌ. బు. జీవించి వుండగనే, తాను వేరే దుకాణం [ఆశ్రమం] 'పవ' అనుచోట పెట్టుకున్నట్టు చెప్తారు! అలాంటి యీ ప్రబుద్ధుడు బుద్ధుడనటం అసంభవం కాదు. (ఇత(గా)డు త్రిపిటకాల్లోని "అభిదమ్మ పిటకాన్ని" అవ్పజెప్పాడట!) చెడు పదార్థాల్లో కంపు లేదా, చెడు రచనలు కంపు వేస్తాయా? "మాటకంటె మలం శుద్ధం" అన్నట్టున్న కొత్త నిబంధనల్లోని సుత్తయి 15, మార్క్ 7 ఆధ్యాయాలు మానసీయాలే?

క్రీ. పూ. 6-5 శతాబ్దాల్లో చెత్త రచనలూ, వానిని చదవటాలూ వున్నాయా? చెప్పాలి చ. కారులు.

ఇదీ యీ సుత్తంలోని చెత్త కపిత్తం!

5] ఉత్తమాన సుత్తం—"యసు ధర్మరాజు మిమ్ము తన అధీనంలోనికి తెచ్చుకునే అవకాశం కల్పించకండి" అన్నట్ట గౌ. బుద్ధుడు.

వైదిక పురాణేతిహాసాల్లో యమధర్మరాజున్నాడు! కాగా, వానికింద "అవీచీ నరకం" వున్నట్టులేదు। కాగా, యీ బౌద్ధుల యమధర్మరాజు పుట్టు పూర్వోత్తరాలు యింతకుమించి చెప్పరు, చెప్పదు యీ చెత్త కపిత్తం!

6) వసెత్తసుత్తం - వసెత్త (వసిష్ఠ), భరద్వాజు లిద్దరూ బ్రాహ్మలే। వాళ్ళకు నాలుగవ వేదం నాలుక తిరగలేదో యేమో మూడు వేదాలు చదివారట! (పాణిని) చందస్సులు చదివారట। వైయాకరణులట! ఐతే తాము బ్రాహ్మలెలా అయిందీ తెలవక, ఆ తెలివి తక్కువ దద్దమ్మలు గౌ. బు. అడిగారట। అప్పుడు గౌ. బు. "విజ్ఞాన వాహినిలో యీది ఖుద్దుడై బుద్దుడైనవాడు, తన పూర్వజన్మ నెరిగినవాడు, స్వర్గ నరకాలు సందర్శించ గలవాడు, జన్మరాహిత్యానికి సన్నిహితమైనవాడు బ్రాహ్మడు" అన్నాడట! తాను సుమేధుడుగా వున్నప్పుడే బ్రాహ్మడు। కాగా, ఆ జన్మలో పేలిపోక (నిర్వాణం చెందక) అడ్డమైన 548 (551) జన్మలెత్తి చివరికి 2వ జాతివాడు ఐన గౌ. బు. అలా ఆసంబద్ధాలు వల్లించినట్టు చెబుతుంది యీ వసెత్త (చెత్త) సుత్త కపిత్తం।

ఈ మాగధీ గ్రంథాలలో కూడా బుద్ధుని సమగ్ర జీవిత వివరాలు లేవు.

కాగా, శాక్య కుటుంబం దాలా పాత క్షత్రియ జాతి. ఆ జాతి రాకుమారుడు సిద్ధార్థుడు – (సుత్తనిపాతం 422-3) ఇదిట ఆ సాహిత్యం యిచ్చిన సమాచారం!

క్రీ. శ. 4,5 శతాబ్దాల్లో వ్రాయబడిన దీపవంశం, మహావంశం బుద్ధుని జీవితాన్ని గురించి కొంత సమాచారం యిస్తున్నవట! అయితే, అవి కల్పితాలతో కూడిన కవిత్వ కాల్పనిలట! సింహళ చరిత్రలు బుద్ధుని తండ్రి శుద్ధోదనుడు, తాత సిహవాను, ముత్తాత జయసేను-అంటున్నవట!

ఈ ఇన్‌ఫర్మేషన్‌తో ఏ పార్టీ (మత) సాహిత్యం యేకీభవించ లేదు!

ఏతా వతా బుద్ధుని జీవిత వివరాలకు మాగధీ (పాలీ) దస్త్రమూ ప్రామాణికం కాదు!

జాతక కథలూ, బ్రహ్మదత్తుడూ ఉనాటా

బుద్ధుని శిష్యపరమాణువులైనా బుద్ధుని జీవిత చరిత్రను వ్రాశారా, అంటే! ఏసు - క్రీస్తు శిష్యుల్లాగానే వారూ తమ గురుదేవుని జీవితం గుట్టును గోప్యంగానే పుంచేశారు (వొదిలేశారు)! బొత్తిగా వొదిలేశారా, ఆదీలేదు; తమ గురుదేవుడు బుద్ధుడుగా పుట్టటానికిపూర్వం - అనగనగా - "అతీతే బారాణసియం బ్రహ్మదత్తే, రజ్జం కారేన్తే" (వారాణసిలో బ్రహ్మదత్తుడు రాజ్యం చేస్తుండగా) తమ గురూజీ తపసి, రాజు, చెట్టు, లేడి, సింహం, ఏనుగు, కుక్క, నక్క, పురుగు, గుట్టం, కాపు, చండాలుడు, బ్రాహ్మడు - ఇలా అమాం బాపతు 547-550 జన్మలు యెత్తినట్టు, అది తమకు గురుదేవుడే స్వయాన స్వముఖతా సెలవిచ్చినట్టు (జాతక కథలు) వ్రాశారుట! క్షమిందాలి - చెప్పాడు(ట)!

సదరు "బారాణసి" యెక్కడిదో, సదరు బ్రహ్మదత్తుడు నిజంగా బ్రహ్మకు దత్తుడో, లేక పేరుకు మాత్రమే బ్రహ్మదత్తుడో, అతడు క్రీస్తుకు పూర్వం యెన్నివేల యేండ్లకు ముందు "బారాణసి" పాలించటం మొదలెట్టి, సు. బో. 547 - 550 జన్మలు యెత్తి చచ్చేవరకు సదరు 'పాలన' అనే తొడుగును యీడుస్తూ వచ్చి, సు. బో. శుద్ధోదనుని కొడుగ్గా ఆఖరుజన్మ యెత్తేముందు ఇహ తన ఆవసరం తీరిందిగదాని గ్రహించి క్రీ పూ. యే శతాబ్దంలో, యెన్నో సంవత్సరం దేహ యాత్ర ముగించాడో, సదరు జాతక కథల కథకులు సెలవిస్తే సమస్య తీరేది! ఇప్పటికైనా మించిపోయిందేదో పోయింది, యీ ధర్మ సందేహ నివారణ బాధ్యత

మన పురాతత్వ శాస్త్రిచార్యులు, మన చరిత్రాచార్యులు వహించక తప్పదు మరి !

"ఈ బాధ్యత కూడా మీరే తీసుకోండి" అంటారా? అది నా వల్ల కాదు. నాకు యింతకుముందు జన్మలున్న గుర్తుల్లేవు - ఇహముందు జన్మిస్తాననే వెట్టి కూడా లేదు! అందుకే, "చచ్చి సాధించే దేముంది?" అని చావకుండా బతుకు లాక్కొస్తున్నా !—

కాగా, యీ పవిత్ర కర్తవ్యానికి పూనుకోవలసింది! బహు జన్మలమీద, వాటి వాసనలమీద మాంచి పట్టు, పటుత్వం, పట్టుదలవున్న చరిత్రకారులూ,

"చింకిపాత వీడి చిత్ర వస్త్రము దాల్చి
నరుని పోల్కి ఆత్మ నాశమైన
తనువు విడిచి, కొత్త తనువులో చొచ్చుచు
వెలికివచ్చు, యీ 'గులింపు' తిరము"
[వాసాంసి జీర్ణాని యథా విహాయ
నవాని గృహ్ణాతి నరోZపరాణి,
తథా శరీరాణి విహాయ జీర్ణా
న్యన్యాని సంయాతి నవానిదేహీ"

— భగవద్గీత 2.22]

అని నమ్మేవారూ మాత్రమే!

నా అభిప్రాయంలో -

"శ్వాస వలన కలుగు చైతన్యమే జీవి!
జీవి పెద్ద మెదటి జవము ఆత్మ;
ఆత్మలేని జీవి అగు గర్భపిండము!
జీవ రహితమైన శవము మొద్దు!"

కనక. ఉన్నది ఒకే జన్మ, ఒకే మరణం! నే ననేది ప్రత్యేకంగా లేదు, జాగ్రదావస్థలో వ్యవహరించు ఒక భావం తప్ప!

అలాంటి స్థితిలో సుమేధ డనబడే ఒక బ్రాహ్మడి ఆత్మ నామ రూపాలు లేకుండా పేలిపోవడానికి (నిర్వాణం పొందడానికి)గాను 548 - 551 జన్మలు ధరించింది - అని చెపుతోన్న జాతక కథలు రూటా గాక వాస్తవ మెలా అవుతాయ్? అంతవరకు బారాణసి సింహాసనాన్ని పట్టుకు వేలాడాడను బ్రహ్మదత్తుడు అంతకంటె రూటా కాదా?

వైదిక సాహిత్యంలో బుద్ధులు

"ఋషులు, ప్రవక్తలు మనలాంటి దేభ్యాలుకారు: వారు త్రికాల జ్ఞులు! అంటే? జరిగిందీ, జరుగుతున్నదీ, జరుగనున్నదీ తెలిసిన దిట్టలు! అంచేత, వారి రచనలు ముమ్మూర్తులా వాస్తవాలు" అంటారు ఏ మతం వారి గురించి ఆ మతంవారు. కాగా, వైదిక దస్త్రాల ప్రకారం బుద్ధుడు ఏకడు కాడు, ఏక కుటుంబానికి చెందినవాడు కాడు, ఏక లక్షణాలు కల వాళ్లూ కారు! బొచ్చెడుమందీ, బోలెడు గుణాలూ గలవాళ్ళు!

1] వాల్మీకి రామాయణం ప్రకారం "బుద్ధులు అనేకులు" అని అయోధ్యాకాండ 109వ సర్గ, 34 శ్లోకం వెల్లడిస్తోంది! సదరు శ్లోకం —

"యథాహి చోరస్స తథాహి బుద్ధ స్తథాగతం నాస్తిక మత్రవిద్ధి!
తస్మాద్ధియం శంక్య తమః ప్రజానాం, ననాస్తికే నాభిముఖో బుధస్స్యాత్"

[దొంగ యెలాంటివాడో, అలాంటివాడే బుద్ధుడూ! నాస్తికుడూ, తథాగతుడూ అంతే, వీళ్ళు ప్రజలు విశ్వసించ తగినవాళ్ళు కారు. కనక, బుద్ధిమంతులు నాస్తికులకు యెదురు వెళ్ళరాదు.]

ఈ వర్ణన - రామాయణ రచనా కాలం (క్రీ. పూ. 1-క్రీ. శ. 2వ

శతాబ్దం)నాటి స్థితిని తెలియచేస్తోంది! ఆనాడు బుద్ధ మతస్థులు ఇప్పటివలె "బౌద్ధులు" అని గాక, బుద్ధుడు, తథాగతుడు అను పేర్లతో పిలవబడినట్లు అర్థమవుతోంది! అలాగాక, ఆది కేవలం గౌ. బుద్ధునికి లేదా బుద్ధునికి వర్తించేది మాత్రమే అనుకుంటే - రామాయణకాలంలో బుద్ధుడున్నాడా? అతని కెదురు వెళ్ళొద్దనటానికి? రామాయణ రచనా కాలంలో బుద్ధుడున్నాడా? అతని కెదురు వెళ్ళొద్దని రాముడనటానికి? ఆది ప్రక్షిప్త శ్లోకం అంటారూ? ఆ శ్లోకానికైనా అర్థ ముందొద్దా? కాగా, ఆసేతుశీతనగ పర్యంతం ఆనాటి అన్ని "నోటి బుక్కు"ల్లోనూ ప్రక్షిప్తం (కల్తీ) సాధ్యమా? ఎందుకండీ ఆలా పాపం కట్టుకోడం?

2] భాగవత రచయిత బుద్ధుణి జిన(?) సుతుణి చేశాడు; విష్ణువు 9వ అవతారంగా కూడా చేశాడు. (1.3.24).

3] భారత రచయిత - భాగవత రచయిత బుద్ధుడికి కేటాయించిన 9వ అవతారాన్ని ఆయనకి లాగేసి, అది కృష్ణుని కిచ్చాడు. (శాంతిపర్వం 339-100).

4] వరాహ పురాణ రచయిత - తాను కూడా భాగవత రచయిత లాగానే 9వ అవతారం కృష్ణుడే అన్నాడు!

5] మత్స్య పురాణ రచయిత - సంజయ, సంజయ కుమారుడు శాక్య, శాక్యుని పుత్రుడు శుద్ధోదన, శుద్ధోదను కొడుకు సిద్ధార్థ, సిద్ధార్థుని కుమారుడు పుష్కల - అన్నాడు. ఈతనికి సిద్ధార్థుని కుమారుడు రాహుల అని తెలిసిందో? ఇది మరో కుటుంబమో?

6] విష్ణు పురాణ రచయిత - సూర్యునికి పుట్టిన క్షత్రియులైన ఇక్ష్వాకు వంశంలోని పెద్దబండివాడి (బృహద్బలుని)కి 21వ తరంవాడు సంజయుడు! అతని కొడుకు శాక్యుడు, అతని కొడుకు శుద్ధోదన, అతని కొడుకు రాహుల, అతని కొడుకు ప్రసేనజిత్తు, అతని కొడుకు క్షుద్రకుడు; అతని కొడుకు కుందకుడు, అతని కొడుకు మంచి బండివాడు

(సురధుడు), సురధుని కొడుకు సుమిత్రుడు! అతనితో సూర్యవంశపు క్షత్రియులు అయిరు - అన్నాడు - [4వ ఆశ్వాసం].

7] భవిష్య పురాణ రచయిత - బుద్ధుని వంశాన్ని 'రంకు కుటుంబం'గా చెప్పేశాడు! అంతేకాదు - బుద్ధుడూ - చంద్రగుప్తా ఓ తానులో ముక్కలే అన్నాడు: "కాశ్యప బ్రాహ్మణి రంకుటాలి పుత్రుడు అర్య పృధుడు! ఆర్యపృధునికి మాగధుడు, మాగధునికి గౌతముడు పుట్టారు! గౌతముడు బౌద్ధమతాన్ని మరామత్ చేశాడు! గౌతమునికి శాక్యముని, అతనికి శుద్ధోదన, అతనికి శాక్యసింహ జనించారు! శాక్య సింహ వేద మార్గాన్ని విధ్వంసం చేశాడు! శాక్యసింహకు బుద్ధసింహ, అతనికి చంద్రగుప్త, అతనికి బిందుసార, అతనికి అశోక జన్మించారు: అశోకుణ్ణి అగ్నికి పుట్టిన ప్రమరులనే దేవబ్రాహ్మలు చంపారు! అశోకునితో ఆ వంశం సమాప్తం! కాగా, ప్రమరులు 6 తరాలవారు 310 సంవత్సరాలు పాలించారు! ప్రమర దేవబ్రాహ్మల్లో 5వ తరంవాడు గంధర్వసేనుడు! గంధర్వసేనుని సుపుత్రుడే విక్రమాదిత్య బ్రాహ్మడు" - అన్నాడు:

8) అమరకోశ రచయిత - బుద్ధుణ్ణి - ధర్మరాజు, భగవాన్, స్మార జిత్, జినుడు, అద్వయవాది (అద్వైతి), వినాయకుడు, శాస్త (హరిహర పుత్రుడు = అయ్యప్ప) అంటూ జైన, బౌద్ధ, శైవ, వైష్ణవ మత దేవుళ్ళ పేర్లు పెట్టేశాడు; వానిలో బుద్ధదేవుని పేర్లు (18) శాక్యముని పేర్లు (6)-అంటూ విడదీసి, వివరణ (టీక)లు వ్రాస్తున్నారు పండితులు:

8) భరత నాట్యాచార్యులు - స్కాందపురాణ అంతర్గతగాధగా - త్రిపురాసుర సంహార సహాయార్థం విష్ణువు బుద్ధునివేషం(అవతారం)ధరించి వెళ్ళి త్రిపురాసురుల భార్యల శీలాన్ని చెరిచి-వాళ్ళ పాతివ్రత్యప్రభావాన్ని భంగపరచి - వాళ్ళపతిదేవుల వధకు పథకం సుగమం చేశాడు - అను భావంలో-

దానవసతి మానాపహార,
త్రిపురదైత్య మర్దనరూపా,
బుద్ధజాయచ బౌద్ధనమో,
భక్తం తే పరిపాలయ మాం"

"అంగనలకు సిగ్గడలింపగ,
అంగజ సమ రూపమునన్,
రంగుగ పురకాంతల వ్రతముల
భంగపరచు బౌద్ధావతార"

అంటూ దరువేస్తూ, దశావతారాల తొక్కుడు తొక్కుతున్నారు!

సదరు పై ఘట్టంలోని శృంగారాన్ని "సత్యవోలు భగవత్కవి" యెంత పచ్చిబూతుగా యీ క్రింది "గునుగు సీస పద్యంలో వర్ణించాడో గమనించండి.

॥సీ॥ త్రిపురదైత్యులను మిత్తికి బుత్తిచేయ ద
లంచి తదీయాంగనల తిజృంభ
కుచకుంభ పరిరంభ గుంభన రంభా త
రు స్తంభ భుంభదూ రు ఘనజఘన
బింబ బింబాధర పీడన తాడన
దంతక్షత నఖక్షత ప్రముఖ ర
తుల నతుల గతుల గలసి మెలసి విల
సిన తద్వ్రత క్షితి జేసి చేసి

గీ॥ కంటి గొంటమ్ము పైమింట కంటక త్రి
పుర చరుల గాల్చి, కాల్చిన బుద్ధ! గుణ స
మృద్ధ, వైకుంఠనాధ! లక్ష్మీ సనాధ!
రక్షణ పరాయణుండ! నారాయణుండ!"

పైపద్యం (పద్యాలు) బుద్ధుణ్ణి అప్రతిష్ట పాల్చేయటానికి రచిం

తలు అభివర్ణించినవి-అంటే పొసగదు; సదరు పద్యాల్లో బూతు - భక్తి సమపాళ్ళల్లో వుంది-అది మధురభక్తికి మచ్చుతునక;

10) 1.000 చేతుల బుద్ధుడు:- పశ్చిమబెంగాల్లో డార్జిలింగుకు కొద్ది దూరంలో ఒకచోట 16 అడుగులయెత్తు, 11 తలచు, 1.000 చేతులు గల బుద్ధుని విగ్రహం వున్నట్టు వార్త! అది ఏ వైదిక బౌద్ధ, ప్రామాణిక సాహిత్యం నుంచి రూపొందించారో;

పైన సేరొక్కన్న ఆ రచయితలందరూ ఒకనాటివాళ్ళు కారు, ఒక యేటివాళ్ళుకారు! ఇతిహాసాల రచయితలు క్రీ. పూ. 300-100 సం. ల మధ్యవారట! పురాణ రచయితలు క్రీ.శ. 350-600 సం.ల మధ్యవారట! కాగా, వారందరూ క్రీ.పూ. 6-5 శతాబ్దాలకు మనకంటే చాలాదగ్గరవారు! త్రికాలజ్ఞులు! అయితే. వారెవరికీ గౌ.బు. గురించిన సరైన సమాచారం తెలిసినట్టులేదు - వారిలో కనీసం యే యిద్దరూ యేకీభవించలేదు; ఎవరికి వారు ఆకాయ్ గూకాయ్గా విన్న గాలికబుర్ల మీద ఆధారపడి, తమ కోపి నంత మసాలాచేర్చి, కవిత్వాలు కట్టినట్టు తోస్తోంది;

ఆ స్థితిలో - ఆ కవులకు కొన్నివందల సంవత్సరాలు యిటీవలి వారమని వొప్పుకుంటున్న నేటికవులు, చరిత్రకారులు ఆలనాటివారికి అలభ్యమైన ఆధారాలు, సాక్ష్యాలు, సామగ్రి తమకు లభించినట్టు-వేద, శాస్త్ర, పురాణ, ఇతిహాసాది పాతసాహిత్యానికీ, ఆ సాహిత్యకారులకూ పేర్లు, చిరునామాలు, రూపాలు. గుణాలు, జాతులు, జాతకాలు, కాలాలు, స్థలాలు మార్చేసి కొంగొత్త చరిత్రలు చెక్కేస్తున్నారు! ఉదాహరణకు:-

"రావణుడు" "గోండుజాతి"వాడని వకరురాస్తే, లంక ఒరిస్సాలో "సోనేపూర్"వద్ద మహానది-వొడ్డువవున్న పడమటలంక అనుపేర నున్న దిబ్బని - మరొకరు రాస్తున్నారు! అదేంకాదు, లంక మధ్యప్రదేశ్లోని బస్తరు జిల్లాలో వుంది-దాన్ని చూట్టానికి చరిత్రకారులు వాయువేగ మనోవే

గాల్తో ఆచోటుకు వెళ్తున్నారు అని ది. 5-10-1982! మంగళవారం నాటి "ఈనాడు" దినపత్రిక వల్ల వెల్లడవుతోంది!

ఈ తుపానులో హేతువాదులమంటూ "ఫ్లాట్‌ఫారం" యెగర గొడ్తోన్న "నేతిబీరబాపతు"వారు కొందరు "దశావతారాల్లో ఒక్క బుద్ధావతారం తప్ప, తతిమ్మా తొమ్మిదీ "ఫాల్సం"టూ" కొట్టుకుపోతున్నారు!

బోధకు బోధి - దేవానాం ప్రియ బోధి

గౌతమ బుద్ధుడు క్రీ పూ. 560-477 సం. ల మధ్య జీవించాడు- అని కొందరు, మరికొందరు ఒకవంద సం.లు అటో యిటో జీవించాడు అంటున్నారు! కాగా. అంతకుముందు యేనాటినుంచో మనదేశంతో రాక పోకలు - లావాదేవీలు వున్న విదేశీయులెవ్వరూ బుద్ధుని లేక బౌద్ధుల పేరే యెత్త లేదు! వారికప్పటికే లిపి-లేఖనాలున్నయ్!

పోని-బుద్ధుని గురించి క్రీ.పూ. 6-5 శతాబ్దాల ప్రాంతంలో గాని, ఆ తర్వాతగాని మనదేశస్థులకు యేవైనా తెలిసినట్టు ప్రాతపూర్వకమైన సాక్ష్యాలేవైనా వున్నాయా? లేవు! కారణం? క్రీ.పూ. 250 వరకు మన దేశం లిపి (వ్రాత) ముఖమే యెరగదు!

"ఏమావిడ్డూరం? వేదాల్ని బ్రహ్మ తలకింద పెట్టుకుని నిద్దరో తుంటే సోమకుడను రాక్షసి-అది దబ్బులమూట- అనుకున్నాడో యేమో? వాటిని దొంగిలించి, వాడికి వూపిరెలా ఆడిందో? సముద్రంలో దూరి, దాక్కుంటే అప్పుడు విష్ణువు చేపావతారమెత్తి, సముద్రంలో మునిగి, ఆ రాక్షసిని చంపి, వేదాల్ని తెచ్చి, బ్రహ్మకిచ్చి, వెధవ మొద్దునిద్దర పోవ ద్దని హెచ్చరించినట్టు మచ్చ (మత్స్య) పురాణం చెబుతుండిగా?"

దగా?

సదరు వేదగ్రంథాలు ఎప్పణ్ణించి వున్నాయో? ఏం వల్లకాదో? అవి వుంటే గింటే, మూడో నాలుగో యెన్నో లెక్క-తేల్లేదు యీ నాటికి!

"చత్వారో ఇమేవేదా ఋగ్వేదో, యజుర్వేదః, సామవేదో, బ్రహ్మవేదా, (ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం - అని వేదాలు నాలుగు) అంటున్నది ఆపుబాట (గోపథ) బ్రాహ్మణం 2.16

"బ్రహ్మవేదం యేమిటి? నాలుగోది అథర్వ (ణ) వేదం ఐతేనూ? అమాటకొస్తే అన్నివేదాలు బ్రహ్మవేదాలే గా?" అంబే?

బ్రహ్మవో! యంబ్రహ్మవో? గోపథబ్రాహ్మణం నాల్గవది "బ్రహ్మవేదం" అంటుంది ?

"ఆర్యా! త్రైవర్ణికాః (ఆర్యులు మూడు వర్ణాలు)" అన్నారు? శూద్రులు ఆర్యులు కారు-ఆర్యుల దాసులు! దాసుల మొహాలకు వేదం వహాబే తక్కువ; కనక వేదాలు మూడే ఖాయం!"

ఈమాట తోసేయటానికి వీల్లేదు?

"వేదాలు మూడు! అగ్నికి ఋగ్వేదం, గాలికి యజుర్వేదం, సూర్యుడికి సామవేదం పుట్టాయ్ (త్రయోవేదా అజాయన్త, ఋగ్వేద ఏవాగ్నే రజాయత, యజుర్వేదో వాయోః, సామవేద ఆదిత్యాత్)

"ఇలా సెలవిచ్చిందెవరు?"

ఋగ్వేదంలో నుంచి పుట్టిందంటున్న ఐతరేయబ్రాహ్మణం 5.32? అవేవైనట్లో? నిప్పుది బూడిదై వుంటుంది! గాలిది కొట్టుపోయింది కామోసు? సూర్యుడికి పుట్టింది నేరా సూర్యుడిలోకే పోయుండాలి!

ఇప్పుడు మనకున్నయ్ వాడికీ వీడికీ పుట్టిన వేదాలే?

చేపావతారం వేసింది నూరు దారుల (శతపథ) బ్రాహ్మణం 2వ కాండ, 7వ అష్టకం, 3వ బ్రాహ్మణం, 1-3వ కండికలు దాకలా విష్ణువు కాదు - ప్రజాపతి!

సమేతుల చేపావతారం - ఓనేష్!

సుమేరుల చేపావతారం - ఈయ!

పాత బైబిలు చేపావతారం - O (యోనా-అపర ప్రద్యుమ్నుడు)!

"మన చేప సాహసించి తెచ్చి, తిరిగి నిద్రమొహం బ్రహ్మకు యిచ్చింది గదా, వేదగ్రంథాలు;"

ఆది తప్పుడు రిపోర్టు కాదు, ఆస్పుడు మనకు వేదాలు పుస్తకాలు గానే వున్నాయనుకొంటే _ వాటిని ఆ తడి ఆరకముందే యే చదలో తినేసి వుండాలి!

"వెధవ చదలుకు ఆపాటి శక్త్యా?"

అమ్మా, ఆ కాలంలో చదలు, ప్రాచదువుల చదలు; యీనాటి వెధవ చదలుకాదు! అవి దేవభాషలో డిగ్రీలు _ సారీ క్షమించాలి ఆప్పుడు డిగ్రీల్చదువుల్లేవుగా, దేవ భాషలో దివ్యంగా మాట్లాడేవి! ఒకప్పుడవి దేవతలతో ఓ 'ఎగ్రిమెంట్' చేసుకుని, నిష్ణువు తన గడ్డంకింద పెట్టుకునివున్న విల్లుతాడు కొరికేసి, విష్ణువు తల తెగి, స్వర్గానికి యెగిరి, తిరిగి బూమ్మీద పడ్డట్టు చేశాయ్!

"ఏం పిట్టకతలు చెప్తారండీ,"

"నే చెప్తే పిట్టకథే! ఈ కథే ఏ బిళ్ళగోచో చెపితే సాక్షాత్తు దేవతా సత్యం, రొజూ ఆకాశవాటిలో సాగే ధర్మ సందేహాల సాగుడును, కనీసం గొట్టెపాటిగానైనా ఆలోచిస్తున్నారా, చదలు కథను గురించిన సంశయ గ్రస్తులు యజుర్వేద ఆరణ్యకం 6వ ప్రపాఠం, 1వ ఆనువాకం పరిశీలించండి.

"వేదాలు కట్టకట్టుకుని వుంటే వ్యాసులవారు వాటిని పగల్డీసి, వేద వ్యాసుడు అను 'టయిటిల్' సంపాదించుకున్నట్టు! అవే వైనట్టో, బహుశా వాటిని యే చిమ్మటలో, బుద్దంకులో భోంచేసి వుండాలి,"

"ముసలివాని పీడా, మంచంతో రూడా" అన్నట్టు వాటితోపాటు, వాని 'లిపి' కూడా గతించుంటుంది, కాగా, ఇస్పుడు మన వైదికులు వాడుకుంటున్న 'సంస్కృత లిపి' మాగధీ (పౌ(ట)లీ) లిపి నుంచి రూపొందించుకున్నదే!

"భలేవారు! పా(ట)లీ నుంచి అన్నారు - పైశాచికం నుంచి అన్లేదు!"

నేను హేతుమానవతా వాదిని; మనుషులను పిశాచాలు అనే మాయదారి వాణ్ణికాను; తోటి మానవుల భాషను 'పైశాచి' అనే ద్రోహిని కూడా కాను !

"మన సంస్కృత లిపికి మాతృక బ్రాహ్మీ లిపి' అని పెద్ద పెద్ద పెద్ద లంటున్నారు!"

ఆది నే కాదనటంలేదు - ఆ మాతృ లిపి పేరు బ్రాహ్మీ కాదు మాగధి (పా(ట)లీ) అంటున్నా; వాస్తవానికి 'పా(ట)లీ' కూడా తప్పుడు పేరే; మాగధి - దాని పేరు;

"ఏవిఁటీ రెట్ట మతం?"

ఎవరిది రెట్టమతం? బౌద్ధుల్ని పిశాచాలంటూ యీసడిస్తూ, వాళ్ళ 'లిపి'కి బ్రాహ్మీ అని పేరు పెట్టి పబ్బం గడుపుకుంటున్న వారిది రెట్ట మతం! బ్రాహ్మీ - లిపి వుంది కాని ఆ లిపికి భాష, సాహిత్యం, ప్రజలా లేరనటం రెట్ట మతం!

పాఠక మహాశయులారా !

మీరు గుండెపై చేయి వేసుకుని ఆలోచించండి! జాతిలేని భాష, భాషలేని లిపి సంభవమా? జాతి, భాష, లిపి వకదాని తర్వాత వకటి సంభవించాయి, సంభవిస్తాయి కాదా?

ఇది మా 'లిపి' అని చెప్పుకోటానికి ఖానా. ఠికానా లేని దినాల్లో (క్రీ. శ. 6-7వ శతాబ్దం వరకు) ఆ లిపిని వాడుకున్న పైదికులు; తమ పరువు ప్రతిష్ఠ పాడవుతుంది - అను దురభిమానంతో, ఆ 'లిపి'కి తమ పేరు (బ్రాహ్మీ) పెట్టుకున్నారు! కృతఘ్నులు!

మానవ జాతిలో లిపి లేని భాషలుగల తెగలు లేకపోలేదున్నాయ్;

కాగా, తెగగాని, జాతిగాని, భాషగాని లేని 'లిపి' ఒక్క బ్రాహ్మీ తప్ప మరొకటి లేదు! ఏనిటీ విడ్డూరం:

"బ్రాహ్మీ - లిపిని బ్రాహ్మలు సృష్టించుకున్నా"రని కొంద రంటు న్నారు! ఏ భాష వ్రాసుకోడానికి: అని నే నడుగుతున్నా! తమ భాష [సంస్కృతం] వ్రాసుకోడానికైతే, ఆ లిపిలో "ఋు, ఋూ, ఌ. ఏ, ఓ, శ. ష. ఃం" గుర్తులేవీ: ఆ గుర్తులు కూర్చుకోడానికి చాదాపు 1000 ఏండ్లు యెందుకు ఆగవలసి వచ్చింది! సుముహూర్తం కుదర్లేదా: శకునం కలిసి రాలేదా :

బ్రాహ్మీ - బ్రహ్మ లిపి కాదు: బ్రాహ్మల లిపి కాదు; మగధలిపి! తన మాతృభాష మాగధి వ్రాతకు దేవానాం ప్రియుడు, గ్రీకుల తోడ్పా టుతో సృష్టించుకున్నది మాగధి (లిపి): ఆ లిపే యీ దేశంలోని అన్ని లిపులకు మాతృక (తల్లి)!

అయోమయంలో పెట్టేస్తున్నా ననుకునేవారు - ఆలోచించమని కోరుతున్నా: సకారణాలు చూపితే నా అభిప్రాయాలు సవరించుకుంటానికి సిద్ధం.

పైశాచికం యే పిశాచాల భాష: పిశాచాలెలా వుంటాయ్: పిశా చాలెవరు: దేవనాగరి యే దేవతల భాష: దేవతలెలా వుంటారు: దేవనాగరిని యెవరు దిగుమతి చేశారు: యే దేవతల కొరకు: గీర్వాణం పోవద్దండీ! చెప్పాలి సమాధానం.

ఆలోచించండి మిత్రులూ: ఆగ్రహం ప్రమాదం:

"కోపమునను బుద్ధి కొంచెమై పోవును."

"క్రోధాద్భవతి సమ్మోహాత్, సమ్మోహాత్ స్మృతి విభ్రమః,
స్మృతి భ్రంశాత్ బుద్ధినాశో, బుద్ధినాశో వినశ్యతి" ట:

సింధు నాగరికత నాటికి 'లిపి' విత్తనాలున్నట్టు అక్కడి తవ్వ కాల్లో బయల్పడ్డ అవశేషాలు స్పష్టం చేస్తున్నాయిట:

లోతుకు పోతున్నానా:
లోతో గీతో పోకతప్పదు! పోతున్నా-

మన చరిత్రకారులు సింధు నాగరికత క్రీ.పూ. 3000-1500 సం.ల మధ్యస్థం-అంటున్నారు ! అక్కడ ముంతలూ, పుద్దర్లూ, బొమ్మలూ, బొరుసులూ యింక యేవేవో లభించాయిట ! వాటిమీద చిత్ర విచిత్ర లిపి వుందిట! దాన్ని చదవటం సాధ్యం కావటంలేదట!

బహు భాషల పండితులు, వివిధ లిపుల నెరిగినవేత్త - రాహుల్ సాంకృత్యాయన్ కూడా యిదే మాటన్నాడు ! కాగా, ఆ అవశేషాలు 1922 వ సంవత్సరం (త్రవ్వకాల్లో) బయటపడ్డాయి. ఇప్పటికివి షష్టి పూర్తి చేసుకున్నాయ్ !

ఎందరో మేధావులు, వివిధదేశాల విజ్ఞానులు నదరు శిధిల చిత్రాల్ని చదవటానికి యెంతో శ్రమ చేస్తున్నారు ; కాగా, నదరు అపరమత్స్య యంత్రాన్ని ఛేదించటానికి ఆవతరించిన పార్థుడు ప్రత్యక్షం కాలేదు!

సింధు నాగరికత - వేదం ?

"ఆఫ్ఘనిస్థాన్, బెలూచిస్థాన్, ఈజిప్టు, పర్షియా, మెసపొటేమియా (సుమేరియా) మున్నగు దేశాలతో మన పూర్వీకులకు రాకపోకలు, లావాదేవీలు, సంబంధ బాంధవ్యాలు వున్నయ్" అనే అభవార్త 1922 వ సం. రం సింధురాష్ట్రం-లార్కన (Larkana) జిల్లాలోని శవాలదిబ్బ (మొహెన్ జొదారో - (Mohenjodaro), పశ్చిమ పంజాబ్ మాన్ట్‌గోమెరీ (Montgomery) జిల్లాలోని హరదిబ్బ (హరప్ప = Harappa) తవ్వకాల్లోని శిధిలాలు చెప్పేవరకు, ఆ విషయమై వేద శాస్త్ర పురాణ ఇతిహాసాల్లో యేం వున్నదీ మన చరిత్రకారులకే కాదు ఘనాపాఠీలకూడా తెలవదు!

అప్పుడు-తెలిసిపోయిందే మప్పా, హరప్పా ఋగ్వేదం 6వ మండలంలో ఇంద్రుడు నిర్మాలించిన దొంగల పూరా (దస్యునగరం)! సదరు ఋగ్వేదం ఒకటవ మండలంలో నిప్పు దేవునిచే నిర్మాలించబడిన 'నార్మ'ని 'మహెన్‌జొదారో' అని!

మన చరిత్రకారుల అమోఘమైన యీ కనిపెట్టుడువల్ల ఋగ్వేదం వొక్క 'గ్యాస్' కాదనీ 'గర్త' చరిత్రనీ అనుకున్నా।

ఆ అనుకోడంలో "రాహుల్ సాంకృత్యాయన్" తన "ఋగ్వేద ఆర్యులు" అను రచనలో "ఇంద్రవరుణుల ఊహా కల్పితాలు"అని రాసిన రాత పిచ్చిరాతని, వరుణుని వునికి అస్తుబిస్తయినా ఇంద్రుడు మాత్రం నూటికి నూరుపాళ్ళు చారిత్రక దేవతా వ్యక్తి- అని గాట్టిగా అనుకున్నా !

అనుకుని-ఇహ సదరు దేవేంద్రుని నగరమైన స్వర్గాన్ని మన దూర దర్శినుల కన్నెట్టటం, ఆ నగరంలో మన ఆకాశరాములు - సారీ-గాములు అడుగుపెట్టటం దగ్గర కొచ్చేసింది- అక్కడి అప్సరసల అందం, అమరుల మరుక్రీడల చందం-మన వ్యోమగాముల నోట విందాం - అని వుప్పొంగి పొంగిపోయా।

తీరా-ఋగ్వేదం తిరగా బోర్లావేస్తిని! ఇంద్రుని ఛాయం బేఛాయాల కొక్కసలాం, ఆ పెద్దమనిషి కాల్చిందీ, తూల్చిందీ ఒక్కొంపా ; ఒక్కగ్రామమా; బోలెడు!

ఆ అగ్గిరాముడు (ఇంద్రుడు)- ఋగ్వేదం 1.53.7 రిపోర్టు దాఖలా అసురుల వూళ్ళకు అగ్గి ముట్టించాడు! 1.53.8 రిపోర్టు దాఖలా 'వంగ్రుడు' అనే వాని వందలకొలది పట్టణాల్ని పడగొట్టాడు! 1.54 6 రిపోర్టు దాఖలా శంబరుడు అనే వాని 99 పురాల్ని ఒక్కదెబ్బతో దిబ్బల్జేసేశాడు ! 1.130.7 రిపోర్టు దాఖలా శత్రువుల 90 పట్టణాల్ని దుమ్ముగొట్టాడు !

సదరు రిపోర్టుల దాఖలా పాడైన పట్టణాల్లో 'నార్మ'ని వుందో ; లేదో; అది మహెన్‌జొదారో అవునో ; కాదో ; హరప్ప హరయూపియ

కాక హరియూపియ యెలా అయిందో ; హరిప్ప సదరు శిధిలాల్లో వేరే వుందో; లేదో; - యీ సందేహాలన్నీ - మళ్ళీ యే "సర్ జాన్ మార్షల్" (Sirjohamarshall) ఏంటి వారికో చదివొచ్చి, సదరుశిధిలాల్ని మరిం చితే తప్ప,— అంతవరకు మన చరిత్రకారుడా చెప్పలేరు, ఘనాపాఠీలకు వేదాల్లో సమాధానాలు కన్పించవు!

సింధు నాగరికతంటే కాస్తా కూస్తా బోలెడు నేల! ఒక్క హరప్పా మహెన్‌జొదారోల మధ్య దూరమే దాదాపు 350 మైళ్ళు! సదరుసింధు నాగరికత ప్రాంతపు షెడ్యూల్—

తూర్పు : యమున పరిసర ఉఖ్లిన్ ;

దక్షిణం : గుజరాత్‌లోని లోథాల్ రంగపూర్ !

పడమర : అరేబియా సముద్రం వొడ్డునున్న సుత్కా-జందోర్!

ఉత్తరం : ఉత్తరప్రదేశ్‌లోని రూపర్ !

ఈ నాల్గు హద్దుల మధ్యస్థమైన దాదాపు లక్షపై చిల్లర చదరపు మైళ్ళ యావత్తు వైశాల్యంగల ప్రదేశం సింధు నాగరికత; మూడుపువ్వులా ఆరుకాయలుగా ఓ వెలుగు వెలిగినదేనట!

ఇంత సువిశాల ప్రదేశంలో ఇంద్రుడు కాల్చిన, కూల్చిన వూళ్ళు ఋగ్వేదం దాఖలా 'కోన్‌కిస్కా' కొన్ని వందలే ! అయినా, వాటి పేర్లు, షెడ్యూలు ఋగ్వేదంలో లేదనకూడదు-కాని, ఇప్పటికి కన్పించలేదు;

ఇప్పటికి అని ఎందుకంటున్నానంటే ;

ఏ అమ్మ తల్లి శాపమో; మరి!

ఏ మేధావో, ఏ నూతన విశేషమో సృష్టించేవరకు, ఏ పురాతన శాస్త్రవారో వచ్చి చెడి దాయంగల పిన్నపాలై ఏ పురాతన విశేషాన్నో వెలికితెచ్చేవరకు మన "ఆధునిక సనాతన" ఆర్యవైదిక విజ్ఞాన ప్రజ్ఞా వంతులు సాక్షాత్ చదువుకున్న మూర్ఖులు; కళ్ళు పున్న కబోదులు! ఆ తర్వాత చూడండి వారి తడాఖా! ఆ విషయంకు, ఆ విశేషంకు సంబం

ధింపి యేనాడో మన మహర్షులు వచించిన ప్రవచనం మన వేద శాస్త్ర పురాణ ఇతిహాసాల్లో నుంచి యిట్టే వెలికిలాగి చూపించేస్తారు! చూపించేస్తున్నారు! చూపించబోతున్నారు!

ఖర్మండీ ! ఖర్మ !

నా మాటమీద మీరు భరోసా పెట్టొద్దు. వేదోక్త గోష్పాద కేశవుల నడిగి చూడండి! ఇప్పుడు- సారీ - ఇహ ముందు జనం వెంపలి చెట్లకు నిచ్చెన వేస్తారుట ! కాగా, ఏనాడో, మన పంచశిఖల వరమహర్షులు స్వర్గానికే నిచ్చెన లేకుండా సరాసరి రవానా అయ్యేవారట ! ఏసుక్రీస్తు (కూడా) పరలోకానికి ఎక్కిపోయినట్టు లూకా 24.51 శుభవార్త! కూడా- అని ఎందుకన్నానంటే - అంతకుముందు కొన్ని వందల యేళ్ళకితమే ఏలియా సుడిగాలిద్వారా ఆకాశానికి యెక్కిపోయినట్టు 2. రాజులు 2.11 న్యూస్ !

ఆ రోజుల్లో కొందరి దేహాలు తక్కువ బరువు, ఎక్కువ పవర్ గల పదార్థంతో తయారీ కాబోలు ! కనీసం ఆ పదార్థం పేరైనా తెలియదాయె మనకీ, యీనాటి మన బ్రహ్మరణ్యాలకీ కూడా!

"సింధులిపికి ఆంధ్రుని విశ్లేషణ"

అను సువార్త ది. 18-10-1982 సోమవారం ప్రత్యూషంలో "ఈనాడు" దైనిక పత్రికలో చదివిన నా అల్పసంతోషం అనిర్వాచ్యం ! ఆంధ్రుడినై పుట్టినందుకు ఆతిగా గర్వించా కూడా !

ఆది గుంటూరు, ఆక్టోబరు 17 (న్యూస్‌టుడే) అందించిన శుభ వార్త! ఆది ఇలా వుంది:

"విదేశీ పరిశోధకులకు సైతం అంతుపట్టని "సింధూ" నాగరికతా లిపిని ఆంధ్రుడు అయిన డాక్టర్ ఎమ్. వి. కృష్ణారావుగారు ఛేదించ గలిగారు...

...(వారు) ప్రస్తుతం అమరావతిలోని మ్యూజియమ్స్ అసిస్టెంటు సూపరింటెండెంటుగా పనిచేస్తున్నాడు!

"గత అర్ధశతాబ్ద (50 సం.ల)కాలంలో ఎంతోమంది విదేశీ పరిశోధకులు విశేష కృషి సల్పి కూడా సింధూ నాగరికత లిపిని చదవలేక పోయారు. కంప్యూటర్ల నుపయోగించి ఫిన్‌ల్యాండ్, రష్యన్ పరిశోధకులు సింధూ లిపిని పరిష్కరించటానికి ప్రయత్నించారు! సింధూ నాగరికతకు సంబంధించిన త్రవ్వకాలలో దొరికిన రాతిముద్రలు. మట్టి ముద్రలపై రాతలు అతి క్లుప్తరూపంలో వున్నందున 'క్రీటన్' లిపిని ఛేదించగల్గిన విదేశీ పరిశోధకులకు సైతం 'సింధూ' లిపిని విశ్లేషించటం కష్టసాధ్య మైందని డాక్టర్ కృష్ణారావు అన్నారు.

"ప్రాచీన లిపులను పరిష్కరించటానికి బాబిలోనియన్లు, ఈజిప్షియనులు అనుసరించిన పదశబ్ద ప్రధానమైన "ఆక్రోఫోనీ" పద్ధతి ఆధారంగా డాక్టర్ కృష్ణారావు సింధూ నాగరికత లిపిని చదవగలిగారు.

"సింధూ నాగరికతకు సంబంధించి మొత్తం లభించిన 2.325 ముద్రికలలో విరిగిపోయినవి, అసంపూర్తిగా వున్నవి పోగా, మిగిలిన 1650 ముద్రికలను పరిశోధించి "ఇండస్ స్క్రిప్టు డిసైఫరిడ్" అను 200 పేజీల గ్రంథాన్ని యిటీవలనే ప్రచురించారు.

"ముద్రికలను విశ్లేషించినప్పుడు సింధూ లిపిలో చిత్ర లిపితోపాటు కొన్ని సంకేతాలను కూడా వినియోగించినట్లు డాక్టర్ కృష్ణారావు కనుగొన్నారు.

"ఒక ముద్రికలో మనిషిబొమ్మ మూడో స్థానంతోపాటు అయిదవ స్థానంలో కూడా వుంది. సింధూలిపిని ఛేదించటానికి ఆ ముద్రికే తోడ్పడిందని ఆయన అన్నారు. దాని ఆధారంగానే కృష్ణారావు ఆ ముద్రికలోని లిపిని 'మ ఖ నా శ న'గా చదవగలిగారు. ముద్రికలో పరుసగా కుడి

యెదమలవై పు ఒకటినుంచి అయిదుస్థానాల్లో వున్న దున్న, ఖడ్గమృగం, బొమ్మలను పరిగణనలోకి తీసుకుని సంస్కృత భాషలో ఆ పదాల మొదటి అక్షరాలు "మ, ఖ, న, స, న" ముద్రిక పై భాగంలోని గుర్తులకు అన్వ యించారు. ఆ విధంగా ముద్రికలోని చిత్రం ముఖనాళనుడైన శివునిదిగాని, మఖాసురుని చంపిన ఇంద్రునిదిగాని అయివుంటుందని డాక్టర్ కృష్ణారావు అభిప్రాయపడ్డారు.

"లభ్యమయిన ముద్రికలలోని లిపిని ఇదేపద్ధతిలో చదవగా ఆనాటి ప్రజలు ఇంద్రుడు, రుద్రుడు, వరుణుడు, సూర్యుడు, పవనుడువంటి దేవ తలతోపాటు నన, వివ, యసనాది దేవతలను కూడా ఆరాధించినట్లు వెల్లడయిందని ఆయన అన్నారు. ఉపాపుర, యవివ, యస, నరమనవంటి పట్టణాలు ఆ కాలంలో వున్నట్లు, తూనికలు కొలతలకు, భార, ఉపభార, మన, ఏకసఫ, ఏకపాదవంటి ప్రమాణాలు అమలు పరచినట్లు. సువర్ణన, విష్కాలవంటి బంగారు, వెండినాణాలు ఆ కాలంలో చలామణిలో వున్నట్లు (ఏవీ ఆ నాణాలు:- శ్రీ) డాక్టర్ కృష్ణారావు అన్నారు. సహదేవ, కవి, సర్న వంటి ఆర్యరాజులు, రావణ, పిప్ర, నవవంటి అసురరాజులు పాలించినట్లు తెలుస్తున్నదన్నారు.

"సింధూనాగరికత లిపిలో మొత్తం 383 సంకేతాలను వినియోగించి నట్లు. వాటిలో 67 ప్రాథమిక సంకేతాలు కాగా, అయిదు సంఖ్యలు, 32 అచ్చులతో కూడిన సంకేతాలు, 78 సంయుక్తాక్షరములు వున్నట్లు డాక్టర్ కృష్ణారావు గుర్తించారు:

"సింధూ నాగరికత కాలంనాటి ప్రజలు ఆర్యుల, ఆసురుల మిశ్రమ జాతి (సురలు, ద్రావిడులు పుళిక్కా :-శ్రీ) అని వారందరూ వరుణునినే ఆరాధించేవారని తన పరిశోధనలో వెల్లడైనట్లు కృష్ణారావు చెప్పారు."

ఇదీ ఆ వార్త సంగ్రహం.

సింధు నాగరిక ఛేదనం

ఈ ఛేదింపులో డాక్టర్‌గారికి తోడ్పడిన ముద్రికలో మధ్య వున్న బొమ్మను వారు శివుడో ఇంద్రుడో కావచ్చని భావించారు! కాగా, మానవాకారం, మహిష శృంగాలుగల ఆ బొమ్మ "నరమహిషమే" తప్ప మరొకటెలా అవుతుంది?

శివుడు-గంగాధరుడు, గుడాకేశుడు, చంద్రమౌళి, చంద్రశేఖరుడు, ధూర్జటి, వ్యోమకేశుడు, అన్నారే కాని "నరమూర్తి, మహిష శృంగుడు" అన్లేదు ! కాగా, ఇంద్రుణ్ణి గురించి ఆలోచిస్తే అతడు సహస్రాక్షుడు (సహస్రభగుడు)! అయినా, ఇంద్రునికి మఖవుడు, మఖవంతుడు - అను మంచిపేరు(లు) వున్నదేగాని 'మఖనాశను'డను చెడ్డపేరు నాకు తెలిసినంతలో లేదు; కాగా, సదరు అహల్యాజారునికి ఆ అచ్చరలేమో ? ఆ అమరలోక సింహాసనమేమో? తప్ప "ఊర్ధ్వపద్మాసనం" వేయవలసిన యోగం వేదకాలాన్నుంచి, ఇతిహాస కాలంవరకు మనకు తెలిసినంతలో యెన్నడూ పట్టినట్టులేదు! కనక, ఆ బొమ్మ ఇంద్రునిదీ కాదు; ఈశ్వరునిదీ కాదు! ఇహ, ఆ బొమ్మకున్న మూడు మొహాల మాటకొస్తే. శివుడు త్రినేత్రుడు. త్రిలోచనుడు, త్ర్యక్షుడు, ఫాలాక్షుడు, పంచముఖుడు, పంచాననుడు. పంచాస్యుడేగాని, "మూడు మొహాలు దున్నపోతు కొమ్ములవాడు (త్రిముఖ మహిషశృంగుడు) కాడు !

సదరు బొమ్మచుట్టూ డాక్టరుగారి రివాజు రీత్యా యెడమనుంచికుడికి మహిషం, అడ్డమృగం, నరుడు, గజం (ఏనుగు), నరుడు, వ్యాఘ్రం, శృంగమృగం (లేదా?) మొత్తం 7 బొమ్మలున్నయ్ ! కాగా డాక్టరుగారు అందు 5 బొమ్మలను మాత్రమే తీసుకుని, పైనున్న 5 బొమ్మలఎంటి గుర్తులకు, సదరు 5 బొమ్మల సంస్కృత పదాల మొదటి అక్షరాలను పోల్చి, ఆ అయిదు అక్షరాలు ఆ మధ్యనున్న "త్రిముఖమహిషశృంగు"ని నామధేయమని 60 ఏండ్లనుంచి, నానా ఆవస్థపెడుతున్న సింధునాగరిక లిపి రహస్యాన్ని ఎడాపెడా ఛేదించివేశారు!

ఈ ఛేదింపులో నాకు "ద్రావిడ ప్రాణాయామం" స్ఫురిస్తోంది!

1) మధ్యనున్న బొమ్మచుట్టు 7 బొమ్మలుండగా 5 బొమ్మలనే ఎన్నిక ఎందుకు చేయవలసి వచ్చింది? పైన 5 గుర్తుల బొమ్మలే వున్నవి కనక! తతిమ్మా రెండు (పులి. కొమ్ముల జంతువు) వ్యర్థచిత్రాలా? ఎడమవి 3 కుడివి 2 మాత్రమే ఆర్థయుక్తాలు అని యెలా నిర్ధారణ? 5 గుర్తులే వున్నవి గనక 5 బొమ్మలను మాత్రమే పరిగణనలోనికి తీసుకున్నారు! వారికి అంతకుమించి సమన్వయించటానికి మరో దారిలేదు!

చిత్రకారుడు $3+3+1\div1=8$ బొమ్మలువేసి, 5 అక్షరాలు వ్రాశాడంటే, ఆ అక్షరాలు ఆ 8 బొమ్మలకు సంకేతం అనుకుంటే అర్థం వుంటుందిగాని, "రెండుపిల్లలు, రొట్టెకథ"లో లాగా "కోతి పంచాయితీ" చేస్తే సరిపోదు!

డాక్టరుగారు ఎంపికచేసిన 5 బొమ్మలలో యేనుగ వకటి! ఆ ఏనుగుకు సంస్కృత భాషలో "శ" అను అక్షరం కల్పించాలి-అలా కల్పించక పోతే ఆ "ఫజిల్" కంప్లీట్ చేయటం కష్టం! అందుకని డాక్టరుగారు యేనుగుకు సద్రి (Sadri) లేక సత్రి (Satri) అని నామాలుపెట్టి, అవి సంస్కృత నామాలన్నారు! ఎంత ప్రయాస?

డాక్టరుగారికి ఏనుగు అను అర్థంగలిగిన 'శ'కారాదిగల సంస్కృత పదం లభించలేదు! 'స'కారాది సంస్కృత పదం - సమూజం వుంది! "సామజము" అను సర్వులకు తెలిసిన పేరుండగా, సమాజ మేవిటయ్యా? అను ప్రశ్నవస్తుంది-అందుకని వారు యే మారుమూల సంస్కృత నిఘంటులో వున్నవో సద్రి, సత్రి పదాలు? ఆ పదాల మొదటి అక్షరాన్ని గ్రహించి ఆ ఫజిల్ "మ, ఖ, న, స, న"గా పూరించేశారు! ఏనుగును గురించి కవులు యెక్కువగా వాడే పదాలు ఇభము, కరి, కుంజరము, కుంభి, గజము, దంతావళము, దంతి, ద్విరదము. నాగము, మాతంగము, వారణము, శుండాలము, సామజము, సారంగము, హస్తి! ఈ పదాలతో

కవి ప్రయోగాలు సంస్కృతాంధ్ర సాహిత్యంలో కోకొల్లలుగా మనం చూస్తాం! కాగా, 6000 సం.ల అలనాటి చిత్ర లిపికారుడు - ఏనుగును- సంస్కృతంలో సద్రి/సత్రి పేర్లతో పేర్కొన్నాడంటే, ఆనాటికే ద్రావిడ సంస్కృతి-సారీ - ఆర్యాసుర సంస్కృతి అంటున్న సింధు నాగరికతలో మహాసంస్కృత పండితులు మస్తుగా వుండేవారన్నమాట ?

అక్షరాల మీమాంస నలా వుంచేద్దాం - వాక్య నిర్మాణానికి వత్తాం సీదరు ర్ "మ. ఖ. న. స. న."లు "మఖనసన"ఐ - "మఖనాశన" అను అర్థాన్నిస్తాయా? "మఖనసన" వైదిక (వేద) సంస్కృతమా? ప్రాకృత సంస్కృతమా? పాణిని సంస్కృతమా? ఆర్యాసుర సంస్కృతమా? "మఖనసన"ను "మఖనాశన" అనుకోమంటే - నాకు -

"ఎమితిని సెపితివి కపితము?
భ్రమపది వెటి పుచ్చకయ్య పదితిని సెపితో?
ఉమెత కయను తిని చెపితో?
'అమవసనిసి' అన్నమాట అలసని పెదనా?"
అన్న పద్యం గుర్తొస్తోంది! మీకో?
అలోచించండి - సింధు నాగరికత (క్రీ. పూ. 3000 సం. ల)

నాటికే, ఆ లోయలో సంస్కృతం, అంత "ఝుమ్మం"టూ వుందా ?

"ళ్ళుఖననన" సంస్కృత మటండీ ?

డాక్టరుగారు చెబుతోన్న 'మఖనసన' కురచ సంస్కృతంలా తోస్తున్నది - కాగా, తల వొగ్గి వారి పరిశోధనా ఫలితాల్ని సాగదీసి బేరిజు వేస్తే, సదరు "చిత్రా క్షర సంకీర్ణ సాహిత్యం" "ఆర్యాసుర భాష" కావోసవిపిస్తోంది! ఏదీ ఆ జాతి? ఆ భాష? అంటే - "కారే రాజులు? రాజ్యముల్ కలుగవే? గర్వాన్నతిన్ చెందరే? వారేరీ?" అన్నట్టు ఆ జాతి మానవజాతికి తెలవకుండానే, సింధు నాగరికత కాలగర్భంలో కలిసిపోయి వుంటుంది?

"మానవుడి - ఆదిలో చిత్రాలు, ఆ తర్వాత రేఖలు. ఆ తర్వాత అక్షరాలు (గుర్తులు) వాడుకచేస్తూ ఎద్చాయి!" అని వైజ్ఞానికుల వాదన! కాగా, డాక్టరుగారు ప్రామాణికంగా తీసుకున్న ముద్రికను చూస్తే, సింధు నాగరికులు యేక్ దమ్మున "చిత్రాక్షిక వంకీర్ణ" లిపిని వాడినట్టు వెల్లడౌతోంది! పాత రికార్డు బదాబదల్!

డాక్టరుగారు - ముద్రికలన్నీ చదివేశారుగదా, అందుండి ఏ బండ్లకు- అంటే, లాగుడుబండ్లు కాదు - నాది పీధి బళ్ళో చదువులెండి - ఆ అలవాటు దొర్లింది, ఏ బళ్ళు అంటే, 'అ' లగాయితు 'క్ష' వరకు (అచ్చులు, హల్లులతో సహా) ఏ తెగలకు సరిపడ అక్షరాలు లభించాయా, అవి నాటి సుమేరియన్ లిపికి సన్నిహితంగా వున్నాయా, బ్రాహ్మీ లిపికి దగ్గరగా వున్నాయా, సుమేరియనులది సంస్కృతంకాదు; బ్రాహ్మీలిపి - సంస్కృత లిపికి మాత్రమే! కాగా, సంస్కృత లిపి క్రీ. శ. 6వ శతాబ్దినాటి వరకు అసంపూర్ణమే! పైగా సింధు నాగరికత ద్రావిడులదా, ఆర్యాసురులదా, వాళ్ళ మాతృభాష సంస్కృతమా, ఆ భాషకు లిపి క్రీ. పూ. 1500 సం. లకు ముందునుంచే వున్నదా,

"సింధు నాగరికత లిపి సంస్కృత భాషకు చెందినది" అను నిర్ణయానికి వచ్చేముందు మనం యివన్నీ ఆలోచించి సమాధానాలు పొందాలి !

సింధు నాగరికత క్రీ. పూ. 3000-1500 సం.ల మధ్యస్తమనీ, ఆర్యుల రాక క్రీ. పూ. 1500 సం.ల తర్వాతనీ పరిశోధకులు అంటున్నారు! కాగా, డాక్టర్‌గారు యీ అభిప్రాయాలను కూడా ఛేదించివేశారు! సింధు నాగరికతలో ఆర్య రాజులైన సహదేవ, కవి. సర్పలు, అసుర రాజులైన రావణ, పిప్రు, నవలు వున్నట్టు కన్పెట్టారు! సుదాసు, దివోదాసుల పత్తా (వున్నట్టు) లేదు!

రామాయణాలు అనేకులు రచించారు; వాళ్ళుగాని, ఆది కవిగా

ముద్రపడ్డ వాల్మీకిగాని, రావణుణ్ణి లంకాధిపతి అన్నారే తప్ప, అతను సింధు ప్రాంతాన్ని కూడా పాలించాడని (సింధుపతి - అని) చెప్పారు కారు; యీ సమాచారం కూడా రికార్డు బ్రేక్! కాగా, సదరు రావణుడు ఎన్ని కంఠాలు కలవాడు; అనే వివరణ వారివ్వవలసి వుంది! వాల్మీకి రావణుడు మిశ్ర కంఠుడు గదా;

"రామాయణం వాస్తవ గాధకాదు; రామరావణాదులు పౌరాణిక పాత్రలు" అనేది యిప్పటివరకు మాబోటివాళ్ళం పడుతున్న అభిప్రాయం! ఇప్పుడు డాక్టరుగారి పరిశోధనా ఫలితాలు మావి తప్పుడు అభిప్రాయాలు - అని తేల్చేశాయి! అయినప్పటికీ సింధు నాగరిక ప్రాంతపు శిథిలాల్లో అధమ పక్షం కుంభకర్ణుని వెంటికో, దుందుభి పెంటికో లభ్యమయ్యేవరకు నా మట్టుకు నేను నా మతాన్ని మార్చుకొనేదిలేదు!

సదరు ముద్రికలలో నాటి పట్టణాలైన ఉపాపుర, యవివ, యస, నరమనల ఆచూకీ లభించిందట; యీ పట్టణాలు యే వాఙ్మయంలో యే గ్రంథంలో యెన్నో పేజీలో వున్నాయో; ఈ మధ్య వైదిక మేధావులు ఋగ్వేదంలోని హరియూపియ హరప్పా! మెహంజోదారో సదరు గ్రంథంలోని 'నార్మిని' కావచ్చంటున్నారు! యీ సమాచారం సదరు ముద్రికల ద్వారా యేమైనా కొంత తెలిసిందీ లేనిదీ డాక్టరుగారు చెప్పలేదు;

పోతే, సదరు నాగరికత కాలంలో వెండి, బంగారు నాణాలు చలామణిలో వున్నట్లు స్పష్టమైందట; మరి కరెన్సీ నోట్లో;

డాక్టరుగారు 12 సం.ల పాటు పరిశోధనచేసి, "సింధు నాగరికత ఆర్యులదీకాదు, ద్రావిడులదీకాదు! అది "ఆర్యాసుర నాగరికత;" వాళ్ళు వరుణుని ఆరాధించేవారు" అని ప్రకటించుట ద్వారా డాక్టరుగారు 1922-1982 వరకు సాగదీస్తున్న వూహాగానా లన్నిటినీ, సమూలంగా సంహరించివేశారు!

యీ ఘనకార్యానికి ప్రభుత్వం ప్రోత్సాహ మీయటంలేదట!

కారణం: యీ తల్లకిందుల ఫలితాలకు తగిన సత్కారమేవిటా ? అని ఆలోచిస్తున్నా రనుకుంటున్నా!

ఇంతకూ నాకో డౌట్! ఏ పహాయం లేకుండానే ఛేదించిన అసహాయ శూరునికి, గ్రంథాలయం దేనికి ? ఖండాంతరాల్లో మ్యూజియాల ప్రదక్షిణ లెందుకూ?

"అమ్మా ! కొత్త అన్నంపెట్టు ఆకలి కాని మంత్రం చెప్తా" అన్నట్టుందండీ నాకు:

"సంధు నాగరిక అవశేషాల ముద్రికలపైవి లిపులే _ అందున్న బొమ్మలు దేవతా విగ్రహాలే" అయి అలిపి, అనాటివే వాటిని పోలిన వంటివే-అంటున్న సుమేరియన్ జాతికి చెందినవై తే సదరు లిపులను చదివినవారు యేనాడో సింధు లిపిని చదివేవారు; అది లిపి బొనో కాదో అను సంశయానికి అవకాశం వుండేదికాదు:

కాగా, అది లిపే అయినట్లయితే, ఆ లిపిని సృష్టించిన మానవులు సర్వనాశనం కానట్లైతే! అది మనదేశపు (బ్రాహ్మీ) మాగధీ లిపికి మాతృక అయితీరాలి: ఆ లిపికీ, మాగధికీ తల్లీ పిల్లా అనదగిన కనీస పోలికలు యేవే వున్నయ్:

సింధు నాగరికత ప్రాంతం యమునా, గుజరాత్, అరేబియా సముద్ర తీరం, ఉత్తరప్రదేశం యీ మధ్యస్థమైన దాదాపు లక్షల చదరపు మైళ్ళ ప్రదేశమట! కాగా, యింత విశాలమైన ప్రదేశంలో నివసించిన సదరు నాగరిక జాతి యే తుపానువల్ల, యే భూకంపంవల్ల, యే జలప్రళయంవల్ల భూగర్భంలో కలిసిపోయిందో చారిత్రకాన్వేషులు చెప్పవలసి వుంటుంది ! కాగా, ఆ కాలం సింధు_వేద నాగరికతల మధ్యస్థకాలం అయుండాలి : బాలా పెద్దకాలమే అయుండాలి కూడా!

సింధు నాగరికత క్రీ. పూ. 3000 - 1500 సం. లు : కాగా, ఋగ్వేద పుటకకాలమో: రచన కాలమో: చెప్పరు ! మొండిగా క్రీ. పూ.

7000-3000 సం.ల మధ్యస్థం యజు (తైత్తిరీయ) సంహిత క్రీ. పూ. 3000-2500 సం.ల మధ్యస్థం; సూత్ర గ్రంథాల కాలం క్రీ. పూ. 2500-1000 సం. మధ్యస్థం) అంటూ చ. కారులూ, పండితులూ తలో పొలికేక వేస్తున్నారు! సదరు సింధు-వేద నాగరికతలను విచ్ఛేదించిన సదరు పెద్ద కాలం యేదీ? అని నే నడుగుతున్నా.

మన (దేశాని)కి యేనాడో లిపి వుంది-అంత కంటెనిజమే వంటే? అస్సలు మానవ ప్రపంచంలో లిపి పుట్టిందే మా దేశంలో అని గప్పాలు కొట్టటానికే తప్ప - యెందు కుపయోగం యీ కాపీ కొట్టుకు, గాలి పోగులు !

బ్రాహ్మీ-సింధు నాగరిక లిపికి పుత్రికాదు, పౌత్రికాదు ! అశుద్ధ సంస్కృతమైన వేదభాషకుగాని, శుద్ధ సంస్కృతమైన స్మృతుల భాషకు గాని బ్రహ్మ లేక బ్రాహ్మలు యేర్పరచుకున్న లిపి కూడా కాదు బ్రాహ్మీ ! తన బోధల ప్రచారానికై విదేశీయుల సహకారంతో దేవానాంప్రియ మాగధిభాషకై సృష్టించుకున్న లిపి-బ్రాహ్మీ అని పిలవబడుతున్న మాగధి? ఏనాటినుంచో వస్తున్న మాగధిని సంస్కృత అపభ్రంశమైన ప్రాకృతం అనటం తప్ప! పాణి న్యాదులు సంస్కరించకముందే సంస్కృతం వుందా? పాణిని జీవించినదెప్పుడు? అపభ్రంశ ప్రాకృత మెప్పటిది ?

ఒక పిట్టకథ—

మన చారిత్రక సత్యాన్వేషణల సందర్భంలో నాకో పిట్టకథ గుర్తొస్తోంది!

ఒక శ్రీమంతుడైన కాపట ! భద్రాద్రి వెళ్ళాడట ! అక్కడ హనుమద్విగ్రహం చేతులు చూపటం, గరుడ విగ్రహం చేతులు చూపటం, సీతామ్మవారి బొమ్మ చేయి యెత్తటం, రామన్న వేలు చూపటం, యివన్నీ చూచాట్ట; వాని అర్థాలు చెప్పిన వారికి వేయిన్నూటపదార్లు, దుశ్శాలువలూ అంటూ డప్పు వేయించాట్ట!

ఎందరో మేధావులు, పండితులు యెన్నో అర్థాలు చెప్పారంట! ఇయేంకాదు పొండశ-అన్నాట్ట వాళ్ళని!

తుదకొక పెద్దమనిషి నే చెప్తానని వచ్చాట్ట! ఆయన చెప్పిం దేవంటే: "ఆది లంకలోని విశేషాలకు సంబంధించిన పటం! లంకలో పొగాకు యింత వెడల్పు ఆంటున్నాడు అంజన్న! ఆ పొగచెట్టు యింతంత లావుసుమా ఆంటున్నాడు గరుడన్న! ఆ పొగాకు అరచేతి మందం ఆని చూపిస్తోంది సీతమ్మ! ఓరి మీ బండపడా-ఒక్క వేలెడు పొగాకుముక్క పట్టు కొస్తే మీ పుట్టెం మునిగేది: అని తన వెలు చూపిస్తున్నాడు రామన్న" అనేప్పటికి ఆ కాపు "రైటో రైటు నా కొడకా" అంటూ అక్షర లక్షలిచ్చి పంపేశాట్ట-ఆ మహాజ్ఞానివి:

ఆ జ్ఞాని చేసిన 'స్టడీ' యేమంటే: ఆ కాపు, "ధూమపాన ప్రియుడు" అని గ్రహించటమే!

మన చారిత్రక సత్యాన్వేషణ పై పిట్ట కథ స్థితికి దిగజార కూడదు!

నోటి బుక్కులు _ ఆత్మల ప్రేలాప్లు

బౌద్ధ పార్టీ దస్త్రంలో మొదటి తయారీ త్రిపిటకాలు అని అందరూ ఆంగీకరించిన విషయం!

అవి-గౌతమ బుద్ధుడు చెబుతుండగా విన్నట్టి శిష్యుల్లో ముగ్గురు, ఆయన మరణానంతరం ఎరకు మనస్సుల్లో వుంచుకుని, ఆయన పేలి పోయిన కొన్నాళ్ళకు ఆ పార్టీ సిద్ధాంతాల్లో రాద్ధాంతాలు రేగి, సిగపట్లవరకు రాగా, జరిపిన బౌద్ధుల ప్రథమ సంగీతిలో, ఒక్కొక్క శిష్యుడూ ఒగ్గంప సాహిత్యాన్ని ఓకరించి ఒగ్గేశాడట!

ఆ ఓకరింపును అక్కడి బౌద్ధులు గుక్క తిప్పకుండా స్వీకరించా

రట: ఇలా ఓకరింపలు స్వీకరింపులతో సదరు పదార్థాన్ని పదిల పరుచుకుంటూ, 200 ఏండ్లపాటు నోళ్ళల్లో నాన్పుకుంటూ రాగా, అశోకుడు ఆ మూడు గంపల్నీ హోగేయించాడట! అప్పటికి లిపి లేదు-ఆ పోగెలాంటిదో వారు చెప్ప(లే)రు.మనం వూహించలేం : ఆ తర్వాత 300 ఏండ్లకు ఆ నోటి బుక్కల్ని సింహళంలో వ్రాయించి స్థిరపరచు కల్పించారట !

కనక, త్రిపిటకాలు బుద్ధుని రచనలే అన్నారు చ. కారుడు:

నేను అంటున్నదేమంటే :

"త్రిపిటకాలు గౌతమ బుద్ధుని రచనలుకావు: అవి చెప్పుళ్ళు, వప్ప చెప్పుళ్ళుగా దాదాపు 500 ఏళ్ళపాటు ఆ గొంతులో యీ గొంతులో గెంతుతూ అరకుండా, కరకుండా, తరకుండా, పెరకుండా రాగలిగినంత బుల్లి గోలిగుళ్ళు కావు :

ఈనాడు మనం విద్యావంతులం, విజ్ఞానవంతులం, ప్రజ్ఞావంతులం, మేధావంతులం. ఆ వంతులం, యీ వంతులం అని గప్పాలు కొడుతున్నాం! కాగా, సిగ్గు చేటైన విషయమేమంటే: యీనాటికీ మనకు మార్గదర్శకులై మనపై పెత్తనంచేస్తూ, మనల్ని శాసిస్తూ, మన హేతుత్వాన్నీ మానవత్వాన్నీ మట్టుపెట్టి మనల్ని వెట్టి వెంగళప్పల్ని చేస్తున్నది-యేనాడో చచ్చి, శవాలూ వాటి బూడిద కూడా మిగలకుండా కాలగర్భంలో కలిసిపోయిన అజ్ఞానులు, అవిద్యావంతులు, నిరక్షరాస్యులు, నిశాచరుల్లు కల్పించిన పాత్రలు, పార్టీలు, ఆ పార్టీల దస్త్రాలు! కాగా, వాస్తవానికి మనం వాళ్ళు ఆడిస్తున్న కీలుబొమ్మలం :

త్రిపిటకాలలో వకటైన సుత్త పిటకమందలి, దీఘ నికాయంలోని "మహా పరినిబ్బాన సుత్తం" గౌతమ బుద్ధుని దాపు కబుర్లూ, సదరు శవ జాగరణా-వూరేగింపులూ వర్ణిస్తోంది ! ఆ వర్ణనల రచన ఆ చచ్చిన బుద్ధునిదే అంటున్నారు మతస్థులు ! వింటున్నారు మతోన్మాదులు:

చచ్చిన వాళ్ళం పుంటారు చెప్పటానికి ; కాగా, మతస్థుల కిది మాత్రం మామూలు డబ్బాకొట్టుడే!

(1) పాత బైబిలు ద్వితీయోపదేశకాండ 33-34 అధ్యాయాలు మోషే చావు కబుర్లూ, చావు తర్వాత కబుర్లూ చెబుతున్నాయ్! అయినా ఆ మతస్థులు ఆ ద్వితీయోపదేశకాండ మోషే రచనే అంటున్నారు!

(2) మానవ సంహారంలో మోషేకంటె మించిన మార్షల్ యెహోషువ: ఆయన చావుకబుర్లూ, చావు తర్వాత కబుర్లూ ఆపొ.ని.ల్లోని యెహోషువ 24 వ అధ్యాయం చెబుతున్నది! అయినా ఆ పుస్తకం యెహోషువ రచనే అంటున్నారు ఆ మతస్థులు!

(3) రామాయణంలో రాముడు సరయూ నదిలో మునిగీ, భాగవతంలో కృష్ణుడు వేటగాని విల్లమ్ము తగిలీ చనిపోయాడంటారు! కాగా, రాముడూ, కృష్ణుడూ రామం దాడిగా కన్పిస్తున్నట్టే చెపుతారు భక్తులు!

(4) కొ.ని. సువార్తల్లో ఎసుక్రీస్తు సొంత శరీరంతో పరలోకానికి యెక్కిపోయాడంటారు; కాగా, ఏసు నాక్కనిపించాడు! నాక్కని పించాడు అంటూ చెప్పుకునే ఏసు దాసుల సంఖ్య పాపంలా పెరిగి పోతూనేవుంది:

ఏం దయా యిదీ: అంటే: అది ఆత్మదేహం! దానికి హద్దూ అపు లేదు ఎక్కడికైనా తిరుగుద్ది ; దాని కీ యెదవ దేహం అను గుదిబండ వుండదు, వుండనవసరంలేదు అంటారు ; వొదిలించుకుంటారా యీ యదవ గుదిబండని: వాళ్ళ వెట్టోళ్ళు కాదండీ ;

కాగా, ఆ ఆత్మదేహం సూత్రం యిక్కడ వర్తించదు! గౌ బు. "ఒరిజినల్ బాడీ" యే ఆత్మదేహమట (సువర్ణ ప్రభాస 1వ అధ్యాయం)! ఆదీ ఆవగింజంత అవశేషం కూడా మిగలకుండ పేలిపోయింది! పోనీండి వాద సౌలభ్యం నిమిత్తం ఆయన-శిష్యులకు చెప్పాడు ఆ యాత్తు చెత్త అని అంగీకరించినా అవి దాదాపు 500ఏళ్ళపాటు నోటిబుక్కలేగాని నోటు బుక్కలు కావు!

ఇప్పుడు మనం నిన్న తిన్న కూర చెప్పమంటే చెప్పలేం-చెప్పినా చప్పున చెప్పలేం! మొన్నటి కూర: ఉహూఁ: గుర్తు రాదు! కాగా, ఆనాడు అంతంత పెద్ద మొసగాళ్ళు దేశదేశాల్లో వున్నట్టు ప్రతి మత పిచ్చోళ్లూ బాకా లూదుతారు! ఒళ్ళి వూదుడు కాదు; ఆ పిచ్చి సాహిత్యం దేవోక్తులనీ, దివ్యోక్తులనీ వూ దు డు:

అందుకే వాళ్ళు ఆనాటి వాటికి పరిశుద్ధ గ్రంథాలని పేరెట్టుకుంటారు! మరి, వారి దృష్టిలో నేటి సాహిత్యమో:

ఆనాటి వాళ్ళట! బట్టీ పట్టటంలో దిట్టలట! వాటిని మెదళ్లో పెట్టితే అదెక్కడ మేసేస్తుందనోయేమో, ప్రతి మతోన్మాదీ. వాటిని గుండె (Heart) లో పెట్టుకు దాచేస్కునేవాడట - ఎవరూ దోచేస్కోకుండా! అవసరమైతే మాత్రం ఆవగింజంత కూడా మిగలకుండా వెళ్ళగక్కేశే వారట: ప్రజంటే అదండీ:

వైదికవాఙ్మయంలో "కృష్ణ యజుర్వేదం" అని ఒకటుంది! దాని తయారీ తెలుసా: యాజ్ఞవల్క్యుడనే వక కవి [ఋషి], తన గురువుతో పేచీ వచ్చి, గురువు నా విద్య నాకు కక్కెయ్. అనగా కక్కించేశాట: ఆ కక్కినదాన్ని, ఆ గురువుగారి తక్కిన శిష్యులు తిత్తిరి పక్షులై తిని పోతారట! మళ్ళీ వాళ్ళు కక్కివుండొచ్చు - కాకుంటే అది గ్రంథ రూపం ధరించే అవకాశం యెలా వస్తుంది: అందుకే ఆ గ్రంథాన్ని అమంగళ ప్రదమైన కృష్ణ (నల్ల) యజుర్వేదం లేక తైత్తిరీయ సంహిత అని పిలుస్తున్నారట:

ఇంతకూ మనం, లేత బుద్ధులం అవగాహన చేసుకోవలసిం దేమంటే: ఒకప్పుడు మత సాహిత్యం క్రిమింగటానికీ, కక్కటానికీ అను వైన ద్రవ్యరూపంలో వుండేదనీ, అది గుండు [మెదడు]లో గాక గుండె లోనే కొలువుదీరి వుండెదనీ మాత్రమే:

సదరు ముగ్గురు శిష్యులు అప్పజెప్పిన మూడు గంపల్లో "బుద్ధుని

జీవిత చరిత్ర" లేదట (ఆత్మకథ చెప్పుకోటం "ఆత్మస్తుతి"కింద వస్తుం దను శంకతో బుద్ధుడు తన జీవిత చరిత్ర చెప్పుకోలేదా? ఆ శంకే ఆయన కుంటే - జాతక కథలా - యెందుకు చెప్పేవాడు? అవన్నీ ఆత్మ స్తుతి కిందికే వస్తాయిగా? మనం మామూలు ఆత్ములం? మహాత్ముల చిత్త వృత్తులు, వృత్తుల చిత్తాలు మనకు ఆర్థమూ కావు, ఆకళింపూ కావు)!

మధ్య యాన సాహిత్యం

ఇంతవరకు బౌద్ధ పాళీ తాలూకు మొదటి దస్త్రం అంటున్న మాగధీ (పాటలీ) సాహిత్యాన్ని సమీక్షించాం! దాన్ని హీనయాన సాహిత్యం అంటారో? లేదో? కాగా, హీన మహాయానాల మధ్య "మధ్య యానం" అంటూ అటు ఇటు కాని సాహిత్యం - అనగా హీన యానం మహాయానం సంధి సాహిత్యంగా కొంత (కల్తీ) సాహిత్యమూ, (మహా వస్తు, సూత్రాలంకార, అవధాన సాహిత్యమూ), సిసలైన మహాయాన సాహిత్యం బొచ్చెడు వుందట? సదరు బొచ్చెడులో మనం ముచ్చట తీర్చుకోదగిన కొన్ని గ్రంథరాజా లున్నయ్!

మహాయాన గ్రంథాల భాష సంస్కృతం సంస్కృత లిపి క్రీ. శ. 6వ శతాబ్దికిగాని సాకారం పొందలేదట? అలాంటప్పుడు "మహాయాన గ్రంథాలను క్రీ. శ. 6వ శతాబ్దికి ముందే ఆ దేశ భాషలోకి అనువదించారు? ఈ దేశ భాషలోనికి తర్జుమా చేశారు" అనటం నమ్మతగింది కాదు; అందుకు నిదర్శనం అనువాదాలుగా చెప్పబడ్తున్న కొన్ని గ్రంథాలకు సంస్కృత మూలాలు మాఫీ చేయటమే?

మత గ్రంథాలకు మాతృకలు [మూల గ్రంథాలు] పారిపోతాయో? భగవంతుడే తీసుకుపోతాడో నాకైతే తెలవదు! "ఆదిమ హెబ్రీ నుంచి అనువదించబడింది" అని బైబులువాళ్ళు ఆ యా భాషానువాదాలమీద

వేస్తుంటారు: కాగా, ఏదయ్యా ఆ మూల విరాట్, అంటే! ఏదీ: అది నిజంగా వుంటే లెక్కకు వక్కటైనా వుండదా: అందుచేత సీనియారిటి పాట్లు పార్టీ (మత) ప్రాపగాండాలోనే కాక, పార్టీ దస్త్రాల (మత గ్రంథాల) ప్రచారంలో కూడా వున్నవన్నమాట!

త్రిపిటకాలు మన దేశంలో వానికి, చైనాలోవివానికి తిరకాసుందట! చైనా త్రిపిటకాలు హీనయాన మహాయాన వైదికయాన - ఒక్కముక్కలో నానాయానంగా వున్నవట!

బుద్ధుని మాతృభూమి నేపాలాలో ప్రాచీన బౌద్ధసాహిత్యం బండెడు వుందట! కాగా, అది యావత్తూ మహాయానందేనట! హీనయానం సాహిత్యం ఏ ఎలికలు మేశాయో:

త్రిపిటకాలు లిఖిత బద్ధమైన సింహళంలో దీపవంశ, మహా వంశాలే దిక్కుమాలిన కత్తి శాస్త్రాలైతే, ఇహ - చిల్లర బౌద్ధ సాహిత్యం నిజాయితీ చెప్పే దేముంటుంది చెప్పండి!

ఇలా - బౌద్ధ సాహిత్యం దేశానికొక తీరుగా వున్నా - దాన్నే చలామణిలోపెట్టి సదరుమత పెద్దలు జనాన్నిసమ్మోహనం చేస్తునే వున్నారు! ఆ సాహిత్యంలో ముఖ్యమంటున్న కొన్నిటిని సంగ్రహంగా మీ ముందుంచుతున్నా: అవేవీ క్రీస్తు శకం 6వ శతాబ్దానికి ముందు వ్రాయటానికి ఆస్కారంలేదు; వాటి మాతృకలు సంస్కృతం, అవానాటి వరకు నోటి బుక్కలు: అందుచేత వాటికి వారు చెప్పే జాతక కాలాలే నిజమైతే, వాటిని మాతృక లనవలెనే తప్ప, అనువాదాలు అనటానికి వీల్లేదు:

అందుచేత "గడ్డపారలే గాలికి పోతుంటే, వులి విస్తరాకులా:" అన్నట్టు మాగధీ భాషా సాహిత్యమే 'బుద్ధుడున్నాడు' అను కాలానికి 500 సం.ల దరిమిలాదీ, అప్రమాణమూ అయితే, దాదాపు 1000 సంవత్సరాల తర్వాతవైన యీ గ్రంథాలు సప్రమాణికా లవుతాయా, కావు.

కాగా, బుద్ధ చరిత్ర రచయితలకు యివి తప్ప గతిలేదు! వీటి

తోడ్పాటు లేకుండా యేం వ్రాయటానికీ లేదు! అందుచేత, వీటినే ఆధార పరుచుకుని బుద్ధుని జీవితాన్ని పెద్దగా పెంచి రాసి బీరువాలు నింపేస్తున్నారు! వీరి కాధారాలైన ప్రధాన గ్రంథాలు లలిత విస్తరం, బుద్ధ పురాణం! కాగా, ఈ రెంటిలో యేదీ ప్రామాణికం కాదు;

ఒక్కొక్క పుస్తకాన్ని ఒక పట్టు పట్టి చూశాం—

లలిత విస్తరం-బుద్ధ పురాణం!

ఇది గద్య పద్యాలతో కూడిన సంస్కృత, సంకర సంస్కృత భాషా రచన! సంస్కృత పుస్తకాలలో యేదీ క్రీ.శ. 6వ శతాబ్దికి ముందు లిఖితబద్ధం అయ్యేందు కవకాశంలేదు; కాగా, ఇది క్రీ శ. 2వ శతాబ్ది రచనని భావన! కాగా, ఆ శతాబ్దిలోనే చైనాలోకి అనువదించారట! ట!

ఈ గ్రంథ రచయిత యెవరో తెలవదు; కాగా, ఈ గ్రంథ రచయిత బుద్ధుణ్ణి అర్ధంతరంగా వొదిలేశాడు! అందుచేత ఈ పుస్తకంబుద్ధుని గురించిన అసంపూర్ణ సాక్ష్యమేగాక, అబద్ధాల సాక్షీగా కూడా రుజువు చేసుకుంటోంది!

ఈ పుస్తకం బుద్ధుని గురించి 'ప్రథమ సమాచార నివేదిక' (ఎఫ్. ఐ. ఆర్.) వంటిది! దీన్ని "లలిత నిస్తర మహా పురాణం" అని కూడా అంటారట! ఇది బుద్ధుని జీవిత చరిత్రకు సిసలైన అద్దమే!

ఈ పురాణం బుద్ధుని పాత్రకు రూపం యిచ్చించనవచ్చు! ఈ రచన ప్రచారానికి ముందువిగా భావిస్తోన్న సాంచీ. బార్‌హుత్ మున్నగు కోట్ల బుద్ధుని ఆకారంగాక, బుద్ధుని చూపటానికి కమలం, ధర్మచక్రం చెక్కారట!

ఈ రచనను 'అబద్ధాల రచన' అంటే చక్కగా అతుకుతుందో లేదో యీ క్రింది విషయాలు చదివిన తర్వాత మీరే నిశ్చయానికి వస్తారు!

శిశువైన సిద్ధార్థుని ముందు ఆలయంలోని విగ్రహాలు మోకరిల్లాయట (మిళిందుని కాలం క్రీ.పూ. 125-95-అనాటివరకు మనకు విగ్రహాలు లేవు)! అతను తన గురువుకు 64 లిపుల నెరిగించి, డంగయ్యేట్టు చేశాడట (క్రీ. పూ. 250 సం.ల వరకు మన మొహానికి అక్షరాలులేవు)! బోధిసత్వుడు భూమిమీద అవతరించ నెంచినపుడు తుషిత స్వర్గంలో 84 000 తప్పెట్లు వాయించారట (అవి యెవరి చర్మంతో తయారో? వాటిని యేజాతి వాళ్ళు వాయించారో?) కాగా, ఆశోకుడు యీ అంకెను ఆధారపరుచుకునే తప్పెట కొకదిబ్బగా 84.000 దిబ్బలు (స్తూపాలు) వేయించి వుంటాడు! బో.స. తల్లి మాయాదేవి 10 000 ఏనుగుల బలము కలదిట (శుద్ధోదనుడు అబల)! మాయాదేవి గర్భమునందు బోధిసత్వుడు ఏనుగురూపంలో ప్రవేశించుటకు దేవతలు తోడ్పడారట (యోనిని వికసింప జేశారా?)! దేవతలు మాయాదేవి గర్భములో దివ్యరూపమగు మణిమయ సౌధాన్ని నిర్మించారట! అందు బో. స. ఆసీనుడగుటకు మెత్తని మెత్త యేర్పరిచారట (మాయాదేవి కడుపు చెరువన్నమాట! యోని?)! బోధిసత్వుని కాంతి మాయాదేవి గర్భంలోనుంచి పైకితన్ని కొన్ని కోసులదూరం వ్యాపించిందట (ఆ కాంతి సిద్ధార్థికి ఆ తర్వాత యేమైందట?)! తల్లి కడుపులో వున్నప్పుడే బుద్ధుడు దేవతలకు బోధించేవాడట (ఆమె యోని అంత పెద్ద రహదారా?)! బ్రహ్మ-బోధిసత్వుని ఆజ్ఞ శిరసావహించుటకు సర్వదా సంసిద్ధంగా వుండేవాడట (యోని లోపలా? యోని వెలపలా? ఆమెకు సిగ్గు లేదా?)! సిద్ధార్థి పుట్టటమే మామూలుగా పుట్టలేదట! పుట్టిన తక్షణం ఒక్కొక్క దిక్కుకు 7 అడుగులు చొప్పున 6 దిక్కుల నడిచాడట (అప్పుడు విశ్వం 6 పలకలుగా వుండేదా?)!

10 000 మంది బాలురు వెంటరాగా, 8,000 మంది ఆడవాళ్ళు సిద్ధార్థి నడుస్తున్న దారిలో పూవులు చల్లుతుండగా, దేవతలు తిలకిస్తుండగా

సిద్ధార్థి బడికి వెళ్ళాడట (ఈ అర్భాటమంతా యెందుకూ ? ఆ రచయిత అతణ్ణి చంకన వేసుకుంటే సరిపోయేది) ! అది చూచిన (విశ్వామిత్ర) పంతులు బిళ్ళబీటుగా కిందపడ్డాడట (బీ.పి. పేషెంటు కాబోలు)! 64 లిపులలో యే లిపిని నాకు నేర్పుతావు? అని సిద్ధార్థి విశ్వామిత్రుని నిగ్గదీశాడట (ఇంతలావు చదవరివి యీ పీఠికబడికి యెందుకు అమోరించావ్ ? అని పంతులు యెదురుప్రశ్న వేయలేదట?)!

ఇది-యీ దేశపు మతాల పురాణ రచనలకు పునాదైన కవిత్వపు చెత్త! కాగా, ఈ చెత్తను ప్రామాణికంగా గ్రహించి తయారించేవి చెత్తా? చరిత్రలా? చెప్పాలి బు.చ. కాదుటా!

అశ్వఘోష్ బుద్ధ పురాణం

బుద్ధుని పుట్టు పూర్వోత్తరాలు తన పుక్కిటి పురాణంలో లలిత విస్తర మహాపురాణకారుడు "లబ్జు"గా చెప్పలేకపోగా, అసంపూర్తిగా ముగించాడు ! కాగా, ఆ కొరవ రమణీయంగానేగాక, రసవత్తరంగా పూరించాడు సద్బ్రాహ్మడు అశ్వఘోష్ :

అశ్వఘోష్ రచించిన బుద్ధపురాణం ఆధారంగా బుద్ధుడు పుట్టాడు, గిట్టాడు-నిజం :_అనుకున్నా. అది బుద్ధుని మరణానంతరం దాదాపు 600 సంవత్సరాల తర్వాత రచన! కాగా, అది ఆ తర్వాత, 4, 5 వందల సంవత్సరాల తర్వాత మాత్రమే వ్రాసిన గ్రంథం!

"చక్కని భాష! చిక్కని సాహిత్యం! వాల్మీకి రామాయణాన్నిబట్టీ పట్టేశాడేమో? పాపం బ్రాహ్మడు! అశ్వఘోష్ అశ్వఘాటిగా నడిపాడు యీ కృతిని" అంటూ సాహిత్యప్రియులు దీనికి సర్టిఫికెట్లు దయచేస్తున్నారు ! వారి క్కావలసింది కమ్మని కవిత్వం !

కాగా, చరిత్రక్కావలసింది సత్యంగాని, రసం, రసపుష్టి, శయ్య,

సౌకుమార్యం, కథ, గమకం, యమకాలు కావు! అయితే, అశ్వఘోష్ తన రచనకు బుద్ధ చరిత్ర అను పేరు పెట్టినంతమాత్రాన అది చరిత్ర అవుతుందా? అది నవరసభరితమైన పురాణం! శృంగార రసాన్ని పోషించే పట్టులో బూతునే పోషించాడు అశ్వఘోష్!

"రాజకుమారుడు (సిద్ధార్థుడు) రాజవీధిని వస్తున్నాడను వార్త పుర కాంతలు విన్నారట! ఇంకేం వుంది? వాళ్ళ అందెలు ఘల్లు ఘల్లున మ్రోగగా, మొలతాళ్ళు జారి, కట్టుకున్న చీరెలు పడిపోగా (సిగ్గు, శరం లేకుండా) ఒకరొకరు తోసుకుంటూ, మేడలెక్కి నిక్కినిక్కి చూచారట!" రాజుగా రబ్బాయిని తాము చూస్తున్నారు సరే! తమ దిక్కుమాలిన దిగంబర దేహాల్ని రాజుగారబ్బాయి చూస్తున్నాడనే యింగితం లేనంతగా వొళ్ళు మరచిన శివం - యెక్కిందాడన్నమాట అశ్వఘోష్ కవి ఆ మాన పతులకు:

ఈలాంటి ఘట్టాలు వర్ణించేటప్పుడు, యేకవైనా యిలానే ఆ సంద ర్భాల్లో బూతులే అభివర్ణించాడు. ఉదాహరణకు వాల్మీకినే తీసుకుందాం. అతడు ప్రకృతి వర్ణనచేస్తూ -

"మొదటి రతియందు స్త్రీల మొలవలె, శరద్రుతువున నీరెండిన నదులు ప్రవహిస్తున్నవి" అంటాడు - (కిష్కిం. 30 స. 28 శ్లో.)

"కామ మదంబున నోర్తుక,
కామిని ప్రియతముని 'చుల్ల' గ్రహియించినటుల్,
తామర సాక్షి యొకరుక
ప్రేమంబున గౌగలించి 'వేణువు' బండెన్"

- సుందర 311 పద్యం.

అంటే 'పిల్లన గ్రోవిని' పురుషాంగంతో పోలుస్తాడు.

హర్ష నైషధ గ్రంథకర్త చిన్నా చితకవాడా? కవిగా(డుగా) వాడు రాస్తాడూ—

"నలుని చూపు దమయంతి పొత్తి కడుపు కింది చట్రంపై వాలిందిట; గిరగిర్రున తిరగటంచేత వశం తప్పి, ఆమె తొడలనే ఆరటి స్తంభాల్ని వాటేసుకుని పడకుండా, అక్కడ (ఎక్కడో మీరే నిర్ణయించుకోండి) నిలిచిందట!

[విభ్రమ్య తద్భారు వితంబచక్రే దూతస్య దృక్తస్య ఖలుస్థలస్తీ,
స్థిరా చిరాదాస్త తదూరురంభా స్తంభా వుపాశ్లిష్య కరేణగాఢమ్
- హర్ష నైషధమ్ 7 సర్గ 7 శ్లోకం]"

ఆలోచించండి - దమయంతి సవస్త్రా? వివస్త్రా?

ఆ బఠాచోరు అంతటితో ఆగాడా? అ చూపిన దృశ్యం అక్షరబద్ధం చేశాడు!

"రావి ఆకును జయించటానికి దమయంతి మరుమందిరం యత్నిస్తోందట! అందుకు రావి ఆకు భయపడి కదుల్తున్నదట! ఆ కారణం చేతనే ఇతర ఆకులు కదలకున్నా రావి ఆకులు చలిస్తున్నపట (అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ) అందువల్లనే రావి ఆకుకు చల(న)పత్రం_అను పేరు స్థిరపడి పోయిందట!

"[అంగేనకేనాపి విజేతు మస్యా గవేష్యతే కించలపత్ర పత్రమ్,
నాచే ద్విశేషా దితరచ్ఛ దేభ్య స్త స్యాస్తుకంపస్తు కుతోభయేన."
- హర్ష నైషధం 7వ సర్గ 90వ శ్లోకం]

పనిలో పనిగా యీ శృంగారం అను బూతుల వర్ణనలో తెలుగు కవులు పెనకిబడి లేరనటానికి ఒక ఉదాహరణ యిస్తా - సరిగ్గా అశ్వ ఘోషుడు అభివర్ణించిన ఘట్టం! ఆతగాడు పైవరకే ఆగాడు, రసికజన మనోభిరాముడు సరాసరి లోనికే ప్రవేశించి, అచ్చటి సమాచారం మన కిలా అందిస్తున్నాడు:

"వలరేని తెగడు ఆ నృపు
చెలువము నలువాఅ చూచి చెలి యొక్కతె క్రొం

జిలి బిలి పలుకుల కులుకగ
జిలజిల మరుస్సుల పెల్లు చెమ్మగిలంగెన్."

ఇలా - అశ్వఘోషుడి కేవలం బూతు కవిత్వమేకాదు: దబాయింపు కవిత్వం కూడా! అతను -

"సర్వార్థ సిద్ధి "మాయ"కు సాక్షాత్ కుడిప్రక్క (భుజం) నుండి పుట్టాడు" అంటాడు! అది విన్న వారికి "అయ్యో! మాయ! మాయాదేవికి యోని వుండవలసిన తావున లేదా! ఆ మహారాజు (శుద్ధోదనుడు) ఆ ఆనాకారినే తంటాలు పడేవాడా! వెతికి వెతికీ త్రికాలజ్ఞుడు [బోధిసత్వుడు] ఆ గోతిలో యెలా పడ్డాడు!" ఇలాంటి సంశయాలు రావటం సహజమని గ్రహించి: "ఔర్వుడు తొడనుంచీ పృథువు చేతినుంచీ, మాంధాత నడినెత్తి నుంచీ, కాక్షీవంతుడు మూపు నుంచీ పుట్టినట్టే - బోధిసత్వుడు మాయాదేవికి భుజం నుంచి పుట్టాడు పో"మ్మంటాడు అశ్వఘోష్!

అది కవిత్వం! ఆ కాంపిటీషన్‌లో -

"పది సీతులు, పది బూతులు,
పది శృంగారహులు కల్గు పద్యముల సభన్
చదివినవాడె అధికుడు!"

అసలు విషయం యేమంటే! అది కవిత్వం అని గ్రహించక, గ్రహించీ వేరు గతిలేక "అశుద్ధమక్షికా న్యాయం"గా, దాన్ని చారిత్రక సత్యాలుగా స్వీకరిస్తే, చరిత్రకారులం కావచ్చుగాని, చరిత్రను సృష్టించలేం-చరిత్రకు న్యాయం చేయలేం!

కాగా, బుద్ధ చరిత్రకారులకు బుద్ధుని జీవితచరిత్ర వ్రాయటానికి యీ రెండు చెత్త కవిత్వాలు (లలిత విస్తరం, బుద్ధచరిత్ర) మినహా యేవైనా బలమైన ప్రామాణికాలున్నాయా! లేవు; ఛాలెంజి చేస్తున్నా!

మహాయాన పురాణాలు

మహాయాన బౌద్ధాని వంటున్న మరికొన్ని (యెన్నో) గ్రంథాలున్నాయ్! ఆవి అనాటివికావు, యీనాటివీకావు. అనోటా అనోటా పాకుతూ ఆయా కాలాలో అక్షరరూపం ధరించినయ్ !

ఆవి పార్టీ (మత) సభ్యత్వం పొకే విధంగానూ, సామాన్య ప్రజలకు చవులూరించే రీతిలోనూ కట్టుకథలు, పిట్టకథలు చేర్చి కమ్మని శైలిలో చిత్రించారు!

మానవ ప్రపంచంలో బహుజన్మల వాదాన్ని ప్రప్రథమంగా (లిఖిత బద్ధంగా) ప్రవేశపెట్టిన 'బద్మాషు'లు బౌద్ధులు ! ఇందుకు ఉదాహరణ - త్రిపిటకాల్లోని జాతకకథలు! ఆ కథలలో బోధిసత్వుడు పశు, పక్షి, క్రిమి, కీటక, లతా, వ్యాఘ్రాది అవతారాలు (పుటకలు) కొనసాగిస్తాడు ! ఆ సాగింపులో తాను పుట్టిన జాతి జీవులతోనేగాక అన్ని జాతుల ప్రాణులతో అమోఘంగా సంభాషిస్తాడు! ఆ విధంగా గతంలో ఒక "అంతర్జాతీయ ఆప్రాణి సప్రాణి భాష" వుండేదని "గ్రుడ్డిగా"మనల్ని అనుకోండంటుంది బౌద్ధం !

చెప్పేవాళ్ళకు బాధ్యతమున్నా, వినే మనకైనా వివేకం వుండ నవ సరంలేదా?

మచ్చుకొక్కిన్ని మహాయాన గ్రంథాలసారం యిస్తున్నా :

1) కల్పనామండలిక :

ఈ పుస్తకం బండారం పుస్తకం పేరే చెబుతుంది ! మచ్చుకు ఒక కథ :

జీవితంలో ఒక్క మంచి పనైనా చేయనివానికి బౌద్ధ పార్టీ సభ్యత్వం (దీక్ష) యివ్వటానికి కాశిపుత్రుడు నిరాకరించాడట ! కాగా, "ఈ జన్మలో ఒక్క మంచి పనికూడా చేయని ఆ నిష్ప్రయోజకుడు వెనకటి జన్మలో ఒక పులిబారి పడుతూ "బుద్ధాయనమః" అని సంస్కృత భాషలో అరిచాడు !

ఆ యోగ్యతచేత అతను మన "పార్టీ మెంబరుషిప్పు"కు అర్హుడు "అని గౌ.బు.చెప్పి స్వహస్తాలతో అతనికి సభ్యత్వం (దీక్ష) యిచ్చాడు" అని అ కథ అందిస్తున్న సమాచారం!

మెదడుకు మేత : జన్మఅనేది సుమారు యెంత వ్యవధిలో వస్తుం టుందిగ ఆ జన్మలో యీ గౌ.బు. లేడు! ఆనాడు ఆ వ్యక్తి సదరు ఆర్త నాదం సంస్కృత భాషలో చేశాడుట! సంస్కృతం పుటకెప్పుడో ? అతని ఆర్తనాదం ఆరణ్యారోదన మవటమే తప్ప, అప్పటి బుద్ధుడు ఆ వ్యక్తిని రక్షించలేదు! కారణం? అతను 'నమస్కారం' అన్నాడుగాని 'రక్షించ' మన్లేదు! యీ కథ నిజమైతే గౌ. బు. బోధిసత్వులలో అధముడే తప్ప మధ్యముడు కూడా కాడు? బుద్ధ పార్టీ గౌ.బు.ని గుత్తకాదు! ఈ అబద్ధాల పంచాంగకర్త అశ్వమోషుడని వదంతిట!

2) సుఖవటీ వ్యూహం :

ఇది "సుఖవిరేచనవటి"కాదు; సుఖవటీ వ్యూహం! దీన్ని క్రీ. శ. 170 ప్రాంతంలో చైనా భాషలోకి దించారట! ఇది 'అమితాభుడు' అను వాని స్వంత స్వర్గాన్ని అభివర్ణిస్తుందట! ఈ పుస్తకం చిన్న, పెద్ద (రెండు) సైజులలో లభిస్తున్నదట! పెద్ద సైజు పుస్తకంలో, శాక్యముని (శాక్యవంశీయుడైన గౌ. బు)ని వేలకొలది సన్నాసులు, బౌద్ధులు చుట్టు కొని వున్నట్టు వుంటుందట! ఆయన (గౌ. బు.) ఆనందునితో తనకు సీనియర్లయిన 81 మంది బుద్ధులను గురించి వివరిస్తాడట! ఆ 81 మందలో చివరివాడు "లోకేశ్వరరాజు," ఆ లోకేశ్వరరాజు "ధర్మకాయ"డను బిచ్చ గానికి (భిక్షువుకు) బుద్ధుల యిళ్ళ తాలూకు పూర్తి వివరాలు చెప్తాడట; ఆ ధర్మకాయుడు అనేక పొగడ్త (స్తోత్రము)లవల్ల అనేక యుగాల బో. స. కు వుండవలసిన బుద్ధులను పెంచుకొంటాడుట! పాశ్చాత్య దేశము – సారీ – పాశ్చాత్య లోకము "సుఖవటి"లో "అమితాభు"డై (అమిత వెలుగు కలవాడై) వుడతాడుట! ఈ సుఖవటిలో నరకము, పశు

జన్మ, ప్రేతాలు, అసురులు లేరుట! ఎప్పుడూ సెంటు వాసన వేస్తుంటుం దట! మణిమయ వృక్షాలు పుష్పిస్తుంటాయట! (మణులు అనిజ సంబం ధాలా? వృక్ష సంబంధాలా?) అక్కడ మనుషులకు. దేవతలకు భేదాల్లేవట! అమితాభు డెప్పుడూ పొగడబడుతూ వుంటాడట! అభిమానులకు చపే్ సమయంలో సందర్శనం యిస్తుంటాడట! ఆయన భక్తులు అమ్మ కడుపుల నుంచి గాక కమలములయందు కూర్చుని పుడుతుంటారట!

మెదడుకు మేత :- భావం బౌద్ధ దర్శనంది! భాష నాది! ఆలో చించి అబద్ధాలో, సబద్ధాలో తేల్చుకోవలసిన బాధ్యత విజ్ఞులైన మీది!

3) సద్ధర్మ పుండరీకం :-

ఈ గ్రంథంలో బుద్ధుడు భగవానుడుగా వర్ణింపబడ్డాడట! గద్దల గుంపు (గృధ్ర కూటము)లో బుద్ధుడు చేసిన బోధ యీ పుస్తకంలో 'రికార్డు' చేయబడిందట! "ఇది చదవగా విన్న ఆడది - ఇహ ఆడదై పుట్టదట! దీన్ని జీర్ణించుకున్న వాని ముఖం (నోరు) కమలం కంపు, ఒళ్ళు చందనం గబ్బు కొడ్తుంది" అని దీని మహత్తు గమ్మత్తుగా చెప్పారట! ఈ గ్రంథాన్ని క్రీ. శ. 8వ శతాబ్దం వరకు రచిస్తునే వున్నారట :

4) కరండ వ్యూహం :

దీని పూర్తి పేరు "అవలోకితేశ్వరగుణ - కరండ వ్యూహం"ట! కాగా, దీనిలోని విషయాన్నిబట్టి దీన్ని మనం క్లుప్తంగా "రండ వ్యూహం" అనొచ్చు!

దీన్ని క్రీ. శ. 270వ సం. చైనా భాషలోకి దింపేశారట! సద్ధర్మ పుండరీకంలో ప్రచారింపబడ్డ "బోధిసత్వ అవలోకి తేశ్వరుడు" యీ గ్రంథంలో ప్రధానుడట! ఈయన ప్రాణులందరూ పేలిపోయే వరకు - అంటే యీ భూలోకం యావత్తు నిర్జీవం అయ్యేవరకు తాను బుద్ధిమంతుడు

(బుద్ధుడు) కానని భీష్మించిన బోధిసత్వుడట! (ఆటంబాంబుల యుద్ధంవస్తే యితని యీప్సితం సిద్ధించవచ్చు)! ఇతను "అవిచి" అను ప్రేతల "సెంట్రల్ జైలు" [నరకాని]కి వెళ్ళి, అక్కడ ఖైదీల్ని [నేరస్తుల్ని] విడుదల చేస్తాడట! అతడక్కడ అడుగు పెట్టగనే అక్కడి వాళ్ళని కాల్చే నిప్పు సీరౌతుందట! అక్కట్టించి ఆయన శవాల (ప్రేత) లోకానికి వెళ్ళి "అకలి దప్పులచే అల్లాడుతున్న" అక్కడి ప్రేతాల్ని ప్రీతుల్ని చేస్తాడట!

అవలోకితేశ్వరుడు దయామయుడు మహాత్ముడేకాదట! భగవంతుడైన అతని వొంటినుంచి దేవతలు, కన్నులనుంచి సూర్యచంద్రులు (ఏ గ్రహచంద్రుడో?), నొసటినుండి మహేశ్వరుడు, బుజాలనుండి బ్రహ్మాది దేవతలు, గుండెనుంచి నారాయణుడు, పండ్లనుంచి సరస్వతి, ముఖం (నోరు) నుంచి గాలి, పాదాలనుంచి (పిఫ్టీ పిఫ్టీగా?) భూమి, కడుపునుంచి వరుణుడు" పుట్టారట!

"అతని యీ గొప్ప గుణములను వర్ణించునప్పు డాతడే నిష్కళంకమైన బోధిసత్వుడనిపించును" అంటారు- మన "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పురాతత్వశాఖ ప్రచురణమైన, "బౌద్ధ దర్శనము" గ్రంథకర్త! మన పురాకృతం! ఇలాంటి హేతుమానవ విజ్ఞానవంతుల ఆధ్వర్యంలో వున్న మన పురాతనశాఖ మనకెంతగా చారిత్రక సత్యాల్ని తవ్వి తలకెత్తుద్దో?

5) అష్టసాహస్రిక - ప్రజ్ఞాపరమితము :

ఇది 700 లగాయితు 1,00,000 శ్లోకాల వరకు నానాసైజులలో మార్కెట్ అవుతున్నదట! ఇది గౌ బు.నికీ, ఆయన శిష్యులైన సుభూతి, శారిపుత్రుడు, పూర్ణమైత్రాయణీ పుత్రునకూ మధ్య నడిచిన 'డైలాగు'ల గ్రంథాలట! తరుచుగా చేవేంద్రునితో కూడా "భేటీ" లుండేయిట! అప్పుడొక మధ్యవర్తి (బోధిసత్వుడు) హాజరవుతుండేవాడట!

మెదడుకు మేత (మె. మే.) :-ఇది సూపర్ మార్కెట్ సరుకో, మాయాబజార్ సరుకో ఆలోచించుకోవలసిన అవసరం మీకూ వుంది! యీసంభాషణలు రికార్డుచేసిన వారెవరో చెప్పాలి చ.కారులు!

6) గండవ్యూహం :

ఈ పుస్తకంలోని శాక్యముని తల్లి మాయాదేవి! పెళ్ళాం గోదాదేవి (యశోధరకాదు)! "తథాగతువికన్న, బోధిసత్వునే నా అనుయాయు లారాధించవలెను. ఎందుకనగా, తథాగతుడిట్టి బోధిసత్వులనుండియే కదా ఉద్భవించును" అని గౌ.బు, అన్నాడట!

మె. మే:-ఈ పుస్తకం మనమతి పోగొడుతున్నది! తథాగతులు, బోధిసత్వులు అనేకమందిట! తథాగతులు బోధిసత్వులకు పుడతారట! దీన్ని బట్టి శుద్ధోదనునకు పుట్టిన గౌతమబుద్ధుడు తథాగతుడుకాడు, బోధిసత్వుడు కాడు, యశోధరకు మొగుడుకాడు! మరి యెవరు?

7) రాష్ట్రిపాల పరిప్రశ్నము:

దీన్ని క్రీ.శ. 618 వ సం.రం వివిధభాషలలోకి తర్జుమా చేశారట! కాగా, ఇది అనాటి బౌద్ధపార్టీల భ్రష్టత్వాన్ని ఆద్యంలా యీక్రింది వాక్యాల్లో వక్కాణిస్తోంది :

"మా బిచ్చగాళ్ళు (భిక్షువులు) విజ్ఞానహీనులై, బుద్ధిహీనులై, గర్వము కోపములచే కన్నులు మూయబడ్డవారై తప్పతాగి మదిస్తారు! బుద్ధదేవుని పేర. బౌద్ధులమని చెప్పుకుంటూ సంసారులై పెళ్ళాలు పిల్లలతో సంసారాలు సాగిస్తూ సంసారులకు (లామాలు దలైలామాల్లా ఆబోతుల వలె-శ్రీ) సహాయం చేస్తుంటారు." అన్నారట గౌతమబుద్ధుడు!

ఒక్క బౌద్ధ పార్టేకాదు; ప్రతి పార్టీ (మతం) భ్రష్టుపట్టాయ్(ట)! అందుకు వారి దస్త్రాలనుంచే దాఖలా బదహరిస్తున్నా-

క్రైస్తవపార్టీ భ్రష్టత్వం :

"మీరు బోధకులు అని పిలువబడవద్దు, ఒక్కడే మీ బోధకుడు; మీ రందరు సహోదరులు (బదర్స్)! భూమిమీద, యెవరినైనను

తండ్రి (ఫాదర్) అనవద్దు, ఒక్కడే మీ తండ్రి (యెహోవా): ఆయన పరలోక మందున్నారు! మీరు గురువులని పిలువబడవద్దు, క్రీస్తు ఒక్కడే మీ గురువు (మాస్టర్) !" అని ఏసుక్రీస్తు అన్నాట్ట! - మత్తయి 23.8-10.

"వారు నిలువు టంగీలు ధరించుకొని తిరుగుటను, సంతవీధులలో వందనములను, సమాజ మందిరములలో అగ్రపీఠములను, విందులలో అగ్రస్థానములను కోరుచు, విధవరాండ్ర యిండ్లు దిగమ్రింగుచు, మాయ వేషముగా దీర్ఘప్రార్థనలు చేయుదురు ! - అన్నాట్ట ఏసుక్రీస్తు - మార్కు 12.38-40.

ఇస్లాం భ్రష్టత్వం :

"సమీపంలో ప్రజలకు ఒకకాలందాపునున్నది. అందు ఇస్లాం మతం పేరుకు మాత్రం వుంటుంది. ఖురాను వుంటుంది, వారి మసీదులు వైభవంగా వుంటాయి! కాగా, అవిసన్మార్గాన్నిబట్టిచూస్తే పాడుపడి వుంటాయి, వారి విశ్వాసులు ఆకాశం కిందవున్న అందరికంటె చెడ్డవారుగా ఉంటారు ! వారినుండియే కీడు బయల్పడుతుంది. అని హజ్రత్ రసూల్ అన్నారని 'అలీ' చెప్పారు" అని క్రీ. శ. 1006-1080 నాటి అబూ బకరు అహ్మద్ గారి-సుననెబైహఖీ :

(అరబ్బీ-మిష్కాతుల్ మసాబీహ్, తెలుగు-మిష్ కాతెషరీఫ్ - 256 హదీస్)

"ఖురాన్ ఆజ్ఞల భావాన్వయంలో, వ్యాఖ్యానంలో విభేదాలున్నయ్: కేవలం ఆధునికుల్లోనేకాదు, అగ్రగాములుగా అలరారిన ధర్మవిద్వాంసుల్లోనూ, అనుచరుల్లోనూ, ఆ మాటకువస్తే మహాప్రవక్త (స అ సం) ప్రత్యక్ష అనుచరుల్లోనూ కానవస్తాయి! అందరూ ఒకే వ్యాఖ్యానంపై ఏకాభిప్రాయం వెలిబుచ్చిన ఆ దేశం (ఆయత్) ఒక్కటి కూడా ఖురాన్లో లేదని చెప్పవచ్చు !"-

- (తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్, పురానాహవేలీ, హైద్రాబాద్ వారు 1980 మే నెలలో ప్రకటించిన తెలుగు 'తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్'లో మూలానువాది "మౌలానా సయ్యద్ అబుల్ ఆలా మౌదూది"గారి పుపోద్ఘాతం 25 వ పుట.)

హిందూ భ్రష్టత్వం :

పరులకు ఉపదేశించేటప్పుడు ప్రతివాడు పండితుడే ! కాగా, ఆ చెప్పింది తాను ఆచరించవలసి వచ్చేప్పటికి ప్రతివాడు పామరుడే ;

(పరోపదేశ సమయే సర్వేజ్ఞానాపి పండితాః
తదనుష్ఠాన సమయే మునయో పి రపండితః)

మైత్రేయా! కలియుగంలో ప్రతివాడు కుర్లలో తానొక బ్రహ్మ (వేత్త)లాగా పోజుపెడ్తాడు; వాస్తవానికి ప్రతివాడూ అశన శన స్వార్థ ప్రయోజనాలకు అంకితమే!

(సర్వేబ్రహ్మ వదిష్యంతి సంప్రాప్తేతు కలాయుగే,
నైవ తిష్ఠతి మైత్రేయ శిశ్నోదర పరాయణాః)
మూఢులు ధర్మప్రచారం చేస్తారు (పాషండ ప్రచురే ధర్మే.)
బ్రాహ్మణత్వానికి లక్షణం జందెపుపోగు (విప్రత్వే సూత్రమేవహి)
బ్రహ్మవేత్త [సన్యాసి] కి లక్షణం కట్టిపుల్ల (లింగమే నాశ్రమ ఖ్యాతా).

-భాగవతం - 12. 1. 3, 4, 13.

"మాతృ, కన్యాగామినశ్చ, భగినీ గామిన స్తధా,
పరస్త్రీలంపటాం సర్వే, భవత బ్రాహ్మణాధమాః"

- దేవీ భాగవతం - 12.8.76.

మతం ఓ తరహా ఉన్మాదం, మానవజాతికి ప్రమాదం!

8) లంకావతార సూత్రం:

ఈ గొప్ప గ్రంథం ఎవడు ఎప్పుడు రచించాడో తెలవదుట! కాగా, దీన్ని క్రీ. శ. 443 న భూమి భదియ, క్రీ. శ. 513 బోధి రుచి, క్రీ. శ. 700-4 శిక్షానంద (ఎవరిది వారిదిగా) చైనా భాషలోకి దించారట!

ఇది లంకేశ్వరుడైన రావణునకు బుద్ధుడు ఉపదేశించినదిగా బౌద్ధులు భావిస్తున్నారట (ఈ అహింసావాది ఆ అహింసావాదికి ఈ ఉపదేశం చేసింది. సీతాపహరణానికి ముందో, రావణ వధకు వెనకో - యెప్పుడు చేసిందీ-ఐ. చ. కారులు వివరిస్తే వినోదిద్దాం) !

ఇందు మొదటి అధ్యాయంలో, లంకలో రాక్షసరాజైన రావణునికీ, కపిలవస్తు నగర రాకుమారుడైన బుద్ధునికీ జరిగిన చర్చ యావత్తు వివరంగా రికార్డు చేశారట (యీ చారిత్రక సత్యం చరిత్ర కారులకు యెంత వరకు యెరికో !)!

రెండవ అధ్యాయానికీ మొదటి అధ్యాయానికీ 'లింకు' లేదట! రెండవ అధ్యాయంలో - మహామతి(?) "ఇక్ష్వాకు కులం !)లో, శాక్య వంశాన యెందుకు నువ్వు పుట్టావ్? ఎవరి ద్వారా ఎలా ఇక్ష్వాకు కులాన్ని నువ్వు వెలిగిస్తున్నావు? మవ్వొక్కడవే అన్ని దేశములలోను. అన్ని లోకములలోను ఎందు క్కనపస్తున్నావ్ [చూచ్చున్నట్టు?] ఇలాంటి చొప్పదంటు ప్రశ్న లడగటం, బుద్ధుడు చెపడం జరిగిందట!

ఈ ప్రశ్నలకేగాక బుద్ధుడు ఎగష్టా? వైద్యం, కళలు, భూగోళం యావత్తు జోడించి జవాబులు చెప్పాడట!

మూడవ అధ్యాయంలో బుద్ధునకున్న మున్నూట [లెక్క-లేనన్ని] నామధేయాల 'లీస్టు' యివ్వబడిందట, ("వైదిక సహస్రనామ స్తోత్రాల కిది" వరవడి)! అందుకొన్ని పేర్లు:- తథాగత, స్వయంభువ [అయ్య లేకుండా పుట్టాడనా? అమ్మ కూడా లేకుండా పుట్టాడనా అర్థం?], నాయక, వినాయక, పరినాయక, బుద్ధ, ఋషి. వృషభ, బ్రాహ్మణ. విష్ణు, ప్రధాన,

ఈశ్వర, కపిల, భూతాంత [జీవకోటిని నాశంచేసే నా పాం బాంబు], ఆరిష్టనేమి, సోమ, చంద్ర, భాస్కర, రామ, వ్యాస, శుక్ర, ఇంద్ర, బలి, వరుణ, అనురోధ, అనుత్పాద [పుటక లేనివాడు, ఐతే గౌ. బు. పుటక కలా, మాయా], శూన్యత, తథాగత, సత్యం, పరమార్థం, పరబ్రహ్మం, ధర్మధాతు, శాశ్వత నిర్వాణ, చతురార్య సత్య - వగైరా వగైరా. * [బ్రాకెట్లలోవి నావి - శ్రీ] కాగా, యీ పేర్లలో ఏసు, మహమ్మదు, కుసుమహరనాధ, సాయిబాబా, మంత్రాలయం రామవ, మెహర్‌బాబా, హరిహర కొడకా అయ్యప్ప - పేర్లు యెందుకు పెట్ట లేదంటే, అప్పటి కవి లేవు!

నాల్గవ అధ్యాయంలో పది భూముల వివరాలున్నవట! మనకు తెలిసింది వకటే! అది - మనమున్న భూగోళం:

ఈ పరిశుద్ధ సత్య గ్రంథం 8వ అధ్యాయంలో భగవాన్ గౌ. బు. ఏకంగా చెప్పిన హితోపదేశం యేమంటే, "భవిష్యత్‌లో బుద్ధుడు భగవానుడై "మాంసాహారం తినొచ్చన్నాడు." అని మాంసం తినమరిగిన బౌద్ధులు చెబుతారు!" అని!

[చైనా, జపాన్, సింహళం, బర్మా, టిబెట్, హిందూ దేశాల్లో బౌద్ధులు మాంసరసాలేతప్ప, ముడిమాంసం భోంచేయటం లేదా, దల్లైలామా భోజనంలోకి దినాని కెన్ని కోళ్ళండీ,]

9వ అధ్యాయం మంత్రాల బొంత (ధరణీ)ట!

10వ అధ్యాయంలో శాక్యముని [గౌ. బు.]కి ముందటి వాడైన బుద్ధుడు "నాది కాత్యాయన గాత్రం, నేను శుద్ధవాస స్వర్గంనుండి వస్తున్నా, పేలిపోడాని [నిర్వాణాని]కి 'చిట్కా' చెబుతా, నా తల్లి వసుమతి, నా తండ్రి బ్రహ్మ ప్రజాపతి, నేను విరాజ 'జిన' కాత్యాయనుడ! నేను నా తండ్రి నా తాత "చంప"లో పుట్టాం! నా తరవాత బుద్ధుడు "చంద్రసోమ దేవుడు" అన్నాట్ట!

[సుఖవటీ వ్యూహంలో గౌ. బు. తనకు ముందు బుద్ధుడు 'లోకేశ్వరరాజు' అంటాడు। ఈ లంకావతారసూత్రంలో "విరాజ "జిన" కాత్యాయనుడ" అంటాడు! యేది చారిత్రక సత్యం॥

ఈ పదవ అధ్యాయంలో "నా తర్వాత వ్యాస, కణాద, ఋషభ కపిల, శాక్యముని పుడతారు. నా అనంతరం 100 ఏళ్ళ తర్వాత మహాభారత కర్త వ్యాసుడు. రాముడు (పాపాట రాముడు॥), చంద్రగుప్త మౌర్యుడు పుడతారు: మౌర్యులు, నందులు, గుప్త + రాజులు, ఆ తర్వాత అతి నీచ మూర్ఖ క్షత్రియులు రాజ్యం చేస్తారు! కలియుగం వస్తుంది! కలియుగాంతంలో ధర్మ శ్రద్ధ నశిస్తుంది॥ పాణిని, అక్షపాదుడు, బృహస్పతి, లోకాయతము ఉపదేశించువారు, సూత్రకారుడైన కాత్యాయనుడు, యాజ్ఞ వల్క్యుడు, వాల్మీకి, మాసురఋషి, కౌటిల్యుడు, ఆశ్వలాయనుడు పుట్టపోతున్నారు" అని చెప్పబడినది(ట)॥

షరా:- ఆ చెప్పి నోడు! బల్లేళ్ళమూటిలో అమ్మోరు, పుట్టపర్తిలో అయ్యోరు వెలుస్తారని చెప్పలేదు। ఇది చెత్త పుస్తకం। కాగా, ఈ చెత రాయటానికి నా చేయి నొప్పెడుతోంది - చదవటానికి మీ కెంత బాధ వేస్తుందో॥

9) ఆర్యదేవు చతుశ్శతం :-

ఇది క్రీ. శ. 2-3 శతాబ్దాల మధ్య కాలపు రచన _ అంటున్నారు! కాగా, ఇందు ప్లేచ్ఛనికి ప్లేచ్ఛ భాషలలోనే బోధించటం సాధ్యం - అను వాక్యం - ఇది - మన దేశానికి ప్లేచ్ఛ సంపర్కం తరవాత రచనని చెబుతోంది!

10) మేఘ సూత్రం:-

ఇది మంత్రాల గ్రంథం। ఇందురక్షిణ, వశీకరణ, ఆరాధన మంత్రాలున్నయ్! ఇదిబౌద్ధ మతం ఆధ్యాత్మిక చింతకు స్వస్తి చెప్పి, భౌతికంగా యెలా పతనమైందీ తెలియ చేస్తోంది॥

11) తథాగత గుహ్యక :-

ఇది క్రీ. శ. 7వ శతాబ్దినాటికే గొప్ప ప్రామాణిక రచనట! ఈ పుస్తకం ప్రామాణికతకు వుదాహరణగా ఒక కథ రాస్తున్నా!

ధర్మకాయుడైన గౌ. బు.తో సంబంధం గలవారికి (బుద్ధం శరణం గచ్ఛామి-లకు) అన్ని ఆపాయాల నుంచి రక్షణనిస్తుంది- అనే సిద్ధాంతాన్ని రాజ వైద్యుడగు జీవకుడు రుజువు చేశాడట! ఎలాగయా? జీవకుడు కొన్ని ఓషదులను కూర్చి ఒక బాలామణి (బొమ్మ)ని తయారు చేశాడట! ఆ బొమ్మను భోగించిన వారికి యెలాంటి రోగమూ తక్కిన కుదిరేదట! అహా ఎంత ఔచిత్యం? ఏ పాటి చారిత్రక సత్యం?

ఇలాంటి అలవాటు బరిగొడ్లకాచే పసివాళ్ళ కుండేదని నా చిన్న ప్పుడు వింటుండేవాణ్ణి! వాళ్ళ కేవ్యాధి కది చికిత్సో?

మె. మే:- ఇప్పటికీ బుద్ధులూ, బౌద్ధ వైద్యులూ వున్నారుగా అలాంటి పిల్లల్ని తయారుచేసి దేశాని కొకదాన్ని సప్లయ్ చేస్తే, కనీసం సుఖ సంకట వ్యాధిగ్రస్తులు, కామోన్మాదులు అటు నిరోగులై, ఇటు సరా గులై దేశాల కెంతో బరువు తీరిన వారవుతారు గదా?

12] పంచక్రమం:-

ఇది "గుహ్యక గ్రూపు"దట! ఇది తాంత్రిక క్రియలతోపాటు యోగాన్నిగూర్చి వివరిస్తుందట! ఇందు తాంత్రిక మండలాలు, మంత్రాలు, మహాయాన తాంత్రిక దేవతల పూజా విధానా లున్నవట!

"యోగి - శత్రువును తనలాగా, తల్లిని పెళ్ళాంగా, రంకులాడిని మాతృదేవిగా, బ్రాహ్మణ స్త్రీని చండాలిగా, తోలును బట్టగా, గడ్డిని రత్నంగా, అన్నాన్ని మన్నుగా, నిందను స్తుతంసగా భావిస్తాడు! యోగికి- పగలు రాత్రి, ప్రత్యక్షం స్వప్నం, కనుపించేది లేనట్టు, పుత్రుడు శత్రువు, స్వర్గం నరకంతో సమానం" అని యిది బోధిస్తుందట!

మె. మే:- ఈ రచయితని పిచ్చాసుపత్రికి పంపిస్తే బాగుపడతాడనే నమ్మకం నాకు లేదు, మీకు వుందా?

13) సువర్ణ ప్రభాస :-

ఇది తాంత్రిక మంత్ర శాస్త్రం! క్రీ. శ. 6వ శతాబ్దంలో దీన్ని చైనా భాషలోకి అనువదించారట!

ఇది సముద్రమునందలి నీటి బిందువులనైన లెక్కింపవచ్చును, గాని, శాక్యముని ఆయుర్దాయం మనుషులకు, దేవతలకు కూడా యెంత సాధ్యం కాదు, తథాగతులకు మూలం తెలవదు వారు శాశ్వతంగా వుంటారు - అంటుందట!

కొండన్న (కౌండిన్య) బ్రాహ్మణార్థానికి వెళ్ళి. అందుకు లంచంగా ఆవగింజంత బుద్ధుని శరీర శేషమైనా యిమ్మని అర్థించాడట! అందుకు "సర్వలోక ప్రియదర్శను"డను లిచ్ఛవి రాజకుమారుడు "ఎట్టి కాకులు, తెల్లని కోకిల లున్నాడు, నేరేడు చెట్టు తాటికాయలు కాచినాడు, దోమ కాలిని దృఢమైన ఆధారముగ చేసుకున్నాడు, కుందేటి కొమ్ము నిచ్చెనతో స్వర్గారోహణ చేయగలిగినవాడు, ఆ నిచ్చెనపై ఒక ఎలుక ఎక్కి చంద్రుని మింగి, రాహువు చుట్టు తిరిగినవాడు, గుడ్లగూబలు తమ ముక్కులతో గంధమాదన పర్వతాన్ని మోసినవాడు, బుద్ధుని శరీర శేషం నీకు లభించగలదు అన్నాడట! కారణం? బుద్ధుని శరీరం ధర్మ శరీరం, అందు రక్తంగాని, యెముకలుగాని లేవట! ఆయనకు చావు పుటకలు లేవట! అతని నిర్వాణము ప్రజల నిమిత్తము అడిన కపట నాటకమట! - ఇది ఈ గ్రంథంలో ప్రథమాధ్యాయ సారం.

ఇందు ఒక రాజకుమారుని శరీరావశేషముమీద అయన తండ్రి స్తూపం (దిబ్బ) నిర్మించి నట్టున్నదట! తాంత్రిక కర్మలు, చండిక, హారీత మున్నగు శక్తుల పేర్లు యిందున్నవట!

మే. మే. ఈ పుస్తకం బౌద్ధులదిగాని బడుద్ధాయిలది కాదు; ఇది బుద్ధుని శరీరావశేషాలు వుండవని ఖండితంగా చెబుతోంది! దీన్నిబట్టి బౌద్ధ స్తూపాలు బుద్ధుని అవశేషాలపై నిర్మించారనటం బాష్!

ఏపంటారో బు. చ. కారులు:

బుద్ధుడు లేకుండా బుద్ధ మతం సంభవమా?

"బుద్ధుడు - అనే ఒక వ్యక్తి లేకుండా బుద్ధ మతం స్థాపన సంభవమా:"

పెద్ద ప్రశ్న!

దేవుడనే ఓ దిక్కుమాలిన వ్యక్తుంటేనే వేలాది దేవతా పార్టీలూ (మతాలూ). కోట్లాది దేవుళ్ళూ వెలిశాయా: బుద్ధుడనే ఓ బుద్ధిమంతుడు పుట్టి మొదలెట్టితేగాని బుద్ధ పార్టీ [మతం] మొలకెత్తదా:

ఆ మాటకొస్తే - వైదిక మత స్థాపకు డెవరు: బ్రాహ్మల మతానికి ప్రారంభకుడు బ్రహ్మ: శైవపార్టీ - గ్రూపుల స్థాపకుడు శివుడా: వైష్ణవ పార్టీ- గ్రూపుల స్థాపకుడు విష్ణువా: పోనింది - శాక్తేయుల పార్టీల స్థాపకురాలు శక్తా: ఎవరా శక్తి:

క్రైస్తవ పార్టీ (మత) నిర్మాత మత్తయ్ సువార్త 1వ అధ్యాయం లోని (1-16) క్రీస్తు అనబడిన ఏసో: లూకా సువార్త 3వ అధ్యాయం 23-38 లోని యేసో చెప్తారా:

కనీసం శంకరాచారి వొప్పుకున్నాడంటున్న అయ (శైవ, వైష్ణవ, శాక్త, గాణపత, సౌర, కాపాలిక) మతాల కర్తలు, వాళ్ళ జాతకాలు చెప్తారా: అస్సలు - ఒకళ్ళంటూ ఆ మతకర్తలు వున్నారా:

చార్వాక, లోకాయిత పార్టీల స్థాపకు లెవరండీ?

"బుద్ధుని అవశేషాల పంపకం, ఆ బూడిద నిమిత్తం జరిగిన ఆరాటాలు -పోరాటాలు, ఆ అవశేషాలపై నిర్మించిన దిబ్బలు (స్తూపాలు) ఆయిన వునికిని వెల్లడించడం లేదా?"

ఇదీ ప్రశ్నే !

సదరు ఆరాటాల పోరాటాల తత్కాలపు రిపోర్టులు, రికార్డులు నాకు లభించలేదు - ఆ కాలానికి దరిమిలా 5, 6 వందల తర్వాత తయారించిన రంటున్న దస్త్రాలు చెబుతున్న దేవంటే - ఆయన [బుద్ధుని] శరీరావశేషాలు ఆవగింజంత మిగల్లేదని కొన్ని, దాదాపు యీనాటి లెక్కన ఒక క్వింటాల్ యెముకల చిదుగులు మిగిలినట్టు కొన్ని చెబుతున్నాయ్! ఏ దస్త్రం కరెక్టంటారు? కాగా, బుద్ధుని మరణానంతరం జరిగిన మొదటి బౌద్ధుల సంగీతి [సభ]లో సిద్ధాంత వివాదం జరిగిందేతప్ప, ఆయన బూడిదకై తుస్తీ పట్టినట్టు సమాచారంలేదు; కాగా, బుద్ధుని పేర వున్న దిబ్బల (స్తూపాల) విషయానికొస్తే, గౌతమ బుద్ధునికంటే ముందు చాలా మంది బుద్ధులుండే వారని, వారి మృతకళేబరాలు, వారి అవశేషాలపై దిబ్బలు [స్తూపాలు] నిర్మించేవారని జాతక కథలు చెపుతున్నాయ్! చని పోయిన వారి శవాలపై స్మారక చిహ్నాలు నిర్మించేవాచని పాత నిబంధనలు [బైబిలు] సాక్ష్యం యిస్తోంది! ఇందుకు యే నాటివో అయిన ఈజిప్టు పిరమిడ్లు ఎనలేని రుజువులు!

బుద్ధ పార్టీ వారు - 8 రకాలైన దిబ్బలు (స్తూపాలు) నిర్మించవచ్చునని కళింగబోధ జాతక కథ్ చెబుతోంది; దీన్నిబట్టి బౌద్ధులు-స్తూపాలు నిర్మించటం యేనాటినుంచో సాగుతూ వస్తూన్న సదాచారమని స్పష్టపడుతోంది!

తాము ఆరాధనీయులుగా భావించినవారి అవశేషాలను భద్రపరచటం

అనాటి మతాలే కాదు; ఈనాటి పార్టీలు కూడా చేస్తున్నదే [ఉదా:- లెనిన్ కళేబరం, గాంధీ కళ్ళజోడు, చెప్పులు]:

నెహ్రూ జీవించియున్న కాలంలో ప్రవక్త మహమ్మదుగారి దన బడుతున్న శ్రీనగర్‌లోని 'బాల్‌ఖానా' (వెంట్రుక మందిరం) నుంచి బాల్ (వెంట్రుక) యెవరో దొంగిలించారు! వెంటనే ఆపరాధ పరిశోధులు రంగంలోకి దిగి, ఆ 'బాల్'ను సాధించి యథాస్థానంలో పెట్టారు!

విశ్వాసమే శరణ్యం తప్ప బుద్ధుని యెముకలు, బూడిద అని చెప్ప బడుతున్నవి - బుద్ధునివే అని గుడ్డిగా విశ్వసించటమేగాని, అవునా? కాదా? అని తేల్చగల సాధన సంపత్తేముండిట?

ఏసుక్రీస్తుని, ఆయనతోపాటు దొంగ లిరువురిని కొరతను వేసిన సిలువలు 400 సంవత్సరాల తర్వాత క్రీ శ. 4వ శతాబ్దంలో రోము చక్రవర్తి కాన్‌స్టాన్‌టైన్ (క్రీ. శ. 312-337) తల్లి 'హెలీ'నాకు ఘానకం వొచ్చి లభించాయిట! ఎక్కడ? జెరూసలాములో కాదు; రోములో ఓ పల్లెవద్ద వున్న కొండ కొనకొమ్మున! అక్కడ తవ్వించగా 3 సిలువలు దొరికాయిట! పక్షవాతంతో బాధపడుతున్న ఒక బాలిక వాటిని తాకిందట! పక్షవాతం ఫటాఫట్ట! ఏ సిలువను తాకితే ఆవిడ పక్షవాతాన్ని హతమార్చి పేసిందో, ఆ సిలువ క్రీస్తుదట! ఆ సిలువను మూడు పేళ్ళు వేయించి ఒక భాగాన్ని కస్తుంతునియాకు, ఒక భాగాన్ని రోముకు, ఒక భాగాన్ని జెరూసలాంకు పంపించిందిట - హెలీనా!

ఇట ఎంత ఘాతుక చర్యో ఆ మతోన్మాదికి తెలవలేదు! ప్రపంచ వ్యాధు లన్నిటిసి, పట్టుకున్నంత మాత్రాన పారదోలుతున్న ఆ సిలువను అలానే వుంచి మానవజాతికి మహోపకారం చేసే మహదవకాశాన్ని చేజేతులా పోగొట్టి ఆ సిలువను ముక్క చెక్కలుచేసి, మ్యూజియాల్లో పెట్టించటం బుద్ధిలేని పనికాదా? కాదు! ప్రజల్ని భ్రమల్లో పెట్టటానికి మతోన్మాదులు కల్పించే కట్టు కథలందో యివి! ఆ సిలువలోనే అంతలావు

మహత్తుంటే ఆ మతం ప్రచారానికి ఆమోఘంగా తోడ్పడుతుందని తెలుసుకోలేనంతటి దేభ్యాబు కారు వాళ్ళు; మహత్తు గమ్మత్తు గనకనే పేళ్ళు వేసి, పెట్టిందారు మ్యూజియాల్లో! ఇదొక రకపు ట్రిక్కు.

ఆ మహా భక్తురాలు "హెలీనా" - క్రీ. శ. 326 ఆగస్టు 18 న ఏసుప్రభువునందు నిద్రించిందట! ఆ నిద్ర యెవరికీ తప్పదుగా;

ఆపవిత్రమో, పవిత్రమో యేదో ఒక గుర్తు (సింబల్) లేకపోతే వెట్టి ప్రజల్ని నమ్మించి యేడ్వలేకుని ప్రతి మతపిచ్చోడికీ తెలుసు!

ఈ పరమ మూఢ విశ్వాస పరిపుష్ట దైవభూమిలో కల్యాణాలు, గర్భాదానాలు (పవళింపు సేవలు) చేయించుకుంటున్న శివుని లింగాలు, పార్వతి యోనులు (పానవట్టాలు), బ్రహ్మ కపాలాలు, విష్ణువు సాల గ్రామాలు, సీతమ్మవారి పాదాలు, ఏసుక్రీస్తు పంటున్న శిలువ కొయ్యలు, రక్త వస్త్రాలు, మక్కాలోని "హజ్రత్ ఉల్ ఆస్వాద్" (దేవ లోకము దని చెప్పబడుతున్న నల్లని శిల), చిల్లర మల్లర బొమ్మరిళ్ళ (గుళ్ళ)లోని దేముళ్ళ విగ్రహాలు ఆసలువా; సిసలువా; అని ఆలోచిస్తున్నారా; సందేహిస్తే ఎవరి దేవుడు వారిని చముడాలు వొలిచేస్తాడని ఎవరికి వారికి వచ్చేంత భయమాయె!

అంతా కావమ్మ మొగుడు 'స్టయిలే' గదండీ;

ఆర్య సమాజం స్థాపకులు ఆర్యులా; బ్రహ్మ సమాజం స్థాపకుడు బ్రహ్మా; రామదండు రాముడు స్థాపించాడా; దుగ్గిరాల గోపాలకృష్ణయ్యా; అయ్యప్ప హరిహర పుత్రుడేనా; తిరుపతి వేంకటేశ్వర విగ్రహం విష్ణిశ్వరులు జాయింటుగా వెలసిన బొమ్మా;

రాం భక్తుల్నిబట్టి రామావతారం; కృష్ణ భక్తుల్నిబట్టి కృష్ణావతారం కాయమేనా; శాక్తేయుల యిష్ట దైవం శక్తి యెప్పుడు; యెవరికి; యెక్కడ పుట్టింది;

అంతదూరం అవసరంలేదు - బౌద్ధ పార్టీ [మతం]కే వస్తున్నా;

బౌద్ధ మతంలోని గ్రూపుల్ని స్థాపించిన వారెవరు? యోగాచార, మాధ్యమిక. వైభాషిక, సౌత్రాంతిక గ్రూపుల నాయకులెవరు?

లంజ బిడ్డకు తండ్రెవరు? జాబాలి కథ విన్లేదా?

ఉప్పు, చెరుకురసం, కల్లు, నెయ్యి. పెరుగు, పాలు, మంచినీళ్ళు [లవణ, ఇక్షు, సురా, సర్పి, దధి, క్షీర, జలార్ణవ] సముద్రాలు వుండే ప్రజల వునికికి వచ్చాయా? హేమాద్రి [బంగారుకొండ], రజతాద్రి [వెండికొండ], అష్టదిగ్గజాలు, ఆది కూర్మం, ఆదిశేషుడు, ఉదయాస్తాద్రులు, రాహు కేతువులు, అమృతం, సంజీవి - ఎప్పుడో వకప్పుడైనా వున్నందుననే వాని పేర్లూ - వ్యవహారాలూ ప్రచారంలోకి వచ్చాయా?

యేనాడైనా భూగోళం భూదేవి (ఆడది)గా, చంద్రగోళం శృంగార పురుషుడుగా, సూర్యగోళం విటరాయుడుగా, వింధ్యానగరం పొగరుబోతు కుర్రాడిగా, హిమాచలం ఆదర్శ గృహస్థుడుగా, నదులు సుందరీ మణులుగా, నక్షత్రాలు శ్రోత్రియులుగా వుంటెవని, అలా లేకుంటే వానికి సంబంధించిన కాకమ్మ పిచికమ్మ కథలు కల్పించటాని కాస్కారమే లేదని నమ్ముతున్నారా?

మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామ, దశరధరామ, బలరామ-కృష్ణ, బుద్ధ, కలికి అవతారాలలో పదింటిని విశ్వసించని వారు సైతం బుద్ధుని విషయంలో బోల్తా పట్టానికి గొప్పెదాటు గుణమో, హేతుబుద్ధి లోపమో తప్ప యేవిటి వారికున్న ప్రత్యక్ష ప్రమాణాలు?

అనవలెననే వుబిలాటంకాదు, అనక తప్పనిసరై అంటున్నా, అనటానికి నేనూ బాధపడుతున్నా, అన్నానని బాధపడవద్దు. ఆలోచించండి హేతుబద్ధంగా - నా అభిప్రాయం తప్పని సరైన ప్రామాణికాలు చూపండి - సరిదిద్దుకుంటా వందనాలతో —

సుమేధ బ్రాహ్మది అవతార కథలు

జాతక కథలు - గౌతమ బుద్ధుని జనన గాథలు కావు; సుమేధు డనబడు తుషిత స్వర్గవాసియగు బ్రాహ్మది అవతారాల కథలు!

బౌద్ధుల తొలి ప్రామాణికాలైన త్రిపిటకాల్లోని యీ కథలు, స్వర్గంలో కూడా కుల వివక్ష వున్నట్టు, అందు బ్రాహ్మలు అగ్రకులం అయినట్టు స్పష్టం చేస్తున్నాయ్। ఇవి బుద్ధుడు కులతత్వాన్ని విరసించాడు- బౌద్ధుల కుల్-లంలేదు - అవి వాదించే బుద్ధిమంతులకు బుద్ధి చెప్తున్నాయ్।

"అసంఖ్యాకాలైన ఎన్నో వేల సంవత్సరాలనాడు. మనుషులు 1,00 000 సం.ల పాటు బతుకుతూ, ఒళ్ళు పై తెలవక ఈ లోకపు సుఖాల్లో ఆనందం పొందుతున్న కాలంలో - తుషిత స్వర్గంలో, అమరావతి పట్టణ (దేవనగర) కాపరస్తుడు సుమేధుడు అను బ్రాహ్మడు! ఆ బ్రాహ్మడు ఆ రోజుల్లో అక్కడ హాజరులో వున్న దీపంకరుడు - అను బుద్ధుని సేవించి, బుద్ధత్వం ఛాన్సు పొంది ఎత్తిన అవతార కథలే జాతక కథలు !"

అసితముని - అనువాని జ్యోస్యం ప్రకారం, సదరు సుమేధ బోధిసత్వుడు (బో. స.) తుషిత స్వర్గవాసి యగు ప్రభాపాలుడు!

కనక, నేను ఆ రెండు పేర్లతోగాక, ఉమ్మడి పేరైన బో. స. [బోధిసత్వుడు] అను హోదాతో అతన్ని [ఆ కాల్తీని] వ్యవహరిస్తా

సదరు బో. స. నామరూపా ల్లేకుండా నాశన మవటం (నిర్వాణం పొందటం)కోసం ఆ అవతారం, యీ అవతారం యెత్తుతూ, దిగుతూ (చస్తూ) వచ్చి, వచ్చి, చిట్టచివరకు 648 - 551 నంబరుగా యెత్తిన అవతారం గౌతమ బుద్ధుడు! అంతటితో బుద్ధత్వం పొంది నామ రూపా ల్లేకుండా నశిస్తాడు (పేలిపోతాడు) సుమేధుడు। ఆ పార్టీ రూల్సు ప్రకారం

గౌతమ బుద్ధుడను - క్షమించాలి - సుమేధ బోధిసత్వుడను ఒక పేరు తప్ప. ఆయన్ని అని చెప్పుకోటానికి యేమీలేదు (వుండకూడదు) !

అలాంటప్పుడు - "బుద్ధం శరణం గచ్ఛామి" బుద్ధిలేని నినాదం కాదా ?

అవును.

ఆ విధంగా గౌతమ బుద్ధుడు సుమేధ బోధిసత్వుని ఒక అవతారమే గాని, ఆ 547 _ 550 అవతారాలలో యే వకటీ గౌతమ బుద్ధుని జన్మ కాదు; అందుచేత జాతక కథలు అంటున్న వాటివి సుమేధ బోధిసత్వుని అవతార కథలే అనాలి.

దశావతార కథల్ని కల్కి జాతక కథలనిగాని, కల్క్యావతార కథలనిగాని అంటున్నామా; మూల విరాట్ అనబడుతున్న విష్ణువు పేరుతో విష్ణ్వావతార కథలే - అని అంటున్నాం! ఆ రీత్యా జాతక కథల్ని సుమేధ బోధిసత్వుని అవతారాల కథలే అని అనాలి.

విష్ణువు 10 అవతారాల్లో చివరిది కలికి అవతారం! బోధిసత్వుని పురాణంరీత్యా బోధిసత్వుని 548 - 551 అవతారాల్లో చివరిది గౌతమ బుద్ధావతారం! కల్క్యావతారం సమాప్తం కలికి పేలిపోయి మూల విరాట్ [విష్ణువు] అవటం; కాగా, గౌతమ బుద్ధావతారం పేలిపోవటంతో సుమేధ బోధిసత్వుడు నామరూపాల్లేకుండా నశించిపోవటం; ఆ సర్వనాశనాన్నే బౌద్ధ పార్టీవారు నిర్వాణం అంటాడు!

కాగా, గౌతమ బుద్ధునికి మూల విరాట్ అయిన సుమేధ బోధిసత్వుడు (బ్రాహ్మడు) యెవరు; అతని పుట్టు పూర్వోత్తరాలు యేవిటి; అతని ఆది నివాసం యెక్కడ; అతనెవరు; అతని ఆది యేది; ఈ ప్రశ్నలకు బుద్ధ చరిత్రకారులవద్ద సమాధానం లేదు - బుద్ధపార్టీ [మతం] సమాధానం ఇవ్వలేదు;

ఈ అవతారాల [పిట్ట] కథలు - గౌతమ బుద్ధుడు గతించిన కొద్ది

రోజుల్లో రాజగృహంలో జరిగిన బౌద్ధుల ప్రథమ సభలో, ఆయన శిష్యులు ఆప్పచెప్పిన త్రిపిటకాల్లో సూత్రప్రాయంగా వున్నవట! కాగా, ఆ తర్వాత వారు-వారు-తమ తమ బుద్ధి కుశలత కొలది కొండ గుహల్లోనూ, దిబ్బల [స్తూపాల] వద్ద, బండరాళ్ళమీద [కల్పించి] చెక్కిన కథలను కూడా చేర్చి జాతక కథలంటూ చక్కని దస్త్రం తయారించారు[ట]!

ఈ కథలు కల్పించిన కవులకు "జన్మాంతరాలు అను ఒక గుప్పి నమ్మకాన్ని జనం బుర్రకు పట్టించి వెట్టెక్కించుట వినా" మరో లక్ష్యం వుండవి తలచటానికి వీలులేదు! కాగా, అబద్ధాలు, అతిశయోక్తులు, అసంభవాలు, అసంబద్ధాలతో సత్యాన్ని శతధా ఖూనీ చేస్తూ, బూతులు అవినీతులతో రోత వేస్తున్న ఈ కథలు మతోన్మాద ప్రకోపానికే తప్ప మరెందుకూ కొరగావు! కాగా, యీ కథల్లో ప్రపంచ మత సాహిత్య రికార్డును బదాబదల్ చేయు ఈ క్రింది విడ్డూరాలున్నాయ్!

1] బో. స. ఇంచుమించు యీ 548-551 అవతారాలన్నీ, వారణాసిలోనో, వారణాసి శివారు గ్రామాల్లోనో ధరించటం!

2] బో. స. ఈ అవతారాలన్నీ యెత్తి పాలించేవరకు వారణాసిని వక్క బ్రహ్మదత్తుడే - ఇంచుమించు - వక్క పేరుతో పాలించటం!

3] బో. స. యీ అవతార లన్నిట కథానాయకుడుగాను, ఆయన శిష్యులూ, మిత్రులూ, ఆయన శిష్యులూ మిత్రులుగాను, గౌతమ బుద్ధుని చిన్నాన్న కొడుకను దేవదత్తుడు 'విలన్' (దుష్టపాత్ర)గాను కొనసాగటం (వైష్ణవ పార్టీ సాహిత్యంలో జయ. విజయులు, విష్ణువు 'కాంబినేషన్' బోడి మూడు అవతారాలతోనే 'కట్');

4] బో. స. "అసంఖ్యాకమైన వేలకొలది సంవత్సరాల నుంచి యెత్తుతూ వస్తున్న యీ 547 - 550 అవతారాల కథా క్రమాన్ని యావత్తు అక్షరం పొల్లుపోకుండా ఆఖరు అవతారమైన గౌతమ బుద్ధుడు గడగడా వప్పచెప్పటం! ఎంత గ్నాపకశక్తి, ఎంత దివ్యగ్నానం,

5] బో. స.ని యీ కథలు వాస్తవంగా గౌతమబుద్ధుడే గనక చెప్పి వుంటే మానవ ప్రపంచపు మతప్పార్టీ కథల సాహిత్య స్రష్టల్లోని అబద్ధాల ఖోడుల్లో మన గౌతమసాబ్ ది గ్రేట్।

అవతారకథలు - ఆది బౌద్ధుల భిక్షే

"కవిత్వం కల్పన - మతం పాతకాలపు గుంపు (పార్టీ) పేరు" అను జ్ఞానం లేనివారు "కవిత్వం సత్యం, మతం దైవదత్తం" అని నమ్మేస్తారు! దానితో వారిలో హేతుబుద్ధి మానవత్వం విరిష్టం కాగా, వింత పశువుగా మారిపోతారు!

ఈ దేశంలో యీ బుద్ధి హీన (మూఢ మత) సాహిత్యానికి ప్రారంభకులు బౌద్ధులు। అందుకు ఉదాహరణ 'జాతక కథలు'గా చలా మణిలో వున్న సుమేధ బోధిసత్వుని అవతార కథలు!

ఈ కథలు - ఏదో మహాయానం ప్రవేశించిన దశలో పుట్టిన మాయదారి బుద్ధులు తయారించినవి కావు: త్రిపిటకాలలో రెండవదైన సుత్త పిటకానికి చెందిన ఖుద్దక నికాయంలోని 15 పుస్తకాలలో 10వ దైన "జాతక" గ్రంథస్థాలు !

ఇవి - ఒక్క చైనా థేరవాద (బౌద్ధ) సాహిత్యాన్ని మినహాయించితే టిబెట్, బర్మా. జావా, జపాన్, హిందూ, సింహళ దేశాల బౌద్ధ దస్త్రాల లెక్కన గౌతమ బుద్ధునితో కల్పి 548 కతలు: కాగా, చైనా థేరవాద గణన ప్రకారం 55! (థేరవాదం మధ్యలో తలెత్తింది కాదట! ఆది ఆది బౌద్ధమట)! ఈ కథల్లో కొన్ని, చెప్పిన కథలే కొద్ది మార్పులతో మళ్ళీ మళ్ళీ చెప్పారు। ఇంకా గొప్ప రహస్యం యేమంటే? ఈ కథల్లో అక్కడక్కడ "హీరో దోటస్, బైబిల్, యోహాను సువార్తల్లోని కథలు కూడాకొన్ని వున్న"వని తల్లాపర్తుల శివశంకరస్వామివారు "జాతక కథల"

అనువాదంలో యిస్తున్న సమాచారం! ఈ లెక్కన గౌ. బు.ని సృష్టి, జాతక కథల కూర్పూ యెప్పుడు?

హిందూ పౌరాణికులు బుద్ధుణ్ణి దశావతారాల్లో చేర్చారని తలవిచ్చే వారికి, హిందూ పురాణాల్లోని అనేక పాత్రలకు సంబంధించిన కథలు - జాతక కథకులు - కాపీ చేశారనేది తెలుసా?

'ఇడ్లీ - సాంబారు'లా జాతక కథల్లో నీతులు బూతులు పడుగు పేక వరసలో వున్నాయ్! కాగా, స్త్రీలపట్ల ఈ రచయితలు చూపెట్టినంత విపక్షి, కక్కినంత విషం, ఒక్క మనువు కాడు గదా, యేమత సాహిత్య కారులందూ కాదు!

అత్యుక్తులు, అతిశయోక్తులు, అబద్ధాలు, అసంబద్ధాలతో యీ కథలు అందంగా కల్పింప బడ్డాయ్!

జాతక కథల సారాంశ మేమంటే: "జీవం - అనబడే, దేహ రహిత వస్తు వొకటుంది! అది పుడ్తూ చస్తూ పుడుతూనే వుంటుంది!" అనే మూఢ విశ్వాసాన్ని చెప్పిందే మళ్ళీ మళ్ళీ చెప్పి నమ్మించటం!

ఈ అవతార కథ లన్నిట్లోనూ 'హీరో' బోధిసత్వుడే!

చదువరుల దృష్టికై సంగ్రహంగా కొన్ని కథ లాదరిస్తున్నా -

సు. బ్రా. కొన్ని అవతారాల కథల సంగ్రహం

1] గొప్ప కోతి (మహాకపి) జాతకం:- (1) ఈ కథలోని కోతి రాజుకు రాచనీతి నేర్పుతుంది!

* ఏ భాషలోనో వివరించలేదు! ద్విభాషి వున్నట్టు చెప్పలేదు!

2] గొప్ప కోతి (మహా కపి) జాతకం :- (2) ఈ కథలో కోతి గోతిలో పడిన బ్రాహ్మణి ఒడ్డుకులాగి రక్షిస్తుంది!

* దాని తాలూకు, ఏది పట్టుకుని బ్రాహ్మడు ఒద్దుకు యెక్కి ఉంటా డంటారు?

3] శరభ జాతకం:- ఈ కథలోని జింక, 60 మూరల గోతిలో పడిన రాజును పైకి తీస్తుంది! అతనిని మోస్తుంది! 5 పెద్ద సీతుల్ని బోది స్తుంది! ఆ సీతుల్ని ఇంద్రుడు విని 'డంగై 'పోతాడు!

* షరా _ మామూలే !

4] మాతృపోషక జాతకం:- ఈ కథ హిమాలయాల్లో ఐరావ తాలు (తెల్ల యేనుగులు) వున్నట్టూ, వాటికి మనుష్య భాష వచ్చునని తెలియ చేస్తుంది!

5] మత్స్య జాతకం:- ఈ కతలోని చాప వరుణ (వజ్జి) దేవుని మెప్పించి వాన కురిపిస్తుంది!

* బహుశా - ఈ జాతి చేప తాలూకు జాతకుడే, ఈమధ్య మద్రాసులో వరుణ దేవుని ప్రార్థించి, వర్షం కురిపించిన సంగీత పాటకుడు పైద్యనాధన్ కావచ్చా?

6] సింహళ అవధాన జాతకం:- ఈ కతలోని రాక్షసులు మను షుల్ని మింగుతారు! కత్తి చూపితే బెదురుతారు! యీ రాక్షసులు సింహళ పౌరులు!?

7] శిబి జాతకం:- ఇది ఇంద్రునికి (నిలువెల్ల యోనులతోపాటు) నూరు యోజనాల దూరం వరకు కనిపించే జ్ఞాన నేత్రా లున్నట్టు చెబు తోంది!

8] మిగ (మృగ), నిక్రోధ మిగ జాతకాలు :_ ఈ కథల్లోని జింకలు రాజులకు బుద్ధి గరపుతాయ్ _ రాణులకు వుపదేశాలు చేస్తాయ్!

9] ఛద్దంత జాతకం;- ఇందులోని యేనుగు 44 గజాల యెత్తు, 60 గజాల బారుది! దానికి 29 గజాల తొండం, 15 గజాల దంతం వుంది! మనుష్య భాష మాట్లాడుతుంది. సంకల్పించి రాకుమారునిగా పుడు తుంది!

10] మహాహంస జాతకం:- ఈ కథలోని హంస తోలుదికాదు బంగారుది; అది దండ కారణ్య చిత్రకూటంలో గాక హిమాలయంలోని చిత్రకూటంలో వుంటుంది! కాశీరాజుకి గురూపదేశం చేస్తుంది;

11] శిబి జాతకం:- (2) ఈ కతలో శిబి దాన గుణాన్ని పరీక్షిస్తానికి ఇంద్రుడు డేగ, నిప్పు పావురమై వస్తారు!

12] చాంపేయ జాతకం:- ఈ కతలో పేదవాడు పామౌతాడు! పాము పిల్లది వాయుమార్గం! పాము యువరాజు ఔతాడు! పాముపిల్ల (పాము) యువరాజును, పాముల లోకానికి తీసుకెళ్ళి, బండ్లమీద డబ్బు సంచులు వేసి పంపిస్తుంది!

13] మాంధాత జాతకం:- ఇందు మాంధాత అమ్మకుగాక అయ్య నెత్తిమీది కణితికి పుడతాడు! మాంధాత తండ్రికి 8,000 మంది పెళ్ళాలు! సుమేరు కొండలమీద, బంగారు కొండలమధ్య స్వర్గం వుందట! మాంధాత, ఆ స్వర్గంమీద దాడి చేస్తాడు; దేవేంద్రుడి కుర్చీమీద చెరి సగంగా కూర్చుంటారు; కుర్చీ మొత్తం కొట్టేయాలనే దురాశపుట్టి 'షాక్' కొట్టగా, అక్కణ్ణించి సరాసరి వొచ్చి తన వైశాలి నగరం తాటితోపులో నిరపాయంగా పడతాడు!

14) దశరథ జాతకం:- ఈ దశరథుని రాజధాని కాశీ! ఈ కతలో సీతారాములు ఒక్క తల్లి బిడ్డలు - తర్వాత పెళ్ళాం మొగుడు! ఇందులో సవతి తల్లి పోరు తప్ప, రావణుని పేరు లేదు! జడ్జిమెంటు తప్పు చెప్తే చెప్పులు (పాదుకలు) ఒక దానొకటి కొట్టుకునేవిట!

15) మహాజనక జాతకం:- ఈ కథలో మిథిలరాజు పోలజనకుడు! అతని అన్న అరిత్థ జనకుడు! అరిత్థ జనకుని కుమారుడు మహాజనకుడు గొప్ప పిల్లను సంధించి, పోలజనకుని పుత్రికైన "శైవాలి"ని (పెత్తండ్రి కూతుర్ని) తట్టికి బుట్టకి వరసేవిటి; పెళ్ళాడ్తాడు!

16) మహాపనమ జాతకం:- కాశీ రాజైన బ్రహ్మదత్తుని పుత్రుడు

పదుమ కుమారుడు (ఆపర సారంగధరుడు)! సవతి తల్లి నేరారోపణకు గురై, తండ్రి శిక్ష విధించగా, కొండమీదినుంచి క్రిందపడి చెక్కు చెదరకుండా జీవిస్తాడు - బౌద్ధమతం పుచ్చుకుంటాడు!

• బౌద్ధమత స్థాపకు డెవరు? బౌద్ధ మత మెప్పు డారంభం?

17) ఘట జాతకం:- ఈ కథలో నాయకి దేవకి కాదు. దేవగబ్భ (దేవగర్భ)! విన్ (దుష్టపాత్ర)లు కంస, ఉపకంసలు! దేవగబ్భ దంకు మొగుడు ఉప సాగరుడు! దేవగబ్భ కుమారుడు మేనమామలైన కంస, ఉప కంసలను చంపుతాడు!

18] ఖర జాతకం:- ఈ కత "గొప్పదాత అయిన కుండేలుకు గుర్తుగా ఇంద్రుడు - కొండ సారాన్ని పిండి చేసిన బొమ్మ" చంద్ర గోళంలోని నలుపని చెబుతుంది!

• ఎంత విగ్నానం?

19] సుతసోమ జాతకం:- ఈ కతలో, నిద్రిస్తున్న సుతసోము డనువాని కాళ్ళు కుడిచిన ఆడసింహం గర్భం దాల్చుతుంది, కంటుంది సోదాసుణ్ణి!

• సుదాసుణ్ణి ఆర్యరాజుగా భ్రుతిపేస్తాయ్ వేదాలు!

20) అడిరాంగార జాతకం:- ఈ కతలో, బిచ్చం వేయబోతున్న కాశీరాజు 'షరాబు'ను మారుడు (మన్మధుడు) ఆడ్డుకుని, 60 మూరల లోతు నిప్పుకుండన్ని సృష్టిస్తాడు! దాత (షరాబు) ఆ కుండంమీదగా నడవ బోతాడు! ఆ గుంట చల్లారుతుంది! ఆ గుంటలో నుంచి కమలం (పద్మం) పుట్టుకొచ్చి, ఆ షరాబు పాదాల్ని వాపేసుకుంటుంది! పదుమ (పద్మ) పాదుడు బోధిసత్వుడే!

21) మోర జాతకం:- ఈ కతలోని నెమలి బంగారుది! దాని నివాసం బంగారు పర్వతం! అది సూర్యుణ్ణి, అగ్గిదేవుని మంత్ర పూర్వకంగా స్తోత్రం చేస్తుంది! రాజును కాపాడుతుంది!

22) లోనక జాతకం:- ఈ కతలో బోధిసత్వుడు బ్రాహ్మడు। అతనికి 500 మంది బ్రాహ్మణ శిష్యులు! ఆయన కాశీ రాజుకు గురువు। పునర్జన్మల శిక్ష పొంది, మనిషిగా పుట్టి, దేవతల దీవికి వెళ్ళి, రాక్షసుల దీవికి చేరి, మేకగా మారి, రాక్షసిచే తన్నులు తిన్న-మిత్తవించక - అను వాని పునర్జన్మల రోగాన్ని పోగొడతాడు సదరు బో. సత్వుడు.

గమనిక:- వైదిక పురాణాల్లోని వసిష్ఠ (వసెత్థ), వ్యాస, కృష్ణ (కన్హ), శిబి, విదుర, ఋషిశృంగ వగైరా అనేక పాత్రల అవతారాలు కొద్ది మార్పులతో యీ బో. స. అవతారాల్లో వున్నయ్!

* ఏ కథకుల్ని ఏ కథకులు కాపీ కొట్టారంటారు। చెప్పాలి చ. కారుడు ।

సుమేధ బ్రాహ్మడి మరికొన్ని అవతార కథల మజా!

1) సెట్టి సేరు - లింగం సవాసేరు!

క్షుద్రసుత సోమజాతకం (525):- ఈ కతలో బో. స. క్షుద్రసుత సోముడు! రాజుకు 16,000 మంది రాణులు (కృష్ణునికంటె 108 మంది తక్కువ)! పెద్దరాణి చంద్ర(మతి)। 80,000 మంది మంత్రులు, 60,000 మంది బ్రహ్మలు। 16,000 మంది నర్తకిలు (డ్యాన్సర్లు)! ఇంకా పురోహితులూ, సేనాధిపతులూ మందీ మార్బలం।

* రాజ్జం (రాజ్యం)। - కుంభకర్ణుని గోచంత!

2) నాలుగుకాళ్ళ వడ్లబత్తుడు .

సన్దన (చందన) జాతకం (475):- ఈ కతలో బ్రాహ్మడి బండి చక్రాలకు యే కట్టి వుపయోగమో - యేరిక చెబుతుంది ఈ కింది పద్దెం ద్వారా కవిత్వం కిట్టి నేర్పిన నల్ల (కాల) సింహం।

"అశ్వకర్ణము. ఖరిద, సాలము లననుకూలము, లొక్క సన్దన
(చందన)
తరువు దారువు చక్రమునకై తగినదో సౌమ్యా" అంటూ !

3) పిత్ర హంతకుడు - అజాత శత్రువు!

అయ్యను చంపేసి, తనకు శత్రువు లనేవాళ్ళు లేకుండా చేసుకున్నందుకాబోలు అజాత శత్రుడను నామధేయం ధరించాడు.

సంకిచ్చ జాతకం (530):- ఈ కతలో బోధిసత్వుని అవతారమైన సంకిచ్చ అజాత శత్రువుకు గురువు! అజాత శత్రువు సుమేధ బ్రాహ్మణ బోధిసత్వుని 548 (551)వ అవతారమైన గౌతమ బుద్ధుని హయాంలో తన తండ్రి అయిన బింబిసారుని చంపినట్టే, యీ 530వ నంబరు అవతారంలో బ్రహ్మదత్తుడికి బ్రహ్మదత్తుడను పేర పుట్టి తండ్రి అయిన బ్రహ్మదత్తుని చంపేస్తాడు! అంతేకాదు, హరితమాత (239), ధుస (338), మూసిక [373] జాతకాల్లోనూ ఆతడు పిత్ర హంతకుడే! సదరు నేతిబీర అజాతశత్రుపట్ల బోధిసత్వుల బోధలు బూడిదలో పోసిన పన్నీరవుతూ వచ్చాయ్!

4) బుద్ధుడు దేవుడే కాదు దేవులకు గురుదేవుడు!

"బుద్ధుడు దేవుడున్నా డనలేదు, బుద్ధుడు దేవుడనబడలేదు, బౌద్ధులు చేవుడి పేరెత్తరు" అను తెలివిహీనులకు తెలివి కల్గిస్తాయి యీ క్రింది కథలు !

అంతేకాదు -

"దేవతలున్నారు - వారు ఆకాశమ్మీద నడుస్తుంటారు! అబద్ధాలు చెప్తారు! ఆ దేవతలకు బోధిసత్వులు గురుదేవులు" అనికూడా చెప్తున్నాయ్ యీ క్రింది కతలు!

1] మహాధమ్మపాల జాతకం (447) -

ఈ కతలో శుద్ధోదనుని వద్దకు దేవత వచ్చి, ఆకాశాన నిలిచి,

"నీ కుమారుడు (గౌతమ బుద్ధుడు) యోగం పడుతూ చనిపోయాడు" అని చెప్తాడు! కాగా, ఉద్దోదనుడు ఆ దేవుడి మాట యీటా - అని గ్రహించు తాడు!

2) మహామఙ్గల జాతకం [453] -

ఈ కతలో బో. స. తాను "దేవతలకు, మనుషులకు మఙ్గలాన్ని గురించిన సందేహాన్ని తీర్చి గురుదేవు డైనట్టు చెప్పుకుంటాడు!

3] మహాపదుమ జాతకం [472] -

ఈ కతలో తథాగతుడు [బో. స.] తాను తొట్టతొలిగా బుద్ధి మంతుడు (బుద్ధుడు = బుద్ధి పొందినవాడు) అయినప్పుడు "ఆర్య భూముల్లో (ఆర్యావర్తంలో) దేవ, మానవ శిష్యులు చాలామంది తనకు లభించినట్టు చెప్పుకుంటాడు!

5) సవాకోటి బుద్ధుల్లో గౌతమ బుద్ధ (పాత్ర) వహాటి :

"బుద్ధులు అనేకులు - బుద్ధత్వం అనేది బౌద్ధపార్టీ వాళ్ళకు చివరి జన్మలో పుట్టే చావు తెలివి: యీ చివరి జన్మతో బౌద్ధులు యిహ పుట్టటం-గిట్టటం వుండదు! పేలిపోయి సర్వనాశనం (నిశ్శేషం) అవుతారు! ఆ స్థితిని వారు "నిర్వాణం" అంటారు. (కాని, వాస్తవానికి యే బౌద్ధుని మృత దేహం తగలబెట్టకుండా కనీసం బూడిద కూడా కాదు; కాగా, పేలి పోవటానికి (నిర్వాణానికి) గుమతు లేవిటో ఆ బౌద్ధులే చెప్పాలి!

అవతారాల్లో ఆది నుంచి అంతంవరకు బౌద్ధులు వుపయోగించుకునే సాధారణపు పేరు బోధిసత్వుడు (బో. స. = రావి/మట్టిచెట్టు సత్తువ నిచ్చినవాడు) :

మన - ప్రస్తుత హీరో (కథానాయకుడు) ఐన గౌతమ బుద్ధుడు బౌద్ధుల కవిలె కట్టల ప్రకారం "అంకెల్లో వేయటానికి సాధ్యంకాని అనేక

వేల సంవత్సరాలకు పూర్వం" తుషిత స్వర్గ కాపరస్తుడైన "సుమేధుడు" అను బ్రాహ్మణుని 547/551వ అవతారాలలో చివరి శాల్తీ!

సదరు సుమేధుడు దేవ, ముని, ద్విజ, రాజ, వైశ్య, శూద్ర, బిడాలక, పశు, మ్లేచ్ఛ, చండాల, మానవ, గౌడ, ద్రావిడ, విశ్వ, నాయీ బ్రాహ్మల్లో యే బ్రాహ్మడో, ఆతని శాల్తీ తయారీ - ఆరంభమూ మూల మేదో, అతను యే ఘనకార్యంచేసి, బౌద్ధుల స్వర్గంలో పౌరసత్వం సంపాదించుకున్నాడో, ఆ వివరాలు యే బుద్ధకవీ చెప్పాడుకాడు! కాగా, అక్కడో "తిరకాసు" యేడ్చింది! అసితముని జోస్యం ప్రకారం అతగాని పేరు సుమేధుడు కాడు, ప్రభాపాలుడు! ఈ తిరకాసు కారణంగానే నేను "బో. స. (బోధిసత్వుడు) అను పేరుతో రాస్తున్నా:

బో. స. లు అనేకమంది - అనేందుకు సాక్ష్యం జాతక కథలనుంచే యిస్తున్నా -

1] దస బ్రాహ్మణ జాతక కథ (495) -

ఈ కతలో బో. స. అవతారం "విదురుడు"! ఆయన ఇంద్రప్రస్థం పాలిస్తున్న యుధిష్ఠిర గోత్రీకుడైన కురురాజుకు మంత్రిట!

ఈ విదురుడు - హిమాలయాల్లోని నందమూల పర్వతాన వుంటున్న 500 మంది బుద్ధుల్ని తలచుకుని, "ఇంద్రప్రస్థం నుంచి" మంత్రించి (మంత్రి కదా:) 8 గుప్పిళ్ళ సంపంగి పువ్వుల్ని విసిరి వేయిస్తాడు! సదరు పుష్పాలు, సదరు మంత్రిగారి మంత్ర తంత్ర యంత్ర ప్రభావంతో పోయి పోయి నందమూల పర్వత శిఖరాగ్రాన వున్న 500 మంది బో. స. ల మీదా వాల్తాయ్! వారు - ఆ పువ్వులు ఇంద్రప్రస్థం నుంచి విదురా మాత్యులవారు తమ కంద చేసిన మంత్రోక్త విందు ఆహ్వానంగా దివ్యజ్ఞానంతో, దివ్యదృష్టితో వాసన పట్టేస్తారు! ఆ మర్నాడు దివ్య శక్తితో పక్షుల్లా యెగిరి ఆకాశ మార్గాన ప్రయాణంచేసి, ఇంద్రప్రస్థంలో విదురిని యింట వాల్తారు! స్వాగతాలు సన్మానాలు దరిమిలా షడ్రసోపేత

భోజనాలు చేస్తారు! తిరిగి యెవరి బిచ్చపు బొచ్చె వారు తీసుకుని యెగిరి ఆకాశ మార్గాన నందమూల పర్వతం కొన కొమ్మున వున్న తమ యథా స్థానాల్లో దిగేస్తారు!

ఈ విధంగా యీ కత - అనేకమంది బుద్ధులు అనేకాక ప్రతి బౌద్ధ పార్టీ వృద్ధుడూ, బుద్ధుడు బోధిసత్వుడు అని పిలవబడే వాడని కూడా సూచిస్తోంది; ఇందుకు ఉదాహరణలు జాతక కథల్లోని కొత్త (వర్తమాన) పాత (అతీత) కతల్లో కోకొల్లలుగా లభిస్తాయ్!

"దేవుళ్ళకు ఆలయాలు, పితృదేవుళ్ళ (శవాల)కు సమాధులు నిర్మించటం గౌతమ బుద్ధునితోనే ప్రారంభం" అనటం తప్పు; క్రీ. పూ. 6వ శతాబ్దానికి కొన్ని వందల యేండ్లకు మున్నే యీ నిర్మాణాలు ఆరంభమైనాయ్!

"అర్చకస్య ప్రభావేన శిలా భవతి శంకరః" అన్నట్టు, యాకోబు రాయిని దేవుని మందిరాన్ని (బేతేలుని) చేశాడు (ఆదికాండ 28.18-22)! లాబాను, అతని అల్లుడు యాకోబు సాక్షి స్తూపం (Heap = యగర్ శాహ దూతా/గలేదు) నిర్మించారు. (ఆది 31.46-47)! మోషేకి సమాధి (Buried) కట్టారు. (ద్వితీయోపదేశ కాండ 34. 6-7); స్మారక శిలా నిర్మాణాలు చేశారు! (యెహోషువ 4.7-9)! సమూయేలును సమాధి చేశారు _ (1 సమూయేలు 25.1)! దావీదుకు సమాధి కట్టారు- (1 రాజులు 2.10)! శరీరావశేషాల (వెంట్రుకల)తో సమాధుల నిర్మాణం సాగింది - (1 రాజు. 2.6,10)! సొలోమోనుకు సమాధి కట్టారు - (1 రాజులు 11.43); సోలోమోను దేవుని [యెహోవా] పేర మందిరమే (యెరూషలేములో) కట్టించాడు - (1 రాజులు 5.5; 8.19-20; 8.29): కాగా, ఈజిప్టులో మృతుల (శవాల)కు పెద్ద కొండలే (పిరమిడ్లు) నిర్మించారు!

మృతుల శవాలమీదగాని, శరీరావశేషాల మీదగాని, వారి పేరుతో గాని కట్టడాలు కట్టించటం యీనాటి వరకు వస్తున్న సాంప్రదాయమే;

కాగా, "ప్రత్యేక బుద్ధులకు, అర్హాతులకు, రాజులకు ప్రత్యేక స్తూపాలు నిర్మించండి" - అని మహాపరి నిర్వాణ సూక్తమూ, స్తూపాలు (1) శారీరకం (2) పారిభోగికం (3) ఐచ్ఛికం - అను మూడు రకాలని కలింగ బోధి జాతకం [479] చెపుతున్నాయ్!

కాగా, అవి - బోధిసత్వులవో, బోడి వాళ్ళ [స్వాములవో] చెప్పలేం - వాల్మీకి రామాయణంలో కూడా (ముఖ్యంగా సుందరకాండలో) లంకలో చైత్యాలు వున్నట్లు ప్రస్తావించటం జరిగింది!

అందుచేత ప్రతి స్తూపమూ, బుద్ధ నిదంతోవున్న ప్రతి శాసనమూ గౌ. బుద్ధునిదే అనటం బుద్ధోన్మాదం అవుతుంది!

ఉదాహరణకు :-

[1] పిప్రవా శాసనం:- నేపాలులో "పిప్రవా" వద్ద మాగధీ [బ్రాహ్మీ] లిపిలో "ఇయం సలిల నిధానే బుధ స భగవతే సకియానాం సుకుతి భటినాం సభగిని కనం సపుత దలనం [ఈ అవశేషాలు బుద్ధ భగవానుని అన్నదమ్ములు, సోదరీ సహితులు, దారా పుత్రాదులు, అయిన శాక్యులవి) అను శాసనం వుండట!

ఆలోచించండి -

(1) బుద్ధుడు నిర్వాణం పొందాడు - అనే కాలంలో మన దేశంలో లిపిలేదు! (2) ఆ శాసనం-ఆ అవశేషాలు బుద్ధ భగవానుని సంబంధులైన శాక్యులవి - అని చెబుతోంది! (3) అది బుద్ధునివే అని అనటానికి గౌతమ బుద్ధునికి అన్నదమ్ములూ, అక్కా చెల్లెళ్ళూ వున్నారా? (4) ఆ శాసనం బుద్ధుణ్ణి మనిషిగా గాక భగవానునిగా గురించిన కాలంలో వేసిన శాసనం! (5) 'బుద్ధ' పదం, 'బోధిసత్వ' పదం బుద్ధ మతస్థుల సహజ బిరుదమే తప్ప ఒక్క గౌతమ బుద్ధుని "గోత్ర" నామం కాదు!

(2) నాగార్జున పర్వత శాసనం:- నాగార్జున కొండపై ఒక స్తూపం మీద "సమ్య సంబుద్ధ సధాతువ పరిగహీతస అమ్మా చేతియ (బుద్ధుని

శరీరావశేషాలు సంగ్రహించి నిర్మించిన చైత్యం) అని ఒక శాసనం వుందట :

దీన్నిబట్టి ఆలోచిస్తే ఆస్తికులు - కాశీనుంచి ఒక బుడ్డి చెంబు గంగా జలం తెచ్చి, అవి ఒక గంగాళం నీటిలో కల్పి, అవన్ని పవిత్ర గంగోదకం గానే భావించి తలా పుడిసెడు పుచ్చుకుంటుంటారు! బద్రాచలంలో వుష్ణ గుండాల్లోని నీరు ఒక చెంబెడు తీసుకుని, ఒక బిందె నీటిలో కల్పుకుని భక్తులు స్నానం చేస్తారు; మా నాన్నగారు ఒక గోచెడు విభూది మంత్రించి యిచ్చి, కావలసినంత విభూది పొడిలో యీ మంత్రించిన చిటికంత విభూది కల్పుకుని వాడుకోమనేవారు!

అలానే. బుద్ధుని శరీరావశేషాలు [ఏముకలు, బూడిద] అని చెప్పి, వానిలో అవసరానికి సరిపడ కల్తీ చేస్తూ, అవి దేశమంతా వ్యాపించేలా స్తూపాలు నిర్మింప చేయటం యేనాడో బుద్ధ పార్టీ వారు ఈ దేశంలో సాగించిన తంత్రంలా తోస్తోంది. ఒక ప్రక్క "బుద్ధునిది ధర్మకాయం (ఆది యే పదార్థంతో తయారో;) అపెగింజంత శరీరావశేషం కూడా లభించటం అసంభవం" అంటూ, మరో ప్రక్క "7 స్తూపాల అవశేషాలు వెలికితీసి 84,000 స్తూపాలకు పంపిణీ చేశాడు" అనటం పరస్పర విరుద్ధం కాదా ?

అయ్యా! సదరు శాసనాల్లో సిద్ధార్థ, సర్వార్థసిద్ధ, గౌతమబుద్ధ - అని నిర్ద్వంద్వంగా లేకుండా బుధ సభగవతే, సంబుద్ధ - అను సాధారణ నామాలు యెందుకు వాడినట్లు; సందేహంలో పెట్టేసి, మన ప్రాణాలు తోడేయటానికా;

"అదుగో పులి - అంటే, ఇదుగో తోక" అనటం తేలిక! కాగా, ఏదీ చూపు అంటే వెధవ మొహం వేయాల్సొస్తుంది! అంతే!

ఆలోకుడట! ఆయన్నాటికి యీ దేశంలో యేడు దిబ్బలు [స్తూపాలు] మాత్రమే వున్నవట! ఆయన ఆ దిబ్బల్ని తవ్వించాడట

(అందుకు బౌద్ధులు అంగీకరించారట?)ఁ అందున్న బుద్ధుని బూడిదనీ యెముకల్నీ 84.000 వాటాలువేసి వాటిమీద యీ దేశంలో 84.000 దిబ్బలు [స్తూపాలు] నిర్మింప చేశాడటఁ (ఈ నంబరులో వున్న విశేష మేమట?) !

ఈ "సమాచారం" ఏ శాసనంలో వుందటఁ

సత్యం వదత! ధర్మం చెరటఁ

"వారిజాక్షులందు, వై వాహికములందు,
ప్రాణ. విత్త, మానభంగమందు,
చకిత గోకుల, ఆగ్ర జన్మరక్షణమందు
బొంకవచ్చు అఘము పొందదధిప !"

అను అవకాశ నీతిని బౌద్ధులనుంచే నేర్చుకున్నాడా? ఆచార్య శుక్రుడు ?

అశోకుడు తవ్వించిన ఆ 7 దిబ్బలు [స్తూపాలు] యెక్కడెక్కడి వట? అవి గౌతమ బుద్ధునివే ననటానికి ఆధారాలేవిటట? సదరు స్తూపాల సమాచారం అయన ప్రియ శిష్యులు త్రిపిటకాల్లో యే మారు మూలనైనా యెక్కించారటా? వకటి కాదు, వంద కాదు, 84.000 దిబ్బలు - అవి యే విదేశీ యాత్రికుని కంటికో, గ్రంటానికో తగలకుండా అశోకుడు వాటిని యే భోషాణంలో దాచాడట? ట? ట? టటట?

అబద్ధాలకు ఆనవాళ్ళుంటాయా?

క్రైస్తవులకు విగ్రహారాధన విరుద్ధం! కాగా, మరియమ్మ బొమ్మకు మందిరాలు కట్టి తిరునాళ్ళు చేస్తున్నారు! ఏసుక్రీస్తును కొరత వేసిన "సిలువ" కొయ్యంటూ, ఆయన రక్తం చిందిన బట్టంటూ మ్యూజియాల్లో పెట్టి పూజిస్తున్నారు ?

ఇస్లాంకు విగ్రహా రాధనంపే మహామంట! కాగా, మహమ్మదు గారి దౌహిత్రులవంటూ (పీరులను) కల్పించి వుత్సవాలు చేస్తున్నారు!

గోరీలు - ఉరుసులు సరేసరి! మహమ్మదుగారి వెంట్రుక [బాల్]కు మంది రాలుకట్టి పవిత్ర దర్శనాలు చేసుకుంటున్నారు!

ఇహ! 'ఏకో నారాయణో హరిః' అను హిందూ వైదికుల చాదస్తం చెప్పే పనేలేదు! 33,00 00 000 దేవతలు, వాళ్ళ చాలక చెట్లు, చేమ, పశు, పక్ష్యాదుల్లో కూడా దైవత్వం కల్పించుకుని దండాలు పెట్టలేక చస్తున్నారు!

బౌద్ధుల పార్సు :-

ఈ దేశంలో క్రీ. పూ. 5వ శతాబ్దం నాటికి విగ్రహాల తతంగం లేదు; ఆ లోటు లేకుండా అమాయక ప్రజానీకాన్ని నమ్మించటానికి ఆ శతాబ్దంలో గౌతమ బుద్ధుడు పుట్టినట్టుందనటానికి ఘనమైన సాక్ష్యం కావాలి! దేవుణ్ణి బుద్ధుడు వొప్పుకోలేదట! దేవుళ్ళేడట బౌద్ధులకు! "బుద్ధుడిది ధర్మకాయం _ ఆయన బూదద ఆవగింజంత కూడా లభించదు" అన్నవాళ్ళు, ఆవన్నీ "ధూ ధూ బొద్దుపాలు" అనుకొని, ఆయన్నే [బుద్ధ] భగవానుని చేశారు! ఆయన బూడిదా యెముకలమీద దిబ్బలు [స్తూపాలు] కట్టామని చెప్పుకుంటున్నారు; ఆయన ఆపాద మస్తకం పేలిపోయాడు - నిర్వాణం [సర్వనాశనం] అయినాడు అని చెప్పుకుంటూనే "బుద్ధం శరణం గచ్ఛామి" అంటున్నారు;

ఎందుకీ తంటాలూ; తాకట్లూ;
"ఉదర నిమిత్తం బహుకృత వేషమ్"
"కోటి విద్యలు పొట్ట కూటి కొరకే!"

మతం మాంచి లాభసాటి వ్యాపారం! ఆది భుద్ధ సోమరిపోతులకు అనువాయితీగా వస్తున్న వెధవారం!

అందుకు మేము అతీతులం కామన్నట్టుగా ప్రతి దిబ్బలోని పురా వస్తు విశేషాల్ని గౌతమ బుద్ధుని ఖాతా కెక్కిస్తున్నారే తప్ప, బుద్ధవదం గౌతమ బుద్ధుని గుత్తేమీకాదు; సవాకోటి బుద్ధుల్లో గౌతమబుద్ధ (పాత్ర) వహాటి;

బోధి సైతాన్ - దేవదత్తుడు!

సుమేధ బోధిసత్వుని 548 - 551వ అవతారంలో దేవదత్తుడు సదరు అవతారికి పినతండ్రి కొడుకు; కాగా, అతని ఆది [మూల విరాట్] కారణం సృష్టించ వలసిన ఆవశ్యత నుంచి వారు తప్పుకున్నారు!

పైడికానికి మాయ, బైబిలుకు సాతాన్, ఇస్లాంకు సైతాన్ లేకుంటే కథ కంచికి పోయేది; విలన్ (దుష్టపాత్ర) లేకుంటే హీరో (కథానాయకుడు) వీరత్వం వెలిగించే అవకాశ మేదీ? ఆది గుర్తించిన బౌద్ధ సాహిత్యకారులు దేవదత్తుని పాత్ర కల్పించి దించారు రంగంమీదికి, బోధిసత్వులకు ఒక సైతాన్‌గా పోషించారు దేవదత్త పాత్రను!

క్రైస్తవుల సాతాన్ క్రీస్తుని 40 రోజులపాటే యేడిపించి నానా వెతలు పెట్టినట్టు మత్తయి 4.1-11; మార్కు 1.12-13 వల్ల వెల్లడవు తోంది! కాగా, బోధి సైతాన్ (దేవదత్తుడు) బోధిసత్వుని దాదాపు 43 అపతారాలపాటు నానా తిప్పలు పెట్టినట్టు సుమేధ బో. స. అవతార కథలు చెపుతున్నయ్!

క్రైస్తవుల సాతాన్ ఒక్కసారి మాత్రమే నరకంలో పడి నామావ శేషంగా నశిస్తాడు! వీడి దుంప గంపకెత్త బోధిసైతాన్ (దేవదత్తుడు) బౌద్ధుల నరకం (అవీచీ)లో పడడం, రెండో వాడికి - ముఖ్యంగా సదరు అవతారాల కథా రచయితలకు తెలవకుండా వెలపలకు వస్తాడు! వచ్చేసి, బోధిసత్వుడు యెక్కడ యే అవతార మెత్తిండీ యెలా పసిపట్టేస్తాడో; అక్కడ ఆ పరిసరాల్లో యే యెల్లాయకో, పుల్లాయకో, ఇంచుమించు - బో. స. కు సరిజోడుగా పుడతాడు _ బో, స. భరతం పట్టిస్తాడు!

ఇందువల్ల - బౌద్ధుల పరలోకం పకడ్బందీ లేనిదనీ, అవీచీ నరకం పాలన అసమర్థులు చేస్తున్నారనీ, బౌద్ధుల జన్మ పరంపరల బాధ్యత. బౌద్ధులదే తప్ప - బోధిసత్వులదీ కాదు, వాళ్ళని పుట్టించిన వాళ్ళదీ కాదని _ తెలుస్తున్నది! ఈ ధర్మ సందేహాల్ని ఏ చరిత్రకారుడు తీర్చ గలడు ?

అన్నట్టు మరిచా - మాయల్లో చాలా వెరైటీ లున్నాయ్! వైదిక మాయ, వైష్ణవ మాయ, హరి మాయ, గిరి మాయ, కృష్ణ మాయ, కృష్ణక్క (యశోద కూతురు) మాయ - ఇలా ఎన్నో వున్నాయ్। కాగా, ఇపు ఒకసారి పట్టుకుని, ఆ బాధ్యత కర్మకు పురమాయిస్తాయ్! అక్కణ్ణించి ఆ కర్మ చచ్చినా విడవకుండా ఆ శాస్త్రీని జన్మ జన్మల వేధిస్తుంటుంది! కాగా, అద్వైతం మాయ వుందే - అది మా దొడ్డది - బ్రహ్మను పట్టుకొని యీ ప్రపంచకాన్ని కల్పించిందట!

కాగా, ఇక్కడ మనం బో.స. అవతార కథల్లోని బో. స. సైతాన్ శక్తి సామర్థ్యాలు పరిశీలిద్దాం–

1) ధమ్మ జాతకం (457) :- ఈ కతలో బోధి సైతాన్ (దేవదత్తుడు) బో.స.తో విరోధించి, రసాతలం (అదెక్కడుందో ?) పాలయినాడు! అంతకుముందు ధర్మచక్రాన్ని కొట్టి, అవీచీ నరకంలో పడ్డాడు ! యీ కథా కాలంలో 'జిన'చక్రాన్ని కొట్టి అట్టడుగున అంటుకున్నాడు!

[ఈ కతలోని 'జినచక్ర' ప్రస్తి జైన బౌద్ధ యేకత్వ నిదర్శనం।]

2) సముద్ద జాతకం (466) :- ఈ కతలో బోధి సైతాన్-భూమి పగిలి విచ్చగా, 500 మందీ మార్బలంతో అవీచీ నరకంలో పడతాడు!

3) పండర జాతకం (518) :- ఈ కతలో బోధి సైతాన్ పేరు కరంజియ [బిడ్డి-యెవిటరు కారండోయ్)!

అతను కారణాంతరాలవల్ల కట్టుబట్టలు పోగొట్టుకుంటాడు! చూచిన వాళ్ళు ఆయనను "దిగంబర జైనుడు" అనుకుని భ్రష్టూష చేస్తారు! అతనికి గద్ద (గరుడుడు), పాముల(నాగ)రాజు ఘరానా శిష్యులు! గురువు-పాముల జీవరహస్యాన్ని పాముల రాజువద్ద తెలుసుకుని, ఆ రహస్యాన్ని గద్ద శిష్యునికి చెప్పి వాగ్దానభంగం చేస్తాడు ! శిష్యులిద్దరూ గురువు చేసిన ద్రోహాన్ని కలబలుక్కుంటారు। గురువుగారిని గద్దశిష్యుడు -

"నిర్దోషియగువాని నీవు ద్వేషించి,
కొండెముల్ జెప్పిన కూళవుదుష్ట!
జినుడ! వ సత్య వజ్ర ప్రభావమున
యేడుగా నీ తల యెరియునుగాక"

అని పద్యంతో శపించగానే గురువుగారి తల భగ్నన 7 ముక్కలవుతుంది! ఆ తలలేని అతను అవీచీ నరకంలో పడతాడు (అతడే దేవదత్తుడు)!

[ఈ కత—క్రీ శ. 1వ శతాబ్ది జైన-బౌద్ధాల సిగపట్లనాటి రచన! కాగా, త్రిపిటకాలలోని యీ కత త్రిపిటకాల రచన కాలాన్నికూడా తెలియ చేస్తోంది!]

ఇలా-ఒకసారా, రెండుసార్లా, అనేకసార్లు—
పడటం, లేవటం, బో. స, భరతం పట్టించటం, అతనికి సరదా! నామాటకాదు! ఈ క్రింది జాతకకతలు చదవండి మీకే తెలుస్తుంది!

4) 72 సీలవ నాగరాజ, (5) 73 సచ్ఛంకిర, (6) 113 సిగాల, (7) 122 దుమ్మేద, (8) 131 అసంపదాన, (9) 143 విరోచన, (10) 160 విసీలక, (11) 174 దూభియమక్కటి, (12) 194 మణిచోర, (13) 204 పీరక, (14) 206 కురుంగ, (15) 208 సుంసుమార, (16) 210 కందగళక, (17) 220 ధమ్మద్ధ, (18) 221 కాసావ, (19) 222 చూలనందియ, (20) 224 కుంభీల, (21) 231 ఉపాహన, (22) 240 మహాపింగళ, (23) 241 సబ్బదార, (24) 243 గుత్తిల, (25) 308 జవసకుణ, (26) 326 కక్కారు, (27) 329 కాలబాహు, (28) 335 జంబుక, (29) 342 వానర, (30) 357 లటుకిక, (31) 359 ఖుద్రధమ్మ పాల, (32) 362 సాలియ, (33) 416 పరంతప, (34) 422 చేతియ, (35) 438 తిత్తిర, (36) 445 నిగ్రోధ, (37) 448 కుక్కుట, (38) 474 అంబ, (39) 482 రురు, (40) 503 సత్తిగుంబ, (41) 505

సోమనస్స, (42) 516 మహాకవి జాతక కథలు ! వీటన్నిటా దేవదత్తుడు 'విలన్' !

స్త్రీలపట్ల బుద్ధుల సిల్లీ బూతులు

స్త్రీల విషయంలో బుద్ధ మతస్థులకున్న చెడ్డ అభిప్రాయాలు జాతక కథల్లో మహా చండాలంగా స్పష్టపడ్డాయ్!

చదువరుల సౌకర్యార్థం, క్లుప్తంగా వివరాలిస్తున్నా !

1] కండిన జాతకం [13] :-

"కామ బాణమ్ముచే గాటమ్ముగాను,
విద్దుడౌ పురుషుండు క్షుద్ధ నీచుండు !
చాన లెవ్వారిని శాసించుచుండు,
ఆ జనపథములు అధిక నీచములు!
స్త్రీల కెవ్వారు వశీభూతులగుదు—
రా ప్రాణులెల్లరు అతి తుచ్ఛజనులు !

అంటుంది:

[ఈ బుద్ధ భగవాన్ గీత నీతి రీత్యా యిప్పుడు (1983) ఇందిరా గాంధి యేలుబడిలో వున్న మనం యెవరమో చెప్పాలి బు. చ. కారులు !]

2] మునిక జాతకం [30] :-

"ఎదిగి యింట వున్న కుమార్తె తండ్రి ప్రాణానికి ఎసరు" అనేది యీ కథ సారాంశం !

ఉదంచని, చూలనారద జాతక కథలూ యీ మచ్చువే:

3] మచ్ఛ జాతకం [34] :- పాతపెళ్ళాం ప్రాణాపాయమట !

4] అసాతమంత జాతకం [61] :- ఆడదానికి భస్తున్నా సంభోగ

కాంక్ష చావదట! అందుకు అడ్డమనుకుంటే కొడుకును కూడా హత్య చేస్తుందట!

120 ఏండ్ల ముసిలిమ్మ ! ఆమె బోధిసత్వుని తల్లి ! ఆవిడ బోధిసత్వుని శిష్యునితో పొందుకోరుతుంది! ఆమెకు కళ్ళు కన్పించవు. ఒంట్లో ఓపికలేదు. కొడుకు అడ్డం, కొడుకును చంపేస్తేగాని తనకోరిక నెరవేరదు. కత్తి తీసుకుంటుంది-గోడను ఆధారం చేసుకుంటూ, కొడుకు మందానికి కట్టిన దారం సహాయంతో దారి వెతుక్కుంటూ కుమారుని మంచంవద్దకు వెళ్ళుతుంది! మంచంపై దుప్పటిని చూచి, అది నిద్రిస్తున్న తన కుమారుడనుకుంటుంది! కత్తితో పొడుస్తుంది-దుప్పటి క్రిందవున్న అరటి బోదెలో కత్తి దిగుతుంది! "అమ్మా! యేవిటిది?" అంటాడు కుమారుడైన బోధిసత్వుడు! అంతే- అక్కడే కూలబడి చస్తుంది ముసిలిమ్మ! ఇదీ -ఈ కథ సారం !

5] తక్కజాతకం [63] :- ఈ కథ స్త్రీలు కృతఘ్నులని చెబుతుంది !

6] బాహియ జాతకం [108] :- ఒక పల్లెపిల్ల, బట్టపైకి తీసుకోకుండా ఒంగి ఒంపేలు పోసుకుంటుంది ! అది కాశీరాజైన బ్రహ్మదత్తుడు చూస్తాడు! ఆవిడ అభిమానానికి ముచ్చట పడతాడు ; పెళ్ళాడి ఆవిణ్ణి పెద్ద రాణిని చేస్తాడు !

7] బంధనమోక్ష జాతకం [120] :- స్త్రీలు అతి కాముకులట ! ఈ కథలో నాయకి పురోహితుని వరించి తిరస్కరింపబడి, చిత్రాంగిలా ఆతనిపై-అతను తనను చెరచినట్లు రాజు [భర్త]కు చెబుతుంది !

8] కోసియ జాతకం [130] :- ఒక బ్రాహ్మణ స్త్రీ. ఆవిడ పగలు రోగిలా నటిస్తుంది రాత్రి విటులతో రతిక్రీడ సాగిస్తుంది !

9] రాధ జాతకం [145/198] :- ఈ రెండూ వకేతరహా కథలు! ఈ కథల్లో నాయకి బ్రాహ్మణ స్త్రీ, వచ్చి వ్యభిచారిణి !

10] చుల్లపదుమ జాతకం [193] :- చుల్లపదుమ [బోధిసత్వుడు] బ్రహ్మదత్తుని పెద్దకొడుకు; తండ్రి మాటమీద 7 గురు కొడుకులూ పెళ్ళాలతో వనవాసానికి వెళ్తారు! రోజూ వకరి పెళ్ళాన్ని చంపి 7 ముక్కలు చేసుకుని [పెళ్ళాలకు పెట్టకుండా] తింటారు! చుల్లపదుమడు ప్రతి దినం దాచిన 1/2 ముక్కను 7 వ నాడు తన తమ్ములకు యిచ్చి పెళ్ళాన్ని రక్షించుకుంటాడు! ఆ పెళ్ళాం మొండి చేతులవాణ్ణి మరుగుతుంది! మొగుణ్ణి కొండమీదినుండి తోసేస్తుంది! చివరికి ఆవిడ తనను మాత్రం [మరొకణ్ణి మరిగి] చంపుతుందేమోనని, భావించి ఆ మొండిచేతులవాడు కూడా ఆవిణ్ణి వొదిలేస్తాడు!

11] వాలాహస్స (196):- యక్షస్త్రీలు విటులతో రమించి, కొత్త విటులు లభించగనే పాత విటుల్ని చంపి తింటుంటారు (అప్పుడు బోధిసత్త్వుడిది ఆకాశంమీద నడిచే తెల్ల గుఱ్ఱపు జన్మ)!

12] గాహపతి జాతకం [199]:- బోధిసత్వుని పెళ్లాం - గ్రామభోజకుడు రంకు మగడు!

13] ఉచ్ఛిట్టభత్త జాతకం [212]:- బ్రాహ్మణ స్త్రీ - జారిణి;

14) గ్రామణీ చండిక జాతకం (257):- గర్భం స్రవించేలా తన్నిన నేరానిక ఆ స్త్రీకి గర్భం కల్గించు; తండ్రిని చంపిన నేరానికి ఆతని తల్లికి మగడై అతనికి తండ్రిలేని లోటు తీర్చు అని గ్రామపెద్ద జడ్జిమెంటు చెప్తాడు!

15) ముదుపాణి జాతకం:- (262):- కూతురు చేయి తండ్రి పట్టుకుని వుంటాడు! కాగా, ఆ కూతురు ఆ తండ్రికి తెలీకుండా విటునితో క్రీడిస్తుంది!

16) చుల్లపలోభన జాతకం (263):- స్త్రీలు జితేంద్రియులను కూడా చిత్తుచేసి చెడగొడ్తారు - అని యీ కథ సారం!

17) సుజాత జాతకం (269):- పెళ్ళాలు 7 రకాలట; వధక;

చోరక, మొనగత్తె - ఈ ముగ్గురూ నరకానికి వెళ్తారట! మాత (తల్లి), భగిని (చెల్లి), సఖి (మిత్రురాలు), దాసి (పొత్తు) - ఈ నలుగురూ స్వర్గానికి వెళ్తారట!

• ఈ 7 గురూ మగవానికి పెళ్ళాలా!

18) క్షుద్ర ధనుగ్గహ జాతకం (374):- ఒకామె దొంగల నాయకుని మోహిస్తుంది! దొంగను చంపటానికి కత్తి నిమ్మని అడిగిన భర్తకు కత్తిని యివ్వాక, దొంగ చేతికి కత్తిచ్చి భర్తను చంపిస్తుంది! ఆ దొంగ - తనను కూడా ఆవిడ యిలాగే చంపిస్తుందేమోనని భయపడి, ఆవిణ్ణి వొదిలి లేచిపోతాడు ఆ దొంగవాడు!

19) కుక్కుట జాతకం (383):- ఆడవాళ్ళు టక్కరివాళ్ళు, మోసగిస్తారు, మగవాళ్ళని నాశం చేస్తారు - అనేది ఈ కథ నీతి.

20-21) ఖరపుత్త జాతకం (386): దసణ్ణ జాతకం (401) :- స్త్రీలు అనర్థాలకు ఆటపట్టు - యిదీ యీ కథల సారం,

22) ఉమ్మగ్గ జాతకం (402):- ముసలి బ్రాహ్మడు, పడుచు భార్య, యువకుడు విటుడు! స్త్రీలకు నగా నట్రా సంతానం సంభోగం యెన్ని వున్నా సంతృప్తి వుండదు - అనేది యీ కథ పరమార్థం!

23) అట్ఠాన జాతకం (425):- ఆ రంకులాడికి రోజూ 1000 నాణ్యాలదేటు, ఏ రోజు ఆ విటుడు ఆ వెయ్యి నాణేలూ తేకుంపే ఆ రోజు అతనికి చేట!

24) హారిత జాతకం (431):- బోధిసత్వుడు యోగిగా పుడతాడు, ఆయనది ఆకాశమార్గం, రాణిగారి చీర గాలికి తొలగుతుంది. యోగిగారు చూచి నిగ్రహించుకోలేక ఆమె పైనబడి భోగిస్తాడు. ఇంకేం - రాజీపడి యిద్దరూ రోజూ గ్రంథం సాగిస్తారు! రాజుగారు నిజం చెప్పమని నిగ్గదీస్తాడు! అప్పుడు యోగి "మేం చంపుతాం, దొంగతనం చేస్తాం, తాగుతాం, వ్యభిచరిస్తాం _ కాని, అబద్ధం మాత్రం ఆడం" అంటూ

సేరాన్ని వొప్పుకుంటాడు అపర హరిశ్చంద్రుని పోజులో సవరు బుద్ధుడు [బోధిసత్వుడు] !

25) సముగ్గ జాతకం (436):- మగడు దానవుడు! అనుమానంతో భార్యని పెట్టెలో పెట్టి, ఆ పెట్టె పొట్టలో పెట్టుకుని తిరుగుతుంటాడు: నది వొడ్డున పెట్టెమీద పెళ్ళాన్ని కూర్చోపెట్టి, స్నానంచేస్తూ మునుగుతాడు దానవుడు: ఇంతలో ఆకాశాన ఒకయక్షుడు వెళ్తుంటాడు! ఆవిడ కన్నుగీటుతుంది. వాడు కిందికి వస్తాడు! వాణ్ణి పెట్టెలో పెట్టుతుంది - వాడిమీద తాను పడుకుని, దుప్పటి కప్పుకుంటుంది. ఆ తెలిపలేని దానవుడు పెట్టె మూసేసి, పొట్టలో పెట్టుకుని వెళ్తుంటాడు: అప్పుడు ఓ చుప్పనాతి ముని ఆ దానవునితో యిలా అంటాడు :

"నీ వొక్కడవు, రెండు నీ కిడుపులోన,
నిక్షిప్తమైనట్టి నీ ప్రియ భార్య;
ఆమెను రమియించు వాయు పుత్రుండు"

26) మహా పలోభన (507): పరిశుద్ధులను కూడా స్త్రీలు పాడు చేస్తారు - అనేది యీ కథ హితోపదేశం!

• ఈ శీర్షికను జాతక కథలలోని ఒక పచ్చి బూతు శృంగార గాథతో ముగిస్తా: ఈ కథ - శ్రీ తల్లావర్ఝుల శివ శంకర స్వామివారి "జాతక కథల తెలుగు అనువాదం నుంచి - ఉదహరిస్తున్నా!

27) అలంబుస జాతకం (523):- ఈ కథలో బోధిసత్వుడు ఒక బ్రాహ్మడు! ఆయన వుచ్చపోసిన తావున మొలిచిన గడ్డిని తిన్న లేడి గర్భవతి అవుతుంది: మగపిల్లవాణ్ణి కంటుంది: అతనే ఋషిశృంగుడు!

ఋషిశృంగుడు ఘోరమైన తపస్సు చేస్తాడు: ఆ "షాక్" తగిలి ఇంద్రుని భవనం వూగిపోతుంది. ఇంద్రుడు తన 2,50,00,000 సేవికలలో చక్కనిదైన "అలంబుస" అనుచాన్ని ఋషి తపోభంగం చేసి రమ్మని పంపిస్తాడు: అలంబుస ఋషిశృంగుని బుట్టలో వేస్తుంది! మూడేళ్ళ

పాటు మురిపెం తీర్చుకుని, మోజుతగ్గి మొహం మొత్తగా ఋషి అప్పుడు తెలుసుకుంటాడు తన తప్పును!

* ఈ కథ చెప్పినవాడు బుద్ధుడో, బుద్ధి హీనుడో, అతడే యీ క్రింది కథా చెప్తాడు :

28) నళినికా జాతకం [526]:- ఈ కథలో బోధిసత్వుడు ఉదీచ్య బ్రాహ్మడు! పేరు ఋష్యశృంగుడు! తపస్సు చేస్తుంటాడు! ఆ దేశంలో అప్పుడున్న అనావృష్టికి ఋష్యశృంగుని తపస్సే కారణమనీ, అతని తపస్సు చెడటానికి ఓ చక్కని పిల్లని పంపించమనీ ఆ దేశపు రాజేంద్రునికి దేవేంద్రుడు సలహా యిస్తాడు! రాజు తన కూతురైన నళినికను పంపిస్తాడు.

ఋష్యశృంగునికి ఆడా మగా తేడా తెలీదు. నళినిక అతని ముందుకు వచ్చి తాను కట్టుకున్న బంగారు చీరె రెండుగా చీల్చేసి, దిగంబరి అవుతుంది !

ఇహ - ఆ జంట డైలాగ్స్ ఎంత చండాలంగా వుంటాయో చదవండి -

ఋష్యశృంగుడు :-

నీదు జంఘల మధ్య నేమది చెప్పుమా, కాన వచ్చును నల్లగా కొంత కొంత,

నీదు కోశమ్ము లోనికి చొచ్చె నొక్కొ- నరుని లింగము చెప్పు నాకు సత్యమ్ము"

నళినిక:-

"కాన తిరుగుచు నుంటిని కందమూల ఫలములకు నేను భీకర భల్లుకంబు,

కాంచి రయమున నన్నాక్రమించి పీక నావరాంగము గాధ వ్రణమ్ము చేసె,

దురదచే గాయమున శాంతి దూరమయ్యె తీట తొలగింప మిమ్ము ప్రార్థించుదాన"

ఋషిశుంగుడు:-

వ్రణము లోతైన యది రక్త వర్ణమున్న కుళ్ళలేదు; సుగంధము కూడ మెండు, చేసి యిత్తు కషాయమ్ము; శీఘ్రముగనె చేకురును నీకు తత్సేవచే సుఖమ్ము"

నళినిక :-

"ఓషధి కషాయముల, మంత్ర యోగములను బ్రహ్మచారి ! యీ రోగము బాగుపడదు. దూర మొనరింపవయ్య యీ దురద నీదు మృదువరాంగముచే సౌఖ్య మొదవునట్లు"

ఆ విధంగా నళినిక అనగానే ఆ దేభ్యం (ఋషి) ఆ వ్యాధికి అదే చికిత్స అనుకుని ఆమెకు మైధునోపదారాలు కావించాడు! తపస్సు తుస్సన్నది! అప్పుడు వచ్చిన అతని తండ్రి అతనితో యీ క్రింది విధంగా

"దేవతలతోడ, అప్సర స్త్రీలతోడ, భూరి గంధర్వవర్గ సంపూర్ణమైన, యీ వనమ్మున ఋషులు వసించుచుండ ఇట్టి దీనాటి వరకు ఘటిల్ల లేదు ;"

అంటూ వాపోతాడు !

* అలంబుస కథలో - అలంబుస అచ్చరా; నళినిక కథలో నళినిక పాత పెళ్ళం! ఋషిశుంగుడు బుద్ధి చెడిన భిక్షువు! తండ్రి బోధిసత్వుడు(ట) !

"బౌద్ధం" అంటే బంగారం అనుకుంటున్న ప్రచ్ఛన్న బౌద్ధులు, బుద్ధుడు చెప్పాడంటున్న యీ పచ్చి బూతు కథలు యే యితర మతాల బూతులకంటె ఏహ్యమైనవి - కావంటారా ; పుక్కిటి పురాణాల రచనలకు బౌద్ధులు పునాది వాళ్ళు కారంటారా;

★ ఛా లెం జి ★

బుద్ధుడు చారిత్రక వ్యక్తికాడు

(ఉత్తర భాగం)

1

గౌ. బు. చరిత్రకు పురాణ ప్రామాణికాలు

ఏ విశేషం తెలవాలన్నా – అందుకు సంబంధించిన సాక్ష్యాలు, సాధనాలు. సామగ్రి ఆధారం! కాగా, ఏనాటి రుజువులకు ఆనాటివే ప్రామాణికాలుగా అంగీకరిస్తాం; కారణం; గడచిన క్షణానికి, గడుస్తున్న క్షణమే పరోక్షం! అటువంటి స్థితిలో, అవి శిల్పాలు, శాసనాలు, పదార్థాలు, పత్రాలు, వస్తువులు, వాహనాలు యేవైనా కావచ్చుగాక అవి యెప్పటి విషయాలకూ, ఘటనలకూ అప్పటివే ప్రామాణికాలు; వాటినే ప్రత్యక్షాలుగా పాటిస్తాం!

ఈ నా రచన గౌతమ బుద్ధుడు చారిత్రకవ్యక్తా; పౌరాణిక పాత్రా; అనే విషయానికి సంబంధించింది; ఈ పరిశోధనలో నాడూ నేడూ కూడా

సర్వత్రా లభించే ఎముకలు, బూడిద, గోచీ, గొంగడి యిలాంటివి ప్రామాణికాలు కావు; కాగా, సదరు వస్తువులు ఆనాటివేనని, ఆ వ్యక్తికి లేదా ఆ ఘటనకు సంబంధించినవేనని అన్ని పరీక్షలకు నిలిచినప్పుడు మాత్రమే అవి ప్రామాణికా లౌతాయ్!

అవశేషాలు :-

బుద్ధ పార్టీ వారు - "బుద్ధునిది ధర్మ దేహం - ప్రపంచం తల్లి కిందై నా ఆయన శరీరావశేషం ఆవగింజంత కూడా లభించదు - లభించ లేదు" అని ఒక ప్రక్క గప్చాలు కొడుతున్నారు!

'ధర్మం' అనే పదార్థం కాని పదార్థం వునికి, పుట్టుపూర్వోత్తరాలు, మునుముందు నిరూపించకుండా గప్చాలు కొడితే ప్రయోజన మేముంది?

దాన్ని అలా వుంచేతాం !

ఆ బౌద్ధులే మరో ప్రక్క బుద్ధుని శరీరావశేషాలు 25 1/2 పౌన్ల (1000 తులాల = 1000 కర్షాల) ద్రోణం అను కొల పాత్రతో 8 వాటాలు వేసి పంచుకున్నట్టు చెప్తున్నారు! యిదే నిజవనుకుంటే బుద్ధుని శరీరం అధమపక్షం మొన్నటి (1982 నవం 19 - డిశం 4 వరకు జరిగిన) ఆసియా క్రీడల సంకేతమైన 'అప్పు' అను మదగజానికి ఆవగింజంతై నా అధికమై వుండాలి ఆ బుద్ధుని అశుద్ధ దేహం!

కనక, 'ఆవగింజా' అబద్ధమే! 'అప్పూ' అబద్ధమే!

ఈ స్థితిలో బు. చ. కారులు "ఆ దిబ్బలోని బూడిద బుద్ధునిదే! ఈ దిబ్బకింది యెముకలు బుద్ధునివే" అని రాసేయటం ప్రామాణికం కా(నేర)దు !

శాసనాలు !-

బుద్ధుని గురించిన యితర ప్రామాణికాల్లో సిసలై నవి శాసనాలు;

ఈ దేశంలో శాసనాలు చెక్కటం ఆశోకుని (కాలం) నుంచే ఆరంభం - అని చ. కారులూ, బు. చ. కారులూ, అందరూ ఆమోదిస్తు

న్నారు: అదే మన దేశంలో "లిపి" (అక్షరాల గుర్తు)కి ఆరంభం అని కూడా ఒప్పుకుంటున్నారు! అందుకు అనుకూలంగానే తప్ప ప్రతికూలంగా యెలాంటి ఆధారాలు లేవు! "కావమ్మ మొగుడంటే కావోసనుకున్నా" నన్నట్టు అశోకుని శాసనాలు - అంటే అవి అశోకుని శాసనాలై పోవు! అవి ఆనాటివేనని, అన్ని పరిక్షలకు తట్టుకున్నప్పుడే అవి అశోకుని వౌతాయ్!

శాసనాలు - శాసనా లన్నంత మాత్రాన అవి శాస్త్రీయాలై పోవు! వ్రాసి యిచ్చేవాడు - దాన్ని యథారూపంలో చెక్కేవాడూ వుంటే, ఏ నాటి లిపితోనైనా శాసనం యీనాడూ చెక్కించావచ్చు - నాల్గురోజులు మట్టి దిబ్బకింద పెట్టి, ఐదో నాడు "ఇదుగో ఇక్ష్వాకులనాటి శాసనం" అంటూ చరిత్రని వక్రమార్గం పట్టించనూవచ్చు! చెక్కేవాడికి "లిపి" తెలిసి పుండనవసరంలేదు - మక్కీకి మక్కీ చెక్కగలిగితే చాలు! "నిశాన" (గుర్తు) ననుసరించి పీటుగా బోర్డులు రాసేస్తున్న నిశాని "ఆర్టిస్టు"లు మీ పరిసరాల్లో లేరా? రాహుల్ సాంకృత్యాయన్ "సింహ సేనాపతి" గ్రంథాన్ని రాళ్ళమీదనే రాయించి చేశారు! కోయంబత్తూరు నోట్లను కాదన్లేక పోయింది గవర్నమెంటు కూడా! విశ్వామిత్ర సృష్టి?

కాగా, అనాటికి 200 ఏండ్ల పూర్వీకు డనబడుతున్న గౌ. బు. నికి అశోకుని శాసనాలు మాత్రం ప్రామాణికాలా? కావు.

శిల్పాలు :-

ఆదిలో బౌద్ధుల పార్టీ (మత) చిహ్నం బుద్ధుడు కాదు(ట)! ఆ పంథాను ఆంధ్ర శిల్పాలు ఆఖరు వరకు అనుసరిస్తూ వచ్చారు(ట)!

ఆ రోజుల్లో బౌద్ధ పార్టీ సింబల్ (గుర్తు) సింహాసనం, దానిమీద కమలం (తామర పువ్వు) లేదా చక్రం(ట)! క్రీ. పూ. 272-232 నాటి పాలకుడంటున్న "దేవానాం ప్రియుని" వనబడుతున్న శిలా శాసనాల్లో ఎక్కడా ఒక బుద్ధ విగ్రహం కూడా చెక్కబళ్ళేదు(ట)!

ఓం ప్రథమం ముద్దుగా – బుద్ధుని (మొదటి) బొమ్మని రూపొందించి [చెక్కి] యిచ్చినవారు గ్రీకు శిల్పులు(ట)। ఆ సిద్ధాకం క్రీ. పూ. 125 - 95 సం.ల మధ్య కాలానికి చెందిన గ్రీకు (మిళింద) రాజు 'మేనాండరు' హయాంలో జరిగిందట! బౌద్ధులకు ముందే శివమెత్తిన శైవులు ఆ గ్రీకుల చేతనే తమ దేవతా విగ్రహాలు చేయించుకున్నారట! ఈ బొమ్మలాట దొమ్ములాట చూచి ఏవగించుకున్న పతంజలి "దురాశచే పామర జనాన్ని దోచుకోడానికి శివుడూ, స్కందుడు [కుమారస్వామి] మున్నగు దేవతా విగ్రహాల్ని చేయిస్తున్నారు [మహాభాష్యం 5 3.99-100] అంటూ కొండ్రించి మొహాన్నుమ్మాడట! ఈ విమర్శలో పతంజలి బుద్ధుని పేరు ఉదహరించకపోవటం చూస్తే, అప్పటికి బుద్ధుడు గుర్తించ బళ్ళేదు - బౌద్ధులు బైరాగులాగానే తప్ప ఒక కూటమి (పార్టీ)గా యేర్పళ్ళేదు - అని నే ననుకుంటున్నా। కాదని నిరూపించవచ్చు!

"దేశదేశాల్లో దేవుళ్ళ బొమ్మల్ని తయారుచేసి, యిచ్చి, విగ్రహారాధనను వ్యాపింప చేసిన సుప్రసిద్ధులు గ్రీకులు" అని "ఫౌచరు" అను ఒక పాశ్చాత్య విజ్ఞాని పరితపించాడట।

"విగ్రహాల ద్వారా పామర జనుల దోచుకుని రాజు ఖజానా నింపుకొనుట మాంచి పండా" అంటూ కౌటిల్యార్థశాస్త్రి "ఖైరాత్" సలహా పారేశాడట।

ఆ సలహా ఏనాటి దెతేనేం। ఆ దోపిడికి అలవాటైన భక్తులు యీనాడూ "నిలువు దోపిడి" (మొక్కు) దోయించుకుంటున్నారు తమంత తాముగా!

కాగా, క్రీ. పూ. 125-95 సం. రం మధ్యారంభమైన బుద్ధుని బొమ్మలు క్రీ. పూ. 6-5వ శతాబ్దాల మధ్య జీవించాడంటున్న గౌ.బు. నికి ఏ పాటి ప్రామాణికాలూ కావుగదా।

పత్రాలు, పుస్తకాలు :-

ఈ దేశంలో అశోకుని నాటి వరకు అక్షరాలకు గుర్తులే లేనప్పుడు - అంతకు 200 ఏళ్ళ నాటి వాటికి యే పత్రాలు, యే పుస్తకాలు ప్రామాణికాలు కావు; అశోకుని తర్వాత దాదాపు 300 సంవత్సరాలకు ముస్తాబిపట మారంభించిన బౌద్ధ సాహిత్యం (దస్త్రం) అంతకంటే అప్రమాణికం!

క్రీ. పూ. 306-300 సం.లనాటి మెగస్థెన్ "ఇండికా" (నోట్స్), అదేకాలం దనబడుతూ క్రీ. శ. 6-7 శతాబ్దాల్లో తాటి ఆకుల్లో కెక్కిన కౌటిల్యార్థశాస్త్రం క్రీ. పూ. 477 సం. శేక ఆ ప్రాంతంలో కాలగర్భంలో కలిసిపోయాడంటున్న గౌ. బు. కి ఏ బాపతు ప్రామాణికాలు; అదిగో పులి - అంటే ఇదుగో తోక పాటి!

కసక - బుద్ధుని వునికికి ఏ అవశేషాలు, శాసనాలు, శిల్పాలు, పత్రాలు పుస్తకాలు ప్రామాణికాలు కావు! కాగా, అవన్నీ ముందెట్టుకుని, అందులోది కాస్త, ఇందులోది కూస్త చేర్చి, ఒక ఆకారంచేసి, యిదో గౌతమ బుద్ధుని వునికికి పురాణ ప్రామాణికం అంటున్నారు - చ. కారులూ, బు. చ. కారులూ!

ఆ భాగోతమూ పరిశీలిద్దాం.

గౌతమ బుద్ధ పురాణం!

గమ్మత్తుల కుంభకోణం!!

బౌద్ధ పార్టీ, ఆ పార్టీలోవి గ్రూపులూ అనేక వందల ఏండ్లపాటు కవిత్వం కట్టుకున్న తమ పాత - కొత్త కవిలె కట్టలనుంచీ, శాసనాలూ, వాని సంచేశాల నుంచీ, కొండల్లో గుహల్లో రాళ్లూ రప్పలమీద చెక్కిన

బొమ్మలూ బొరుసులూ కథలూ గాథలనుంచీ యేర్చి, దులిపి. తూర్చిన పరిగ సరుకుల అతుకుల బొంతనే - ఇదీ గౌతమబుద్ధ చరిత్ర - అంటూ ఆరా ధిస్తున్నారు! కాగా, సదరు సంకర పురాణం కూడా దేశానికొక తీరుగా, శాఖకొక ఠా త్తీగా స్వరూపా లేర్పరుచుకున్నారు!

అంతే తప్ప -

ఇదీ "గౌతమ బుద్ధుని సిసలైన జీవిత చరిత్ర" అని చెప్పగల హేతుబద్ధమూ, ప్రామాణికమూ ఐన ఒక పుస్తకంగాని, ఒక దస్తరంగాని నాటికీ నేటికీ యే యానం వారికీలేదు!

అందుచేత గత్యంతరంలేని నేను ఇప్పుడు మన దేశంలో ఘనంగా ప్రచారంలోవున్న "సంకర బుద్ధ దర్శనాల" సారాంశం ప్రాతిపదికగానే యీ సమీక్ష కొనసాగిస్తున్నా! కాగా, యీ సమీక్ష గౌతమ బుద్ధ పురా ణానికీ, సదరు పౌరాణిక పాత్ర పోషించబడిన తీరుకీ వుద్దేశింప బడినది మాత్రమే !

1) గౌతమ బుద్ధుడు చారిత్రక వ్యక్తి కాడు !

కారణం :

ఆయన పుట్టి, ఒక సిద్ధాంతాన్ని స్థాపించి, అంతరించటమే నిజ మైతే, ఆయనను గురించి 3, 4 వందల సంవత్సరాల పర్యంతం ఏ దేశపు వ్రాతకూ, యే దేశపు వ్రాతగానికీ కనీసం ఆయన పేరైనా తెలవక పోడానికి వీల్లేదు :

ఆయన అవశేషాలుగా చెప్పబడుతున్న స్తూపాలకు సమకాలపు లిఖిత సాక్ష్యధారాలు లేవు; వాటిని గురించి చెప్పబడుతున్న కథలు - కబుర్లు అనుమానాస్పదాలుగాను, అప్రామాణికాలుగాను, వివాదాస్పదాలుగాను వున్నాయ్ :

ఆయనను గురించి ప్రస్తావించిన లిఖితాధారాలు దాదాపు 500 సంవత్సరాల దరిమిలా రూపొందించబడ్డాయి! అవీ అసంపూర్తిగానూ,

అతిశయోక్తులు, అసంభవాలు, అబద్దాలు, కట్టుకథలు, పిట్ట కథలుగా మాత్రమే! ఉదాహరణ:- త్రిపిటకాలూ, వానిలోని జాతక కథలూ!

2) గౌతమ బుద్ధుడు ఇక్ష్వాకు వంశపు క్షత్రియ కులస్థు డంటున్నారు: ఇది తప్పు! ఇక్ష్వాకుడే చారిత్రక వ్యక్తి కాడు!

ఇక్ష్వాకుని పుట్టు పూర్వోత్తరాలు బౌద్ధ వాఙ్మయం వివరించుట లేదు! కాగా, పౌరాణికుల కథనం ప్రకారం ఇక్ష్వాకుడు వైవస్వతుడను వాని తుమ్ముకు పుట్టాడు! వైవస్వతుడు సూర్యగోళం (వివస్వతుని) కుమారుడు! సూర్యగోళం (సూర్యుడు) అదితీ కశ్యపులను ఆదిమ సంపన్న దంపతుల పుత్రుడట! కశ్యపుడు మరీచి కళలకు పుట్టాడట: మరీచి బ్రహ్మ మనసుకు పుట్టాడట: బ్రహ్మ నారాయణస్వామి బొడ్డున లేచిన తామరకు పుట్టాడట: నారాయణస్వామి యెవరికి పుట్టాడట: పౌరాణిక కవులకు! సదరు కవులు యెవరికి పుట్టారట: అబద్ధాలకు! అబద్ధా లెవరికి పుట్టాయిట: స్వార్థానికి! స్వార్థం యెవరికి: కోటి విద్యలు పొట్టకూటి కొరకు!

ఈ జాబితాలోని ఇక్ష్వాకుడు గాక మరో ఇక్ష్వాకుడు లేడు: గౌతమ బుద్ధుడిది ఇక్ష్వాకు వంశం అనటం, ఆ వంశం ఉన్నత క్షత్రియ జాతికి చెందినదనటం, పుక్కిటి పురాణమేతప్ప చారిత్రక సత్యంకాదు:

అంతేకాదు, బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్ర చండాలాది కుల వివక్షకు నీతి రీతి నిజాయితీ లేదు: కాగా, శాక్యులెవరు: అది వక జాతా: కులమా: వాళ్ళే మతస్థులా: వాళ్ళంతా క్షత్రియులేనా: వారిలో చాతుర్వర్ణ వ్యవస్థ వుందా: ఈ ప్రశ్నలకు చరిత్రకారులవద్ద సమాధానాలు లేవు!

3) బుద్ధుని వంశం 'గౌతమ' అంటున్నారు:

అదీ తప్పే! బౌద్ధ సాహిత్యంలో యెక్కడా 'గౌతముడు' అనే వానికి బుద్ధుని వంశంతో సంబంధం వున్నట్టు చెప్పలేదు: అది గౌతమ వంశమే అయితే, ఆ వంశ నామం ఆ వంశంలోని అందరికిగాక ఒక్క బుద్ధునికే యెలా గుత్త అవుతుంది: ఆయన కొడుకుకు గౌతమ రాహుల

ఆయన తండ్రికి గౌతమ శుద్ధోదన, ఆయనకి గౌతమ సిద్ధార అని పేర్లు వచ్చేవి; అందుచేత "గౌతమ" అనే బిరుదం కేవలం సిద్ధార్థిదే!

[గౌతమ భావం తెలుగులో ఆవులవారు; ఆవులుగలవారే "ధనికులు"గా భావింపబడు ఆనాడు, ఆవుల వారికి అంత పేరూ, ప్రతిష్ఠా వుండేవేమో !]

4) బుద్ధునికి ఆయన తండ్రి - సిద్ధార్థి, సర్వార్థసిద్ధి - అని రెండు పేర్లు పెట్టాడనటమూ నిజంకాదు; ఆ పేర్లు - తన కుమారుడు ఎక్కడ సిద్ధులలో కలిసిపోతాడో అని భయపడే తండ్రి (శుద్ధోదనుడు) పెడతాడా? ఆ పాత్ర (బుద్ధుని)కి తాము కల్పించదలచిన గుణాలకు అనుగుణంగా కవులు పెట్టిన పేర్లవి! ఆయనకి ఏక పేరు కాదు బోలెడు పేర్లు పెట్టారు కవులు! ఆ లీస్టు యిదివరకే మీరు చదివారు కూడా!

5) శాక్యులది ప్రజాస్వామిక రాజ్యం అనటం మాత్రం తప్పే! మనం యిప్పుడు ప్రజాస్వామిక వ్యవస్థని పట్టుకు వేలాడుతున్నాం కనక చరిత్రకారులు ఆ గొప్పవి ఆ వంశానికి అంటగట్టుతున్నారు! ఒక ప్రక్క శుద్ధోదనుడు రాజు, ఆయన కుమారుడు యువరాజు, వారిది కోసలకు చెందిన సామంతరాజ్యం - అంటూ, ఆ రాచరికాన్ని ప్రజారాజ్యం - అనటం వెట్టితనం! కాగా, దాని లక్షణాలనుబట్టి దాన్ని "ఆబోతు ప్రజారాజ్యం" అనవలసింది కవులు !

ప్రజారాజ్యంలో రాజు వుంటాడా? ఉన్నాడేపో, రాకుమారుడు బడికి వెళ్తుంటే, అతనికి తోకగా 10,000 మంది పిల్లలు వెంటబడతారా? 8,000 మంది ఆడవాళ్ళు దారి మార్గంలో పుష్పాలు పరుస్తారా? 84 000 మంది ఆడ దాసీలు యువరాజ మిధునానికి వూడిగం చేస్తారా? కోన్‌కిస్కా ఒక సామంతుడు యీ మందకు జీత భత్యాలీయగలడా? కనక, అది వెట్టిచాకిరి చేయించుకునే ఆబోతురాచరిక (లక్షణ)మేగాని ప్రజాస్వామిక (లక్షణం కాదు.

6) బుద్ధుని తండ్రి శుద్ధోదనుడట; శుద్ధోదనుని తండ్రెవరో

యీ దేశంలోని బౌద్ధ సాహిత్యకారులకు తెలవదు; సింహళంవారికి ఆనున తాత, ముత్తాత పేర్లు మాత్రం తెలుసట; ఆ పై వారి పేర్లు వారికీ తెలవ్వు. కాగా, ఈ దేశంలోని బౌద్ధేతర కవులకు బుద్ధుని పూర్వీకుల పేర్లు తెలుసు! అయితే ఒకరివి మరొకరివి 'టాలీ' కావు; యీ తక్కిడి బిక్కిడి జాబితాల్లో యేది ఖరారో చరిత్రకారులు చెప్పలేరు; కాగా. బుద్ధుని 547 పూర్వ జన్మలు చెప్పగలిగిన బౌద్ధులు గౌతమ బుద్ధుని పూర్వీకుల పేర్లు చెప్పలేకపోవటం! ఆ చెప్పుడు చైనా వాళ్ళ లెక్క (550)కి తేడా అవటంలోని గుట్టు - ఎవరి కవిత్వాలు వారు కట్టటమే కారణం!

అసలు వస్తువు (గౌ. బు.) అనేది వకటి వుండి వుంటే, దాన్ని యిన్ని తారుమార్లుగా అభివర్ణిస్తారటండీ !

ఇహ చదవండి గౌతమ బుద్ధుని గమ్మత్తుల పురాణం !

సుమేధ బోధిసత్వుని చివరి అవతార నిర్ణయం

బోధిసత్వుని అవతార ప్రకటనలు - కల్పాంతమునగాని, (కల్ప మంటే యేవిటో;), ప్రళయానికి ముందుగాని (యే ప్రళయం;) లేక 1000 సంవత్సరాలకి వకసారిగాని (ఏ సంవత్సరాలు; చాంద్రమానమా; సౌరమానమా; బార్హస్పత్య మానమా; ఇతర మానాలా; ఏ మాన సంవత్సరాలు;ఏ లోకపు సంవత్సరాలు;) బోధిసత్వుడు దిగుమతి కాబో తున్నపుడుగాని - చేస్తుంటారట; స్వర్గంలోనూ, భూమిపైనామా;

ఈ ప్రకటనచే - సుమేధ బోధిసత్వుడు బౌద్ధుల ప్రత్యేక స్వర్గ మైన "తుషిత" (దూషిత;) స్వర్గంలో వున్నప్పుడు 10,000 లోకాల్లోని దేవతలు పోగై వెళ్ళి, సుమేధుని భూమ్మీద బుద్ధుడుగా పుట్టి వృద్ధరించ వలసిందిగా కోరారట;

(తుషిత – స్వర్గం యెక్కడ; దాని ఆలన పాలన యెవరిది; 10 000 లోకాల పేర్లేవిటి; ఆ లోకాల యేలిక లెవరు; యేలబడే దేవత లెవరు; పిత్ళ దేవతలా; పిండాకూటి దేవతలా; బౌద్ధ దేవతలా; బతా చోరు (హిందూ) దేవతలా; వాళ్ళ కులాలు, గోత్రాలు, వంశాలు, నామాలు (పంగనామాలు, బుంగనామాలు కాదండీ! వ్యక్తుల పేర్లు) యేవిటి; అని నన్ను వేధించకండి. నాకేం తెలుసూ; నేనూ మీ సాటివాణ్ణే! అంత ఆవశ్యకమనుకున్నవారు ఆ ప్రశ్నలు బుద్ధ చరిత్రకారుల నడగండి.–శ్రీ)

దేవతల మొర సుమేధ బ్రాహ్మడు వొప్పుకున్నాడట! కాగా, యే దేశంలో, యే అమ్మా ఆయ్యకు, యే సమయంలో పుట్టాలి; – అని ఆలోచించుకున్నాట్ట! ఆ కాలంలో మనుషులు 1,00,100 సంవత్సరాలకంటె కొంచెం జాస్తిగా బతుకుతుండేవారట – ఐతే, వాళ్ళకు లోకజ్ఞానం లేదట!

(ఆ కాలం క్రీ. పూ. యెన్ని సంవత్సరాల నాటిది; – మిత్రులారా! బ్రాకెట్లలోని ప్రశ్నలు నా తరపున మీ తరపున నేను బుద్ధ చరిత్రకారులకు వేస్తున్నా – వానికి జవాబులు చెప్పవలసినవారు కోటానుకోట్ల ప్రజానీకాన్ని గొట్టెలుగ భావించు ప్రబుద్ధులు! – శ్రీ.)

బుద్ధుడు పుట్టటానికి అన్నివిధాలా నేరేడు దిబ్బ [జంబూ ద్వీపం] యందలి భారతఖండం అనుకూలమైనదట (ఇంతకుముందు 547 – 550 జన్మలు ఏ దిబ్బలో యెత్తాడట;)! అందుచేతనే, అంతకు ముంచటి బుద్ధులు కూడా యిక్కణ్ణే పుట్టారట!

(ఎవిటా అనుకూలం; అంతమంది బుద్ధులు పుట్టి కూడా మరమ్మతు చేయలేక పోవటమా;)

ప్రపంచమునందలి పెద్ద దిబ్బ (ద్వీపా)ల్లో జంబూ ద్వీపం వకటిట! యీ దిబ్బ మధ్య బంగారుకొండ (మేరు పర్వతం) వుందట!

("జంబూ, ప్లక్ష, కుశ, క్రౌంచ, శాఖి, శాల్మలి, పుష్కరః" అని చెప్పేఁదిబ్బ (ద్వీపా)ల జాబితా తప్పేనాఁ మేరు పర్వతం (బంగారుకొండ) యెక్కడఁ సుమేరు పర్వతం బంగారుదాఁ అది మ్లేచ్ఛావర్తంలో వుందేమోఁ అది మైల పశ్చేదాఁ ఆ బంగారు కొండమీదుండేది నరులాఁ సురలాఁ)

మొదట శాక్యులు - కోసల రాజధానియగు సాకేతములో వుండి, ఆ తర్వాత హిమాలయ మందలి లోయల లోఁకి వలసపోయి, అక్కడ కపిలవస్తు నగరాన్ని కట్టుకున్నారట!

(సూర్య గోళాన్నుంచి పుట్టిన ఇక్ష్వాకులట గదా శాక్యులఁ పాపం పొట్ట గడవకోఁ శత్రు రాజులకు వెరిచోఁ పారకావ్ పెట్టారు కామోసుఁ!)

సింధునదీ తీరమందున్న "పోతల నగరము" శాక్యుల మొదటి నివాస సానంఁ పోతల నగరము నేలిన రాజులకు మూల పురుషుడె న (వంశకర్తయైన) "శాక్య సంతి" అని పేరుమోసిన "ఓ క్కాకుఁ"డను రాజు కాలము వరకు శాక్య లక్కడనే వున్నారట! .... పవిత్రతకు పట్టు కొమ్మలైన ఆ రాజ వంశాన్నే సుమేధ బ్రాహ్మణుడు తన బంధువులుగా యెన్నుకొన్నాడటఁ

(పై రెండు వార్తలలో మొదటిది శాక్యుల మొదటి నివాసం సాకేత నగరం _ అంటున్నది! రెండవది - పోతల నగరం అంటున్నది! యేది నిజంఁ సుమేధుడు పండువంటి తన బ్రాహ్మణ జాతిని వదులుకుని క్షత్రియు లలో పుట్టటానికి నిశ్చయించుకోవటం - అప్పుడు బ్రాహ్మలు అం తపవి త్రంగా వున్నారాఁ లేక క్షత్రియ జాతే అగ్రజాతిగా వుందేదాఁ)

అప్పుడు - భారత భూమియందు శుద్ధోదనునంతటి వీరుడు, జ్ఞాని అయినవారు లేరుటఁ

(ఏవిటి శుద్ధోదనుని శూరత్వంఁ సామంత రాచరికమాఁ ఆయన జ్ఞానం గొప్పతన మేవిటిఁ పుత్రీషణాఁ)

శాక్యుల రాజైన శుద్ధోదన మహారాజును తండ్రిగా యెన్నుకొని సుమేధుడు - శుద్ధోదనుని పెళ్ళాలలో మహామాయ గర్భమున జన్మింప నెంచెనట!

దశరధ మహారాజుకు 375 మంది పెళ్ళాలట! అయితే ప్రచారం లోకి వచ్చిన పెళ్ళాలు ముగ్గురే! శుద్ధోడనుని పెళ్ళాలు ఎందరో? ప్రచారం లోకి వచ్చింది మాయాదేవి, మహా ప్రజాపతి, మహాయాప్తి (గౌతమి)! కాగా, బోధిసత్వులు రిఫార్మర్లు (సంఘ సంస్కర్తలు) కనక బ్రాహ్మణ సుమేధుడు, క్షత్రియ గౌతముడుగా పుట్టుటకు నిశ్చయించాడా? ఏ పుటక పుట్టాలి? ఏ కులంలో పుట్టాలి? అనే 'పవర్' బోధిసత్వులలో ఉండేదా?)

మాయాదేవి - సౌందర్యరాశి! తరుణి! ఒళ్ళు పట్టులా మెత్తన! లోతైన బొడ్డు! నునుపు, విశాలం, గుండ్రం, బిగువుగల మొలకట్టు(ట)! సదరు సౌందర్యం లక్షజన్మల ఆర్జితమట!

(తదితర అంగాల విషయమై వివరాలు కావలసినవారు అశ్వఘోషునో - నో - బుద్ధ చరిత్రకారుల్నో సంప్రదించవచ్చు! కాగా, వాళ్ళు ఇచ్చిన సమాచారం ప్రకారం - ఆమె జననాంగం మాత్రం వుండవలసిన స్థానంలో లేదు! ఇహ ఎన్ని అందచందాలుంటే యేం పాయిదా?

మనిషి-తల్లికి శీలమూ, పెళ్ళానికి సౌందర్యమూ కోరుకుంటాడు! కాగా, సుమేధుడు తన క్కాబోయే తల్లికి గట్టి మొలకట్టు కోరుకున్నా డెందుకో? ఆ కోరుకున్న తాను దివ్యదృష్టిగల త్రికాలజ్ఞుడు కదా? ఆనిడికి ఆదెక్కడుందో చూచుకోవద్దా?

అక్కడ సుమేధుడు తుషిత స్వర్గంలో మాయాదేవికి పుట్టుటకు నిశ్చయించిన ఆ రాత్రే ఇక్కడ భూలోకంలో మాయాదేవి 4 దిగ్గజాలు తనను హిమాలయానికి యెత్తుకు పోయినట్లు కల కన్నది(ట)!

(అయ్యో! భూగోళంలో ఒక ప్రక్క పగలైతే, మరో ప్రక్క

రాత్రి [చీకటి]! కాగా, తుషిత స్వర్గానికి, భూగోళానికి పగలూ రాత్రులు యేలా వకటిగా వుంటానికివీలవుతుంది, దిక్కులు 8 అని, ఆ 8కీ 8 ఏనుగులంటారు; కాగా, మాయాదేవికి కలలో 4 ఏనుగులే వచ్చాయంటే తతిమ్మా 4 డ్యూటీలో వున్నట్టా ?)

ఆ ఏనుగులు 4 ఆమెను స్నానం చేయించి, ఒక వెండి కొండ మీద, బంగారు భవనంలో దేవతలు తయారు చేసిన పడుపుమీద పరుండ పెట్టాయిట! అప్పుడు బోధిసత్వుడు 6 దంతాలు, ఆ రుద్ర పురుగు రంగు తల, తెల్లని వొళ్ళు, మెరుస్తున్న తొండము, అందమైన కాళ్ళు, బంగారు పండ్లు గలిగిన యేనుగు ఆకారంతో తెల్లని కమలాన్ని తొండంతో పట్టుకుని, ఉత్తరపు దిశనుంచి ఆమె వద్దకు వస్తున్నట్టు ఆమె (మాయాదేవి) యూచిందట !

[చూచి, ఆమె భయపడ్డాదు! ఆమెను చూచి ఆ యేనుగులే భయపడాలి! కారణం, ఆమె 10,000 యేనుగులంతది గదా, బోధిసత్వుడు 6 దంతాల యేనుగు కావటం వల్లనేమో, ఆయన్ను వినాయకుడని అనుకున్నా రన్నా, వినాయకుడు ఏక (ఒక) దంతుడట కదా, ఏవైనా యివి చరిత్ర సత్యాలా ! ?)

అనేకమంది దేవతలు ఆ యేనుగును పల్లకీలో కూచోపెట్టి, భూమ్మీదికి మోసుకొచ్చారట! దాన్ని లోకపాలురు సేవించారట; ఆ యేనుగు మాయాదేవి చుట్టు మూడుసార్లు తిరిగి (దారి వెతుక్కునా) ఆమె గర్భాశయంలోకి ప్రవేశించిందట! దేవతలు గానం చేశారట! ఇలా మాయాదేవి కలగన్నదట !

(ఇది విడ్డూరమైన కల! ఏనుగులు మోయవలసిన దేవతలు, ఏనుగును పల్లకీలో కూచోపెట్టి మోయటం నిజంగా విడ్డూరమే! ఇది కల గనక కాబట్టనుకుందాం! అయితే ఆ యేనుగు మాయాదేవి గర్భాశయం

లోకి యే ద్వారం ద్వారా ప్రవేశించినట్టు ఆమె చెప్పిందో, ఆ వివరణ చ. కాయలు యివ్వాలి !)

సుమేధుడు [బోధిసత్వుడు] 'తుషిత దేవతా రూపం'లో దిగి వచ్చి మాయాదేవి గర్భంలో ప్రవేశించేటప్పుడు, ఆ యేనుగువెంట బ్రహ్మలు, మన్మధులు, మునులు, బ్రాహ్మలు, దేవతలు రావటంతో అదో పెద్ద తీర్థ ప్రజగా తయారైందట।

[బ్రహ్మలు - వైదికుల నవబ్రహ్మలా, మరో బాపతా, మన్మధులు యెందరు, యే బాపతు, తుషిత స్వర్గంలో ఒక్క బ్రాహ్మణ కులంవాళ్ళే వున్నారా, అష్టాదశ వర్ణాలవాళ్లూ వున్నారా, అక్కడ కులాలకు ప్రాతిపదిక యేవిటి, జన్మా, కర్మా, ఎృత్తా, వ్యవహారమా, యేం వల్లకాదు, ఇంతకూ సదరు జనాభా యావత్తు క్రీ. పూ. 6వ శతాబ్దంలో సన్నిధిలో వుంటి బోధిసత్వ గజాన్ని మాయాదేవి యోని ద్వారా ఆమె గర్భాశయంలో ప్రవేశ పెట్టారా ?]

మాయాదేవికి కడుపు కావటం అత్యద్భుతమట! ఆమెకు గర్భ చిహ్నాలు లేవట! ఆమెకది రుతు సమయమూ కాదుట। అప్పు డామెకి రతి కాంక్ష కూడా లేదట(?)। అందువల్లనే అప్పుడు 10, 000 లోకాల ప్రపంచం మొత్తం - కదిలి, వణికి, కంపించి వర్ణనాతీతమైన ఆనందంలో అల్లాడిందట !

("చిన్నది పన్నెండేళ్ళది!
ఎన్నడు రతికేళి సుఖము ఎరగక మునుపే,
వెన్నున తామర పుట్టెను,
కన్నెరికము కాకమున్నె గర్భం బాయెన్!"

అని వూరికే అన్నారా, మహా పురుషులు తల్లికి-తండ్రి సంగమం లేకుండానే పుట్టాలి కాబోలు। అది ఆ తండ్రులు చేసుకున్న పాప

ఫలమా? లింగమెంత పాపిష్ఠిది? భగవంతుడు మగవాళ్లకు లింగం ఎందుకు యేర్పాటు చేశాడో? ఆయన (భగ+వంతున) కది వుందా? లేదా? ఏసు క్రీస్తు కూడా తండ్రిది తగలకుండానే పుట్టినట్టు చెబుతారు? ఆయనకి తండ్రిది తగలనందుననే ఆయన పాప రహితుడైనాడట! ఏసుక్రీస్తుకు సదరు పాపాల భైరవుడు(?) లేడా? మరో విషయం-పై సమాచారం ప్రకారం లోకాలు 10,000 వున్నట్టేనా? లేక ఒకటో అరో ఎకువ తక్కువ వుందా? క్రీ. పూ. 6వ శతాబ్దినాటి ఆ వణుకుల్లో, కంపాల్లో, ఆనందంలో భూగోళం - సారీ - భూలోకం కూడా పాల్గొన్నదా?)

సుమేధ బోధిసత్వుడు తన చివరి జన్మలో పూర్వజన్మ జ్ఞానంతోనే తల్లి గర్భంలో ప్రవేశించి, ప్రపంచ జ్ఞానంతోనే బయటికి వచ్చాడుట!

(ప్రప్రథమంగా ప్రపంచంలో బహు జన్మల భావం ప్రవేశపెట్టిన పరమ మూర్ఖులు బౌద్ధులేనేమో?)

బోధిసత్వునికి మాయాదేవి గర్భంలో కల్గించిన సౌకర్యాలు, తదితర ప్రయోగములు "లలిత విస్తర మహా పురాణ" చర్చలో చదివే వున్నారు; కనక, ఇక్కడ అతని జనన సమాచారం తెలుసుకుందాం.

సిద్ధార్థి జననం

మాయాదేవి నిండు గర్భవతిగా వుండగా "దేవదాహం"లో వున్న జనసి జనకులను చూడకోరిందట. వెంటనే శుద్ధోదనుడు కపిలవస్తు - దేవదాహం మధ్య మార్గం యావత్తు చదును చేయించాడట! వేలకొలది భటులు మోయు పల్లకిలో ఆమెను పంపించాడట!

(తొలి కాన్పు పుట్టి వింట అనే సాంప్రదాయం లేదా? పల్లకీ వేల కొలది భటులు మోశారా? అందు కొరకు మాయాదేవి 10,000 ఏనుగు లంత బలవతి కావడమా? ఒక్క ఆడదానికి వేల సంఖ్యాకులు వూడిగం

చేయటం ఆబోతు చారిత్ర స్వామ్యం కాదా? సదరు పల్లకీగాని దాని అవ శేషాలుగాని చ. కారులకు లభించాయా?)

మార్గమధ్యంలో లుంబినీవనం (Rummindai, Nepal], పల్లకిలో కూర్చుని మోయించుకుంటూ పాటుపడుతున్న మాయాదేవికి విశ్రాంతి కావలసి వచ్చిందట! ఒక పెద్ద మద్ది చెట్టు [కొంచరి వ్రాతల్లో మోదుగచెట్టు] కిందికి తీసుకు వెళ్ళారుట! ఆమె (10,000 ఏనుగుల బల మేమాయెనో?) ప్రసవ వేదనకు కంపించి పోయిందట! యేనుగ పిండం గదా? మంత్రసాని గిరికి వలవంటి బంగారు తల పాగలు ధరించి నలు గురు మహాబ్రహ్మలు వచ్చారట (ఆడ మంత్రసానులు దొరక్క)! ఆమె కుడి బుజం నుంచి సిద్ధార్థుడు పుట్టాడట!

[పట్టమహిషి, ప్రసవ వేదన సమయం _ కాగా, ఒక్క ఆడ మంత్ర సాని లభించలేదా శుద్ధోదనుడికి? బౌద్ధుల బ్రహ్మలు నలుగురా? వాళ్ళ వృత్తి మంత్రసానిగిరా? మాయాదేవికి గర్భాశయం నుంచి కుడి భుజానికి రహదారి వుందా? లేక, ఆమెకు భుజం వద్దనే భగం వుందా?]

ఆ శిశువు వంటిని మురికిలేదుట! ఆకాశం నుంచి రెండు గంగా ప్రవాహాలు దిగొచ్చి ఆ తల్లీబిడ్డలకు స్నానం చేయించాయిట! ఆ నలుగురు బ్రహ్మల నుంచి ఆ శిశువును నలుగురు మహారాజులు తీసుకుని మెత్తని చర్మంమీద నిలపగా, మనుషులు ఆతవిని మంచి పట్టు పరుపులమీద పండ బెట్టారట!

(ఆకాశాన గంగానమ్మ లున్నాయా? అవి సరాసరి లుంబినీవనంలో దిగాయా? శుద్ధోదనుడే ఒక సామంతుడు! అయన కొడుక్కు నలుగురు గొప్ప రాజులు నవుకర్లా? ఎవరా గొప్పరాజులు? ఎలిక రాజులా? బురద రాజులా? ఇది క్రీ. పూ. 6వ శతాబ్దంలోని చారిత్రక సత్యమా?) .

మాయాదేవికి ఆషాఢ పూర్ణిమనాడు కడుపు అయిందట! ఆమె వైశాఖ పూర్ణిమనాడు ప్రసవించిందట!

(వారం, మాసం, సంవత్సరం పేర్లు తెలవ్వటా! ఆ లెక్క ప్రకారం ఆమె 295 రోజులకు ప్రసవించినట్టు, అంటే 15 రోజులు ఆ శిశువు-సారీ-సుమేధ బోధిసత్వుడు ఆమె గర్భ ప్రాసాదంలో అధికంగా మకాం వేశాడా! ఏనుగు ఆకారంలో ప్రవేశించి, ఆ లోపల బడిపెట్టి, శిశువుగా పెలికి రావటానికి జరిగిన పరిణామాల 'పర్టిక్యులర్స్' యేవిటి! వైశాఖం ఇంగ్లీషు నెల్లో ఏప్రిల్‌లో వస్తుందట! ఇతి "ఏప్రిల్ ఫూల్' చేయటం కాదు గదా!)

ఏడడుగులు = సప్తపది

ఆ సుకుమారుడైన శిశువు నేలమీద విలిచి తూర్పు దిక్కును చూచాడట! అప్పుడు మనుషులు, దేవతలు ఆ శిశువుమీద అత్తరు చల్లారట!

(ఏ అత్తరు! ఏ కంపెనీ తయారీ! కనోజ్‌దా! కాశ్మీర్‌దా! అంతగా గబ్బిస్తోంది దా బేబీ!)

ఆ శిశువు పది దిక్కులా చూచి, తనంత గొప్పోళ్లెవ్వరూ లేకుండుట చూచి, "ఇది ఉత్తర దిశ" అంటూ సప్త, ఏడు అడుగులు వేసాడట! అతనికి మహాబ్రహ్మ గొడుగు పట్టాడట! యముడు ఖడ్గానికి విసనకర్ర వీచాడట! ఇతర దేవతలు శిశువును రాజలాంఛనాల (డాలు, దివాబ్బి, యూనిఫారాల)తో అనుసరించగా ఆ వసికందు "యావత్ప్రపంచానికి నేను రాజును" అంటూ పేద్ద కేక వేశాడట!

(ఏ రాజు! తరాజా! పోతరాజా!)

ఈ చారిత్రక సత్యం మరో ప్రకారంగా కూడా సెలవిస్తున్నారు!

ఇంద్రుడు గొడుగు పట్టాడట! ఆ శిశువు ఒక్కో అడుగు వేస్తుండగా అతని కాళ్ళకింద ఒక్కో తామరపువ్వు పుట్టుకొచ్చాయిట! ఆ శిశువు తూర్పుకు నడుస్తూ, "నేను మంచి చావు చస్తాను", దక్షిణంగా నడుస్తూ "ప్రాణు లందరిలో 'ప్రథముణ్ణి' నేను", పడమరగా వడుస్తూ "ఇదే నా తుది జన్మ", ఉత్తరంగా నడుస్తూ "నేను సంసార సాగరాన్ని దాటేస్తా" అని అంటూ ఏ దిక్కు కా దిక్కున ఏడు అడుగులు వేశాడట!

పై రెండింటిలో యేది చారిత్రక సత్యం? బుద్ధుడు రోగిగా చావటం మంచి చావా? అతను జీవుల్లో మొదటివాడా? అయన్లాగా పెళ్ళాం పిల్లల్ని వొదిలేసి బిచ్చం యెత్తటం సన్నాసి తనమా? సంసార సాగరాన్ని దాట్టమా ?

ఇవన్నీ వాస్తవంగా జరిగినవే నటండీ ?

అప్పుడు జీవు లందరికీ ఒళ్ళు పులకరించిందట! దేవ, మానవ వాయిద్యాలు వాయించకుండానే వాయించుకున్నాయిట! ఋతు ధర్మం గితు ధర్మం - పాటించకుండా తరు, లతా, గుల్మాదులు పుష్పించాయిట! దేవ లోకం నుంచి ఘుమ ఘుమా మాంచి కంపు ఘుమాయించిందట !

(ఇది పురాణమా? చరిత్రా?)

ఆ విడ్డూరం (క్రీ. పూ. 6వ శతాబ్దం) అంతటితో ఆగలేదట! బోధిసత్వుని భోగం (సంభోగం కాదు సుమండీ) చూడాలనుకున్న గుడ్డోళ్ళకు చూపొచ్చిందట (ఎక్కడి కక్కడ టీ. వి. యేర్పాట్లు చేశారట?)! ఆ తల్లీ బిడ్డల్ని దేవతలు పొగిడే పొగడతలు చెవిటోళ్ళకు వినిపించాయిట (మంచోళ్ళకో?)! దేవతలు తమ దేవతా వృక్షాల (వాటి మొదలే వేరు కాబోలు?) పువ్వుల వర్షం కురిపించారట! (ఆ మర్నాడా పూలు కుళ్ళి గబ్బు కొట్టలేదా?) !

(కలయా? కవుల వాయా? మాయా? కవితయా?)

ఆ దివ సంబుననే అడివి రావి/మట్టి (బోధి) వృక్షం, రాహులుని తల్లి! నాలుగు లంకెల బిండెలు (క్యాష్ బాక్సెస్ = ధన నిధులు). బోధి సత్వుని యేనుగు, కంటకాశ్వం, సారథి చెన్నుడు, మంత్రి కుమారుడు కౌలుదాయి పుటారట !

[అప్పుడు కేవలం మనుషులకే గాక చెట్లు చేమలు, పశువులు, పక్షుల జనాభా లెక్కలూ వ్రాసేవారా? బుద్ధుడు పుట్టింది లుంబినీవనంలో. కాగా, బోధివృక్షం అక్కడికి కొన్ని యోజనాల దూరం! ఆ మొక్క లెక్క అంత ఆర్జంటుగా రిజిష్టరు బుక్కు(?)లో కెక్కించిం దెవరండీ! సారీ - అప్పుడు లిపులు లేఖనాలు బుక్కులు పుస్తకాలు పున్నాయి కాబోలు?]

"ఆ శిశువు – అప్సరసలు లాగుతోన్న రథంలో కపిలవస్తు నగరం చేరడట !

[అప్సరసలా? రంభా ఊర్వశీ మేనకా తిలోత్తమల కంపెనీయేనా? అప్పుడు వాళ్ళు రిక్షాలు లాగేవాళ్ళా! ఎంత వాస్తవాలండీ? గొట్టాలు గుడ్డిగా నమ్మరుగాని! ?]

అసితముని జోతిష్కం

బోధిసత్వుడు ఆకాశమ్మీద పుట్టక భూమ్మీద పుట్టినందుకు స్వర్గం లోని 33,00,00,000 దేవతలు వేడుకలు చేసుకున్నారట!

[అమ్మతోడూ! "ముక్కోటి వేల్పులు ముదముతో సేవింప చక్కని నా సామి మేలుకో" అని మా ముసలవ్వ పాడేది! అది వైదిక దేవతల లెక్క కామోసు! దేవుడున్నాడని నమ్మని బౌద్ధుల దేవతలు ముప్పాయి మూడు కోట్లు కామోసు? వాళ్ళకి వేడుకలు, యేడుపులు తప్ప మరోపనీ, పాటూ లేదా? ఏ జనాభా లెక్క కరెక్టో ?]

జరిగిపోయిన 40, జరగనున్న 40 మొత్తం 80 ప్రపంచాల్లో యేం జరిగేదీ చెప్పగల శక్తిగల కారు నలుపు ముచ్చు (అసితముని) దేవతల ఆనందోత్సవాల క్కారణం గ్రహించి, మౌనం వొదిలేసి, సదరు విచిత్రం తెలుసుకొనేందుకు వినువీధిని (ఆకాశ మార్గాన) కపిలవస్తు నగరానికి "క్యాంపు" వచ్చాడట !

(ఎక్కడ ఏం జరిగిందీ-జరుగనున్నదీ యెక్కడ తానున్నా తెలుసుకొనగల ఆ దిట్ట-తపస్సు వొదలేసి, దిగి భూలోకానికి రావటమెందుకు? అతనికి అన్నీ, అందరివీ కన్పిస్తాయిగా ? అసలా రావటమే యెందుకు ? ప్రపంచమంటే "పాంచ భౌతికం" అనేగా అర్థం? ప్రపంచం [విశ్వం] పాంచ భౌతికమా? ఇప్పటికవి 40 జరిగాయా ? 40 జరుగనున్నాయా ? ఇప్పుడు జరుగుతూ, జరుగుతూ వున్నది యెన్నోది ? యీ మానం బుద్ధ మానమా? బుదేతర మానమా? బుదిరహిత మానమా? యే మానం? యేం కవి చాతుర్యమండీ ?)

అసితముని-ఆ శిశువు ఒంటిమీద మచ్చల్ని చూచి, ఆ బిడ్డ తుషిత (స్వర్గ) లోకవాసి అయిన "ప్రభాపాలుడు" అన్నాట్ట!

[అయ్యోరామ! ఇక్కడ మనకు వంటిమీద సవా మేహ (1 1/4) మచ్చల్లాగా బౌద్ధుల సుర(స్వర్గ)లోకంలో సురా మేహపు మచ్చలుంటాయి కాబోలు? మేహం-అంటే? మేహన సంబంధం లేక మేహన ఆర్జితం - అని అర్థం! కాగా, యీ మేహన రుగ్మత బోధిసత్వుల క్కూడా వుంటుం దనీ, వాళ్ళు యెన్ని వేషాలు వేసినా 'కాళిదాసు' చెప్పినట్టు 'పచ్చ సెగలా' ఆ సురామేహం, దాని తాలూకు మచ్చలు వాళ్ళను విడిచిపెట్టకుండా వాళ్ళ యోగ్యతలు చెప్పక చెబుతూ వుంటాయనీ అసిత ముని మచ్చల ధియరీ వెల్లడిస్తోంది! మరి ? కాగా, ప్రభాపాలు డెవడూ ? చెప్పాలి బు. చ. కారులు!]

అలా అని ఆ నల్ల(అసిత)ముని మౌనం వహించాడా ? లేదు ? కపిత్వం ధరపతిందో యేమో ?

"యస్త్యక్త్వాక్షితిపాలతాం, ప్రియవధుం, భోగాంశ్చ చిత్రానపి,
శీతోష్ణాది విసహ్య దుర్ఘటవనే సంతాప హేతుం నృణామ్,
పౌనర్జన్మ రహస్య మీక్ష్య పరమం ధర్మం తథాస్థాపయత్,
తంవందేనవమావతార మధునా బుద్ధం తథాస్థాపయత్"

(రాజ్యపాలనను, పెళ్ళాన్ని, సుఖసౌఖ్యాల్ని వొదిలేస్తాడు ; చలిని వేడిని సరకు చేయకుండా అరణ్యంలో తపన పడతాడు ; పునర్జన్మల గుట్టు కనుక్కుంటాడు! గొప్ప పార్టీ(మతా)న్ని స్థాపిస్తాడు-అని ఓ తొమ్మిదవ అవతారమూ (ఎవరికీ ?) వందనం) అని సంస్కృత శ్లోకంలో చెప్పాట్ట ! శ్లోకాలు పెట్టాట్ట !

[బుద్ధుణ్ణి-విష్ణువు తాలూకు వేషాల్లో 9 వ దిగా 'రిజిష్టరు' చేసింది హిందూ పౌరాణికులు కారు; బౌద్ధపండితులే సుమేధ బోధిసత్వుని 548-551 వ అవతారాన్ని తీసుకెళ్ళి హిందూ 'వైష్ణవపార్టీ (బ్రేడ్ మార్కు) ఎకౌంటు'లో చేర్చేశారు! కాగా, అసితముని యేడవడమెందుకు ? తమ కంపెనీలోకి మరో మెంబరు రావటం "మండెక్కువైతే మజ్జిగ పల్చన" గుర్తొచ్చా? సంస్కృతం-అసిత శుద్ధోదనుల అమ్మలభాషా? అయ్యలభాషా? అధికార భాషా? ఆ 'డైలాగులు' యే 'లిపి'లో యెవరు యెప్పుడు వ్రాశారండీ ?]

అసితఋషినీ, అతని సోదరుని పుత్రుడు నరదత్తునీ సత్కరించడట శుద్ధోదనుడు; ఆ ఋషి వాయుమార్గాన తాంత్రికి మహిమతో స్వస్థలానికి సవారీ చేశాడట ;

[అసితునికి పురోహిత బుద్ధి పోలేదు-కనకనే, సంభావన పట్టాడు ! గాలిలో యెగరాలంటే, ఆతను సాక్షాత్తు పక్షికావాలి ! ఆసితఋషి పక్షా ? అక్కుపక్షా! చెప్పాలి చరిత్రకారులు!]

ఇతర బోధిసత్వు లందరి తల్లులవలెనే, మాయదేవి కూడా ప్రసవించిన 7 వ నాడు శాశ్వతంగా కన్ను మూసిందట!

(బోధిసత్వులు బొచ్చెడా? తల్లుల గండాన పుట్టటం, తల్లుల్ని పైలెక్కించటం మామూలా? పాలడబ్బాల బతుకేతప్ప వాళ్ళకు తల్లిపాల ప్రాప్తిలేదా? సుమేధ బో.స. అపతారాల కథలు చూచ్చెప్పంతి మరి? చచ్చే 120 ఏళ్ళ ముసిల్దానిక్కూడా అంటిసగాడు కావాల్సొస్తాడు- అని బోధించే "అసాతమంత జాతకం" (61 వ నంబర్) అబద్ధమా?)

తల్లిలేని ఆ బిడ్డను పోషించు బాధ్యత సవతితల్లి-మాయాదేవి సోదరి మహాప్రజాపతి వహించిందిట!

[సిద్ధార్థుని సవతితల్లి మహాయాప్తి-అని బౌ.ద. 3 వ పుట! సవతి తల్లి ప్రజాపతి-అని అదే పుట! సవతి తల్లి మహాప్రజాపతి-అని అదే పుస్తకం 10 వ పుట; 31 వ పుట! సవతితల్లి గౌతమి అనుపేరుగల మహాప్రజాపతి-అని సర్వార్థ సాగరం 73 వ పుట! ఏది ఖాయం? అది నేచెప్పలేను! కారణం? ఎవడి శక్త్యానుసారం వాడు చెప్పిన కవిత్వంలో యేది సత్యమని చెప్పను!? ప్రభుత్వపు స్థాయిలో మన కందించిన బండ పుస్తకాల ఆధారంగానే, నేనీ పరిశోధన కొనసాగిస్తున్నానని మాత్రమే చెబుతున్నా!]

నామకరణం - జాతకకర్మ

ఆ శిశువుకు 5 వ రోజున సిద్ధార్థి, సర్వార్థసిద్ధి- అను రెండు పేర్లు పెట్టారట:

[రెండు పేర్లెందుకు? అడిగేవాటికి చెప్పేవాడు లోకువ; సమయానికి ఒకపేరు కనపడకపోయినా, రెండో పేరుతో వ్యవహారం సాగించవచ్చు,

కనక! తన కొడుకు యెక్కడ సిద్ధుడై పోతాడోనని తహతహలాడుతోన్న శుద్ధోదనుడు ఈ పేర్లకు ముద్దవ్యతిరేకి కాడా?]

సదరు నామకరణోత్సవానికి 108 మంది బ్రాహ్మలు ఆహూతులై నారుట! వారిలో 100 గురు ముంతలట! 8 మంది పుట్టుమచ్చల శాస్త్రంలో గట్టి పిట్టలట! కాగా, వారిలో ఒక్క కొండన్న మాత్రమే-ఆ శిశువు బుద్ధిమంతుడు (బుద్ధుడు) అవుతాడన్నాట్ట!

[అచ్చా! ఆనాడు కూడా మన ఆంధ్ర పుత్రరత్నాల్లో అసహాయ శూరుడు వుండేవారన్నమాట! కొండన్న (కౌండిన్య) గృహనామం "సుంకర" కాదుగదా? "నమ్మకు సుంకరి, జూదరి"! ఎంతమాటన్నావురా! సుమతీ శతక్కారుడా?)

ఒకనాడు శుద్ధోదనుడు- బంగారు కొమ్ములగల యెద్దులకు బంగారు పగ్గాలుగట్టి, బంగారు ముముక్ర ధరించి, బంగారు నాగలితో, (బంగారు భూమి) దున్నుతూ, తల్లిలేని పిల్లగాడైన బోధిసత్వుని నేరేడుచెట్టు నీడను పండబెట్టాడట! గమ్మత్తేవిటంటే? మీరు నమ్ముతారో నమ్మరో బోధి సత్వునిమీద యెండపడకుండా నేరేడుచెట్టు గొడుగులాగా నీడ పట్టుతునే వుందిట!

(అంతలావు మహారాజుకు "మడిదున్నుకు బతకవలసిన" మాయ డాని యోగంపట్టిందా? బంగారం బరువుగల ద్రవ్యంకదా? బంగారు నాగలిని యెంత బలంగల యెద్దులైనా యీడవగలవా? ఎండనిలబడడమంటే సూర్య-భూగోళాలు రెండూ సుస్థిరంగా వకే స్థానంలో వుండిపోవటమన్నమాట! అలాంటి స్థితి ఒక్క సెకనుకాలం సంభవించినా 'ఇలాతలం' యేమవు తుందో సైన్‌టిస్టుల నడగవలసిందిగా బౌద్ధోన్మాదులకు సలహా యిస్తున్నా!)

దేవుళ్ళ బొమ్మలు -
సిద్ధార్థికి ప్రాణాచారమ్మలు

"సాంప్రదాయం ప్రకారం దేవుళ్ళ గుడికి సిద్ధార్థి వెళ్ళగా అక్కడి వైదిక, బ్రాహ్మణుల (శివ, స్కంద, నారాయణ, కుబేర, చంద్ర, సూర్య, వైశ్రవణ (రావణ), ఇంద్ర, బ్రహ్మాది విగ్రహాలు సిద్ధార్థికి సాష్టాంగపడి, నమస్కరించాయిట! స్తోత్రం చేశాయిట! అసలు రూపం ధరించి ఆశీర్వదించాయిట।

చదువరులకు సాష్టాంగ నమస్కారం భంగిమ వివరిస్తున్నా -

"కరయుగములు, చరణంబులు,
ఉరము, లలాటస్థలంబు, ఉన్నత భుజమున్,
సరిధరిణీ మోపి ప్రొక్కిన
పరువడి సాష్టాంగమంద్రు పరమ మునీంద్రుల్!"

సదరు బొమ్మలు సిద్ధార్థికి యిలా దణ్ణం పెట్టాయన్నమాట। అదే నిజమైతే, సిద్ధార్థిని చూడగనే, ఆ బొమ్మలు కీళ్ళు కాళ్ళు యెక్కడి వక్కడ వంగి, ముడతకు వచ్చేలా చేసుకున్నాయన్నమాట! వాటికిమాట, కామరూపం కూడా వచ్చేసిందన్నమాట।

నేనడుగుతున్నా- పురావస్తు పరిశోధకుల్నీ, బుద్ధ చరిత్రకారుల్నీ యీ దేశంలో దేవతల విగ్రహాలు క్రీ. పూ. యే శతాబ్దం నుంచి, యెవరి పాలన కాలంలో చేయటం (చెక్కటం) ఆరంభించారు। యే విగ్రహాలు మునుముందు తయారించారు। అ తయారు చేసిన శిల్పాలు ఎవరు।- అని.

విశ్వామిత్రుల వీధి బడి(లో) వినోదం

సిద్ధారి 10.000 పిల్లకాయలగుంపు వెంటరాగా, 80°0 మంది ఆడ నవుకర్లు దారికో పువ్వులు పరవగా, దేవతలు యావన్మందీ (33,00,00,000 మంద) తిలకిస్తుండగా బడిలో పాదం మోపాడట!

(ఇది సొరకాయ కోతా? చారిత్రక సత్యమా? ఏవంటారు బు. చ. కారులూ?)

ఆది విశ్వామిత్రుని వీధిబడి! అప్పటికి సిద్ధారికి 8 ఏళ్ళట! అతని మాతృభాష మాగధీ (పా(ట)లీ)! కాగా, సిద్ధారి "పంతులూ! నాకు 1. బ్రాహ్మీ 2. ఖరోష్టి 3. పుష్కరసారి 4. అంగ 5. వంగ 6. మగధ 7. మాంగల్య 8. అంగులీయ 9. సకారి 10 బ్రహ్మవలి 11. పారుష్య 12. ద్రావిడ 13. కిరాత 14. దాక్షిణ్య 15. ఉగ్ర 16. సంఖ్యా 17. అనులోమ 18. అవమూర్ధ 19. దరద 20. భాష్య 21. చీన 22. లూన 23. హూన (హూణ = మధ్యాసియా స్టెప్పీల లిపి) 24. మధ్యాక్షర విస్తర 25. పుష్ప 26. దేవ 27. నాగ 28. యక్ష 29. గంధర్వ 30. కిన్నర 31. మహోరగ 32. అసుర 33. గరుడ 34 మృగచక్ర 35. వాయసరుత 36. భౌమదేవ 37. అంతరిక్షదేవ 38. ఉత్తర కురుద్వీప 39. అపరగోదాని 40. పూర్వ విదేహ 41. ఉత్క్షేప 42 విక్షేప 43. నిక్షేప 44. ప్రక్షేప 45. సాగర 46. వజ్ర 47. లేఖ ప్రతిలేఖ 48. అనురుత 49. శాస్త్రావర్త 50. గణనావర్త 51. ఉత్క్షేపావర్త (విక్షేపావర్త) 52. పాదలిఖిత 53. ద్విరుత్తర పద సంధి 54. యావద్ద శోత్తరపదసంధి 55. మధ్యాహారిణి, 56. సర్వరుత సంగ్రహణి 57. విద్యానులోమాని మిశ్రిత 58. ఋషితపస్తప్త 59. లోచ మాన 60. ధరణి ప్రేక్షిణీ 61. గగన ప్రేక్షిణీ 62. సర్వౌషధి నిష్యంద 63. సర్వసార సంగ్రహణి 64. సర్వభూతరుత గ్రహణీ - యీ 64 రాతల్లో యే రాత దిద్దపెడతావ్?" అనేసరికి పాపం పెద్ద ముండా కొడుకు విశ్వామిత్రుడు! పైగా 'బ్లడ్ ప్రెషరో' పాడో? తల తిరిగి బిళ్ళమీటుగా

ఆ గుఱ్ఱం తోకను పట్టుకుని పరుగెత్తాడట చెన్నుడు (పళ్ళూడేట్టు తన్నలేదు గుఱ్ఱం)! దేవతలు (యీ బేగబాండ్సెవకోళ్ళు) కాపలా వాళ్ళకు నిద్రకైపు కల్గించారట! నల్గురు లోకపాలురు (వీళ్ళ కథ, కాండక్టు చెప్పారుకారు చ. కారులు) తమ చేతుల్ని, కంటకాశ్వం కాళ్ళకిందపెట్టి 'సౌండ్' రాకుండా చేశారట!

(డాక్టర్ యతిరాజులుగారివంటి "యే బోన్ స్పెషలిస్టు"నైనా అడిగి చూడండి వాళ్ళ చేతుల గతి యే మౌతుందో చెప్పేస్తారు!)

మారుడు - పీడెవడి కుమారుడో, "సిద్ధార్థీ! వెళ్ళకు సరిగ్గా నేటికి 7 రోజులకు నువ్వు రెండు పెద్ద ద్వీపాలకీ, ఆ రెండు ద్వీపాల చుట్టూ వున్న రెండు వందల చిన్న ద్వీపాలకీ దొరవౌతావ్!" అంటూ వెంట పడ్డాడట! అందుకు సిద్ధార్థి అంగీకరించలేదట! అంతట మారుడు సిద్ధార్థిలో దూరి సమయంకోసం కాచుకున్నాట్ట! ఊరు దాటగనే గుఱ్ఱం జోరు హెచ్చించిండట! అంత వేగంగా గుఱ్ఱం వెళ్తున్నా చెన్నుడు మాత్రం దాని తోకని పట్టుకునే దౌడు తీస్తున్నాడట!

[మారుడు చెప్పిన యీ 202 దీపాలు ఆముదపు దీపాలు కావోసను కుంబున్నా! అలాగాక, అవి జలమధ్య మందలి దిబ్బలు (ద్వీపాలు) అనుకుంటే - అవి హిమాలయ సానువుల యందలి కపిలవస్తు నగర పరిసరాల్లో వుండుట అసంభవము కదా, ఇహ చెన్నుడు గుఱ్ఱం తోకను పట్టుకుని దౌడు యెత్తటం! యీ చెత్త కవి గానిని ఒక గుఱ్ఱం తోకకు కట్టి వరువెత్తమంటే దాని తన్నుకు ముప్పయిరెండు పళ్ళూడగా అప్పుడు తెలుస్తుంది అది సాధ్యమా? అసాధ్యమా? అని!]

ఇక్కడో విచిత్రం: ప్రియ పత్నిని, ప్రియపుత్రుని విడిచి పారిపోతున్న ప్రియుడైన సిద్ధార్థికి, ప్రియ నగరమైన కపిలవస్తును చూడాలనే ప్రేమ రేగిందట! మొడ వెనక్కి తిరగలేదేమో అతనికి! అతని వాంఛను గ్రహించిన భూదేవమ్మ సదరు నగరాన్ని యెత్తి సిద్ధార్థికి యెదురుగా పెట్టి చూపిందట!

[నేను బు. చ. కారుల్నడిగే దేమంటే: భూదేవమ్మ యింకా యేమైనా యెత్తి చూపిందా: అని మాత్రమే: చెప్పాలి సిగ్గుపడకుండా చ. కారులో! బు చ. కారులో]

దేవతలు తన వెంట పరువెడుతుండగా సిద్ధార్థి 10 యోజనాల (300 మైళ్ళు) దూరం - కాక్యుల, మల్లుల, కొల్లీయుల రాజ్యాల్ని దాటాడట! అతని గుఱ్ఱం "అనోమానది"ని ఒక్క గెంతు గెంతి దాటిందట !

ఆప్పటికీ చెన్నుడు గుఱ్ఱం తోకను వదల్లేదట! ఆ గుఱ్ఱం అతడిని ఝూడించి ఓ తన్ను తన్నినూ లేదట! వెంట వస్తున్న దేవత లెందుకట: గుఱ్ఱం వెంట పోగుచేస్తానికా: ఎవరట ఆ దేవతలూ: ఎందుకు పట్టిందట వాళ్ళకా దుర్గతి:

మరో విచిత్రం! సిద్ధార్థి కత్తితో తన తల వెంట్రుకలు, గడ్డం గొరిగి, వాటిని ఆకాశమ్మీదికి విసిరాడట! అవి అట్లా అట్లా యెగిరి ఒక్ యోజనం (10 మైళ్ళు) పైకి వెళ్ళి అక్కడ విల్చాయిట! ఋక్రుడో (ఋక్రగ్రహమో), శక్రుడో (ఇంద్రుడో) పరుగు పరుగునవచ్చి వాటిని పరిగ యేరినెట్టు యేరి 33 కోట్ల జనాభాగల దేవనగరం (మ్యూజియం:)లో వాటిని భద్రపరిచారట !

ఏవిటండీ మీ సందేహం: సిద్ధార్థి జీవకారుణ్య పార్టీ స్థాపకుడుగదా, ఆయనకు కత్తి [అడ్డం] యెందుకు: అనా: కనుపిస్తుందిగా బొచ్చు గొరుక్కోడానికని!:

ఇంద్రుడు - ఆ రాత్రి "క్షవరం చేసిరా సన్నాసి" అని విశ్వకర్మను పంపిందాడుగదా: అంటారా: చెప్పానుగా ఆ పని వేదకాలంలో సవిత బ్రాహ్మడిదని! కాగా, అలవాటులేని విశ్వకర్మ గడ్డం గొరగబోయి కంఠానికి పట్టిస్తే: ఆ భయంతో సిద్ధార్థి అతనితో క్షవరం చేయించుకుని వుండడు !

మరో సందేహం :

సంకేతాల్తో చంపేస్తున్నారు! యేవిటది?

గొరిగిన బొచ్చును యే పెంటకుప్పల్లోనో వేయక, గురిగా ఆకాశ మ్మీదికి విసరడ మెందుకు? అవి "హవాయి చువ్వ"ల్లాగా ఆకాశాన యెలా యెగిరాయ్? శుక్రుడో శక్రుడో వాటిని స్వర్గంలో దాచడ మెందుకు?

బొచ్చంకే దేముళ్ళకు చచ్చేంత ఆశండీ? ఏడుకొండల వాడినే చూడండి _ నిత్యం ఎంత బొచ్చు పోగేసుకుంటున్నాడో?

కాగా, అప్పటికి భూమ్మీద యీ బొచ్చు మార్కెట్లు (గుళ్ళు, దేముళ్ళు, జారులు, పూజారులు) వెలవక్కేదు! అంచేత సిద్ధార్థి తన బొచ్చును డైరెక్టుగా ఆకాశ దేవుళ్ళకే వేయటం, ఆవురావురంటూ శుక్రుడో శక్రుడో వొచ్చి, ఆ బొచ్చు కాస్తా పోగేసుకు పోవటం జరిగింది !

ఎవరి సిద్ధాంతం వారిది !

హీబ్రూలు పుట్టు వెంట్రుకల్ని యెహోవా ప్రీత్యర్థం హోమ గుండంలో వేసేవారు! మహమ్మదీయులకు మహమ్మదుగారు యిచ్చిన వెంట్రుకలకు "బాల్" మందిరాలు నిర్మించుకున్నారు!

మరింకో సందేహం ?

సిద్ధార్థుని వెంట్రుకలమీద భూమ్యాకర్షణ శక్తి పని చేయదా?

అ ప్రశ్న నన్నడిగితే కాదు - అడగండి బు. చ. కారుల్ని!

దేవతలు మూడు కోట్లా? ముప్పయి మూడు కోట్లా?

వైదిక పార్టీ జనాభా లెక్కలు సేకరించినపుడు మూడు కోట్లు; బౌద్ధ పార్టీ జనాభా లెక్కలు తీసినపుడు ముప్పై మూడు కోట్లు! ఎప్పుడో?

అప్పుడు! ఎప్పుడు? గుండు గొరిగిన తర్వాత సిద్ధార్థి తల వెంట్రుకలు రెండు వేళ్ళ పొడవుకు తగ్గి, కుడివైపుకు సుడితిరిగి, అతని దేహానికి (తలకు) అతుక్కు పోయాయి(ట)!

గొరిగింది తలకాదా?

కానట్టే తోస్తోంది! గొరిగితే నున్ననవుతుందిగాని కురచవటవేంటి?

నీది గొరిగాడు?

అడగండి బు. చ. కారుల్ని!

అప్పుడు! ఎప్పుడు? ఈవర కల్యాణం దరిమిలా సిద్ధార్థుని పూర్వ జన్మలో స్నేహితుడైన ఘటికారుడు మహాబ్రహ్మ (ఉపబ్రహ్మలెందరో?) వేషంలో వచ్చి, సన్యాసి క్కావలసిన 3 బట్టలు, గిన్నె, సూది, నడికట్టు, గొరుక్కునే కత్తి, నీటిని వడకట్టు సాధనం యిచ్చాడట!

ఈ భాగ్యానికి మహాబ్రహ్మ కావాలా? రావాలా? ఆ రోజుల్లో రొంబ్రూపాయలు తనవి కావనుకుంటే యే కుర్ర వెధవ తెచ్చి యిచ్చే వాడు కాడు?

[సూదులు మొట్టమొదట క్రీ. శ. 1545వ సం.రం. ఇంగ్లండులో తయారు చేశారని చెప్తున్నారు! సిద్ధార్థుని సూది ఘటికారుడు క్రీ. పూ. 6వ శతాబ్దిలోనే తయారించాడంటున్నారు! ఏది నిజం?]

అప్పుడు సిద్ధార్థుడు గుట్టంనుంచి సెలవు తీసుకున్నాడట! అది వియోగ దుఃఖాన్ని ఆపుకోలేక ఆయన పాదాలు నాకిందట! ఆ తర్వాత చనిపోయి 'అశ్వదేవత' అయిందిట!

(బౌద్ధ మతంలో మూఢ విశ్వాసాలు లేవనటం "బడ్మాష్" గిరి కాదా?)

త్రికాలజ్ఞాని - త్రిక్కశంకర యాత్రాలు

సిద్ధార్థుడు వైశాలి నగరంలో 'ఆలార కలము'డను వాని వద్ద శిష్యునిగా చేరాడట! కాగా, అతని శూన్యవాదం రుచించలేదట! అతనికి "గుడ్ బై" కొట్టి, అక్కణ్ణించి 200 మైళ్ళు నడిచి రాజగృహానికి వెళ్ళాడట!

[అమ్మ కడుపులోనే దేవతలకు బడిపెట్టిన (దేవ) గురువు! అక్షరాభ్యాసం నాటికే 64 లిపులు తెలిసిన అనల్ప పండితుడు! త్రికాలజ్ఞాని! ఆవలించకుండానే ప్రేవులు లెక్కపెట్టే ప్రబుద్ధుడు! అలాంటి కలసుని శిష్యుడై యేం 'స్టడీ' చేయాలనుకున్నాడు? మనలో మాట! అప్పటికే శూన్యవాద ముందటండీ?

కాగా, చ. కారుల లెక్క ప్రకారం అప్పటికే వైశాలిలో మహా పీరుడైన వర్ధమానుని 'స్టడీ' క్యాంపు వుందంటున్నారు! ఆ క్యాంపు 'ఆడ్రస్' సిద్ధార్థికి తెలుసా? తెలవదా? తెలిసి కూడా వెళ్ళలేదా? కారణం? చెప్పాలి బు. చ. కారులు!

రాజగృహంలో సిద్ధార్థి సన్యాసి వేషాన్ని రాజైన బింబిసారుడు చూచి, ముగ్ధుడై, యేలుకో నారాజ్యాన్ని యిస్తాను నీకు అన్నాట్ట! అందుకు సిద్ధార్థి అంగీకరించలేదట!

(అది ప్రజారాజ్యమా? బైరాగుల రాజ్యమా? అప్పుడు రాజులు తమ రాజ్యం సన్యాసుల కిచ్చేసి, చంకనాకి పోయేవారా? రాజ్యం వీర భోజ్యమా? సన్యాసులకి నైవేద్యమా? కవిత్వానికైనా కనీస సత్యప్రియత్వ ముండొద్దటండీ?)

రాజగృహంలో-సిద్ధార్థి, రాముడి కొడుకైన ఉద్దక రాముడి బళ్ళో ప్రవేశించాడట! అతని "చేతనా చేతన సిద్ధాంతం" సిద్ధార్థికి సయించలేదట! అతనికి 'గుడ్‌బై' కొట్టాడట!

(తన త్రికాలజ్ఞానం యెక్కడ తగలబడిందట?)

సిద్ధార్థి-రాజగృహం వొదిలేసి "ఉరువేల"కు వెళ్ళాడట! అక్కడ 'హఠయోగం'పట్టి, చిక్కి శల్యమై, ఒకనాడు స్పృహతప్పి పడిపోయాట్ట! సిద్ధార్థి చనిపోయాడని శుద్ధోదనునికి దేవదూత వార్త చేరవేశాడట! అసిత

ముని జోతిష్యంమీద అఖండ మూఢవిశ్వాసమున్న శుద్ధోదనుడు ఆ వార్త నమ్మక, ఆ తట్టుమొహం కూడా తిప్పలేదట ! కాగా, ఎక్కడోవుండి చూస్తోంది కాబోలు మాయాదేవి-చక్కా రివ్వున వచ్చేసి - శోకాలు చదివి, సిద్ధార్తిని లేపి, సొర్గానికి తిరిగి వెళ్ళిందట!

ఎలానైతేనేం! 6 సం.లపాటు హఠించి, శఠించి, హఠయోగం సాధించాట్ట సిద్ధార్థి!

(అందుకే 'మాతృదేవోభవ, పితృదేవోభవ' 'పితుశ్శతగుణం మాతా' అన్నారు! తండ్రి వెళ్ళలేదు! పిలవని పేరంటమనేమో పెళ్ళామూ వెక్కి చూడలేదు! కన్నకడుపు గదా! తల్లి - మాయాదేవి ! యే తంటాలు పడ్డదో! అక్కడి 'ఆఫీసర్ల'కి యేం మస్కా వేసిందో ! దొండో చెవికి తెలవకుండా వొచ్చి, పండంటి బిడ్డని బతికించుకుని పోయింది!

బతికుండగా మనకి పక్కవా దేం చేస్తున్నదీ తెలవటం అంతంత మాత్రమే! కాగా, చచ్చి యెక్కడో సొర్గంలో వున్న మాయాదేవికి సిద్ధార్థి మూర్ఛిల్లిన వార్త యెలా తెలిసిందా! తెలిసింది పో - స్వర్గాన్నుంచి యెలా వొచ్చిందా! రోలుమీనా! పెరోలు మీనా !

మొగుడికి మొహమైనా చూపక వెళ్ళిన ఆమె యే 'క్లాసు' పతివ్రతో! అదగండి బు.చ.కారుల్ని ఏంచెపుతారో విందాం!)

6 సంవత్సరాలపాటు హఠప్రయోగంతో కుస్తీపట్టి ఆ "ఫీట్" లగువూ బిగువూ గ్రహించిన సిద్ధార్థి, దానిలో పసలేదని నిశ్చయానికి వచ్చాడట! దానితో "శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్" అంటూ పాలు పెరుగు మీగడ వెన్న నేతులతో భోజనం పట్టుపట్ట సాగాడట ! హఠయోగంతో ఆయనేదో తమకు వొరగపెడ్తాడని అంతవరకు గోతికాడ నక్కల్లా కూర్చున్న కొండన్న ముఠా ఠీగురు, సిద్ధార్థుని వొదిలేసి, "ఛెలోజావ్" మకో మకాంకంటూ వెళ్ళారట !

(హఠయోగం - నక్క బిగువు, కుక్కదావు తప్ప అందులో

యేముంది వాళ్ళబొందఁ మన త్రికాలజ్ఞాని, అది తెలుసుకోటానికి 6 సంవత్సరాలు పట్టిందీ ; ఇహ కొండన్న (కౌండిన్య) విషయానికొస్తే అతనికి వయస్సుతోపాటు బుద్ధి పెరగలేదని తోస్తున్నది! సిద్ధార్థి పుట్టినప్పుడొచ్చి, సిసలైన చిలక (పలుకుల) జోస్యం చెప్పింది కొండన్నే! అతగాడికి హస్త యోగం పస తెలవదు-తన యోగం కీటుకూ తెలవలేదు! తెలిస్తే తన కళ్ళ ముందు పుట్టిన సిద్ధార్థి శిష్యరికం ఖర్మ అతనికెందుకు పట్టేది ; కొండన్న యిప్పటికీ బతికే వున్నాట్ట! బాబ్బాబు ; ఎక్కడైనా అగపడ్తే విజయవాడ, ఆకాశవాణికి కబురు పెట్టండిఃఁ)

సుజాత బంగారు పాత్ర !

సుజాత-ఉరువేలలోని 'సేనానినగర' పేనాని యింటి ఆడపడుచట! ఆవిడ బోధి వృక్షానికి మొక్కుంటే మగపిల్లవాడు పుట్టాట్ట ; ఆవిడకు పెళ్ళయిందాఁ పెనిమిటున్నాడా ; అను అడ్డదిడ్డ ప్రశ్నలు వేయకండి ! అందుకై ఆవిడ సదరు బోధిప్రియునికి యేడాదికొక విందు చేస్తుందట! ఆ దినం-బోధిసత్వునికి (సిద్ధార్థికి) బుద్ధి (బుద్ధత్వం) వచ్చిన దినం (వైశాఖ పూర్ణిమ)! అధిక వైశాఖమాఁ నిజ వైశాఖమాఁక్షయవైశాఖమాఁ అక్షయ వైశాఖమాఁ నేను యెన్నడో మనవి చేసుకున్నా తిథి, వారం, సంవత్సరం పేర్లడిగి దేభ్యాల్ని చేయొద్దని! సుజాతకు వకదాసి! దానిపేరు "పున్న"ఃఁ ఆది అన్నం తెచ్చిందటఃఁ దాని మతి మారణంకానూ ; బోధి చెట్టుకింద కొన్ని యేళ్ళనుంచి కూర్చున్న సిద్ధార్థిని చూచి, వనదేవత అనుకున్నదట !

(ఆ ముండకి ఆడా మగా తేడా తెలవదా ; బోధిచెట్టు మగపిల్లల్ని పుట్టిస్తుందాఁ దానికి అందుకు సరిపడు హంగులున్నాయాఁ నాకేం తెలుసుఁ అడగండి బు.చ. కౌరుల్నిఃఁ)

ఆ క్రితం రాత్రి సిద్ధార్థికి 5 పెద్ద కలలు వచ్చాయిట ; మరుదినం తనకు బుద్ధి (బుద్ధత్వం) వస్తుందని తెలుసుకున్నాట్ట!

కల నంబర్ 1 :- పెద్దపరుపు ; హిమాలయం తలగడదిండు ; తూర్పు సముద్రంలో ఎడంచెయ్యి, పడమర సముద్రంలో కుడిచెయ్యి, దక్షిణ సముద్రంలో కాళ్ళుపెట్టుకున్నట్టు (పంగదాపి, వెల్లకిల పరున్నట్టు)!

కల నంబర్ 2 :- సిద్ధార్థి చేతిలో తిరిపెపు (తిరియ) చెట్టు పుట్టి, అది ఆకాశానికి పాకిందట!

కల నంబర్ 3 :- నల్లని తల, తెల్లని వొళ్ళుగల పురుగులు, ఆయన మోకాళ్ళవరకు పాకాయట!

కల నంబర్ 4 :- నాల్గురంగుల పక్షులు, నలువైపులనుంచి వొచ్చి, ఆయన పాదాలపైన వాలి తెల్లగా మారాయట!

కల నంబర్ 5 :- అవుపేడ కొండ, దానిమీద సిద్ధార్థి-అది తన కాళ్ళకు అంటకుండా నడుస్తున్నట్టట!

ఇవటండీ ఆ అయిదు పెద్దకలలు ;

మొదటి కల భావం:- బుద్ధి (బుద్ధత్వం) వొచ్చినట్టుట!

రెండవ కల భావం:- అష్టాంగ మార్గమట;

మూడో కల భావం:- ఆయన ఆశ్రమానికి వచ్చిన సంసారులట ;

నాలుగో కల భావం:- సిద్ధార్థి ఉపన్యాసాలు విని ముక్తిపొందిన నాలుగు కులాల వాళ్ళట (జాతక కథల్లో బాలా కులాలున్నయ్ కదండీ;)!

ఐదో కల భావం:- అందరివీ తనవిగా వాడుకుంటూ, వాటిమీద తనకు మోజులేనట్టు పోజు పేయటమట;

(స్వప్న ఫలితాలమీద మీకు నమ్మకం వుందా; ఏ స్వప్న శాస్త్రంలో యీ భావాలున్నయ్ ; ఎప్పటివా శాస్త్రాలు ; అస్సలు సిద్ధార్థి తపస్సు – కలల తపస్సా; కలతల తపస్సా; స్వప్న ఫలితాలు చెపటంలో దానియేది

మహా దొడ్డవాడని, పాత బైబిలులోని "దానియేలు పుస్తకం" చెబుతోంది! ఆయన యీ కలల భావాలు చెప్పినట్టు ఇంచుమించు ఆనాటివాడైన సిద్ధార్థి చెప్పాడా ? యేవిటండీ యీ కలల భావాలకు ప్రామాణికం ? కవిత్వం గాక ?)

సిద్ధార్థికి సుజాత ఒక బంగారు కంచంలో ఆహారం తెచ్చిపెట్టిందట! తక్షణం-అప్పటివరకు దేవుడు సిద్ధార్థికి తెచ్చి పెడ్తున్న ఆహారం అదృశ్యమైందట!

(అరరే ! సిద్ధార్థి యెంతటి కృతఘ్నుడు ? దినమూ దేవుడిది తింటూనే! దేవుడున్నాడనక నీళ్ళు నమిలాడా ? దేవుడు తెచ్చి యిచ్చే ఆహారం తినేయటం లేదా? కుప్పవేస్తున్నాడా ? అదృశ్యమవటమేటండీ ?)

సిద్ధార్థి! ఆ బంగారు పాత్రను తీసుకుని "సుప్రతిష్ఠిత" అను ఘట్టానికి వెళ్ళి, స్నానముచేసి, ఆ పాత్రలోని ఆహారాన్ని తిన్నాడట! కాగా, ఆ దినానికి ఆయన భోంచేసి 49 రోజులైందిట!

[ఎందుకండీ యీ యూటా మాటలు? సుజాత అన్నం తెచ్చి పెట్టే వరకు దేవుళ్ళు తెచ్చిపెడుతున్న దేవిటి? ఆయన తింటున్న దేవిటి?]

ఆ బంగారు పాత్రను సిద్ధార్థి యేటిలోవేసి "నే నివ్వాళ బుద్ధుడ నయ్యేట్టయితే యీ పాత్ర యేటికి యెదురీదుతాది" అన్నాట్ట! తక్కిన ఆ పాత్ర 1 గుట్టం 'పవర్'తో 80 బారల దూరం ఎదురీది, సుడితిరిగి, మునిగి. పాముల రాజైన "కాలువి" లోకానికి పోయి. అంతకు పూర్వపు ముగ్గురు బుద్ధుల గిన్నెల్తో కొట్టుకుని, ఆ మూడు గిన్నెల కిందికి దూరిందట !

[ఇది చారిత్రక సత్యమట! ఈ వార్త హరి (కరస్పాండెంట్) ఆ గిన్నె వెంట వెళ్ళి సమాచారం సేకరించాడటా! అసలు సిద్ధార్థికి ముందు బుద్ధుడు యెందరట! క్రీ. పూ. 6వ శతాబ్దంలో బంగారు పాత్రలు యెంగిలి

విస్తరాకులతో బరాబరటాఁ ఆ గిన్నెను సిద్ధార్థి యేటికి యెదురీదవేఅంటే-
ఆ ముంద [గిన్నె] పాముల లోకానికి పరుగుదీయడవేంటిఁ పాములలోకం
పతా [చిరునామా] చెప్తారా బు. చ. కారులూఁ]

తుది ఘట్టం

సిద్ధార్థి ! దినమంతా మద్ది చెట్లకింద కాలక్షేపంచేసి, సాయంత్రం తనకు దేవతలందరూ (ఏ బాపతుఁ) ఆరాధిస్తూ పాటలు పాడుతూ తందనాలు తొక్కుతుండగా, బోధిచెట్టు వద్దకు పోయాట్ట!

[జైన పార్టీ ఫౌండర్ (వర్ధమానుడు)ది మద్దిచెట్టుట! కాగా, బోధిరావిచెట్టోఁ అదవి రావిచెట్టోఁ మఱ్ఱిచెట్టోఁ మద్దిచెట్టో యీ పురాణ రచయితలకు తెలిసినట్టులేదు - బోధి గయ వెళ్ళొచ్చిపవారు చెప్పాల్సిందే ఁ]

ఆలా పోతూ దారిలో పాములరాజు [కొలని] పెళ్ళామైన నాగి (ఆడపాము : ఆవిడ పేరు సువర్ణ ప్రభాసట!) ఆవిణ్ణి మీటైనాట్ట।

(ఏవిటీఁ మద్ది బోధిచెట్ల మధ్య నదీఁ ఆ నదిలో నాగరాజు లోకంఁ ఇది సత్యమాఁ బు. చ. కారుల పయిత్యమాఁ)

ఆ తర్వాత సిద్ధార్థి సొత్తియ (స్వస్తిక) అను వానివద్ద 8 గడ్డి కట్టలు తీసుకుని విదిలించారట। ఆ గడ్డి 8 మూరల పీటగా తయారైందట! అదే వజ్ర సింహాసనమట। బూమి అగ్గిగోళంగా వుండి చల్లారినప్పుడు మునుముందుగా యీ భూగోళంలో గట్టి పడ్డది ఆ వజ్ర సింహాసనమున్న స్థలమట! కాగా, ప్రళయంలో భూమి నిప్పుతో కాలి, నాశమయ్యేటప్పుడు ఆఖరున నశించేదీ ఆ స్థలమేనట ఁ

[అయ్యయ్యో! ఏవి జ్ఞానంఁ ఏవి విజ్ఞానంఁ క్రీ. పూ. 6వ శతాబ్దికే యీ భూమి గోళాకారంలో వుందని బౌద్ధులకు తెలిసిపోయిందా ఁ ఏ గ్రంథంలో యిలా వారు రాసుకున్నారు బాబూఁ]

"నా చర్మం, నా నరాలు, నా యెముకలు యెండుగాక! నా రక్తం, నా మాంసం ఇంకిపోవుగాక; బుద్ధి (బుద్ధత్వం) వచ్చేవరకు ఈ స్థలాన్ని వీడను, వీడనంటే వీడను" అంటూ సిద్ధార్థి గుల్లవేసిన రావి మట్టి (అశ్వత్థ బోధి) వృక్షం మొదట బహుకాలం భీష్మించుకుని కూచు న్నాడట!

[ఇంతకీ సిద్ధార్థి శరీరం రక్త మాంసాల తయారా? ధర్మంతో తయారా? దేవుడు గీవుడు 'జాన్తానై' అన్న ఆ పెద్దమనిషి, అన్నేళ్ళపాటు చెట్టుకింద చేసిన ఘనకార్యం యేవిటి? తపస్సా? యెవరిని వుద్దేశించి? తపనా? దేన్ని వుద్దేశించి? యిది హీన, మహా. వజ్ర, తాంత్రిక, తల తిక్క-యానాల్లో యే యానం పాలసీ? చెప్పాలి బు. చ. కారులు?]

మారుని యుద్ధ ప్రకటన

అప్పుడు – అంతిమ ఘట్టంలో కథ క్లయిమాక్స్ (రక్తి)కి రాగా, కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్య దంభ ఆసూయ ద్వేషాది దుష్ట ప్రపంచానికి దొరగారైన మారుడు సిద్ధార్థి మీదికి యుద్ధానికి సిద్ధ మయ్యాడట!

కథకు – దుష్టపాత్ర లేకుంటే, కథానాయకుని శిష్టత్వం 'పర పురుషుడు చెరబట్టని పతివ్రత పాతివ్రత్యంలా' పబ్లిసిటీ కోల్పోతుంది.

ఉదాహరణా:

ఏసుక్రీస్తు కథలో విలన్ (దుష్టపాత్ర) సాతాను: – (మత్తయి 4.1-11; మార్కు 1.13)

యెహోవా కథలో 'విలన్' పాము (Serpent)! – పాత బైబిల్ ఆదికాండ 3.1.

మహావీరుని కథలో విలన్ గోపాలక్!

మన సిద్ధార్థి కథలో విలన్. "సాహం కారత శంకరుం దలిగి నేత్రాగ్నిన్ పయిన్ వేయగా" యేనాడో బూడిదై పోయినమారుడు! వైదిక పురాణాల సమాచారం ప్రకారం అనాటి నుంచి మారుడు (మన్మధుడు) అనంగుడు; అంటే, శరీరం లేని శాలీ!

ఆనాడంత ఘోరం యెందుకు జరిగిందయ్యా; అంటే! తారకుడనే అసురుడు పెట్టే తంటాలు పళ్ళేక, పార్వతీ పరమేశ్వరులకు పుట్టిన 'ఫైల్మాన్' వినా వాణ్ణి చంపగలవాడు ఏడేడు పద్దాలుగు లోకాల్లో ఎవడూ లేకపోవటంవల్ల, ఈశ్వరునికి 'సెక్సు' బలహీనత పోగొట్టటంకోసం దేవతలు మారుణ్ణి పురమాయించారట! అదర్థం చేసుకోలేని పశుపతి(?) అతగాణ్ణి కాల్చి బూదిద చేశాడట! కాగా, సదరు అనంగునికి కాళ్ళూ చేతులూ తలా మొలా యెలా యేర్పడ్డాయో తెలవదు! ఏతా వతా వాడు సిద్ధార్థిమీద చెయ్యి చేసుకున్నాడనేది బు. చ. కారు లిస్తున్న బోగస్‌న్యూస్-సారీ-క్షమించాలి బోగటా!

'కారణం లేని కలహం వుండదు' అంటారు పెద్దలు!

సిద్ధార్థుడు కోరుతున్న దేవిటి; బుద్ధి (బుద్ధత్వం)! అది లోకానికి క్షేమమేగాని క్షామం కాదుగదా; మరి మారుడికి అదేం బుద్ధి; సిద్ధార్థితో యుద్ధం యెందుకు?

అస్సలు - 'సెక్సు' యంత్రాంగాన్ని 'స్టిములెంటు' చేస్తావికి మారుడనే ఏక క్రూరుడు వున్నాడా; వాడి 'జ్యుడిష్ డిక్షన్' యేది; అత డే మతస్థుడు; అన్య మతస్థులమీదికి అతడు పోతాడా; పోవచ్చునా; సాతాన్ క్రైస్తవేతరుల మీదికి, సైతాన్ ముస్లిమేతరుల మీదికి పోతున్నారా; సిద్ధార్థితో మారునికి యీ సిల్లీ గలాటా యెందుకు; యే లక్ష్యం నిమిత్తం పెట్టుకున్నాడు;

ఇది - కథను రక్తి కట్టించటానికి కవులాప్రవేశ పెట్టిన ఘట్టమండీ; దీన్ని చరిత్రని 'దివానా' కూడా అనడండీ!

"అప్పుడు మారుడు సైన్య సమేతుండై తనను నలుదెసల నుండి ముట్టడించగా సిద్ధార్థి యేనుగు నెక్కి మారుని యెదుర్కొన్న వాడాయెను!"

ఏనుగూ, ఎక్కడిదా పీనుగు, ఐరావతం కాదుగదా?

"మారుని కుమార్తెలైన అరతి (అనంగుని కూతురు కాదూ, - ఆ అంగంలేదు కాబోలు), దాహం, కామంచేసిన యావత్తు కృషినీ చిత్తుచేసే కాట్ట సిద్ధార్థి! మారుడు తనమీదికి పంపిన భూత ప్రేత పిశాచాల్ని శ... సమానంగా జమకట్టాట్ట!

84,000 మంది ఆడస్త్రీలు బట్టలు గిట్టలు విప్పేసి ఏక్‌దమ్మున పయిన పడితేనే "తదీయాంసద్వయం బంటి పొమ్మంచున్ దోచిన" బుద్ధి మంతుడు ఆఫ్ట్రాల్ యీ ముష్టి ముగ్గురు ముండలకై వ్రతం చెడతాడా?

బౌద్ధ పార్టీ రికార్డు ప్రకారం (1) కిలేశమారుడు (2) ఖండో మారుడు (3) మచ్చుమారుడు (4)అభిసంఖరమారుడు (5)మారదేవపుత్తుడు (పుత్రుడు)-ఆను 5గురు మారుళున్నట్టు తెలుస్తున్నది! ఆ లీస్టులో యీ ఒఠ్ఠి మారుడున్నట్టులేదు! మరి యీ తుంటరి వంటరి మారుడెవడు? చెప్పాలి బు.చ.కారులు:

మార-సిద్ధార్థుల గోర సంగ్రామం

మారుడు తుఫాను, నిప్పు, నీరు, ఇసక, ఉడుకు బురద, మండు తున్న బొగ్గు, కరిగినరాళ్ళు, నిప్పులుకక్కు బాణాలు వగైరా పాతకాలపు నాటు వస్తువుల్ని సిద్ధార్థిపై ప్రయోగించాట్ట! అవన్నీ వ్యర్థంకాగా, ఆఖరుకు ప్రళయం తర్వాత వ్యాపించు గుడ్డి చీకటిని (గాడాంధకారాన్ని) కూడా కల్గించివేశాట్ట!

ఈ మారుడు- వైదిక పౌరాణిక మారుడుకాడు; యెవడో మొరటు వెధవ! వైదిక పౌరాణికమారుడు పూలబాణుడు! వాడు పువ్వుల్నే తప్ప యిలా ఇసక, బుసకవేసే ఊర పందీయుడుకాడు! అతనివి అరవిందం, ఆశోకం, చూతం, పుల్లిక, నీలోత్పలము-అను 5 పూలమ్ములు! వాటినతను చెరకువిల్లుతో సంధించి, అరవిందంతో స్తనాల బుడిపెల్నీ, ఆశోకంతో కింది పెదవినీ (అధరాన్నీ), చూతంతో తలనీ, మల్లికతో (పల్లికతో కాదండో?) కిన్నుల్నీ, నీలోత్పలం (నల్లకలప)తో భగరంధ్రాన్నీ బాదేస్తాడట! ఎందుకూ? ఎదెక్కించటానికి! వీడో? వీడి తరహా, వీడి ఆయుధాలు పరిశీలిస్తే, వీడు సిద్ధార్థిని వధించటానికే రంగంలోకి దిగాడుగాని, అతనికి యెదెక్కించటానిక్కాదని తోస్తోంది! అవునంటారా? కాదంటారా? ఏమంటారు బు.చ. కాసులు?

చివరికి మారుడు నశించని వస్తువుల్ని పువ్వులూ, శ్రీగంధపొడిగా మార్చి సిద్ధార్థిపై వేశాడట!

నయమే-ముండా కొడుకు మారుడు మొదలు పెంట పేడవేసినా, తుదకు సెంటుచల్లి కుసుమాస్త్ర నామధేయం కూస్తయినా సార్థకం చేసుకున్నాడు!

భూగోళం బోనెక్కించి(టి)!

జుట్టు పట్టుకోలేక మారుడు కాళ్ళబేరానికి దిగాడట! తనకు పూర్వ జన్మ సుకృతం దండిగావుంది కనక అందుగ్గాను "గడ్డి కుప్పను" (వజ్ర సింహాసనాన్ని) యిమ్మని అర్థించాట్ట సిద్ధార్థిని!

అప్పుడు సిద్ధార్థి వేలితో భూమిని తాకి, యేవిటే వీటి వాజూలం వాస్తవమా? అని ప్రశ్నించాడట! అప్పట్లో యేర్పాటేమిటట? మనం చేసిన పన్ని భూమ్మీద గుర్తులుగా (చిత్ర లిపిలో) వుండటం (ఇప్పుడు లిపి

యేర్పడ్డది కామట్టి ఎవరి చేతలు వారి మాత్ర 'లిపి'లో 'రికార్డు'కావటం:)
రివాజట :

అప్పుడు (క్రీ. శ. 6 వ శతాబ్దంలో) భూగోళం మనిషాకారంలో వొచ్చి గడగడ వొణుకుతూ "గౌతమ బుద్ధుడు తన పూర్వజన్మల్లో అనేక పర్యాయాలు తన కళ్ళను నక్షత్రాలుగా యిచ్చిన విషయం" ప్రత్యక్షంగా సాక్ష్యం యిచ్చిందిట ! ఆ సాక్ష్యంవిన్న మాడుడు నోరు మూసుకుని పారి పోయాడట :

గడ్డికుప్ప నిమిత్తమా కామ సిద్ధార్థుల యుద్ధం : మనుషుల దిన వృత్తాంతాలు (డైరీ) మట్టి (భూమి)కాస్తుంటుందా: ఒక్క మానవజాతివా: యావత్ప్రాణి కోటివా: భూగోళం మనిషై వొచ్చిందా : నక్షత్రాలు గౌతమ బుద్ధుని గత జన్మల్లోవి కళ్ళా: నరుని కళ్ళెంత : నక్షత్రాలెంత : చెప్పాలి బు.చ, కారులు !

అమ్మయ్యా: అప్పుడు-సిద్ధార్థికి బుద్ధి (బుద్ధత్వం)వొచ్చిందిట! బుద్ధుడైనాడట! తనవేగాక యావన్మంది గత జన్మల వృత్తాంతాలు ఆయనకు కరతలామలకాలయ్యాయిట: జ్ఞాననేత్రంతో ప్రపంచంలో యెక్కడ యేది జరుగుతున్నదీ-యేం వుందీ ఆయనకు యిట్టే కన్పించసాగిందట !

అప్పటివరకు సిద్ధార్థి ఆబుద్ధుడే: తల్లి గర్భంలోనే వున్న ఆయన త్రికాలజ్ఞానం యెప్పుడు గతించింది : కార్యకారణాల పరస్పర కారణాలు తెలిసిపోయిన సదరు సుమేధ బోధిసత్వుడు తన మొదటి జన్మకార్కారణం యేవిటని చెప్పాడు: యీ దివ్యదృష్టి-దివ్యజ్ఞానం గలవాళ్ళకు ఆడా మగ యావత్ప్రపంచం దిగంబరంగా దర్శనీయమైన ఆ క్రీ.పూ. 6వ శతాబ్దంలో మానవతులకూడా మానభంగం తప్పేదికాదు గదా: బట్టకట్టుకున్న ప్రయోజనం కూడా వుండేది కాదుగదా:

దేవుళ్ళు, జీవుళ్ళు, దేహాల నిర్మాతలు, స్వర్గాలు, నరకాలు, స్వర్గ నరకవాసాలు- సుఖదుఃఖాలు, కర్మలు, గ్రహదారాలు, పూర్వపునర్జన్మలు,

జపాలు, తపాలు, స్వప్న ఫలితాలు - యిలాంటి పిచ్చినమ్మకాల బిళ్ళాయ్ బుద్ధిమంతుడా (బుద్ధుడా)? బుద్ధిహీనుడా? చెప్పాలి బు.చ. కాయలు!

జ యు గే యం

అప్పుడు బుద్ధుడు ఆనందంతో ? తో ? "ఓ శరీరాల నిర్మాతా (ప్రొడ్యూసరూ)! నిన్ను నేను వెతికా ! నీవు నాకు కన్పించలేదు ! జన్మలు యెత్తి దించి నాకు చచ్చేంత విసుగు జనించింది! నిన్ను కనుక్కున్నా ! నీ వికనా ఇంటి (ఒంటి)ని తయారు చేయలేవు! యీ యింటి దూలాలు విరగ్గొట్టా, వెన్నుగాడి పడగొట్టా ? కప్పు కూలింది ! నా మనస్సు కోరిక లన్నీ కొసకిపోయింది!" అంటూ "ఉదానం" అను పాట పాడాడట!

ఆరి బుద్ధ భగవాన్ !

సిద్ధార్థిది (దేహం) దూలాల కొంపా? అవును ! ఆనాడు మిద్దెలు లేవేమో? "నా యింటి దూలాలు విరగ్గొట్టుకున్నాను! నాయింటి వెన్నుగాడి పడిపోయింది! నా కొంప (దేహం) కూలిపోయింది! ఓ-ఆత్మలకు బాడీలు (శరీరాలు) నిర్మించే ఆసామీ నిన్ను కనుక్కున్నా, నీవిక నాకు యిల్లు (దేహం) నిర్మించలేవు! నాకు 'నా' అనేదిలేదు" అని సిద్ధార్థి అన్నాడా ? అన్నట్లే నిర్వాణం (సర్వనాశనం) పొందాడా ? ఆ నిర్వాణం నిమిత్తమే గదా సుమేధ బోధిసత్వుడు 548-551 అవతారాలు ధరిస్తా? యీ స్థితిలో "బుద్ధంశరణం గచ్ఛామి" చిలక పలుకుల "బవుద్ధులు" దేన్ని శరణం పొందుతున్నారు? పొందుతారు? నోటిమాట ఛాళీ తప్ప ! అస్సలు - యీ దేహాలకు ఒక ప్రొడ్యూసర్ (నిర్మాత) వున్నాడా ? వాడెవడు ? వాడికి కారణమెవడు ?...?...?...?...కాగా, కారణంలేని దెవరు ? ఇన్నేండ్లు తపించి సిద్ధార్థి సాధించిన ఘనకార్యం యేవిటి? అది ఆయన శిష్యులకెంత వరకు పంట పట్టింది ? ఆయన నశించిన (నిర్వాణం) అనంతరం అది యెంతకాలం వుంది? అసలు త్రికాలజ్ఞానం హంబక్ కాదా ?

★ ఛాలెంజి ★

బుద్ధుడు చారిత్రక వ్యక్తికాడు

(ఉత్తర భాగం)

2

7 దినాల డైరీ

సిద్ధార్థి - సిద్ధుడు (బుద్ధుడు) ఐన తర్వాత 7 దినాలు యెక్కడికి వెళ్ళలేదట !

మొదటి దినం :- ఆనందంతోను-

రెండవ దినం :- గడ్డికుప్ప (వజ్ర సింహాసనం) కాపాడు కుంటూను -

మూడవ దినం :- ధ్యానంలోను -

వాల్గవ దినం :- రత్నభవనంలో 10, 000 లోకాలకు వెల్తారిచ్చే బ్రహ్మదేవుని ప్రకాశానికి పై కాంతితోను -

ఐదవ దినం :- అరతి, దాహం, కామాల అంతరంగ మధన తోను -

ఆరవ దినం :- వర్షంతో, నాగ(పాము)రాజగు" ముచలిందుని"తో సేవ చేయించుకోవటంలోను -

ఏడవ దినం :- బౌద్ధ పార్టీ ప్రాపగాండా ప్లాను వేయటంలోను గడిపేశాడట!

[గడ్డికుప్ప వజ్ర సింహాసనమయిందా! అదిప్పుడు ఎక్కడ! ఏ మ్యూజియంలో వుంది! రత్నభవనం యెక్కడ! లోకాలు పదివేలా! ఆ జాబితా సెలవిస్తారా! అంతరంగ మధన అరతిని గురించా! రతిని గురించా! చెప్పాలి బు. చ. కారులు!

"యతికిని, బ్రహ్మచారికి,
అతులితముగ విధవముండ, కళ్వంబునకున్,
సతతము మైధున చింతయె!"
అనేది కల్ల పొల్లు కాదన్నమాటా!]

బ్రహ్మకు ప్రపంచ నిర్వాహక బాధ్యత వున్నదట! ఆ బ్రహ్మ కోరిన మీదటే బుద్ధుడు తన పార్టీని పాత (స్థాపించ) నిశ్చయించాడట! బుద్ధుని పాత గురువులైన అలారకలముడు, ఉద్దకుడు పరలోకానికి వెళ్ళారని దివ్యదృష్టితో తెలుసుకుని, బుద్ధుడు తన పాత పరిచయస్థులైన సన్నాసి పంచకానికి (ఏ గురు సన్యాసులకు) తన మతం యివ్వాలని సంకల్పించుకున్నాడట!

(క్రీ. పూ. 6వ శతాబ్దంలో బుద్ధుని ఖుద్దున భేటీ చేసిన ఈ బ్రహ్మ యెవరు! చెప్పాలి బు. చ. కారులు !)

తపుస్స - భల్లిక సభ్యత్వాలు

బుద్ధునికి మొట్టమొదటగా తపుస్స, భల్లిక అను ఇద్దరు వర్తకులు శిష్యులైనారట! వాళ్ళు గురువుగారికి కూడు పెట్టాలనుకున్నారట! గురువు

గారికి బొచ్చలేదట! అప్పుడు దిక్కులను పాలిస్తున్న నలుగురు రాజులు నాలుగు రాతి బొచ్చె లిచ్చారట! సదరు యిద్దరు శిష్యులు "బుద్ధం శరణం గచ్ఛామి, ధమ్మం శరణం గచ్ఛామి" (బుద్ధుడే మాకు రక్షణ! బచ్చమే మాకు రక్షణ) అను రెండు ప్రమాణాలుచేసి, బౌద్ధమతం సభ్యత్వం పుచ్చుకున్నారట!

దేశాల్ని కాకుండా దిక్కుల్ని మాత్రమే యేలుతున్న ఆ రాజులెవరు? సూర్యవంశ క్షత్రియులా? చంద్రవంశ క్షత్రియులా? నక్షత్రవంశ క్షత్రియులా? ఆగ్నివంశ క్షత్రియులా? ఎవరండీ వారు?

బుద్ధుడు రక్షకుడు కానప్పుడు, బుద్ధుడు సర్వనాశనం (నిర్వాణం) అయినప్పుడు "బుద్ధం శరణం గచ్ఛామి" ప్రమాణం జనాన్ని మోసగించుటకు కాదా?

మొదటి ఉపన్యాసం : మృగాలకు స్పెషల్!

బుద్ధుని మొదటి ఉపన్యాసం వినటానికి ఆ అడివిలోని పశు పక్ష్యాదులు వచ్చాయట! కాగా, మనుషులు ఏ గురు మాత్రమే ఆ ఉపన్యాసం విన వచ్చారుట! అయితే దేవతలు మాత్రం అందరూ (33,00,00,000 మందీ) హాజరయ్యారట! ఆ తర్వాత ఆ ఉపన్యాసం దేవతల నోట బ్రహ్మ దేవుడూ విన్నాడట! అ ప్రసంగం ధార్మిక, సాహిత్య, శిల్పాల ద్వారా ఆమరత్వం (చావులేని స్థితి) పొందిందట!

[అనువాదకుడుగాని, తర్జుమా దారుగాని, ద్విభాషి (దుబాసి)గాని, అధమపక్షం 'ట్రాన్స్‌లేటర్'గాని లేకుండా 'డైరెక్టు'గా పక్షులు, పశువులు, మనుషులు, దేవతలూ వారు, వీరను వివక్ష లేకుండా సదరు అడివిలోని

సర్వజీవరాశి, అర్థం చేసుకుని ఆనందించేందుకు, ఆచరించేందుకు ఆ కూటములో గౌతమ బుద్ధుడు ఉపయోగించిన 'లాంగ్వేజి' - అదే - భాష! యేదా? అని నా 'డౌట్'!

ఏహిభిక్ఖు - దేహిభిక్షం!

మృగాలతోపాటు ఆ ఉపన్యాసం విన్న మేధావంతుడు కొండన్న (కౌండిన్య)కు అప్పుడు గీతాకారుడు "జాతస్య హి ధ్రువం మృత్యు, ర్ధ్రువం జన్మ మృత స్యచ" అని ప్రవచించిన గీతం లాంటిది గుర్తొచ్చి, తల తిరిగిందట! అంతే: అర్జంటుగా అతనిమీద "అన్నత కొండన్న" (తెలిసిన కౌండిన్య) ఆను 'టైటిల్' పీమని పడిందిట! వెంటనే అతనికి ప్రపంచం నుంచి పారిపోవు ప్రక్రియనూ (పబ్బజ్జనూ), బౌద్ధ బిచ్చగాళ్ళ యూనిఫారం (గుండు గొరుగుడు, కాషాయి వస్త్రధారణ), పంచ సంస్కారాల (ఉప సంపద)నూచేసి, విధవకు మొక్కితే "నా లాగ వెయ్యేళ్ళు ఎర్తిల్లా" అన్నట్టుగా, ఏహి భిక్ఖు (మొదటి బిచ్చగాడు) అని దీవించాడట మన కొండన్నను గౌ. బుద్ధన్న!

ఈ కొండన్న తెనుగోడో, తెనుగేతరుడో, కాని, "పమయానికి నేనిది చంకనాకినా:" అనిపించుకునే అసమర్థ ప్రేరకుడు! సిద్ధార్థి శిశువుగా వున్నప్పుడు, 8 మంది పంచాంగపు బాపనయ్యలతో విచ్చేసి, సిసలైన జాతకం చెప్పిన వారిలో కొండన్న ఫస్ట్! సిద్ధార్థి హఠయోగ సిద్ధితో తమ జఠం వొదిలిస్తాడని, ఆశించి, నిరాశచెందిపారిపోయినపంచకంలో కొండన్న ఫస్ట్! బోధిసత్వులలో యీనాటికీ చావకుండా, మనక్కన్పించకుండా U. G. లైఫ్ (చీకటి జీవితం) కొనసాగిస్తున్న వారిలో కొండన్నే ఫస్ట్! కాపచ్చేమోగాని భిక్షువులలో, బౌద్ధ బిక్షువులలో మాత్రం కొండన్న ఫస్ట్ కాడు, లాస్ట్ కాడు!

వేదాలు త్రివిక్రముని, శైవ పురాణాలు శివుణ్ణి, వైష్ణవ సాహిత్యం వామనుణ్ణి ఆది ఔషధులని చెప్పతున్నాయ్! బవుద్ధ, "పార్టీ లిటరేచరు" 'దీపంకర, కొండన్న మొదలు కస్సపు (కశ్యపు)ని వరకు అందరూ బిచ్చ గాళ్ళే' అని అంగీకరిస్తున్నది! ఆ మాటకు వస్తే దీపంకరుడూ ఏహిభిక్ఖా (తొలి బిచ్చగాడు)కాడు! అతనికి ముందు ఎందరో బోధిసత్వులు! వారందరి బండారం బౌద్ధుల భాండాగారంలో లేదు! అందుచేత అధమ పక్షం బౌద్ధ పార్టీ యాచకులలో కూడా కొండన్నేవిటి? గౌ. బుద్ధుడే ప్రథముడూ కాడు, అథముడూ కాడు!

కాగా, మానవ జాతిలో తిరిపానికి వరవడీ. తిరిపెగాళ్ళకు నడవడీ ప్రవేశపెట్టి, యాచక వృత్తికి దేవతా ముద్ర వేయటంద్వారా బౌద్ధ పార్టీ (మతం) సోమరి వర్గాన్ని సృష్టించి, శ్రామికవర్గం కడుపు శాశ్వతంగా కొట్టింది! ఆ తర్వాత(నే) ప్రతి పార్టీ (మతం) అదే పంథా వేపట్టాయ్!

ఆనాటి నుంచి యీనాటి వరకు వాళ్ళూ వీళ్ళే కాదు, శంకరాచారి లగాయితు, ఉట్టికి నాలుగు చేర్లు తెగిన సన్నాసి వరకు నిరక్షర కుక్షులు, నిష్ఠ దరిద్రులు కూడా గురువులం, సద్గురువులం అంటూ బిచ్చాలు, పాద భిక్షలు గొరటూ ఎగ్గూ సిగ్గూ వొదిలేసి ఎగబడుతున్నారు దేశమ్మీదికి ఎసు బోతులను మరిపిస్తూ!

విచిత్రమేమంటే: యీ దేవభూమిలో తిరిపె మెత్తటం దైవ వృత్తిగాను, తిరిపెం వేయటం దైవకార్యంగాను, తిరిపెగాడు దైవంగాను ధార్మిక ముద్ర పొందాయ్! ఆ ఆసరాతో ముష్టి వ్యక్తులనుంచి సంఘపరమై బిచ్చమెత్తుకే వృత్తిగాను, బిచ్చంతో జీవించటమే తమ జన్మహక్కు - జాతి హక్కుగాను, అలా ముష్టివల్ల బతికేపే అగ్రకుల దైవజాతులుగాను సోమరి కులాలూ, ముష్టిలో వీరముష్టన్నట్టు, ఆ ముష్టి కులాల వాళ్ళనే ముష్టెత్తి జీవించు ఉపముష్టి కులాలు వెలిశాయ్!

సదరు ముష్టివాళ్ళు నియమాలు, నిబంధనలు (రూల్స్ & రెగ్యులేషన్స) కూడా యేర్పాటు చేసుకున్నారు!

ఉదాహరణకు :- ముష్టివాళ్ళ మొరలు!

బ్రాహ్మడు-భవతి భిక్షాన్దేహి-అనే మొరవెట్టాలి !

క్షత్రియుడు-భిక్షాన్భవతి దేహి-అనే మొరవెట్టాలి !

వైశ్యుడు-భిక్షాన్దేహి భవతి-అనే మొరవెట్టాలి!

(భవత్పూర్వయా బ్రాహ్మణో భిక్షేత (28), భవన్మధ్యయా రాజన్యః (29), భవదన్తయా వైశ్యః - ఆపస్తంబ సూత్రమ్. 1.1.3 30)

అని శ్రోత్రియ శాసనం!

ఈ మొరలు - యాచకులకు వాలుగాను, దాతలకు వీలుగాను వుంటాయ్-ఆ వచ్చిన బిచ్చగాడు యే కులానికి చెందినవాడో, వాణ్ణి యెలా గౌరవించి, యేపాటి తిరిపెంవేయాలో దాతకు తెలుస్తుంది! తదనుగుణంగా, దాత బిచ్చగాళ్ళను తరతమ భేదాలు పాటిస్తూ, బిచ్చగాళ్ళు తగాదా పడకుండా, వాళ్ళ గౌరవప్రపత్తులు అరాబ్ కాకుండా సత్కరిస్తుంటాడు :

ఉదాహరణకు :-

బ్రహ్మ క్షత్రియ వైశ్య (ముగ్గురు) బిచ్చగాళ్ళు ఒకేసారి బిచ్చానికి వచ్చారనుకోండి! దాత ముందుగా బ్రాహ్మణ బిచ్చగానికి నమస్కరించి, ఆసీనుణ్ణిచేసి, బిచ్చం వెయ్యాలి! తర్వాత క్షత్రియ బిచ్చగానికి నమస్కరించి బిచ్చం వెయ్యాలి ! ఆ తర్వాత వైశ్య బిచ్చగానికి బిచ్చం వేస్తే చాలు !

షరా:- ఎట్టి పరిస్థితుల్లోనూ శూద్రాదికి బిచ్చమెత్తుకుని జీవించే హక్కులేదు! శూద్రునికీ పై మూడు కులాల వాళ్ళకూ వెట్టిచాకిరి చేస్తూ వాళ్ళు పెట్టిన యెంగిలి మెతుకులు తిని బతకటమే విధి!

ఇక్కడో తమాషా వుంది ! దాతకు బిచ్చగాడు యే కులస్థుడో

సదరు బిచ్చగాడు మొరపెట్టిన మొర(స్లోగన్స్)తో తేలిపోతుంది - మరి, దాత యే కులస్థుడో బిచ్చగానికి తెలవ్వద్దూ! అందుకు యీక్రింది 'రూల్స్-బిచ్చగాళ్ళు యేర్పాటు చేసుకున్నారు:

దాత-బ్రాహ్మడైతే తన కుడిచేతిని తన చెవులవరకెత్తి, క్షత్రియుడైతే వక్షస్థలం వరకెత్తి, వైశ్యుడైతే తొడలవరకు కుదించి, శూద్రుడైతే మోకాళ్ళవరకు దించి రెండు చేతులతో బిచ్చగానికి నమస్కరించాలి!

(దక్షిణబాహుం శ్రోత్ర సమం ప్రసార్య బ్రాహ్మణోఽభివాదయీత్, ఉరస్సమం రాజన్యో, ఊరుస్సమం వైశ్యో, నీచై శూద్రః ప్రాంజలి రితి-ఆపస్తంబసూత్రం, వైద్యనాథ దీక్షిత స్మృతి ముక్తాఫల!-82 వ పుట!]

షఠ:- క్రింది కులంవారు పై కులంవాణ్ణి యాచించటం నేరం; శిష్టాచారం: అతిథి (బిచ్చగాడు) దేవునితో సమానం (అతిథి దేవోభవ)! దాత భార్య సచ్ఛీల యగుగాక ఆ రాత్రి ఆవిడ ఆ బిచ్చగానికి అరువు పెళ్ళామే!

మరీ-అమానుషమూ, అతి సిగ్గుచేటైన విషయమేమంటే! యీనాటికీ యీ "దైవభూమి"లో శ్రామికవర్గాలు చండాలురు; సోమరి కులాలు దేవులు! కాగా; ఆచార విచార ప్రచారాల్లోనూ, ఆహార, విహార, వ్యవహారాల్లోనూ శాసనం, శాసనాధికారం సోమరికులాల వాళ్ళదీ, వాళ్ళపూర్వీకులు పుట్టించిన పారీక్షత్తులదీ!

ఈ బడ్జాష్ వ్యవస్థకు యీ దేశంలో ఆద్యులు, బాధ్యులు బౌద్ధులు-బౌద్ధ భిక్షువులు!

అడుక్కునే వాళ్ళ ఆదిమ సంఘస్థాపన

'ఏహిభిక్కు' కొండన్నతో మొదలైన యీ బికారి గ్రూప్ 'మెంబర్ షిప్' 60 మందికి పెరిగిందట! అప్పుడు సభ్యుల గుర్తింపుకు [1] గుండు గొఱుగుడు [2] కాషాయ వస్త్రధారణ [3] బుద్ధం, ధర్మం, సంఘం శరణం గచ్ఛామిలను అనిపించడం ఆరంభించారట!

ఆ తర్వాత–సమయానుకూలంగా రేట్లు మార్చబడును – అన్నట్టు ప్లేటుమార్చిన దీక్షా విధానం 'వినయ పిటకం'లో చూడగలరు!

(దేశంకోసం అంకితమైనవాళ్ళు జీవించుటకు "దేహి" అనటం అడుక్కోవటమా? అది తప్పా? అనొచ్చు నా మిత్రులు! ఈ "భిక్షుకపద్ధతి బుద్ధుడు ఆరంభించారంటున్నారు! ఆయన సిద్ధాంతం హీనయానం? హీన యాన సిద్ధాంత మేవిటట? "అడుక్కు– తినటం– శేషం లేకుండా నాశనం కావటం!" ఇందుకు ఏర్పడిన మందను ఏమనిపిలవాలి? ఈ జీవచ్ఛవాలను దేశం యెందుకు పోషిందాలి?

మగవిధవల్లా బోడిగుళ్ళు! "శ్రీకృష్ణ పరబ్రహ్మణేనమః" అన్నట్టు "బుద్ధం శరణం గచ్ఛామి" పుకార్! బొచ్చె పట్టుకుని యిల్లిల్లు తిరిగే యీ దిక్కుమాలిన ఘరానా బిచ్చగాళ్ళు యెవరిని వుద్ధరించారు? యెవరిని వుద్ధరిస్తున్నారు?

పరాన్నభుక్కులు, స్వప్రయోజనపరులు, ఐన ఎలికలు, పిచికలు, బుద్ధంకులకూ, బుద్ధుని (హీన) యాన భిక్కులకూ వేషభాషల్లో మినహాయిస్తే, వృత్తిలో, జీవితలక్ష్యంలో వ్యత్యాసం యేవిటిట?

మన దేశంలో హంసలను. పరమహంసలను, గురువులను, జగద్గురువులను, యితర దేశాల్లో వక్తలను, ప్రవక్తలను, టిబెట్టులో లామాలను, దలైలామాలను, పంచన్ లామాలను చూదాం-చూస్తున్నాం-

"తలలు బోడి ఆయినంత మాత్రాన వారి తలపులు బోడైనవా? జాతక కథల్లో యెక్కువభాగం దారితప్పిన వీరభిక్కుల దరిద్రపు జీవిత వృత్తాంతాలే కదా?

యీ దిక్కుమాలిన భిక్కుల మోహంలోపడ్డ మనల్ని—
"కోటి విద్యలా పొట్టకూటి కొరకు" కాదని నిరూపించారా?
"జటిలో, ముండీ, లుంచితకేశీ, కాషాయాంబర బహుకృతవేషీ,
పశ్య న్నపిచ న పశ్యతి మూఢో హ్యుచర మిమి త్తం
బహుకృతవేషః"
"వేషం న విశ్వసేత్ప్రాజ్ఞో వేషో దోషా య జాయతే,
రావణో భిక్షురూపేణ జహార జనకాత్మజామ్"
ఇలాంటి పాతకాలపు (వాళ్ళ) హేతుసూక్తులనైనా ఖాతరు చేయకుంటే మనరాత యేమౌతుంది?
బిచ్చం జీవిత సమస్యకు పరిష్కారమా?
బిచ్చగాళ్ళు జీవిత సమస్యల్ని పరిష్కరిందారా? పరిష్కరిస్తారా?
ఎందుకండీ బౌద్ధ భిక్కులపై ఆ పాయని ఆప్యాయత?
ఏ కాలంలో మాటెందుకు? మన కాలంలో మన కళ్ళయెదుట "బైక్షుకవృత్తి యే సమస్యకూ ప్రతిబంధకమే కాని- పరిష్కారం కాదు" అని గాంధీని 'కాపీ'చేసిన బిచ్చగాళ్ళు ఘనంగా రుజువు చేశారు కారా?

1) ఆచార్యవినోబా (వినాయక్ నరహరిభావే) భూసమస్యని పుట మార్చు నిమి త్తం భూదానోద్యమం చేపట్టి, తొండలు గుడ్డెట్టు భూమైనా, కోర్టు పేచీల్లోవున్న కొండైనా సరేనని దోసిలొగ్గి చెడతిరిగాడు;

2) ఆచార్య బన్సాలీ; పశు సమస్య పరిష్కారం నిమి త్తం గోదానోద్యమం చేపట్టి, గొడ్డుమోతు ఆవుల కూడా సిద్ధపడ్డాడు;

3) సర్దార్ స్వామి సీతారాం; ఆర్థిక సమస్యను హతమార్చు నిమి త్తం హిరణ్య దానోద్యమం చేపట్టి యెంతిచ్చినా పుచ్చుకున్నారు;

[ఇదే సమయంలో నేను బ్రహ్మచారుల సమస్య పారదోలు నిమి త్తం కన్యాదానోద్యమం చేపట్టి పుట్టుకుంకల, మాచకమ్మల దానమైనా పట్టటానికి వెనకాడకూడ దనుకున్నా! కలిసిరాలేదు!]

జరిగిందేమిటి? ఆ ఉద్యమాలు ఒరిగించిందేవిటి?

అవి సమస్యల తీవ్రతను నీరు కార్చి, ఎక్కడివాని నక్కడ 'చిరంజీవ, సుఖీభవ' అన్నాయే తప్ప, సమస్యల్ని చక్కపరచాయా?

ఇంతకీ నే చెపుతున్న దేమంటే? యీ పనికి మాలిన, మానాభిమాన శూన్య, మానవత్వ విహీనమైన అడుక్కునే (భిక్షక) వృత్తికీ, అడుక్కునే వాళ్ళ యూనియన్ల (భిక్షక సంఘాల)కీ ఆరంభకులు, ప్రారంభకులు బౌద్ధులు! ఆ అవశేషాలే నేటి ఆశ్రమాలూ, పీఠాలూ; వాని అపరశేషులే కుల గురువులూ, జగద్గురువులూ; అమ్మవార్లూ, బాబాలూ, సన్నాసులూ, స్వాములూ, హంసలూ, పరమ హంసలూ మున్నగు ఆచ్ఛాసిన ఆలల-పోతులూ :

భిక్కులు - దొంగలు

మహాత్మాగాంధీగారి సబర్మతీ ఆశ్రమ నియమాలను గూర్చి ఇచ్చిన సందేశాలను "మహాభాషిత రత్నాకరం" అను పేర నేను 1932వ సం.రం. ప్రచురించా; కాగా, అందుకు కావలసిన ద్రవ్యాన్ని "దేశోద్ధారక, విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావుగారు" అందివ్వటమేగాక, ఆంధ్రపత్రికలో 3 మాసాలపాటు ఉచితంగా ప్రకటనలువేసి, అ పుస్తకాలు విక్రయింపచేసి, క్రయ ధనం దమ్మిడీలతోసహా నా కంద చేయించారు! అందుకు కృతజ్ఞతగా, రేపల్లెలో వారి పేర "దేశోద్ధారక స్వదేశీ స్టోర్సు" నెలకొల్పి-దానికి వారే ప్రారంభోత్సవం చేశారు!

ఈనాడు నే నీ స్థితిలో వుంటానికి ఆనాడు దేశోద్ధారకులు నాకు పెట్టిన భిక్షే కారణం!

అయితే బిచ్చాని కూడా నీతి నియమం వుంది! సదరు "మహాభాషిత రత్నాకరం"లోని "యజ్ఞ మనగా నేమి?" అను శీర్షికలో మహాత్మా గాంధీజీ యిలా ప్రవచించారు :

"ఇతరులకు మనము సేవ చేయుట కొక సాధనముగ మాత్రమే మన కీ శరీర మీయబడినది – కాబట్టి, సేవచేయక భుజించువాడు దొంగిలి తినుచున్నాడు !"

ఆధునిక మహాభిక్షువు – ఆచార్య వినోబా (వినాయక్ నరహరి భావే)జీ బిచ్చానికి యీ క్రింది నిర్వచనం యిచ్చారు :

"అధిక్‌సే అధిక్ యోగ్యతా ప్రాప్తకర్ సమాజ్‌కీ అధిక్‌సే అధిక్ సేవా కర్నా ఔర్ నిర్వాహ్ మాత్ర కేలియే కమ్‌సే కమ్ లేనేకే మానీ భీఖ్ హై.

ఇన్‌కే అతిరిక్త జోలోగ్ భీఖ్ మాంగ్‌తేహై, వే సమాజ్‌కే చోర్ హై."

– వ్యావహారిక్ సభ్యతా (హిందీ) పేజీ 50.

(అత్యధికమైన అర్హత కలిగి, సమాజానికి అత్యధికంగా సేవ చేయుటకై జీవించుటకు మాత్రమే అతి తక్కువ యాచించుట భిక్షం! అలాగాక అందుకు విరుద్ధంగా యెవరు తిరిపె మెత్తుతారో, వారు దొంగలు !"

ఇప్పుడు చెప్పండి –

తా మొక్కరు మాత్రమే పేలిపోవటానికి (నిర్వాణానికి) తంటాలు పడు హీన (బుద్ధ)యాన బౌద్ధులు, చివరి క్షణం వరకు విందు భోజనాలతో విహారాలు చేశాడంటున్న గౌతమ బుద్ధుడు దొంగలుకారా?

గారడీతో బారడీ

ఉరువేల కస్సపునికి 500 మంద శిష్యులట! నది కస్సపునికి 300 మంద శిష్యులట; గయ కస్సపునికి 200 మంద శిష్యులట! ఈ సోదర త్రిమూర్తుల్ని తన పార్టీ (మతం)లోకి రాబట్టుకోటానికి గౌ. బు. విప్పుల్ని, రాళ్ళనీ కక్కు డెండు (నిర్విష) సర్పాలను గెల్చాడట! దేవతలు

దిగొచ్చి తనను దర్శనం చేసుకునేలా చేశాట్ట! ఉరువేల కస్సపుని మనస్సులో వున్నది వున్నట్టు చెప్పేశాట్ట! మొద్దులను (మనుషుల్నీ మానుల్నీ) విరిచాట్ట! అవీ ఇవీ కల్పి వెరశి 3,500 ఇంద్రజాల మహేంద్ర జాలాలు చేశాట్ట!

మతమే మాయ! వాళ్ళ బతుకే మాయ!
మతాలలో సార మింతే సయా!

పార్టీ ఫిరాయింపు దార్లకు-పదవుల యెర!

'రాజగృహం'లో సంజయుడను ఒక తపోధనునికి 250 మంది శిష్యులున్నారట! వారిలో మౌద్గల్యాయన గోత్రులైన సద్బ్రాహ్మలు సారి పుత్త (శారద్వతీ పుత్రుడు), మొగ్గల్లాన (మౌద్గల్యాయన) ముఖ్యులట! ఆ యిదరు సంజయునికి సలాంకొట్టి, గౌ. బు. కంపెనీలో చేరారట! అందుకు ప్రతిఫలం - సారిపుత్తుడు ఆత్మజ్ఞానులకు అధిపతి అయినాడట! మొగ్గల్లాన ఇద్ధి (ఇంద్రజాలకుల) వాయకుడై, తరచుగా స్వర్గానికీ, ఇతర లోకాలకూ పోతూ, అక్కడ వివసిస్తున్న (చచ్చిన) వాళ్ళ యిబ్బంది సబ్బందుల్ని చక్కచేసి, తిరిగి వస్తుండే వాడట!

[పరలోకాలూ, నొర్గాలూ వున్నాయా? అక్కడ 'చచ్చినవాళ్ళ - బతికి' వుంటారా? వాళ్ళకు సమస్యలు కూడా వుంటాయా? ఆ లోకాలకు మొగ్గల్లాన ఏ విధంగా ఏ ఇంధనంతో నడిచే, ఏ వాహనంద్వారా వెళ్ళే వాడు? సవరు చారిత్రక సత్యాల్ని సవివరంగా చెప్పాలి బు. చ. కారులు!]

కపిలవస్తు నగర క్యాంపు

రాముడు లంకా నగరాన్నుంచి అయోధ్యపుర వరానికి వస్తున్నాడను శుభవార్త మనోవేగంతో వెళ్ళే పుష్కర విమానానికంటె ముందుగా

వాయునందనుడు (హనుమంతుడు) వాయువేగంతో వెళ్ళి భరతుని చెవిని వేశాడని బ్రహ్మర్షి [ఆది కవి] వాల్మీకి రామాయణం చెబుతుంది! సవరు కట్టుకథ త్రేతాయుగం[?]ది! కాగా, క్రీ. పూ. 6వ శతాబ్దంలో గౌ. బు. రాజగృహం నుంచి, కపిలవస్తు నగరానికి 20,000 అర్హతుల మందతో వస్తున్నారనే సువార్తను కౌలుదాయి (మంత్రి కుమారుడు) వాయుమార్గాన వారికంటె ముందుగా వెళ్ళి శుద్ధోదనునికి చెప్పేశాడట!

(ఇంత చండాలపు ప్రజ్ఞావంతులు ఏ దేశ చరిత్ర (హిస్టరీ)లోనైనా వున్నారా? చెప్పాలి బు. చ. కారులు.)

గురువన్న తర్వాత శిష్యునికంటే వో గురిగింజంతైనా పైనున్న వాడే పక్కా గురువు! కౌలుదాయి వాయు మార్గాన నడిస్తే గౌ. బు. భూ మార్గాన పోతాడా? ఛస్తే! గౌ. బు. వాయుమార్గాన వెళ్ళాడట! అది నేచురల్! అధికం - తన స్వబంధువులైన శాక్యులకు తన తడాఖా చూపించాట్ట! ఎలా? ఆకాశమ్మీద నిలిచాడట; తన దేహం పైనుంచి నిప్పునీ, కిందినుంచి నీటినీ, ఎడమ కుడి రెండు వైపులా ఎడా పెడా మార్చి 22 సార్లు తెప్పించాడట! ఆ దెబ్బతో దంగై అందరికన్న ముందు శుద్ధోదనుడే తన సుపుత్ర రత్నాన్ని పూజించాట్ట!

(ఏ విధంగా ఐతేనేం? సిద్ధార్థి క్షుద్ర విద్యలు ప్రదర్శించి, సిద్ధుణని తెలుపుకున్నా డన్నమాట! సిద్ధులున్నాయా స్వామీ?)

గౌ. బు. గగనమ్మీద నిలిచాడంటే, కనీసం ఆ సమయంలోనైనా ఆయన దేహం గాలికంటే తేలికై, కదలని మెదలని అచలమై వుండాలి; ఆవునంటారా? కాదంటారా? ఏవంటారు బు. చ. కారులు?]

అప్పుడు గౌ. బు. అక్కడున్న శాక్యులలో ఎవరు ఏ పాటి వర్షం కావాలనుకుంటే వారిమీద ఆ పాటి వర్షం కురిపించాట్ట;

(ఇలాంటి చారిత్రక సత్యాలు నమ్మి రాస్తున్నారా? నమ్మక రాస్తున్నారా? నమ్మమని రాస్తున్నారా? నమ్మరని రాస్తున్నారా? ఎందుకు రాస్తున్నారు? ఏమని రాస్తున్నారు? చెప్పాలి బు. చ. కారులు!)

బొండితో వైకుంఠ యాత్ర

గౌతమ బుద్ధుని సవతి తల్లి (మహా ప్రజాపతి) కుమారుడు నందుడు! నందుడు సుందరి అను సుందరాంగికి తన డెందాన్ని యిచ్చాడట! ఆడెందాన్ని మందలించి, నందుని సన్నాసి [బౌ. భి.] ని చేయాలి! అందుఏమి త్తం అతనిని గౌ.బు. స్వర్గానికి కొనిపోయి అప్స రసల్ని చూపించాట్ట! అప్సరసలకు బట్టా గిట్టా జొన్తానై యట! ఆ (?) చూచిన నందుడు [మొహం మొ త్తి!] వై రాగ్యం పొంది, సుందరిని విస్మ రించి, బౌద్ధ భిక్షువుల మందలో చేరిపోయాడట!

(స్వర్గం వుందా? ఆది భూగోళానికి యెటువైపు? యెంతదూరం? యెన్నాళ్ళయాత్ర? యేవిటి వాహనం? అక్కడికి వెళ్ళాలంటే వీసా గీసా సిస్టం యేవన్నా వుందా? ఏవనుకోరనుకుంటా. చలి దేశాలకు వెళ్ళేవాళ్ళు ప్రత్యేకంగా చలి దుస్తులు ధరించి వెళ్తారు. మరి స్వర్గానికి యీ "మల మూత్రాల కొంప"(తో) వెళ్ళవచ్చునా? వేరే శుద్ధశరీరంతో వెళ్ళాలా? సదరు ఆ శుద్ధ శరీరాల సప్లయ్ యెక్కడ? అప్సరసల్ని చూస్తే ఆడగాలి వొదుల్తుందేం? అన్నట్టు మరిదా_శుభువుగా వున్న సిద్ధార్థి రిక్షా లాగిన అప్స రసలు కపిలవస్తు నగర కాపరం యెప్పుడు యె త్తేశారూ? ఇవి చొప్పదంటు ప్రశ్నలనుకున్నా-తప్పదు మరి-ప్రత్యు త్తరం చెప్పాలి బు.చ.కారులు)

బెడిసి కొట్టిన జ్యోతిష్యం

సిద్ధార్థి-తనకు కుమారుడు పుట్టాడు-అన్న వార్త విన్నప్పుడు, తన కొక బంధం (రాహులుడు) పుట్టినట్టు ఆరోపించుకున్నాడు; కపిలవస్తు నగరంలో గౌ. బు. క్యాంపు వేసిన 7వ నాడు - యశోధర - కుమారుడైన రాహులుని గౌ.బు. వద్దకు పంపించిందట ; అంతే అతణ్ని కూడా బవుద్ధ బిచ్చగాణ్ణి చేశాడట గౌ. బుద్ధుడు !

[జ్యోతిషం-నిజం అవ్వచ్చు, అవ్వక పోవచ్చు-అన్న పార్వతమ్మ శాపం ఫాల్స్ కాదంటారా; చెప్పాలి బు.చ. కారులు]

దేవదత్తునిపై చార్జిషీటు !

గౌ.బు. కపిలవస్తు నగరంలో బాలామందిని సన్నాసుల్ని చేశాడట! వారిలో అమితోదనుని (యాయన శుద్ధోదనునికి యేమౌతాడో తెలవదు మరి) ఇర్వురు కుమారుల్లో పకడైన ఆనందుడు (ఎలయిస్-మహానాముడు) మొదటిదారి కన్గొన్నాడట; శాక్యుల రాజైన భద్దియ (భద్రయ్య) మూడు విద్యలు నేర్చి అర్హత పొందాడట! అమితోదనుని మరో కొడుకైన అనురుద్ధుడు సదరు మూడు విద్యల్లో రెండవదైన T. V. (దివ్యదర్శన సత్తా) పొంది జీవుల జనన మరణాల 'సీక్రేట్' గ్రహించేశాట్ట! ఇహ జాతక కథల్లోని విలన్ వున్నాడే, గౌ.బు. పిన్నబ్బ (?) కొడుకు దేవదత్తుడు ? అతను "మాబ్ ఎట్రాక్షన్" నిమిత్తం ఇద్ది/సిద్ధి పొంది "మెజీషియన్" అయినాడట !

(సుమేధ బోధిసత్వుడు 547-550 అవతారాలెత్తేవరకు దేవదత్తుడు తన దుష్టబుద్ధి [విలన్ పాత్ర]ని విరమించలేదని చాకిరేవుపెట్టి జాతకకథలు చాటుతున్నాయ్! కాగా, సిద్ధార్థికీ దేవదత్తునికీ సిల్లీ తగాదాలుండేవని అక్కడక్కడా పొక్కుతోంది; పొక్కటపేంటి వున్న వాస్తవం చెప్పుకోటానికి;

యశోధర వెంట కూడా పట్టాడట! అజాత శత్రుమహారాజును లోబరచుకుని "ఆల్‌వరల్డ్" "అడుక్కునేవాళ్ళ ఆదిమ సంఘానికి" గౌతమ బుద్ధుని తీసి వేయించి తాను నాయకుడవటానిక్కూడా కుట్ర చేశాడట; గౌ.బు.ని ఖూనీ చేయించటానికి గత్తి ప్రయత్నం చేశాడట ! అది ఫలించకపోగా చివరకు తానే గౌ.బు ని ఖూనీచేస్తానికి, కిందనడుస్తున్న గౌ.బు.మీద "గిజ్జకూట" పర్వతమ్మీదినుంచి పేద్ద బండను తోశాడట ! అది మధ్యలోనే ఆగిపోయిం దట! కాగా, ఆ రాయితగిలి లేచిన రాతిముక్కలు గౌ. బు. కాళ్ళకు తగిలి రక్తం స్రవింపచేశాయట! 'నలగిరి'అను మదపుటేనుగును గౌ.బు.ని చంప టానికి పంపగా దానిని గౌ.బు. మాయను ప్రయోగించి సాధువును చేశాట్ట! సంఘంలో కలకలం పుట్టించుటకై సంఘంలో 5 గట్టి నిబంధనలను చేర్చా లని పట్టుపట్టాడట! వాటిని గౌ.బు. ఒప్పుకోనూలేదు, తోసేయనూ లేదట! దానితో దేవదత్తుడు గౌ. బు. "ముండల ముతాకోరనీ, డబ్బు గడ్డితింటా డనీ" అపవాదులు వేశాడట! అది విని వైశాలి సభ్యులు 500 మంది గౌ. బు.ని విడిచివెళ్ళి దేవదత్తుని గ్రూపులోచేరారట! గౌ.బు. సారిపుత్త, మొగ్గ ల్లానలను పంపగా, వాళ్ళిద్దరు ఆ 500 మందికి నచ్చచెప్పి, చొచ్చకొట్టి తోలుకొచ్చి గౌ.బు. గ్రూపులో కల్పారట! పాపం వూరికే పోతుందా ? ఆఖరుకు దేవదత్తుడు వ్యాధిగ్రస్తుడై, 9 నెలలు కృశించి, దావబోయే ముందు బుద్ధుని చూడాలనే కాంక్షతో జేతవనానికి "సవారిలో" వచ్చాడట ! కాని, గౌతమ బుద్ధుని చూడకుండానే శాశ్వతంగా కన్నుమూసి, భూమి లోపలికిపోయి, ఆ దారిని అవీచి నరకానికి పోయాడట ;

(పై రిపోర్టు చారిత్రక సత్యమటా; ప్రస్తుతము దేవదత్తుని "పతా" అతని కార్యక్రమం యేవఁటా; చెప్పాలి బు. చ. కారులు)

విందులు - బహుమతులు

గౌతమ బుద్ధునికీ, ఆయన శిష్యకోటికీ విందులు మెండైనాయిట ! అనాధ పిండకుడు అను బిరుదం ధరించినట్టి సరదత్తుడను వాని సోదరియింట గొప్ప విందుచేశారట; సరదత్తుడు గౌ.బు.నికి భూదానంయిచ్చాడట; బహుమతులు ముట్టచెప్పాడట; సావత్తి (శ్రావస్తి) నగరంలో 54.00,00,000 బంగారు నాణాలకు ఒక స్థలాన్ని క్రయంజొంది- దాన్ని గౌ.బు.ని క్రోపరానికై యిచ్చాడట ;

("కరతలభిక్ష, తరుమూల నివాసినం" అను నియమానికి గౌ. బుద్ధుడే స్వయానా గండీకొట్టి విందులు, వినోదాలు, దానాలు, ప్రజంట్లు పట్టేవాడన్నమాటా; అలాంటప్పుడు క్రీ. శ. తర్వాత దంటున్న మహాయానాన్ని ఆపిపోసుకోడమెందుకూ;

క్రీ. పూ. 600 సంవత్సరాల నాటికే యీ దేశంలో శ్రావస్తినగరం వంటి ఓ మారుమూల వూళ్ళో నివేశన స్థలం 54,00,00,000 బంగారు నాణాల వెల కలిగివుందన్నమాటా; సదరు నాణాలు కాకి బంగారమా ; మాయ బంగారమా ; ఏ కాకి ; ఏ మాయ ; చెప్పాలి బు. చ. కారులు !)

ఆకాశవాహనం

శుద్ధోదనుడు-రాజలక్షణాలతో ఆర్హతుడై గతించాడట ; ఆయన మరణ కాలాన మంత్రోపదేశం చేస్తానికై గౌతమ బుద్ధుడు ఆకాశమార్గాన కపిలవస్తు నగరానికి వచ్చాడట !

(ఆకాశమార్గం-అంటే ఏమిటి; దారి అనా ; డొంకనా ; రహదారి అనా; రాస్తా అనా; వాహనమనా; క్రీ. పూ. 6 వ శతాబ్దంలో ఆ పదానికి అర్థం యేవిటి ; కాగా, బౌద్ధంలో మంత్రాలున్నాయా ; బుద్ధుడు చెప్పిన సదరు మంత్రం యేవిటి; చరిత్రంటూ చెక్కితే కాదు - చెప్పాలి బు. చ. కారులు)

బోడితలల - బుద్ధమ్మలు

గౌతమ బుద్ధుని భార్య యశోధర, భద్దకచ్చన, మహా ప్రజాపతి కుమార్తె నంద, బింబిసారుని భార్య ఖేమ, ధమ్మదిన్న, కిస గోతమ (ఒక్క [కృశ] గోతమి) వగైరా 70 మంది స్త్రీలు బౌద్ధ పార్టీ (మతం) బుచ్చుకుని సన్యాసినులైనట్లు కొన్ని గ్రంథాలు సెలవిస్తున్నాయట :

(చరిత్రకారులు శ్రమగా భావించక సదరు స్త్రీలు బోడిగుళ్ళు చేయించుకుని, బొచ్చె పట్టుకు బిచ్చం యెత్తారో, లేదో, కచ్చితంగా సదరు గ్రంథాలను సంప్రదించి వివరిస్తారని ఆశిస్తున్నా ! సదరు గ్రంథాలు త్రిపిటకాల్లోనివా, ఇతర పిటకాల్లోనివా, అవేవో, యే శిల్పికీ, యే చిత్రకారునికీ, యే శాసనకారునికీ తెలవకుండా యెందుకు గుంభనగా వుంచారో, ఆ బోడెమ్మల సాంప్రదాయమే ఆ తర్వాత శ్రోత్రియ వర్గాలు విధవలకు అమలు పరిచి వుంటారా, చెప్పాలి బు.చ.కారులు)

స్త్రీలను బోడెమ్మల్ని (సన్యాసిల్ని) చేయటం గౌ. బు.కు ఇష్టం లేదట! ఆనందుడు, ప్రోత్సహించగా, మహా ప్రజాపతి ఉత్సాహపరచగా (బౌ. ద. 31 పుట). పెంపుడు తల్లి (దాది) గౌతమి ఒత్తిడికి లోనై [బౌ. ద. 190] గౌ.బు. ఆమోదించి, తాను బుద్ధుడైన 50 వ ఏట, స్త్రీలకై ప్రత్యేక చైత్యం ఏర్పాటు చేశారట—బౌ. ద. 31వ పు.

"ఎంత వారలైన - కాంతదాసులే !"

"హరోవాపి, హరేణాపి, బ్రహ్మణాపి, సురైరపి,
హారిణీ ఖురమాత్రేణ చర్మనాం మోహితం జగత్"

"చించ" అను కన్య బుద్ధుని జేతవనానికి వస్తూ పోతూ వుండేదిట! ఆ కన్య గర్భం ధరించిందట, ఆ పుణ్యం గౌ. బు. కట్టుకున్నాడను వదంతి రేగిందట, ఆ వదంతిని తొలగించటానికి అహల్యా జారుడు

(ఇంద్రుడు) రంగంమీదికి వచ్చాడట! భూదేవి పగిలి ఆమెను తనలో పూర్తి పెట్టుకున్నదట !

సుందరి - అను పేరుగల పరివ్రాజిక (బోడిమ్మ) తరుచుగా జేత వనానికి రాక పోక వుండేదిట! ఆవిడకు బుద్ధునికి "రంకు" సంబంధం వదంతి వ్యాపించిందిట! ఆవిడ ఖూనీ చేయబడిందిట।

(ఇంద్రుడు శీలవంతుడా। అతడి కిందు సంబంధ మేవిటి ? భూమిలో పాతిపెట్టడం సహజం। కాగా, భూమి పగిలి తనలోకి లాక్కుంటుందా। సీత కథంటారా। సీత భూజాతట! సుందరిని హత్య చేయవలసిన గరుజు (గరజ్) బౌద్ధులకుగాక బయటి వాళ్ళకుంటుందా। అనందమార్గీయుల ఫక్కీ అనాదే బౌద్ధులు అమలు పెట్టారన్నమాటా।)

పతిత పావనం

రాజగృహంలో సత్కులస్థుడు ఉగ్గసేనుడు అనువాడొక డుండే వాడట! అతడు వ్యభిచారిట! దొమ్మరి పిల్లను పెళ్ళాడాడట! వాళ్ళిద్దర్నీ బుద్ధుడు తన మతంలో కల్పుకున్నాడట!

(క్రీ. పూ. 6వ శతాబ్ది నాటికే జాతి (కులం) జన్మ సిద్ధంగా ఘనీభవించిందా। దొమ్మర్లు ఆంధ్రులా। మాగధీయులా। చెప్పాలి బు. చ. కారుడు, ముఖ్యంగా బౌద్ధ దర్శనం (32వ పుట) గ్రంథకర్తలు।)

గౌ. బు. ఇంద్రజాలంవంటి చౌకబారు చేష్టలు చేయవద్దని శిష్యులకు చెబుతూండేవాడట! అందుకు విరుద్ధంగా తాను చేస్తుండేవాట్ట।

ఉదాహరణలు :-

1) ఒకడు వక మామిడి పెంకను పూడ్చాడట! గౌ.బు. ఆ పాదిపై చేయి కడుక్కున్నాడట! వెంటనే, ఆ పెంకె నుంచి 50 మూరల యెత్తు మామిడిచెట్టు వెలికి వచ్చిందట ।

2) 33 (33 కోట్ల) దేవతలున్న స్వర్గంలో గౌ. బు. ని తల్లిగారూ వున్నారట! అప్పుడు అక్కడ ఆమెకు ధర్మాన్ని బోధించుకోవలసిన ఆవశ్యకత యేర్పడిందట; అప్పుడు గౌ. బు. పెద్ద అంగలువేస్తూ ఆకాశ మార్గాన వెళ్ళి- అక్కడ 7వ ఏకాంత స్థలాన్ని యేర్పాటు చేశాడట; ఆ సమయంలో అక్కడ గౌ. బు. ప్రియశిష్యులు సారిపుత్త, మొగ్గల్లానలు వున్నారట (సాక్ష్యం నిమిత్తం;)! వారితో బుద్ధుడు తాను భూమిమీద 30 యోజనాల (300 మైళ్ళ) దూరాన వున్న "సంకిస్స" అను స్థలంలో దిగుతానని చెప్పాడట !

రత్నాలతో తయారు చేసిన నిచ్చెన ద్వారా స్వర్గంనుంచి తంచన్‌గా చెప్పిన పైమువు గౌ. బు. దిగి, గత జన్మ జ్ఞానం విస్మరించకుండా తనకు ముందటి బుద్ధులు పెట్టిన చోటనే తన కుడికాలు పెట్టాడట!

గౌతమ బుద్ధుడు రత్నాల నిచ్చెనద్వారా భూమ్మీదికి దిగు తున్నప్పుడు, ఆయన్ని సాగనంపటానికి వచ్చిన బ్రహ్మాది దేవతలు తాము వెండి, బంగారు నిచ్చెనలద్వారా గౌ. బు. ని వెంట దిగి వచ్చారట!

(ఇవి క్రీ. పూ. 6వ శతాబ్దపు చారిత్రక సత్యాలా; అధమపక్షం సదరు నిచ్చెన్ల ఆచూకీ అయినా చెప్పాలి బు. వ. కారులు! లేదా; పురా వస్తు శాఖవారైనా సరే!)

బహుజన్మల వాదానికీ బౌద్ధం పునాది!

దిరిసెనచెట్ల కొండ (శుంభుమారగిరి) పల్లె కాపరస్తుడు ముంగిస బాబు (నకులపిత), అతని పెళ్ళాం గౌ. బు.ని చూడగానే - "ఒరే! బిడ్డా! బువ్వకు రావేంరా; వేళయింది కదరా;" అని కూక లేశారట! అప్పుడు

గౌ. బు. "వాళ్లెవరో కారు గత జన్మలో నా తల్లిదండ్రులు" అని చెప్పి వాళ్ళను తన శిష్యకోటిలో చేర్చుకుని, వాళ్ళకు శ్రేష్ఠస్థానం యిచ్చాడట!

[పూర్వజన్మ - పునర్జన్మలు లేవనేవారి కీ పిట్ట కథ గట్టి జవాబ్ కాదా? అప్పుడప్పుడూ మనం వింటున్న గతజన్మ స్మృతులు బౌద్ధమత విశ్వాసంరీత్యా అబద్ధాలు కావన్నమాట! కాగా, యీ "నకులపితం"-జాతక కథల్లో యెన్నో నంబరు సామీ! చెప్పాలి బు. చ. కారులు!]

పాదసాముద్రికం!

కోసంబి [కౌశాంబి]లో మగండీయుడను బ్రాహ్మడున్నాట్ట! ఆత డెన్ని వేదాలు చదివాడో, కాని, ఆయన భార్య మాత్రం మూడు వేదాలు చదివేసిందట! ఆవిడ బుద్ధుని అడుగు జాడలను పరీక్షించి, అతనికి మగ తనంలేదు (ఆడంగి) అని చెప్పేసిందట!

(వేదాల్లో పాద సాముద్రికం, అందునా అడుగు జాడల్నిబట్టి ఆడంగో, మగంగో చెప్పేటంత శాస్త్రీయ బుక్కులు (మంత్రాలు) వున్నాయా, ఎక్కడ! ఏమనుకోకండి బు. చ. కారులు బుద్ధునికి మొగతనం లేదా, మరి రాహుల్ తండ్రి యెవరంటారు?)

మావంచావు చెప్పిన మహా జోతిమి!

గౌ. బు. మామ సుప్రబుద్ధుడు! అతను ఒకనాడు తప్పతాగి, తన కూతుర్ని వొదిలి పేశాడంటూ కపిలవస్తు నగర వీధిలో గౌతమ బుద్ధుణ్ణి అల్లరి పెట్టాడట! అతడు! వారంలో చస్తాడని గౌతమ బుద్ధుడు జోస్యం చెప్పాడట! సరిగ్గా వారం నాటికి సుప్రబుద్ధుడు చచ్చి, అవీచీ నరకానికి చేరాడట!

[సుప్రబుద్ధుడు నరకానికి వెళ్ళాడను సువార్త బు. చ. కారులకు యెలా తెలిసిందిఁ అతని వెన్నంటి వారేమైనా సదరు నరకం పొలిమేరల వరకు వెళ్ళొచ్చారా ?

సిద్ధార్థికి బుద్ధత్వం వచ్చిన దరిమిలా, ఆయనకు బుద్ధుడను సార్థక నామం చలామణికి వచ్చిందంటున్నారు బు. చ. కారులు! మరి_అప్రబుద్ధుడైన సుప్రబుద్ధునిది నామవాచకమాఁ గుణవాచకమాఁ దీన్నిబట్టి _ బుద్ధ' సుప్రబుద్ధ పేర్లు వ్యావహారికాలుగా, గౌతమ బుద్ధునికి పూర్వం నుంచే వుండేవనీ, బుద్ధుడను పేరు యే వక్కాని "గుత్తనామం"గా లేదని అంగీకరిస్తారాఁ బు. చ. కారులుఁ]

బుద్ధుడు-జోగికాడు; రాజభోగి!

"బుద్ధుడు - సన్యసించినా యోగికాడు భోగే! 20 సం. ల పాటు "మేఘియ" అను ఒక చవటా, "నాగసతుల" అను ఒక బేగబాండు ఆయనకు ఊడిగం చేస్తుండేవాళ్ళట! ఒకసారి 'నాగసతుల' తాను మోస్తున్న బుద్ధుని బొచ్చెనీ, బట్టల్నీ కిందపెట్టి చెప్పకుండా జారుకున్నాట్ట! అప్పుడు తనకు దినమంతా పెట్టిచాకిరి చేస్తానికి "ఆనందుణ్ణి" కుదుర్చుకున్నాట్టఁ అప్పట్నించి 25 యేళ్ళు ఆనందుడు ఆ నౌకరీ చేశాడటఁ ఐతే, ఆనందుడు - బుద్ధుడు వక్కాడే ఆహ్వానింపబడిన విందులు, యేకాంతాలకు యెన్నడూ తాను వెళ్ళేవాడు కాడట! ఎన్నడూ - బుద్ధుని సుగంధమందిరం (మేకప్ రూం)లోకి వెళ్ళలేదుటఁ బుద్ధుని తాలూకు విలువైన వస్త్రాలు ధరించలేదుట; బుద్ధునికి వచ్చే ప్రజంటేషన్స్, కానుకలు భద్రపరిచి, బుద్ధునికే యిస్తుండేవాట్ట!"

(ఎంతైనా బుద్ధుడు రాజకుమారుడుఁ! ఇంగువ కట్టిన గుడ్డ! కంపువో పట్టాన పోదు! "గంజి తాగే వాడికి, మీసాలు యెగబట్టే వాడున్నట్టు"

ఆ బిచ్చగానికి (భిక్షువుకు) నౌకర్లు, విందు భోజనాలు, విలువగల వస్త్రాలు, పరిమళ మందిరం, ప్రజంపేషన్లూ _ యేకాంతంలో ఏ కాంత వుండేదో? ఆనందుడు ఆ గదిలోకి యెన్నడూ అడుగు పెట్టలేదట! భళిరా! గురుభక్తి! "ఇద్దరు ఏకచోట యేకాంతమునందు వద్ద కేగినవాడు వెట్టి వెధవ!" - ఈ సూత్రం పాటించే ఆనందునివంటి శిష్యులు యెందరుంటారు- అపర చంద్రులలో గాలిస్తే? చెప్పాలి బు. చ. కారులు!)

అంబపాలి విందు-బుద్ధునికి పసందు!

"బుద్ధుడు వైశాలిలో సుప్రసిద్ధులైన లిచ్ఛవుల బిచ్చాన్ని నిరాకరించాడట! అంబపాలి _ అను ఆటవెలది యిచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించాడట! ఆమె - భిక్షువులకు వస్స (వానాకాలం)ని గడపటానికి ఒక ఉద్యానవనం దానం యిచ్చిందట!"

(బిచ్చకు యింత లంచం - అనే ప్రస్తుత మూడుశ్లోల త్రిదండి, జగద్గురువుల పురాణ చౌర్య విధానానికి బిచ్చపెట్టిన ఆదిభిక్షులు బౌద్ధులా? భిక్ష - అని చెప్పుకుంటూ, లంచా లుచ్చుకుని నానావంటకాలు తినవచ్చునా? హంసలు? పరమ హంసలు? యతులు? యాజకులు? పరివ్రాజకులు? తమ దస్త్రాల్లో -

"సర్వాంత్యక్త్వా, మధుకర వృత్యాహార, మాహరన్...
ఆజ్యం రుధిరమివ త్యజేత్, గంధలేపన మశుద్ధ లేపనమివ,
వస్త్ర ముచ్ఛిష్ట పాత్రమివ, అభ్యంగనం స్త్రీ సంగమివ,
మిత్రాహ్లాదికిం మూత్రమివ, స్త్రీయు మహిమివ,
సభాస్థలం శ్మశానమివ, ప్రపంచ వృత్తిం పరిత్యజేత్,
స్వదేశీ ముత్సృజ్య, జ్ఞాతచర దేశ చండాల వాటికామివ,
"స్వశరీరం కుణపమివ, ఏవాదృశా ఏవ ముఖ్యా సన్యాసివః"

(అన్నీ వదిలేసేయాలి, ఆడుక్కుని ఆహారం సంపాదించుకోవాలి, నెయ్యి నెత్తురుగా తలంచి విసర్జించాలి, గంధలేపనం పెంటరాసుకున్నట్లైందాలి.

బిట్ట ఎంగిలి పాత్ర వంటిది, తలంటు స్నానం స్త్రీ సంగమం సమానం.

స్నేహితులతో గోష్ఠి వుచ్చ పుచ్చుకున్నట్టే! ఆడదాన్ని పాములా చూడాలి.

సభాస్థలం శ్మశానంతో సమానం, ప్రాపంచిక వ్యవహారాలు త్యజించాలి.

జన్మస్థలం వొదిలెయ్యాలి, తిరిగిన దేశం అంటరానివాళ్ళ ప్రదేశం.

శరీరాన్ని శవంగా భావించాలి, ఇవన్నీ పాటించాలి సన్యాసి)

అంటూ గప్చాలు చెప్పుకోడ మెందుకు? ఆ తప్పుడు నడకే నడవడ మెందుకు ?

నే నడుగుతున్నా -

ఎందుకు చేయాలి పీళ్ళకి బిచ్చం? ఏమి నిర్వాకం చేస్తున్నారని పీళ్ళకి లంచం ?

మతం మతం అంటూ మనుషుల్ని వున్మాదుల్ని చేస్తున్నందుకా?

వర్ణాశ్రమ ధర్మం మిషతో మానవ జాతిని వ్రయ్యలుచేస్తూ కయ్యాలు పెడుతున్నందుకా?

దేవులం - గురుదేవులం ఉపదేశాలిస్తాం, ఉత్తమ లోకాలకు పంపిస్తాం, కర్మబంధాలు ఛేదిస్తాం, జన్మరాహిత్యం చేసేస్తాం, జణ్ణుల్ని నయం చేస్తాం, సంతానాన్ని ప్రసాదిస్తాం - అంటూ దిక్కుమాలిన దురాశలుపెట్టి జనాన్ని అక్కుపక్షుల్ని చేస్తున్నందుకా?

ఎందుకు దేశం పీళ్ళని పోషించాలి?

బొచ్చుపెంచితే యోగా? బొమ్మలు దేముళ్ళా?

గుడిచేటివాడు గురువా? గుడిసె ఆశ్రమమా?
బడుద్దాయి బాబా? బట్ట వొదిలేస్తే బ్రహ్మవేత్తా?
మలమూత్రాలు తీర్థ ప్రసాదాలా?
మాయమాతలు మంత్రాలా?
ఎంతగా దగా పడుతున్నదండీ మన మానవత్వం?
ఎంతగా చచ్చిపోయిందండీ మనలో హేతుబుద్ధి?

ఈ పరాన్న భుక్కుల, ఈ దగాకోరుల, ఈ బిడ్డాష్ బాదుషాల, ఈ శుద్ధ సోంబేరుల అదుపూ హద్దూలేవి ఆబోతు స్వామిత్వాలకు ఎప్పుడండీ పుల్‌స్టాప్?

మారుని దూతరికం

గౌ. బుద్ధుడు అకస్మాత్తుగా వ్యాధిగ్రస్తు డైనాడట!
సిద్ధులు, మహిమలు యేమైనట్టు? యెందు బోయినట్టు?
ఐనా - వైశాలికి బిచ్చల (విందుల) నిమిత్తం వెళ్తానే వున్నాడట!
భోజన ప్రియుడు గదా?

ఒకనాడు మారుడు బుద్ధుని వద్దకు వచ్చాడట! వచ్చి, "భగవాన్! యిది తమరు నిర్వాణం పొందవలసిన సమయం" అని గుర్తు చేశాడట!

అందుకు బుద్ధుడు "నేను తలపెట్టిన కార్యక్రమం పూర్తికానిదే తిరిగి (?) రాను" అన్నాట్ట!

తిరిగి వెళ్ళటం యేవిటి? పేలిపోవటం (నిర్వాణం) అంటే మళ్ళీ తుషిత స్వర్గానికి దూసుకోవటమా?

అప్పుడు మారుడు "నీవు ప్రారంభించిన పనులన్నీ పూర్తయినయ్! నీ శిష్యులు, భక్తులు సమర్థులు! వాళ్ళల్లో మేధావంతులు మత సిద్ధాంతాన్ని బోధిస్తారు! మతాన్ని స్థాపిస్తారు! ఇప్పుడు మతం గొప్ప దశలో వుండి

వ్యాపిస్తూ వుంది: అధిక ప్రజానీకాన్ని ఆకట్టుకుని మనుషులచేత, దేవతల చేత, మాంచి ప్రాపగాండా చేయబడుతున్నది!" అన్నాట్ట !

ఆ మాటలు విన్న బుద్ధుడు తృప్తిపడి "త్వరలో వస్తా"నని వొప్పుకున్నాట్ట !

ఇక్కడ బుద్ధ పురాణకారులు రామాయణాన్ని కాపీ చేశారు: వాల్మీకి - రాముని నిర్యాణానికై యమున్ణి దూతగా పంపిందాడు ! ఈ కవుల-ఎన్నడో బుద్ధుని తడాఖాకు భయపడి పారిపోయిన మారున్ణి దూతగా నియమించారు ! మారుడు దూతకృత్యానికి పనికిరాడు : బుద్ధుని ఎప్పుడు చస్తావ్ (నిర్వాణం పొందుతావ్) అని అడగవలసిందిపోయి : "ఎప్పుడు వస్తావ్?" అంటాడు అపరకాలాంతకునిలా!

అస్సలు ఎప్పుడు నిర్వాణం అయ్యేదీ, తాను తలపెట్టిన ఘన కార్యాలు యే మేరకు పూర్తయిందీ త్రికాలజ్ఞుడైన బుద్ధునికంటె, త్రినేత్రుని కంటి మంటతో కాలిపోయిన తుంటరి (మారుని)కి తెలుసా యేవిటి?

బుద్ధుడు సంకల్పించినవి పూర్తి అయినాయా ? అయినట్టు బుద్ధుడు తృప్తిపడ్డాడా? అందుకేనా అతను కన్నుమూశాడో లేదో ఆయన శిష్యులు తలావక తోకా లంకించుకుని 'తీన్ తేరా' ఆయినారు? చెప్పాలి బు. చ. కారుడా !

ఆనందుని కోతలు

గౌతమ బుద్ధుడు-నాలుగు మాయాశక్తులు సంపాదించుకున్నాడట : కావాలనుకుంటే ఒక కల్పం (3,11,04,000,00,00,000 సం. ల) వరకు జీవించేవాడట! ఈ చిదంబర రహస్యాన్ని గౌ. బు. ఒక్క ఆనందునికి మాత్రమే చెప్పాడని అనందుడు చెప్పాట్ట!

"ఉట్టి కెక్కలేనమ్మ స్వర్గాని కెక్కుతా" సన్నట్లు, తన కొచ్చిన ఓ సామాన్యపు జీర్ణకోశవ్యాధిని నయం చేసుకోలేని ఆ పెద్దమనిషి "కల్పం" కాలం బతుకుతాననటం విన్నవాళ్ళు నవ్వి పోతారనే వివేకం లేకపోవటం వల్లకాదా ? ఆనందుడు తన గురువుగారికి గొప్ప ఆపాదించటానికి కోసిన కోత కాదా అది ?

ఎన్నిమలుపులు తిప్పారయ్యా? ఎంతగొప్ప కపిత్తం చెప్పారయ్యా బు.చ.కారులు ?

పైకాలిలో గౌ. బు. ఉపన్యసిస్తూ "ఆచిరకాలంలో పేలిపోతా (నిర్వాణం పొందుతా)" నన్నాట్ట!

(ఇది-ఆయన భవిష్యత్తును చెపటంగా భావిస్తారు మత పిచ్చోళ్ళు! కొత్త బైబిల్ ఏసు క్రీస్తు కూడా తన మరణవార్తను ముందుగా మూడు సార్లు చెప్పినట్లు సువార్తకారుల కవనం; తమ పార్టీ లీడరుకు ఆ మాత్రం మహత్తు ఆంటగట్టకపోతే, తమ పార్టీ కునుకుతుందను భావంతో మత కవులుకట్టే మాయదారి గమ్మత్తులివి ;

• రోగిష్టి ముండావాళ్ళు "నేను బతకను, నేను భస్తాను" అనటం సహజం! అది వాళ్ళు భవిష్యత్ తెలిసి పలికే పలుకులుకావు; బతుకుమీద అపనమ్మకంతో, భయంతో పలుకు చిలకపలుకులే! అది కాదండీ గొప్పా: దావకుండా బతకటం ! అది యింతవరకు యే మహాపురుషులవల్ల కాలేదు! •

పందిమాంసం-విందు భోజనం

గౌ.బు. వైశాలినుంచి బయలుదేరి భండ, హత్తి, అంబి, జంబు-అను గ్రామాల్నీ, భోగనగరాన్నీ దాటి, దిన ప్రయాణంలో వున్న కుశీక పట్టణానికి వెళ్తూ దారిలో "పవ"అను వూరిచేరాడట; అక్కడ "చుండుడు"

అనే ఓ కమ్మరి ఆయనకు "సూకరమద్దవ" (సూకరమర్దవ)ఆను పదార్థాన్ని వడ్డించాడట! అది తృప్తిగా భోంచేశాడట గౌ. బుద్ధుడు : ఆ పదార్థం తినటంతో ఆయనకు కడుపునొప్పి, రక్తవిరేచనాలు ఆరంభించాయట ! "మల మూత్రముల నాపుకొంట, మిగులతింట రోగంబు లన్నియు వెంటనంటు" కదా ?

అహింసా తపస్వీగా తాము ముద్దరేస్తున్న గౌ. బు. పందిమాంసం తిన్నాడని రాయటానికి బు.చ.కారులకు నామోషి వేసినట్టుంది!

"సూకరమద్దవ" అనే వంటకం, పందిమాంసం సంబంధంకాదు; పుట్టగొడుగులతో తయారీ! దాన్ని పందులు మహాప్రీతిగా తింటాయ్-అందువల్ల ఆపదార్థానికి "సూకరమద్దవ"అను పేరు పడిపోయింది" అంటూ రాసేస్తున్నారు బు. చ. కవులు !

"మద్దవం" అనగా "మర్దవం" అవుతుందేగాని, "ఆప్యాయత" యెలా అవుతుందో సదరు పండితమ్మన్యులు సెలవిస్తే సంతోషిద్దాం !

"మర్దవం" అనగా మర్దించినది, మధించినది, తొక్కినది, నూరినది-అను అర్థాలేవస్తాయ్! కాబట్టి, ఆ పదార్థం పందిమాంస సంబంధమూ, మర్దించి తయారుచేసిన వంటకమూ అవుతుంది : అందుచేత అది పంది సంబంధమై, "కైమా"లాగా చేయబడిన వంటకం మాత్రమే : కనక, దానివి "సూకరమద్దవం" అన్నారు !

పందులకు ప్రియమైన పదార్థం పుట్టగొడుగుల వంటకం కాదు: పుట్టగొడుగుల వంటకం మనుషులకే ప్రీతికరమైనది ! కాగా, పందులకు ప్రియమైన పదార్థం జగద్విదితం!

చుండుడు-యెంత భుంజైనా కావచ్చుగాక: అతను పందులకు ప్రియమైన దానిని గౌ.బు.నికి పెట్టాడనటం-దాన్ని గౌ. బు. కడుపార తిన్నాడనటం ఆ వుభయులకేకాక, చ.కారులక్కూడా గౌరవప్రదంకాదు!

ఎదటివారిపై మనకెంత గౌరవభావమైనా వుండొచ్చు! అందుకని వారిపై వాలిన యీగను చెప్పుతో కొట్తామా ?

బుద్ధ పౌరాణికులు– అనాటి (క్రీ. శ. 1 వ శతాబ్దంనాటి) సాంప్రదాయం ప్రకారం మాంస భోజనం నిషేధం కాదుగనక గౌ. బు. "సూకర మద్దవం"తిని కడుపునొప్పి, రక్తవిరేచనాలు తెచ్చుకున్నాడని సహజవర్ణన చేశారు! అది వాస్తవమే! కారమూ, నూనె, మసాలా ద్రవ్యముల వంటి దాహక పదార్థాలతో తయారించిన మాంసం "రక్తగ్రహణి"తెచ్చే అవకాశం వుంది!

సంశయగ్రస్తులు-చల్ల, నిమ్మరసం వంటివి లేకుండా 2,3 రోజులు "చికెన్ కైమా" తినండి - రేచనంతో రక్తం పడకుంటే నా పేరు శ్రీ ఈశ్వరప్రభు కాదు!

"గోమాంసం భక్షయే న్నిత్యమ్"

ఆదిలో బౌద్ధులేకాదు బ్రాహ్మలూ మాంస భోజులే! అది కూడా, ఆ మాంసం, ఈ మాంసం–అను వివక్షకూడా లేదు! కాగా, నాటి ప్రధానమైన భక్ష్యం గోమాంసం! బ్రాహ్మల విషయంలో యీ అలవాటున్నట్టు శ్రుతి స్మృతి పురాణ ఇతిహాసాలు యావత్తు ఏకగ్రీవంగా చెబుతున్నయ్!

ప్రాచీన బౌద్ధ వాఙ్మయమైన త్రిపిటకాల్లోని సుత్తపిటక మందలి "మజ్ఝిమ నికాయం (3.5.4.) "గోఘాతకుడు (శిష్యుడు) ఆవును నేర్పుగా చంపి, చక్కగా తోలువొలిచి, సున్నితంగా మాంసాన్ని విడవరచినట్టు" అభివర్ణిస్తోంది! ఆనికాయమే (2.4.5) ఆవులను వధించు "కసేరా"ను "సూనా" అనీ, కత్తిని "గోఖికత్తన" (గోవుకర్తన)మనీ వివరిస్తోంది!

ఆదిలో-బుద్ధులు (బౌద్ధులు) శిష్యులతో తమ పేరనే "బుద్ధం శరణం గచ్ఛామి, ధమ్మం శరణం గచ్ఛామి" అను రెండు ప్రమాణాలే చేయించేవారనీ, ఆ తర్వాత "సంఘ స్థాపనలు" ఆరంభమైన తర్వాత

మూడపడైన "సంఘం శరణం గచ్ఛామి" అనే గ్రూపు శపథం చేర్చారనీ ఆ సాహిత్యం బోధపరుస్తోంది!

బౌద్ధ సాహిత్యంలో ప్రథమవైన త్రిపిటకాలు క్రీ. శ. 80 సం. ప్రాంతంలో వ్రాయబడినట్లు చెబుతున్నారు ; కాగా, తదితర గధీమా (పా[ట]లీ) గ్రంథాలు ఆ తర్వాత లిఖితాలని వొప్పుకొనక తప్పదు! ఆ గ్రంథాలలో "సుత్తనిపాతం"వకటి!

గౌతమ బుద్ధుడు, ఆయన శిష్యులు చెప్పినది - అంటున్న "సుత్త నిపాతము"నందలి "ఆమగంధ సుత్తం" గౌతమ బుద్ధుని శిష్యుడైన కస్సపబుద్ధుని కవనమని అంటున్నారు!

సదరు "ఆమగంధసుత్తం" కస్సపబుద్ధుడు మాంసాహారిః అని వెల్లడించుటేగాక, సదరు కస్సపబుద్ధుడు మాంసాహారాన్ని ఎంత మజాగా సమర్థించుకొన్నది కూడా తెలియచేస్తోంది!

అదే "ఆమగంధ సుత్తం" క్రీ. శ. ప్రథమ శతాబ్దంవరకు బౌద్ధంలో మాంసాహారం నిషేధంకాదనీ, ఆ తర్వాతనే మాంసాహారం పట్టింపు ప్రారంభమైందనీ, ఆ మీ మాంసలో కస్సపుని కవనమనబడుతున్న "ఆమగంధసుత్తం" మాంసాహారాన్ని సమర్థించి, మాంసాహారుల కొమ్ముకాచిందనీ స్పష్టమౌతోంది!

ఆ వివాదం ముదురు పాకానపడి "మాంసాహారం నిషేధంకాదు" అను వారు (వామాచారులు) బౌద్ధులుగానే వుండిపోగా, ప్రత్యక్ష మాంసాహారం నిషేధం అనువారు (దక్షిణాచారులు) వేరై జైనపార్టీని (మతాన్ని) స్థాపించి, వైదిక బౌద్ధపార్టీ (మత)ల కలగూర గంపగా, కొత్తమలుపులు, మెరుగులతో తమపార్టీ (మత)కర్తల్ని, పార్టీ నీతి-నియమాల్ని కల్పించుకున్నారు!

బుద్ధులది అహింసా సిద్ధాంతమా?

బుద్ధుల (బౌద్ధుల)ది అహింసా సిద్ధాంతంకాదు; బౌద్ధంలో ఏవో కొన్ని ప్రాంతీయశాఖలు మినహాయిస్తే యీనాటికీ మాంసాహారం సార్వత్రిక నిషేధంకాదు! కాగా, బుద్ధుల (బౌద్ధుల) అహింసా నిరతికీ, ఆహార సంయమనానికీ, బ్రహ్మచర్య నిష్ఠా గరిష్ఠతకూ ప్రత్యక్ష ప్రామాణికులు లామాలు [పంచన్/ఏలై లామాలు]:

ఇంతకూ – ధమ్మపదం 14 వ అధ్యాయం 34 వ ఉపదేశం – (1. పెద్దలు చెప్పిన మార్గము ననుసరించుట, 2. నియమితాహారం తీసుకొనుట, 3. ఏకాంతవాసం చేయుట-బుద్ధుల విధి అని) – గౌతమ బుద్ధుడు చెప్పాడనుకుంటే, ఆయన పురాణంలో, ఆయనను చిత్రించిన తీరుబట్టి, ఆయన [గౌ.బు.] పెద్ద "కిలాడి" అని బోధపడుతుంది: సదరు 3 నియమాలను గౌ.బు. ఏనాడైనా పాటించాడా?

కనీసం ఆహార నియమాన్ని అనుసరించినా "సూకరమద్దవం" అంత ప్రమాదం యెలా తెస్తుంది? అ పదార్థాన్ని అంతకుముందు ఎందరు తిని వుండరు? అ తర్వాత యెందరు తిని వుండరు? అది బు. చ. కారుల కవనాల రీత్యా చూచినా పందుల కిష్టమైన ఆహారమేగాని, పాషాణమూ కాదు, విషాహారమూకాదు గదా?

కడుపూ, చెడువూ కానకుండా పట్టిస్తే అన్నమైనా హాని చేస్తుందండీ! "అతి సర్వత్ర వర్జయేత్!"

"అతిభుక్తి, రతీవోక్తి, సద్యఃప్రాణాపహారిణీ"

బుద్ధుడు బోధ గురువు కాడు

జబ్బుతో ఛస్తూ కూడా గౌ. బు. కీ. శే. తన పాత గురువైన 'ఆలారకలము'ని శిష్యుడైన "పుక్కసు"డను వస్తాదుకు ఉపదేశమిచ్చి, అతనినుంచి 'లంచం'గా బంగారురంగు బిట్టలజత పట్టేశాడట!

చావబోతున్నవానికి స్వర్ణ వర్ణ వస్త్రాల మోజెందుకో; ఇదేనా గురులక్షణం; ఇదేనా భిక్షువుల బాణీ ?

అందుకే అన్నారు!

"గురవో బహవస్సంతి శిష్య విత్తాపహారకాః,
దుర్లభః సగురుర్లోకే శిష్య చింతాపహారకాః"
అని !

బాధ గురువులేగాని, బోధగురువు లెవరండీ ?

గౌ.బు. కుశిక నగరాన మద్ది చెట్లున్న తావుకు చేరారట! అక్కణ్నించి ముందుకు అడుగు వేయలేనని గ్రహించి, ఆనందునితో "ఉత్తర దిక్కుకు తలాపి పెట్టుకుని పండుకొనుటకు వీలుగా పడక యేర్పరుచు, నాకు నొప్పి జాస్తయింది" అన్నాట్ట! ఆ పడకమీద కుడివైపుకు తిరిగి పండుకున్నాట్ట! ఆయనపై మద్దిపూలు రాలి కప్పివేశాయిట! వాటిమీద దేవలోకంలోనుంచి 'డైరెక్టు'గా ఆకాశంద్వారా శ్రీగంధచూర్ణం, మందార పువ్వులు పర్షించాయిట! ఆయన గౌరవార్థం దేవతలు చేసిన గానం (ఏ ఆకాశవాణి స్టేషన్‌నుంచో;) వినిపించిందట!

ఇక్కడ గౌ. బు. ఉత్తరదిక్కు తలాపి, పడమర ముఖం పెట్టడంలో మూఢ విశ్వాసిగానే వ్యవహరించాడు! కాగా, ఏ దేవుని మహత్తో చెప్పారు కాదు - కాని, దేవలోకం భూలోకానికి యెన్ని గజాల దూరంలో వుందో; అక్కణ్నించి పువ్వులు బుక్కాయ్! భూ వాతావరణంలో కాలిబూడిద కాకుండాను, గురి తప్పకుండాను సూటిగా వచ్చి గౌ. బు. మీద ఘాటుగా వడటం; ఆక్కడి సంగీతం యిక్కడికి యెంచక్కగానో వినిపించటం! అల్లాటప్పా వెవహారమా; అదీ క్రీ. పూ. 5వ శతాబ్దంలో ; యీశంకా నివృత్తి చేయాలి బు.చ. కారులు!

గౌ. బు నికి యెదురుగా నిలబడి గాలిదేవుడు గాలి (పంఖా) వేస్తున్నాడట! ఆయన దర్శనార్థం ఆయన చుట్టూ మూగారట దేవతలు ; సదరు

దేవతల సౌకర్యార్థం తన చుట్టూ మనుషులెవరూ పుండకూడదని మంచ లిందాడట గౌ. బుద్ధుడు !

అవును మరి ! గౌ. బు. ఏ లోకానికీ పోకుండా పేలిపోతున్నాడు [నిర్వాణ మవుతున్నాడు] గదా? అందుకని అంత్యకాలంలో ఆయన్ను సందర్శించటానికి దేవతలు రావటంలో తప్పులేదు ! అయితే, ఆ వచ్చిన వారి నామాలు, చిరునామాలు వెల్లడించవలసినదిగా కోరుతున్నా బు. చ. కారుల్ని :

మరణ వేదనలో వుండి కూడా గౌ. బు. శిష్యుల సంశయాల్ని సంహరించాడట! కపిలవస్తు నగరం, బోధిగయ, సారనాథ్, కుశినారం - యీ నాలుగూ యాత్రా స్థలాలుగా 'సెలెక్టు' చేశాట్ట ! స్త్రీలతో ప్రవర్తించ వలసిన తీరు తెన్నులు తీరిగ్గా బోధించాట్ట; తన ఆత్మదేహానికి కర్మకాండలు యెలా కావించవలసిందీ. సదరు ఆత్మదేహావశేషాలమీద చౌరస్తాలలో సమాధులు [స్తూపాలు] నిర్మించే పద్ధతి కూడా చెప్పేశాట్ట;

(లుంబినీవనం-ఎంత చెడ్డా ఆయనకు జననీ జన్మభూమి ! దాన్ని యాత్రాస్థలాల్లో యెందుకు చేర్చలేదో? శ్లాగా, గౌ.బు.నిది తోలు శరీరమా? బోలు (ఆత్మ) శరీరమా? అవశేషాలు ఆపగింజంత కూడా లభించదని "సువర్ణప్రభాస" గోలు ఆయన శరీరాన్ని దహించగా "ఏమీ మిగల్లేదు" అంటున్నారు! వాస్తవానికి "నిర్వాణం" అంటే చుప్తాగా పేలి పోవటమే! ఏది నిజమంటారండీ బు.చ.కారులు?]

ఆ తర్వాత గౌ. బు. తన పేపకుడైన ఆనందుని యందున్న నాల్గు గొప్ప గుణాల్ని చెప్పేశాట్ట ! ఎవరికైనా ఎలాంటి 'డౌట్' లైనా వున్నాయా? అన్నాడట ! అప్పుడు చుట్టూవున్న జనం - క్షమించాలి - దేవతలు (?) "డౌట్లు" లేవు "ఓట్లు" లేవు ఇహ తమరు "ఓట"వటమే తరవాయి అన్నారట !

అప్పుడు చెప్పాడటండీ? ఆయన ! "ఓ సన్నాసుల్లారా ! సంయోగ ద్రవ్యాలన్నీ నాశనమయ్యేపే-శ్రద్ధతో మంచిని సాధించండి" అని !

ఏసుక్రీస్తు శిష్యులకు ఏమీ తీసిపోవని రకమే గౌ. బు. శిష్యులు : సంశయాలు యేమీ లేవన్నవాళ్ళు ఆయన చనిపోగానే కుమ్ములాడి తలో గ్రూపు కట్టారు: గౌ. బు. వివరించలేదనుకోండి ! బు. చ. కారులైనా అయోగ. సంయోగ, వియోగ ద్రవ్యాలేవో: అందు నాశనమయ్యే వేవేవో: అస్సలు ద్రవ్యానికి నాశనమే వుంచే, యీ విశ్వం నాశం కాకుండా యే బో.స. పట్టుకు వస్తున్నాడో: చెప్పాలి (బు.చ. కారులు!)

పేలిపోవుట (నిర్వాణం)!

అప్పుడు బుద్ధుడు సమాధిలోనికి పోయాడట ! తాను పొందవలసిన 5 దశలను పొంది! చైతన్యాన్ని, విషయ జ్ఞానాన్ని కోల్పోయి, నష్టదశను చేరి, నాల్గవ దశకు వచ్చి, నిర్వాణం పొందాడట !

జోహార్ :

అది బు. చ. కారుల పరిభాష : మన వ్యావహారిక భాషలో బుద్ధుడు స్పృహ కోల్పోయాడు : కదలికపోయింది : తెలివి నశించింది ! శీతలం ఆవహించింది ! కఫం ప్రకోపించింది ! ఊపిరి స్తంభించింది ! గోవిందా !

ఈ ఎగుడు దిగుడు దోపిడి వ్యవస్థలో అందరూ ఒకేచావు చావటం లేదండీ :

అర్థబలం, అంగబలం, అధికారబలం, ఆప్యాయత, మైత్రి, వైరం, గౌరవం యిత్యాది అభిమాన దురభిమానాల్ననుసరించి, రకరకాలుగా చస్తున్నారు! చనిపోతున్నారు! మరణిస్తున్నారు: మృతిచెందుతున్నారు! కన్ను మూస్తున్నారు! కాలధర్మం పొందుతున్నారు! అస్తమిస్తున్నారు! వారి వారి యిష్టదైవాల్లో ఐక్యమవుతున్నారు! నిద్రిస్తున్నారు: స్వర్గస్థులౌతున్నారు! నిర్యాణ మౌతున్నారు! నిర్వాణం పొందుతున్నారు: సదరు

లెక్కన గౌ. బు. సామాన్య బుద్ధుల (బౌద్ధుల)వలెగాక గొప్ప చావు చచ్చారు (మహాపరి నిబ్బానం [నిర్వాణం] పొందారు) అని తేల్చారు!

"మహా" అను రెండక్షరాలు ముందెట్టుకున్న మాత్రాన గొప్పవారు కారు; కాగా, సదరు "మహా" అనే సత్సాంప్రదాయానికి శంఖుస్థాపకులు బౌద్ధులే! అంతేకాదు, వారికి "మహా"తో పాటు "అభి" లేదా "పరి" చేర్చితేగాని తృప్తిలేదు! అందుకే సదరు కవులు గౌ. బు. పచ్చని సంసారానికి చిచ్చుపెట్టి పారిపో చేసిన సందర్భాన్ని కూడా "మహాభి నిష్క్రమణం" అన్నారు! అది యే తుంటరి దేవదత్తుని విషయమైతే — "పారిపోయాడు బైరాగి" అంటూ కవితా కన్యక నలంకరించేవారు!

ఇంతకీ, ఎవరు ఎన్నివిధాల తమ తెలివితేటలు వెల్లిస్తూ ఎన్ని పలుకులు పలికినా, ఆ నటన (రసాయనిక చర్య) ఆగిన తదుపరి తద్దేహాలు వెదజల్లు సుగంధంలో మాత్రం తర తమ భేదాలు జాన్తానై! అందుచేత శవాన్ని సాధ్యమైనంత వేగంగా, మట్టో మసో చేసేవరకూ మానవులు నీరు ముట్టటంలేదు!

అందుకే మహానుభావుడు "ఉమర్ ఖయ్యాం" యీ భాషా భేషజాలకు యీ క్రింది విధంగా వాత పెట్టాడు:

"అఖిలశాస్త్ర పురాణ తత్త్వబ్ధి లీది,
పరమ విజ్ఞాన దీపమౌ పండితుండు!
కాళరాత్రిని మార్గంబు కానలేక,
అల్ల మామూలు కత చెప్పి ఆంతరించు!"

— దువ్వూరివారి 'పానశాల' 51వ పద్యం.

పెద్ద బూ కంపం!

గౌతమ బుద్ధుడు మరణించగానే పెద్ద భూకంపం సంభవించించిట! భయంకరమైన వురుము వురిమందిట! గొప్ప దేవత లందరూ గొల్లు మన్నారట !

ఈ భూగోళపు వణుకు (కంపిరం) ఆ సమకాలపు వారెవరైనా 'రికార్డు' చేశారా? లేక, లలిత విస్తర, అశ్వఘోష్‌ల రమణీయ కవితల ప్రత్యక్ష సాక్ష్యమా? క్రీ. పూ. 6వ శతాబ్దంలో గౌ. బు. మరణం భూగోళానికే వణుకు (కంపరం) పుట్టించిందా? సరసు కంపంవల్ల సంభవించిన జన ధన ప్రదేశాల నష్టాల కష్టాల జాబితా సెలవిస్తారా బు. చ. కారులు ?

సుమేధ బ్రాహ్మడు (బోధిసత్వుడు) తాను పేలిపోదలచి, 548-551 నానా జన్మలెత్తి, నానా గడ్డి కరిచి. చివరికి తన సంకల్ప (నిర్వాణం) సిద్ధి పొందితే, ఆనందించాల్సింది పోయి, అఘోరించిన ఆ గొప్ప దేవత లెవరండీ ?

"దేవుళ్ళది మన లోకమూ కాదు, మన వెవహారమూ కాదు; వాళ్ళకి మనలాగా ఆకలీ దప్పిక, నిద్రా స్వప్నాలు, వ్యాధులు వృద్ధాప్యం? దాపులు శ్రాద్ధాలు - యిలాంటివేవీ లేవు - వాళ్ళది ఆనుపానాలులేని అమర పానం, అమృతపానం" అంటున్నారు! కాగా, భూగోళం (భూలోకం)వాళ్ళ అధికార పరిమితి (Jurisdiction) లోనిదా? ఏ పార్టీ (మత) దేవతలది? ఎవరా అధికారం వాళ్ళ కిచ్చారు? భూగోళంలో యెక్కడ యే మూల యే పిల్లి పిత్తినా ఫెళ్ళుమంటూ 33 కోట్ల తొంబ బయల్దేరి "సినిమా హాల్లో చిన్న తరగతి ప్రేక్షకుల్లాగా యీలలు, చప్పట్లు, పూల జల్లులు, కన్నీటి బాష్పాలు" కార్చటానికి తయారవుతారా? ఎందుకండీ వాళ్ళకా గాడు ? చెప్పాలి చ. కారులూ? బు. చ. కారులూ?

7 దినాల శ్రాద్ధకర్మలు

సదరు గౌ. బు. ని మరణవార్త ఆ రోజు పొక్కకుండా తొక్కపట్టారు కాబోలు! ఈ సమాచారం మల్లులకు మర్నాడు తెలిసిందట! వాళ్ళు పువ్వులు, పునుగు, బుక్కాయిలు, 500 జతలు బట్టలు తెచ్చి ఆ శవంమీద కిప్పి అలంకరించారట! 6 దినాలపాటు 'ఆనరబుల్' సత్కారాలు జరిపారట! 7 వ నాడు కళేబరాన్ని వీధుల్లో వూరేగించి, అంత్య సంస్కారాలకు ఘనమైన యేర్పాట్లు కావించారట! కస్సపుడు (కశ్యపుడు) తన 500 మంది శిష్యులతో కదిలివొచ్చి, ఆ శవానికి ప్రదక్షిణ నమస్కారాలు చేసేవరకు తలకొరివి పెట్టలేదట!

ఈ దావుకబురు మల్లులకు మర్నాడు తెలిసింది సరే! యశోధర, రాహుల్‌కూడా బౌద్ధపార్టీ (మత) సభ్యత్వం తీసుకున్నా రంటున్నారు! యీ సందర్భంలో ఆ తల్లీబిడ్డల పాత్రయేవిటీ? ఆనందునివంటి నమ్మిన బంటుకీ, ఉపాలివంటి వృద్ధునికీ లేనిప్రాధాన్యత కస్సపునిలో యేవుంది? "ఆయన బ్రాహ్మడు-తన్మంత్రం బ్రాహ్మణాధీనం కదా?" అంటారా?

చచ్చినవాళ్ళకు శ్రాద్ధకర్మలుకూడా? బౌద్ధులు ప్రారంభించిన పాపిష్టి సాంప్రదాయమేనా గురూ?

చెప్పాలి బు. చ. కారుడు!

గౌ. బు. ని అవశేషాలు లేవు

"బుద్ధుని శరీరము, చర్మము, మాంసము, నరములు, కీళ్ళయందుండు ద్రవపదార్థము యేదియు మిగలకుండ కాలిపోయెను: బూడిదగాని, పొగగాని లేకుండెను!"

తథాస్తు!

"అప్పుడా చితిచుట్టు కత్తులపహరా వుంచారట! 7రోజుల దినకర్మ కాందడా చేశారట! ఆ చితిపై దిబ్బ (స్తూపం) నిర్మించు విషయమై తర్జన భర్జనలు చేశారట!"

చచ్చారా (హతోస్మి)! అహింసాపరాయణుని కాల్చినచోటుకు ఆయుధపాణుల కాపలా? ఆ పెద్దమనిషి (బుద్ధుని)బోధలు అంత అర్జంటుగా బూడిదపాలయ్యాయటండీ?

కర్మకాండ లెవరికండీ? బుద్ధుని పేరుకా? పేరు కవసరం లేదే? బుద్ధుని ప్రేతాత్మకా? బుద్ధుడు ప్రేతమై నరకంలో వున్నాడా? లేక నామ రూపాల్లేకుండా నశించాడా (నిర్వాణంపొందాడా)? ప్రేతం కానివానికి ప్రేత కర్మలెందుకూ?

స్తూపం (దిబ్బ) యెవరికండీ? బుద్ధుని బూడిదకా? అది (బూడిద) లేదుగా? ఉన్నవా (ఎముకలు. బూడిద)? సర్వనాశనంగా పేలిపోవటం (నిర్వాణంపొందటం) అబద్ధమా? ఏవిటీ దీనిగ్గీటు (నిర్వచనం)?

"నాలుగు బజార్లు కలిసినతావున (పబ్లిసిటీ దృష్ట్యా?) నాకు స్తూపాలు నిర్మించండి" అని గౌ.బు. చెప్పినది విజమా? వీధులమధ్య నిర్మించ మన్నాడా? ఇస్లాం మతస్థుల మసీదుల్లా వీధిప్రక్కన కిట్టమన్నాడా? సదరాజ్ఞ లంజదిబ్బలకు - సారీ- ఎడారి దిబ్బలకు వర్తించదా?

ఏవిటండీ బుద్ధుడు సాధించిందీ? శిష్యులకు వంటబట్టిందీ? ఈడేరిన బుద్ధుని సంకల్పం?

బుద్ధుడు పేలిపోవడమే అబద్ధమై ప్రేతలోకమూ, ఆలోకంలో ఆయన ప్రేతాత్మ ఉండటమూ వాస్తవమైతే, వ్యాసువిలాగా—

"ఊర్ధ్వ బాహు ర్విరౌమ్యేష నచకశ్చిత్ శృణోతిమామ్;"

(రెండు చేతులెత్తి సమస్కరిస్తూ మొరెట్టుకున్నా! కాగా, నాఘోష నెవడూ వినిపించుకోడంలేదు!) అని వాపోతూ వుండునేమో?

ద్రోణంవారి పౌరోహిత్యం

అప్పుడు-ద్రోణుడను బ్రాహ్మడు బుద్ధుని శరీరఅవశేషాల్ని (శవాన్ని తగలబెట్టగా మిగిలిన యెముకముక్కల్ని) 8 వంతులవేసి (1) మగధ రాజగు అజాతశత్రువుకు (2) వైశాలి లిచ్ఛవులకు (3) కపిలవస్తునగర శాక్యులకు (4) అల్లకప్ప బులీలకు (5) రామగ్రామ కొలీలకు (6) వేధదీప బ్రాహ్మడికి (?) (7) పవమల్లులకు (8) కుశినార మల్లులకు పంచియిచ్చాడట! కాగా, పిప్పలీ వనమొరియులు ఆలస్యంగా వచ్చినందున వాళ్ళకు బూడిద మాత్రమే దక్కిందట!

కులతత్వాన్ని ఖూనీచేశాడంటున్న గౌ. బు. నికి తలకొరివి బ్రాహ్మడు (కస్సపుడు) పెట్టాడా? అస్థిసంచయనం మరో బ్రాహ్మడు (ద్రోణుడు) చేశాడా? అస్థిశేషంలో మరోబ్రాహ్మడు వాటాపట్టాడా? తల కొరివి రాహులు పెట్టవలెనేమో? అతను పెట్టనన్నాడా?

గౌ.బు.ని శవం ఆవగింజంత పొగగాని, బూడిదగాని మిగలకుండా కాలిపోవడం నిజమా? లేక, ఒక్కొక్కరికి ఒక్కొక్క ద్రోణం [1024 కర్షాలు (తులాలు) = 25 1/2 పౌన్లు) వంతున 8వాటాలకు కల్పి కనీసం 8ద్రోణాలు (8, 192 తులాలు = 204 పౌన్లు) ఎముకలు పంచుకున్నది నిజమా? కాగా, ఈ మొత్తంగాక బూడిద యెన్నిద్రోణాలు మిగిలినట్టు?

ఈ మిగలటవే నిజమైతే, గౌ. బు. ఇంచుమించు ఓయేనుగుపాటి దేహం గలవాడయి వుండునా?

సదరు అవశేషాలు త్రిపిటకులైన ఆనంద, ఉపాలి, కస్సపులు, తక్కుంగల శిష్యకోటి సంగ్రహించి తమగురూజీ (బుద్ధుడు) అంత్య ఆదేశం ప్రకారం నాలుగుపీధులు కలిసినచోట ఆ అవశేషాలపై స్తూపాలు నిర్మించాలికదా; వాళ్ళు కా అవశేషాల్లో వాటానివ్వకుంట కొరణమేమిటి; వాళ్ళు గుర్వాజ్ఞను యెందువల్ల పాటించలేదు; అది గురుద్రోహకారం కాదా; యీ దావా తగాదాల్లో గౌ. బు. ని శిష్యులూ, భార్యా [యశోధర], బిడ్డా [రాహుల్] వారసత్వం పురుగునాకి పోడానికొరణ మేమిటి;

బూడిద దేవళాలు

ద్రోణుడు - తన [బూడిద] కొలపాత్ర ద్రోణంమీదనూ, తతిమ్మా వారు తమతమ వాటాలకు వచ్చిన బుద్ధుని అవశేషాలమీదనూ మందిరాలు [స్తూపాలు] నిర్మించారట [బౌద్ధస్తూపకము దేవాలయముగా మారెను. బౌ. ద.212 పుట]! గోవిందా!

ద్రోణం-అనేది ఆయుర్వేద వైద్యుల ఔషధ ద్రవ్యమానంప్రకారం 32శేర్ల కొలపాత్ర; సరే. ద్రోణపాత్రతో కొలగాడు ద్రోణుడు; కాగా, శవాలు కాలిపోగా మిగిలిన ఎముకలు, బూడిద కొలుస్తారా; పోగులు వేస్తారా; ఏదోచేశా రనుకుందాం. కొలకారుడైన ద్రోణుడు బుద్ధునిబూడిద కొలిచిన తనపాత్రమీద మందిరం [స్తూపం] నిర్మించి, వృత్తిసాధనం పోగొట్టుకుని చేతికిచిప్ప [భిక్షపాత్ర] పుచ్చుకునేంత యెత్తుకు ఋణాలమీద యెదిగాడా; సదరు మందిరం ద్రోణమందిరం [స్తూపం] అవుతుందా; బుద్ధుని మందిరం [స్తూపం] అవుతుందా; సదరు ద్రోణమందిరం చిరునామా యేమిటి; అలాంటి మందిరాలు-అంటే-బుద్ధుని గోచికో, గొంగడికో, బొచ్చుకో, బొచ్చెకో తగిలిన వానిపై నిర్మించినవను మందిరాలు [స్తూపాలు] యింకెన్నో అజ్ఞాతంగా వుండవచ్చునా; అప్పుడు గౌతమ

బుద్ధుని అవశేషాల మందిరాలేవో? నానావిశేషాల మందిరాలేవో యెవ
డండీ విడమరిచి చెప్పగలవాడు?

"అశోకుడు-7 స్తూపాలు తవ్వించి, వానిలోని యెముకల్నీ బూది
దనీ తీయించి [బూదిదా? బూదిద పిప్పలీవనమొరియులు చిక్కించుకు
చక్కాపోయారు అన్నారుగా?]వానిని 84.000వాటాలువేసి, దేశవ్యాపితంగా
వానిపై 84.000 మందిరాలు [స్తూపాలు] వేయించా"డని కాకమ్మ పిచికమ్మ
కత చెప్తున్నారు?

ద్రోణుడు వేయించింది 8 వాటాలు! మొరియుల బూదిదవకటీ?
ద్రోణుని ద్రోణం వకవాటా! మొత్తం 10 వాటాలు = 10 మందిరాలు!
కాగా, యీ 10లో అశోకుడు తవ్వించిన 7 ఏవేవి? తవ్వించక వదలిన
ఆ మూడేవి?

"అశోకుడు కన్పెట్టిన 7÷84,000 పొంపెన్సీవిధానాన్ని హానిమాన్
తన హోమియో మందుల పొంపెన్సీకి వుపయోగించు కున్నాడే గాని, ఆ
పొంపెన్సీ విధానం కన్పెట్టిన ఘనత అశోకుడిదే" అంటాను నేను! అవునం
టారా? కాదంటారా? చ. కారులు!

నాకు యీ 84,000- బౌద్ధపార్టీవారి "లక్కీఫిగర్" అని తోస్తోంది.
బో. స. భూమ్మీద దిగుతున్నాడనివిని దేవతలు కొట్టిన డప్పులు 84.000.
ఒకఛోటా సామంతైన శుద్ధోదనుని దివాణంలో గౌ.బు. ని దాసీలు84000.
బడికి పెళ్ళేటప్పుడు సిద్ధార్థికి దారివెంట పూలు పరచిన నవుకర్లు 8(4)000.
అశోకుడు ఆల్ఇండియా [మొత్తం]లో "పొంపెన్సీ"చేసి కట్టించిన
బూదిద దేవాలయాలు 84,000. మరి- యిది "లక్కీఫిగర్" గాక కాక
తాళీయమైన లం... దిబ్బల ఫిగరా? చెప్పాలి బు. చ. కారులు!
తప్పైతే సవరించుకుంటా?

మరోమనవి:

[1] నేపాలులోని "పిపరవా"లోవున్న "బూడిద దేవాలయం" మొదటి పదిలోదాఁ తర్వాతి 84,000 లోదాఁ

[2] విజ్ఞానం వేయివిధాల వికసిస్తూ, మానవుడు గ్రహాంతర్యానం చేసి, వాటిని మట్టిముద్దలుగా కన్గొన్న యీనాడుకూడా, పెద్దగిరాకీగా నడుస్తోన్న బుద్ధిలేని బొమ్మలగుళ్ళకు, నాటి బుద్ధుల బూడిదగుళ్ళు వునాదులూ, ఆదులూ ఆవునంటారాఁ కాదంటారాఁ ఏమంటారు చ. కారులు!

ఖానీకోరుల మతం

పార్టీ (మత) క్రమశిక్షణకు శిక్షాస్మృతి (పరాజిక)నీ, మరణశిక్షల స్మృతి (పాచిత్తియలు)నీ తమ ప్రప్రథమ దస్త్రంలో రెండవ వేదమైన "వినయ పిటకం"లోనే సృష్టించుకున్న ఖానీకోరుల మతం బౌద్ధం! మానవ ప్రపంచంలో ఇలాంటి పాపిష్టి (మరణశిక్షల) మతం మరొహటి వున్నదాఁ

అహింస! అహింసఁ అంటూ బౌద్ధాన్ని ఆకాశానికెత్తితే కాదు; చెప్పాలి జవాబు చ. కారులూ! బు. చ. కారులూఁ

★ ఛాలెంజి ★

ఇది చరిత్ర ఇక్కడ సత్యానికేగాని కవిత్వాలకు తావులేదు !

అందుచేత—

బూడిద శరణం గచ్ఛామి!
లింగం శరణం గచ్ఛామి!
"బాల్" శరణం గచ్ఛామి!
ఈశ్వర్-అల్లా తేరేనామ్!
ఈసా- అయ్యప్ప 'మేరీ'నామ్!

అంటూ "పచారీ ఆస్తికం" వెలగబెడితేకాదు. "ఛాలెంజి"చేస్తున్నా సరైన సాక్ష్యాధారాలతో, ప్రత్యక్ష ప్రామాణికాలతో రండి-గౌతమబుద్ధుడు చారిత్రకవ్యక్తి-అని నిరూపించండి, రూ 1116/-లు గెలుచుకోండి!

చాదస్తాలకు తావీయకండి !

సత్యానికి బురద పూయకండి !!

చరిత్రకు న్యాయం చేయండి !!!

* వందేమాతరమ్ *

చదవండి ! చదివించండి !!

శ్రీ ఈశ్వర ప్రభుగారి రచనలు

1) హేతు మానవ విజ్ఞాన గేయాలు	రూ. 1/-
2) మతగ్రంథాల మాయాబజార్-1	రూ. 5/-

ప్రతులకు :

హేతు మానవ విజ్ఞాన కేంద్రం,

విజయవాడ-520 004.

శ్రీ నాగార్జున ప్రింటర్స్, విజయవాడ - 2.

KLVA102B215 BC



పేరు :— వేంకటేశ్వర్లు. తల్లి నాగరత్నమ్మ. తండ్రి పిచ్చయ్య. పెదగాదెలవర్రు. తెనాలి తాలూకా.

1908 :— జననం (శ్రీలక జ్యేష్ఠ పూర్ణిమ)

1920 :— తిరుపతి వెంకన్న బొమ్మ దేవత్వాన్ని గేలిచేశారు.

1930 :— తిరుపతి వెంకన్న సన్నిధి పెళ్ళి మొక్కు ఎగ్గొట్టారు.

1931 :— తల్లిగారి సంవత్సరీకం పెట్టలేదు.

1932 :— తండ్రిగారికి శ్రాద్ధం చేయలేదు.

1938 :— హరిజనులకు స్వగృహంలో ఆతిథ్యం ఇచ్చారు.

5—1—1938 & 2—2—1938 ఆంధ్ర వార పత్రికల ద్వారా కింకవీంద్ర ఘటా పంచానన చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి చిత్ర చేశారు.

7—6—1939 వైదిక మంత్ర రహిత వివాహం. సహపంక్తి విందు జరిపారు.

11—10—1949 పేరు (వేంకటేశ్వర్లు). ఇంటిపేరుతీసేసి (పోస్టు సెంట్ జాన్జి గెజెట్ ద్వారా) శ్రీ రణ్వీరప్రభు అయినారు.

1955 :— రిజిష్టర్ & వర్ణాంతర వివాహాల నారంభించారు.

వృత్తి :— దేశీయ వైద్యం: హేతు మానవిజ్ఞాన ప్రబోధ.

ముఖము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA102B215
పుస్తకం పేరు	ధైర్యం బుద్ధుడు చారిత్రక వ్యక్తికాదు
తారీఖు	30 January 2025
ముందు అట్ట	YES
వెనుక అట్ట	YES
మొత్తం పేజీలు	301
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	CP, BCP, 2,
లేవి పేజీలు	
తయారు చేసినది	RUKSANA SAVARINAGA
పేజీలు విడదీసినది	LAKSHAYA
స్కాన్ చేసినది	HEMA
పరీక్ష చేసినది	
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిష్కృతి	CTOCH